సంపుటి-7, సంచిక 2
15వ శాసనసభ
సమావేశము-V

వెల : రూ. 19-00
04 డిసెంబర్, 2020
శుక్రవారం (ఐదవ రోజు)
(శక సంవత్సరము-1942
కార్తీకం - 19)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	....	01-01
2.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	01-01
3.	శాసనపరిషత్తు సవరణలతో పంపిన ప్రభుత్వ బిల్లులు శాసనసభలో వీగిపోయి 02.12.2020న ఆమోదించినట్లుగా పరిగణించడం 1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020. 2. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020. 3. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020.	....	02-05
4.	ద్రవ్యవినిమయ బిల్లు సభలో ప్రవేశ పెట్టుట, ఆమోదం 4. The Andhra Pradesh Appropriation (No. 4) Bill, 2020.	....	05-06
5.	సభా కార్యక్రమం	....	06-10
6.	గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తులో ఆమోదం పొందిన బిల్లుల గురించి) 1. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020. (L.A. Bill. No. 21 of 2020). 2. The Andhra Pradesh State Agricultural Council Bill, 2020. (L.A. Bill No. 22 of 2020). 3. The Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020 (L.A. Bill No. 26 of 2020). 4. The Andhra Pradesh Agriculture Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill 2020 (L.A. Bill No. 29 of 2020.)	....	10-10
7.	వాయిదా తీర్మానం - తిరస్కరణ (జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల విడుదల గురించి)	....	11-11
8.	స్వల్పవ్యవధి చర్చ (Dairy Industry in Andhra Pradesh - Partnership with Amul)	....	11-14
9.	ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ (ఒక రోజు నిమిత్తం)	....	14-15

10. స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు 16-70

(Dairy Industry in Andhra Pradesh - Partnership with Amul)

11. స్వల్పవ్యవధి చర్చ 70-113
(రాష్ట్రంలో కరోనా నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆరోగ్య విధానం

12. గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తులో ఆమోదం పొందిన బిల్లుల గురించి) 113-114

1. The Andhra Pradesh Appropriation (No. 4) Bill, 2020 (L.A. Bill No. 33 of 2020).
2. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020 (L.A. Bill No. 27 of 2020)
3. The Andhra Pradesh State Development Corporation Bill, 2020 (L.A. Bill No. 28 of 2020)
4. The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 (L.A. Bill No. 30 of 2020).
5. The Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 (L.A. Bill No. 31 of 2020).
6. The Andhra Pradesh Land Titling Bill, 2020 (L.A. Bill No. 32 of 2020).

13. స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు 114-137
(రాష్ట్రంలో కరోనా నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆరోగ్య విధానం)

14. ప్రభుత్వ తీర్మానం ప్రవేశపెట్టుట చర్చ, ఆమోదం 137-142
(కరోనా వ్యాధిపై తీసుకుంటున్న చర్యల గురించి)

15. గౌరవ సభాపతిచే ప్రకటన (సభా కార్యక్రమాల గణాంకాలు) 142-143

16. సభ నిరవధిక వాయిదా (సా.గం.6.06ని.లకు) 143-143

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎం. విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి (డా.) వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
		శ్రీమతి జి. భారతలక్ష్మి
		శ్రీ ఆర్. శ్రీనివాసరావు
		శ్రీమతి వై. వి. రజని
		శ్రీ వి. విశ్వనాథం
		శ్రీ ఎం. ఈశ్వరరావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

– – –

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

VELAGAPUDI, AMARAVATI

Friday, the 4th December, 2020.

* * *

(The House assembled at 09.05 am with the Hon'ble Speaker in the Chair)

(సభ ప్రారంభమైన వెంటనే టీడీపీ పార్టీ సభ్యులు ఉపాధి హామీ బిల్లులను వెంటనే.. చెల్లించాలి అంటూ నినాదాలను చేస్తూ సభలోకి ప్రవేశించారు)

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Economic Sector and Public Sector Undertakings of Government of Andhra Pradesh, for the year ended March, 2018, as required under Article 151(2) of the Constitution of India."
2. "A copy of the Report of the Comptroller and Auditor General of India on General & Social Sector of Government of Andhra Pradesh, for the year ended March, 2018, as required under Article 151(2) of the Constitution of India."
3. "A copy in each of the Report of the Comptroller and Auditor General of India on Finance Accounts (Vol. I & II) of Government of Andhra Pradesh, for the Year 2018-19, as required under Article 151(2) of the Constitution of India."
4. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Appropriation Accounts of Government of Andhra Pradesh, for the Year 2018-19, as required under Article 151(2) of the Constitution of India."
5. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector of Government of Andhra Pradesh, for the year ended March 2018, as required under Article 151(2) of the Constitution of India."
6. "A copy of the Report of the Comptroller and Auditor General of India on State Finances Audit Report of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2019, as required under Article 151(2) of the Constitution of India."

(INTERRUPTIONS)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : (మైక్ లేకుండా)ః అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం సార్. అడ్జెర్న్‌మెంట్ మోషన్ విషయంలో నిన్న మీరిచ్చిన డైరెక్షన్ అమలు జరగకపోతే దేనికి సార్ ఈ సభ.

MR.SPEAKER: Stop running commentary. Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SECOND AMENDMENT) BILL, 2020(L.A. BILL NO. 23 OF 2020)

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise and Commercial Taxes) to move the motion for taking into consideration the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER)(EXCISE AND COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020 as passed by the Legislative Council with recommendation of its rejection be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER: I shall now put the recommendation of rejection by Legislative Council to vote. The question is:

Those who are for the recommendation of rejection made by the Legislative Council

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The motion is negatived and the recommendation of rejection made by the Legislative Council is lost.

MR.SPEAKER: Since, this House has not agreed to the recommendation for rejection by Andhra Pradesh Legislative Council to the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020, the Bill is deemed to have been passed by the Legislature as passed by this House on 02.12.2020 as it is a money Bill.

(ఈ దశలో కొందరు టీడీపీ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం చుట్టూ చేరి ఉపాధి హామీ బిల్లులను వెంటనే.. చెల్లించాలి అంటూ నినాదాలు చేస్తుండగా మరి కొందరు గౌరవ సభాపతి చైర్ వద్దకు దూసుకువెళ్లి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

2. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (THIRD AMENDMENT) BILL, 2020. (L.A. BILL NO.24 OF 2020)

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise and Commercial Taxes) to move the motion for taking into consideration the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER)(EXCISE and COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 as passed by the Legislative Council with recommendations of its rejection be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

(ఈ దశలో టీడీపీ పార్టీ సభ్యులు నరేగా బిల్లులను వెంటనే చెల్లించాలి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆత్మహత్యలను ఆపాలి.. అంటు నినాదాలను చేశారు)

MR.SPEAKER: I shall now put the recommendation of rejection by Legislative Council to vote. The question is:

Those who are for the recommendation of rejection made by the Legislative Council.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The motion is negatived and the recommendation of rejection made by the Legislative Council is lost.

(టీడీపీ పార్టీ సభ్యులు ఉపాధి హామీ బిల్లులను వెంటనే.. చెల్లించాలి అంటూ నినాదాలను చేశారు.)

MR.SPEAKER: Since, this House has not agreed to the recommendation for rejection by Andhra Pradesh Legislative Council to the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020, the Bill is deemed to have been passed by the Legislature as passed by this House on 02.12.2020 as it is a money Bill.

(INTERRUPTION)

ఉ.9.10

3. THE ANDHRA PRADESH TAX ON PROFESSIONS, TRADES, CALLINGS AND EMPLOYMENTS (AMENDMENT) BILL, 2020 (L.A. BILL NO. 25 OF 2020)

MR. SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise and Commercial Taxes) to move the motion for taking into consideration the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ కె.అచ్చెన్నాయుడు, వి. జోగేశ్వరరావు, అనగాని సత్య ప్రసాద్, డా.నిమ్మల రామానాయుడు, డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, వి.రామకృష్ణ బాబు, ఏలూరి సాంబశివరావు తదితరులు గౌరవ సభాపతి స్థానాన్ని (పోడియం) చుట్టుముట్టి "ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలి; సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆత్మహత్యలు ఆపాలి; పెండింగ్ ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలి; నరేగా బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి" అంటూ ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER)(EXCISE and COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings And Employments (Amendment) Bill, 2020 as passed by the Legislative Council with the recommendation of its rejection be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings And Employments (Amendment) Bill, 2020 as passed by the Legislative Council with recommendation of its rejection be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

(మరి కొంత మంది గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, సర్వశ్రీ గద్దె రామ్మోహన్, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గొట్టిపాటి రవికుమార్, పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) వెల్‌లోకి వచ్చి నిల్చున్నారు)

MR.SPEAKER: I shall now put the recommendation of rejection by Legislative Council to vote. The question is:

Those who are for the recommendation of rejection made by the Legislative Council.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The motion is negatived and the recommendation of rejection made by the Legislative Council is lost.

(పోడియం మరియు వెల్ వద్ద ప్రతిపక్షపార్టీ సభ్యులు నిల్చొని నినాదాలు కొనసాగింపు - అంతరాయం)

MR.SPEAKER: Since, this House has not agreed to the recommendation for rejection by Andhra Pradesh Legislative Council to the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020, the Bill is deemed to have been passed by the Legislature as passed by this House on 02.12.2020 as it is a money Bill.

(పోడియం మరియు వెల్ వద్ద ప్రతిపక్షపార్టీ సభ్యులు నిల్చొని నినాదాలు కొనసాగింపు - అంతరాయం)

4. THE ANDHRA PRADESH APPROPRIATION (NO.4) BILL, 2020

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

(INTERRUPTIONS)

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU) : సార్, మేము ఉదయం నోటీస్ ఇచ్చాము. ఈరోజు లా అండ్ ఆర్డర్ ఇష్యూ పైన సభలో చర్చించండి. మీ మాటకే విలువ లేకపోతే ఎలా సార్.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): శ్రీకాంత్ రెడ్డి గారూ.......... ప్లీజ్........

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, ఇంత విలువైన సమయాన్ని ప్రతిరోజు వృథా చేయడం సమంజసం కాదు. ప్రతి రోజూ ప్రతిపక్షపార్టీ సభ్యులు వాళ్ల నాయకుడితో సహా సభకు ఉదయం డ్రామాకు వచ్చినట్టుగా రావడం, సభలో గందరగోళం సృష్టించి సమయం వృథా చేయడం పరిపాటి అయింది. వాళ్లు బి.ఏ.సి.లో లేవనెత్తిన ప్రతి అంశాన్ని కూడా అధికార పక్షం టేకప్ చేస్తుంటే కూడా ఈ విధంగా గందరగోళం చేయడం, పోడియం, వెల్‌ను చుట్టుముట్టడం దురదృష్టకరం. దేనికైనా ఒక ఫార్మెట్ ఉంటుంది. ప్రతిపక్షపార్టీ సభ్యులు ఇచ్చిన అంశాలు ఏ రోజు కూడా అడ్మిట్ కావు. కానీ గత నాలుగు రోజులుగా చూస్తే వాళ్లు బి.ఏ.సి.లో ఇచ్చిన

ప్రతి అంశాన్ని టేకప్ చేసి సభలో చర్చించామ. అందులో భాగంగానే సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజు వ్యవసాయం మరియు అనుబంధాల రంగాల పైన సభలో చర్చించాం, రెండవ రోజు టిడ్కో హౌసెస్ పైన చర్చించాం, మూడవ రోజున వాళ్లు కోరుకున్న అంశాలన్నీ చర్చించడం జరిగింది.

(పోడియం మరియు వెల్ వద్ద ప్రతిపక్షపార్టీ సభ్యులు నిల్చొని నినాదాలు కొనసాగింపు - అంతరాయం కొనసాగింపు)

ఈరోజు కూడా ముఖ్యమైన అంశాలన్నింటినీ సభలో చర్చకు తీసుకోబోతున్నాం. నిన్న కూడా మీరు వెల్ఫేర్‌ను టేకప్ చేశారు. అంశానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాలకు సంబంధించిన అన్ని అంశాలను చర్చించడం జరిగింది. భోజన విరామం కూడా తీసుకోకుండా ఉదయం నుంచి రాత్రి 8.00 గంటల వరకు సిన్సియర్‌గా హౌస్‌లో ఉంటే కేవలం వీళ్లు బురదజల్లే ప్రయత్నాన్ని చేస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

ఈరోజు కూడా వారు అనుకున్న అంశాలను ఫార్మెట్ రూపంలో మీకు ఇవ్వమనండి. మనం పరిస్థితులను బట్టి కచ్చితంగా సభలో చర్చించే ప్రయత్నం చేద్దాం. అలా కాకుండా బురదజల్లే కార్యక్రమానికే మేము ప్రాధాన్యత ఇస్తాం అనే అంశాన్ని తీసుకుని వచ్చి హౌస్‌ను డిస్టర్బ్ చేయాలనే ఉద్దేశం ఏదైతే ఉందో అది సరైనది కాదు. స్పీకర్‌ను కూడా అవమానపరుస్తున్నారు. వెల్‌లోకి వచ్చి చైర్‌ను పట్టుకునే విధానం ఏమిటి? అచ్చెన్నాయుడు గారు తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడు అయినాడు. తెలుగుదేశం పార్టీలో వారు సీనియర్ నాయకుడు. హుందాతనంగా నడుచుకోవాల్సిన అవసరం ఉంది. వారు రాష్ట్రానికి ఏమని మెసేజ్ ఇస్తున్నారు? ఈ విధంగా సంస్కారం లేని పనులు చేయడం వలన చులకన అవ్వరా?

(అంతరాయం కొనసాగింపు)

ప్రతిపక్షపార్టీ సభ్యులు విలువైన సమయాన్ని వృథా చేయడమే అవుతుంది తప్ప మరొకటి కాదు. దయవుంచి వాళ్లను కోరుతున్నాను. ఇప్పటికైనా సరే, వాళ్లు చైర్‌కు గౌరవం ఇచ్చి గౌరవ సభాపతి స్థానమైన పోడియం దగ్గర నిల్చొని ఉన్న సభ్యులు క్రిందకు దిగి సరైన ఫార్మెట్‌లో వాళ్లకు కావల్సిన అంశాలపై చర్చించాలని ఇస్తే కచ్చితంగా చర్చిద్దాం. ప్రాపర్ ఫార్మెట్‌లో వాళ్లను నోటీస్ ఇవ్వమని చెప్పండి, వాటిని మీరు టేకప్ చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడు గారు ఇట్లిట్ల చేతులు (భజన చేసినట్టుగా) తిప్పుతున్నారు. (భజన చేసినట్టుగా చేతులు తిప్పి సభాస్థానం వైపు చూపిస్తూ ప్రసంగించసాగారు) మొన్న స్క్రీన్‌పైన ప్రదర్శించిన పోలవరం పాటను మళ్లీ ఒకసారి చూద్దాం. మళ్లీ ఎవరు ఎట్లెట్ల అనేది తెలుస్తుంది. "జయము జయము

చంద్రన్న'' పాటను మళ్లీ ఒకసారి చూద్దాం. ఆయన కూడా ''జయము జయము చంద్రన్న'' అని అంటున్నాడు. (సభలో నవ్వులు)

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు(SRI KORAMUTLA SRINIVASULU): అధ్యక్షా, గత నాలుగు రోజులుగా సభలో ప్రతిపక్షపార్టీ సభ్యుల వింత ప్రవర్తనను మనం చూస్తున్నాం. సభలో ముఖ్యమైన అంశాలపైన, ప్రజా సమస్యల పైన చర్చ జరుగుతుంటే వాళ్లు పదే పదే పోడియం దగ్గరకు చేరి అంతరాయం కల్గించడమనేది సమంజసం కాదు.

(అంతరాయం కొనసాగింపు)

గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధమైన సభాపతి స్థానాన్ని అవమానపర్చే విధంగా ప్రవర్తించడం శోచనీయం. వాళ్లు ఒకవైపు సభా నాయకుడి పైన కామెంట్ చేస్తారు, మరోవైపున మంత్రులను కామెంట్ చేస్తారు. నిత్యం వాళ్లకు అలవాటుగా మారింది. ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కారణంగా ప్రజానీకం సంతోషంగా ఉంటే దాన్ని ప్రతిపక్షపార్టీ సభ్యులు, వాళ్ల నేత జీర్ణించుకోలేకపోతున్నారు. నేను వాళ్లను ఒకటే అడుగుతున్నాను. గత నాలుగు రోజులుగా వాళ్లు ఒక గంట సమయమైనా హౌస్‌లో ఉండి ప్రజా సంక్షేమం కోసం ప్రయత్నం చేశారా? సభలో జరిగిన అంశాలపైన వాళ్ల పార్టీ అభిప్రాయాలను వెలిబుచ్చారా? గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అడుగు ముందుకువేసి ప్రతిపక్షం నుంచి సలహాలు, సూచనలు ఏమైనా వస్తాయోమోనని ఆశించారు. తద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం కల్గేందుకు దోహదపడమని ప్రతిపక్ష నాయకుడిని, సభ్యులను ముఖ్యమంత్రి గారు సభా ముఖంగా కోరడం జరిగింది. సాదరంగా ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షాన్ని ఆహ్వానించినప్పటికీ ప్రతిపక్షం ముందుకు రాకపోవడం దురదృష్టకరం.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఈరోజు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అధికారం చేపట్టిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల కాలంలోనే దగ్గర దగ్గర రూ. 75 వేల కోట్లు పేదలకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరిగింది. ఆ మేరకు ఖర్చుచేసి పేదల ముంగిట సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తోన్న ప్రభుత్వం మా జగనన్న నేతృత్వంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

అధ్యక్షా, ఈరోజున రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఈ సందర్భంగా నేను ఒకటి మీ ముందు చెప్పదలచుకున్నాను. ఇటీవలి కాలంలో అంటే 2015-16 సంవత్సరంలో నేను అమెరికా వెళ్లాను.

ఉ.9.20

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు నరేగా బిల్లులు వెంటనే చెల్లించాలి అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించారు. స్పీకరు నిర్ణయాన్ని అమలు పరుచని ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేయసాగారు.)

వెళ్లిన Senate ప్రాంతంలో అమెరికా అధ్యక్షులు కనిపించారు. నేను వారిని నమస్కరించుకున్నాను అందుకు ప్రతిగా వారు నమస్కరించి నాతో కరచాలనం చేశారు. అందుకు మాకు ఆశ్చర్యం వేసింది. చంద్రబాబు నాయుడు గారు దావోస్ పర్యటనకు వెళుతుంటారు. అక్కడ క్యాంటీన్స్‌లో ఖాళీగా ఉన్న కుర్చీల్లో సూట్, బూట్ వేసుకొని కూర్చున్న వాళ్ల పక్కన కూర్చొని ఫొటోలు తీసుకుని ఇక్కడకు వచ్చి ఆ అంశంపై చర్చించాం, ఈ అంశంపై చర్చించామంటూ ఇక్కడ చెప్పుకుంటారు. అవన్నీ అబద్ధాలే. నిజంగానే అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా గారిని కలిసి ఉండి ఉంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి తోపాటు జాతీయ పత్రికల్లో పెద్దపెద్ద అక్షరాలతో ప్రచురించి కథనాలు రాసి ఉండేవారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నడూ హంగూ, ఆర్భాటాలకు వెళ్లరు. చంద్రబాబు నాయుడు గారి కార్యక్రమాలన్నీ మీడియాతోనే ఉంటాయి. కానీ జగన్మోహన్ రెడ్డి గారివి సహజసిద్ధంగా ఉంటాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుకుని ఆనందంగా, సుఖసంతోషాలతో పండుగ వాతావరణంలో ఉన్నారు. అతి స్వల్ప కాలంలోనే అద్భుతమైన పథకాలు తీసుకువచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

గౌరవ ప్రతిపక్ష సభ్యులను నేను కోరుకునేది ఏమనగా ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించండి, నిలదీయండి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి కాని పదేపదే గౌరవ సభాపతి వద్దకు వెళ్లి సభాపతి గారిని అవమాన పరచడం మంచిది కాదని ప్రతిపక్ష సభ్యులకు తమద్వారా తెలియజేసుకుంటున్నాను. రాజ్యాంగబద్ధంగా ఎన్నిక కాబడి సభ్యులుగా వచ్చినందున ఈ సభను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తమద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. జరిగిన విషయాల పట్ల ప్రజల వద్దకు వెళ్లినప్పుడు ఏమని చెప్పుకోవాలో ఆలోచించాలని ఆ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో దాదాపు రూ.80వేల కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాలకు ఖర్చు చేసింది. అది ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు అతి చిన్న వయస్సులో ముఖ్యమంత్రి పదవి చేపట్టి అద్భుతమైన పథకాలు తీసుకువచ్చారు అందుకు మేము గర్వపడుతున్నాం. భవిష్యత్తులో ఇక మాకు రాజకీయ జీవితం ఉండదు అని ప్రతిపక్ష పార్టీ సభ్యులు భయపడుతున్నారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు సభను స్తంభింపచేయకండని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ప్రతిపక్ష పార్టీ ఇటువంటి అద్భుతమైన పథకాలు చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. అధ్యక్షా, ఈ ప్రతిపక్ష సభ్యులకు సభా సంప్రదాయాలపై శిక్షణా తరగతులు చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER : Now, the House is adjourned for tea break.

(The House then adjourned at 9.21 AM)

ఉ.10.30

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.10.35నిమిషాలకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులంతా పోడియం వద్దకు వచ్చి నరేగా బిల్లులు వెంటనే చెల్లించాలి – మహాత్మాగాంధీ ఆశయాన్ని నిలబెట్టాలి, నరేగా బిల్లులు వెంటనే చెల్లించాలి అని రాసి ఉన్న ప్లకార్డులను గౌరవ సభాపతి స్థానం వద్దకు వెళ్లి ప్రదరిస్తూ, పెండింగ్ ఉపాధి హామీ బిల్లులను చెల్లించాలి, పెండింగ్ ఉపాధి హామీ బిల్లులపై చర్చ జరగాలి, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్న ప్రభుత్వం నశించాలంటూ పదేపదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు.)

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following messages from the Legislative Council, in accordance with Rule - 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council. I return here with a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 02nd December, 2020 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 03.12.2020 without any amendments.

1. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2020 (L.A.Bill No. 21 of 2020).

2. The Andhra Pradesh State Agricultural Council Bill, 2020. (L.A.Bill No.22 of 2020).

3. The Andhra Pradesh Animal Feed (Regulation of Manufacture, Quality Control, Sale and Distribution) Bill, 2020 (L.A. Bill No.26 of 2020).

4. The Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill 2020. (L.A. Bill No.29 of 2020).

In accordance with Rule - 153(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 (L.A. Bill No.20 of 2020) has passed in the Andhra Pradesh Legislative Assembly second time at its sitting held on 03rd December, 2020 and transmitted to the Andhra Pradesh

Legislative Council for its consideration and at its sitting held on 03.12.2020 the Andhra Pradesh Legislative Council rejected the said Bill second time.

(నినాదాలు కొనసాగింపు)

వాయిదా తీర్మానం

జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు విడుదల గురించి శ్రీ ఏలూరి సాంబశివరావు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(నినాదాలు కొనసాగింపు)

SHORT DISCUSSION

MR.SPEAKER: Now, short discussion on "**Dairy Industry in Andhra Pradesh - Partnership with Amul**."

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI) : అధ్యక్షా, గడిచిన ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ కింద చేసిన మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించిన పనులన్నీ లోపభూయిష్టంగా ఉండటం, కొన్నిచోట్ల ఇప్పటికే రోడ్డు మొత్తం కనపడకుండా ఉన్న పరిస్థితులు. సిమెంట్ రోడ్లు కనపడకుండా మొత్తం రోడ్డులన్నీ కూడా ముక్కలై ఉన్న పరిస్థితులు. అంటే అవకతవకలు చాలా పెద్దఎత్తున జరిగాయని, పనులు నాణ్యత లోపభూయిష్టంగా ఉండడం వలన వాటిమీద విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతున్నది. విజిలెన్స్ ఎంక్వయిరీ ఫైనల్ రిపోర్టు రాకుండా సొంతంగా వాళ్లకు, వాళ్ల బినామీలకు డబ్బులు అందాలన్న తాపత్రయంతో ఎన్నిసార్లు పోడియం ఎక్కినా ప్రొసీజర్ ల్యాప్సెస్ ఉన్నప్పుడు, లేకపోతే లోపభూయిష్టంగా పనులు ఉన్నప్పుడు బిల్లులు చెల్లించడం ఎలా సాధ్యం అవుతుందో వారినే ఆలోచించమని కోరుతున్నాను. ఎంక్వయిరీ రిపోర్టు రాగానే ఏ వర్క్‌లు బాగుంటే వాటికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని, పోడియం దిగిపోతే ప్రొసీజర్ ప్రకారం సభను నడుపుకోవచ్చునని వాళ్లను రిక్వెస్ట్ చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

ఉ.10.40

('పెండింగ్ ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి', 'నరేగా డబ్బులు నొక్కేశారు', 'పెండింగ్ ఉపాధి హామీ బిల్లులపై చర్చ జరగాలి' అని తెలుగుదేశం పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU): అధ్యక్షా, సభా సమయం వృథా అవుతుంది, ఈ రోజు చివరి రోజు సమావేశం, చాలా ముఖ్యమైన సబ్జెక్ట్, షార్ట్ డిస్కషన్స్

ఉన్నాయి. బీఏసీలో వారు కూడా ఒప్పుకున్నారు. ఈరోజు కరోనా, ఆరోగ్యశ్రీ, పాడి పరిశ్రమలపై షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి. చర్చల్లో ప్రతిపక్ష సభ్యులు కూడా పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో ఎన్ఆర్ఈజీఎస్‌పై అనేక అవకతవకలు జరిగాయని ఇప్పుడే మంత్రి గారు కూడా చెప్పారు. NREGS payments vigilance విచారణలో ఉన్నాయి. పాడి పరిశ్రమ, అమూల్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడేటప్పుడు హెరిటేజ్ దోపిడి అంతా బయటకు వస్తుందని చర్చకు ప్రతిపక్షం భయపడుతుంది. ఆ విషయం చర్చకు రాకుండా సభకు అడ్డుపడుతున్నారు. ఇలా చేయడం సభా సంప్రదాయం, మర్యాద కాదు. దయచేసి మీరు సహకరించండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కోఆపరేటివ్ డెయిరీల పరిస్థితి, ఇటీవల జరిగిన ఏపీ–అమూల్ భాగస్వామ్యం గురించి సభలో చర్చకు రావడం, వీటి గురించి మాట్లాడాల్సిన అవకాశం నాకు రావడం, గొప్ప అవకాశంగా నేను భావిస్తున్నాను.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANIMAL HUSBANDRY, DAIRY DEV. & FISHERIES (DY.&VIG.) DEPARTMENT

NOTES FOR SHORT DISCUSSION ON DAIRY INDUSTRY IN ANDHRA PRADESH – PARTNERSHIP WITH AMUL IN A.P LEGISLATIVE ASSEMBLY ON 04.12.2020

- Andhra Pradesh has 60 lakhs milch animal population of which 58% are buffaloes.
- AP is the 4th largest milk producer in India contributing Rs 32,630.00 Cr. at constant prices to the state economy (6% of the GDP). The Per Capita Availability of milk in Andhra Pradesh is 623 gms., as against all India per capita availability of 394 gms.,
- 412 Lakh Litres of Milk is produced in the state per day out of which 143 Lakh Litres per day is estimated as marketable surplus. 76% of this marketable surplus milk is in unorganized sector.
- More than 27 lakh women in rural arrears are engaged in dairying activity.
- The milk producers are subjected to exploitation and the price given to the dairy farmers is very less.
- Dairy Development activities in the state initially were undertaken by the Government. Later in 1974 they were brought under Andhra Pradesh Dairy Development Corporation. In 1981, 3-tier cooperative system was introduced in dairy industry. District level cooperative unions were started.
- With the enactment of AP MACS Act, 1995, most of the district milk unions and primary milk societies have got converted into MACS Act, which resulted in lack of supervision leading to accumulation of losses and reduction in service levels to dairy farmers.
- Of late, the district unions of Visakhapatnam (Srikakulam, Vizianagaram and Vishakapatnam districts), Guntur, and Prakasam districts got themselves incorporated as Producer Companies.
- Due to the unethical practices followed by the private dairies and due to lack of awareness among the dairy farmers, the cooperative milk societies started accumulating losses and the dairy industry went into the hands of private players.
- The State Government has identified following key challenges for revival of dairy sector in the state to benefit dairy farmers:
  - Exploitation by Private dairies
  - Dairy co-operatives becoming defunct.
  - Un-utilized and under-utilized dairy plants capacity.

- Government of AP signed MoU with Amul on 21.07.2020 with the following objectives:
  - Socio-economic upliftment of milk producers in AP with special focus on empowerment of women.
  - To offer the best possible milk price to the farmers
  - To offer quality milk and milk products to the consumers.
- Amul was chosen for marketing tie-up because it is the best dairy working cooperative sector in India, has vast marketing network for dairy products with

its presence in more than 40 countries.

- Amul pays provisional milk purchase price to farmers throughout the year. At the end of the year the operational surplus will be paid to the farmers, which is called as **Price Difference/Bonus.**
- The State Government has identified (9,899) to promote Mahila Dairy Sahakara Sanghalu (MDSS) under AP Co-operative Societies Act 1964.
- The State Government has decided to support the MDSS for construction of buildings @ Rs 16.90 Lakhs for establishment of Milk Collection Centers /Bulk Milk Cooling Units (BMCU) at an estimated cost of Rs 1,672.00 Crores.
- APDDCF was permitted to mobilize funds to a tune of Rs 1362.22 Crores under Dairy Infrastructure Development Fund through NCDC.
- Software application (both web & mobile) were developed in order to ensure efficient procurement in a transparent manner.
- The farmers will get payment directly to their bank accounts online once in 10 days.
- The operations of AMUL in the first phase started in 400 villages of YSR Kadapa, Chittoor & Prakasam districts and Amul is planning to start its operations in the entire state shortly.
- Upon comparison of the milk procurement price being paid by private dairies in AP with that of Amul price, the farmers are able to get better price than what they are getting from private dairies with an extra benefit of Rs.7 per litre for Buffalo Milk and Rs.3 to Rs.5 per litre for Cow Milk
- Farmers will be able to get technical and input supply services in addition to the guidance on cattle management besides veterinary health care services. The farmers will be educated on clean milk production practices which will help to produce quality milk that can compete international/FSSAI standards.

Milk price paid to farmers by various dairies

Type of Milk	Milk Quality	Private Dairy *		Amul Price Rs. Per Litre	Difference in Rs.
		Name	Price Per Litre in Rs.		
Buffalo Milk	6% Fat & 9% SNF	Heritage	33.60	39.00	5.40
		Dodla	34.20	39.00	4.80
	10% Fat & 9.0% SNF	Jersey	34.80	39.00	4.20
		Sangam & Heritage	58.00	64.97	6.97
		Jersey	60.00	64.97	4.97
Cow Milk	3.5% Fat & 8.5% SNF	Heritage	23.12	28.00	4.88

***Observation based on field survey**

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI): అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యుల బాధ ఏమంటే ఏపీ-అమూల్ ప్రాజెక్ట్ గురించి చర్చ ఉంది. చర్చించాలని వారే నిన్న కోరారు. నిన్న కోరి ఈరోజు సభను స్టాల్ చేయడం, మొత్తం హెరిటేజ్, అందులో జరుగుతున్న తప్పులు గానీ, రైతుల్ని ఏవిధంగా దోచుకుంటున్నారు. ఇన్నాళ్లు రైతులకు

తెలిసిపోతుందనే భయంతో సభను స్టాల్ చేయాలని, చర్చ జరగకుండా చేయాలనే దురుద్దేశంతో చేస్తున్నారు. హెరిటేజ్‌లో జరుగుతున్న తప్పులు బయటకు రాకుండా, వాటిలో పాపాలు బయటికి తెలియకుండా ఉండడం కోసం సభ జరగకుండా అడ్డుకుంటున్నారు. చర్చిస్తారో, బయటకు వెళ్లిపోతారో వాళ్లనే డిసైడ్ చేసుకోమని చెప్పండి అధ్యక్ష. కాదూ, కూడదు అంటే suspension motion move చేస్తాం. Sir, with your permission, I beg to move:

(Interruptions continued)

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for today."

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Ramakrishna Babu Velagapudi
3) Dr. Sree Balaveeranjaneya Swamy Dola
4) Sri Bendalam Ashok
5) Dr.Rama Naidu Nimmala
6) Sri Samba Siva Rao Yeluri
7) Sri Ramaraju Manthena
8) Sri Satya Prasad Anagani
9) Sri V.Jogeswara Rao
10) Sri Butchaiah Chowdary Gorantla

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for today."

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Ramakrishna Babu Velagapudi
3) Dr. Sree Balaveeranjaneya Swamy Dola
4) Sri Bendalam Ashok
5) Dr.Rama Naidu Nimmala
6) Sri Samba Siva Rao Yeluri
7) Sri Ramaraju Manthena
8) Sri Satya Prasad Anagani
9) Sri V.Jogeswara Rao
10) Sri Butchaiah Chowdary Gorantla

(Pause)

The motion was adopted and the Members were suspended from the service of the House for today Session, 4th November, 2020.

(Interruptions continued)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): దయచేసి మీరు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) సభను విడిచి పెట్టి బయటకు వెళ్లాలి because you are all suspended. సభ్యులు సభ్యుల మాదిరి వ్యవహరిస్తే బయటకు పంపాల్సిన అవసరం లేదు. For everything you are coming to the Podium and creating pandemonium.

(Interruptions continued)

మిమ్మలను సస్పెండ్ చేయడం నాకు సరదా కాదు. సభ సజావుగా నడిపించడం కోసం నా ముందు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది ఒక్కటే. దయచేసి సభను విడిచిపెట్టి బయటకు వెళ్లండి. Leave the House.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఒక ప్లాన్ ప్రకారం, ఉద్దేశపూర్వకంగా ఈ సభలో రోజా ఏదో రకంగా హడావిడి చేసి, సభలో గందరగోళం సృష్టించి తప్పించుకునే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ప్రజా సమస్యలపై చర్చించే శ్రద్ధ లేకుండా కేవలం వారి స్వప్రయోజనాల కోసం సభను విడిచిపెట్టి వెళ్లిపోయే కార్యక్రమం చేస్తున్నారు. నిన్న సహకార చట్టాలు, జగనన్న చేయూత, డెయిరీ, ఏపీ-అమూల్ భాగస్వామ్యం గురించి మాట్లాడినపుడు చర్చ కావాలన్నారు. వారు అడిగిన ప్రకారం చర్చ చేద్దామని ఈరోజు సభ బిజినెస్‌లో పెట్టి చర్చ తీసుకున్న కూడా దానిపై చర్చించడానికి ఇష్టం లేక, చర్చలో దొరికిపోతామనే భయంతో ఇవాళ డ్రామ చేసి వెళ్లిపోతున్నారు.

నరేగ బకాయిల గురించి మాట్లాడుతున్నారు. ఎన్నికలు జరగడానికి రెండు నెలల నుంచి పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు, చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఎంతెంత చెల్లించారని లెక్కలు తీస్తే వీళ్ల బండారం బయట పడుతుంది. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు పేమెంటు ఇవ్వడం ఆనాడు మానేసి, పెద్ద అవసరాల కోసం పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులన్నీ చెల్లించారు. ఏదో ప్రేమ వారికే ఉన్నట్లుగా, ఆత్మహత్యలు ఆపాలంటూ మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): దానిపై విచారణ జరుగుతుంది కదా!

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): నీరు-చెట్టు పథకం కింద నిధులు పెద్దయెత్తున దుర్వినియోగం అయ్యాయని చాలా ఫిర్యాదులు వచ్చినపుడు విజిలెన్స్ విచారణ వేశారు. ఆ నివేదిక రావాలి, వచ్చిన తరవాత సాధ్యాసాధ్యాలు చూసి, పరిస్థితులనుబట్టి చెల్లింపులు జరుగుతాయి. దురదృష్టం ఏమంటే ప్రతిపక్షానికి ఇవేమి అక్కరలేదు. రోజు ఒక అజెండా, తప్పించుకొని తిరగడానికి ఒక డ్రామా కావాలి. ఇప్పుడు బయటికి వెళ్లి మీడియా ముందుకెళ్లి డ్రామాలు చేస్తారు.

ఈరోజు న్యూస్ పేపర్లో చూస్తే సంకెళ్లు వేసుకొని ఫోటో తీయించుకున్నారు. సంకెళ్లు వేయించుకోవాలని సరదాగా ఉందనుకుంటాను. రాష్ట్రంలో ఎటువంటి అరాచకాలు జరుగుతున్నాయి, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు వచ్చాయో మాకు అర్థం కావడం లేదు. మేము సభకు వస్తుంటే అమరావతి శిబిరం దగ్గర నినాదాలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ ఒక orchestrized drama, ఏ రోజు ఏ డ్రామా చేయాలో ప్లాన్‌గా వస్తారు. మనసులో మాట గురించి నిన్ననే నేను చెప్పాను. ప్రతిరోజూ మనల్ని మనం మార్కెట్ చేసుకోవాలనే వ్యూహం కావాలని ప్రతిపక్ష నాయకుడు రాసుకున్నాడు. ప్రతిరోజు తెలుగుదేశం పార్టీ మార్కెట్ చేసుకునే వ్యూహం తప్ప, ఏరోజూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే పరిస్థితిలో ఉండడం లేదు. గత మూడు నాలుగు రోజుల నుంచి కొన్ని టీవీ ఛానల్స్‌లో వస్తున్న స్టోరీలు, కొన్ని న్యూస్ పేపర్లల్లో రాస్తున్న కథనాలు చూస్తే అక్కసు, బాధ ఏవిధంగా ఉందో అర్థమవుతుంది. ప్రతిపక్షం ఏమి అడిగినా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మేమందరం సబ్జెక్ట్ మాట్లాడుతుంటే తట్టుకోలేకపోతున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న Direct Benefit Transfer (DBT) గురించి మాట్లాడినపుడు అన్ని పథకాల గురించి చాలా విపులంగా వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, ఒక సంస్కరణ తీసుకొచ్చేవిధంగా డిబేట్ చేస్తుంటే ప్రతిపక్షానికి రుచించడం లేదు.

పోలవరం ప్రాజెక్ట్ గురించి వివరించేటప్పుడు చిన్న పిల్లలకు అర్థం అయ్యేలా గతంలో ఏమి జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతుంది, ఎవరు తప్పు చేశారు చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి, మా తండ్రి గారు ప్రారంభించారు, నేను పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు.

ఉ.10.50

ఏ కీలకమైన సబ్జెక్టుపైన కూడా ప్రతిపక్షం వారు చర్చలో పాల్గొనడం లేదు. పైగా 40సంవత్సరాల ఇండస్ట్రీ, 14సంవత్సరాలు ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబునాయుడుగారు పోడియంలో బైఠాయించారు. ఇది ఒక దుస్సంప్రదాయం. నాకు తెలిసి ఈ అసెంబ్లీ చరిత్రలో ఒక ప్రతిపక్ష నాయకుడు పోడియంలో
బైఠాయించడం ఇదే తొలిసారి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఆరోజు తెలంగాణ, ఆంధ్ర ఉద్యమాల గొడవలు నడుస్తున్నప్పుడు కూడా ఎవరు, ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా పోడియం వరకూ వెళ్లి బైఠాయించిన పరిస్థితి లేదు. సభ్యులు వెళ్లి అభ్యంతరాలు చెప్పారు కానీ, ఆరోజున ప్రతిపక్ష నాయకుడు వచ్చి కూర్చోలేదు. కానీ, ఇవాళ దురదృష్టం ఏమిటంటే వాళ్లు ఏమి చేయాలి, ఎలా చేయాలి అనేవి ఆయనే వారి సభ్యులకు నేర్పిస్తున్నారు. ఏవిధంగా సభను పక్కదారి పట్టించాలనేది నేర్పిస్తూ, పైగా మీడియాలో వారికున్న అండ, వీటన్నింటినీ చూసుకొని ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇవాళ చాలా కీలక మైన సబ్జెక్టుల పైన చర్చకు మీరు అనుమతి ఇచ్చారు. కరోనాపైన, డెయిరీ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ

మీద చర్చించడం మానేసి కచ్చితంగా హెరిటేజ్ బండారం బయట పడే అవకాశం ఉంటుందేమో అని వారు ఈ సభ నుంచి బయటికి వెళ్లిపోవడం చూశాం. నిన్న చూశాం, ఈరోజు కూడా చూశాం. ఇది చాలా దురదృష్టం. మీ చైర్ దగ్గరికి వచ్చి, వేలు చూపించి మిమ్మల్ని బెదిరిస్తున్నారు. అంటే ఎలా అయిపోయిందంటే ఉన్న పది మందిమే అయినా, 15మందిమి అయినా, మేము ఏదైనా చేయగల్గుతాం అనుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారితో ఢీ అంటే ఢీ అని మేము మీడియాలో చూస్తున్నాము. అసలు చంద్రబాబునాయుడుగారు ఒక్కరే ఏ సబ్జెక్టు మీద ఎన్ని నిమిషాలు మాట్లాడారో చూస్తే తెలుస్తుంది. మరి ఢీ అంటే ఢీ ఏమిటి? సబ్జెక్టులో ఢీ అంటే ఢీ అనవచ్చు కానీ ఆయన పోడియంలో బైఠాయించి ఢీ అంటే ఢీ అంటారు. మాకేమి అర్థం కావడం లేదు. ఈ ఐదు రోజుల సభలో ప్రతిరోజు కూడా గందర గోళం సృష్టించి ఏ రకంగానూ ప్రజా సమస్యలను సభలో లేవనెత్తకుండా పారిపోయిన పరిస్థితులు వాళ్లు ఐదు రోజులు చేసుకున్నారు. ఈ ఐదు రోజుల సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష పార్టీగా వారు వ్యవహరించిన తీరు తీవ్రమైన ఆక్షేపణీయమైన పద్ధతిలో వాళ్లు వ్యవహరించారు. భవిష్యత్తులో ప్రతిపక్ష నాయకుడు ఇలా పోడియంలోకి వచ్చి బైఠాయించడం వంటివి లేకుండా మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఒట్టిపుణ్యాన ఏవిధంగా బయటికి వెళ్లిపోయి అల్లరి చేద్దామనే తప్ప ఈ సబ్జెక్టు చర్చకు రాకూడదనే ప్రయత్నం చేశారు. ఆయన స్పీకర్‌గారి సీటు దగ్గరకు వచ్చి వేలు చూపించి బెదిరిస్తారు. వాళ్ల సభ్యులు ఇక్కడ నుంచి బెదిరిస్తారు. కౌన్సిల్ లోకి వెళితే అక్కడ బెదిరిస్తున్నారు. మాట్లాడకూడని మాటలతో రెచ్చగొడుతున్నారు. మేము మాట్లాడితే మైకులో వినిపిస్తుంది కానీ వారు మాట్లాడింది మైకులో వినిపించడం లేదు. అబద్ధాలు, వండి వార్చిన కథనాలు. అసలు చాలా భయంకరంగా ఉంది. దయచేసి, రాబోయే సమావేశాలకు అయినా సరే వాళ్ల బుద్ధి మార్చే విధంగా ఏమైనా చేయాలని కోరుకుంటున్నాను. ప్రజా సమస్యలన్నింటినీ మనం చర్చించి, ఏవేవి చేస్తుందో ప్రభుత్వం చెప్పాలి. మొన్న కూడా మార్షల్స్‌ని కొట్టి పైగా మళ్లీ మీకు తీర్మానం ఇచ్చారు. ఇవాళ పత్రికల్లో చూస్తే గౌరవ ముఖ్యమంత్రి గారి మీద, నామీద కూడా మీకొక పిటిషన్ ఇవ్వబోతున్నట్టుగా వార్తలు వచ్చాయి. ప్రివిలేజెస్, హక్కులు వారికే ఉంటాయి, ఉల్లంఘన వాళ్లే చేస్తారు, వాళ్లే రాసుకుంటారు. ఇప్పటికీ సర్వాంతర్యామి నేనే అనుకునే పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత పనిచేస్తోన్న విషయాన్ని ఈ సభలో మేమంతా ఖండిస్తున్నాం. ఈ ఐదు రోజుల్లో వారు చేసిన దానిపై తప్పకుండా సభ అభిప్రాయాన్ని కూడా తెలియజేయాలని కోరు కుంటున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): గడచిన నాలుగు రోజులుగా అంటే ఈరోజు ఐదవ రోజు. ప్రతిపక్ష సభ్యులు వాళ్ల వాదనను వినిపించుకోవచ్చు. ప్రతిపక్షం ఉన్నదే అందుకోసం. నియమ నిబంధన లకు లోబడి సభ సంప్రదాయాల్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటుంది. వాళ్ల అభిప్రాయాలు చెప్పుకో వడంలో తప్పు లేదు. అది వాళ్ల హక్కు. There are certain procedures and conventions. Customs deviate అయి, ప్రతిరోజు ప్రభుత్వ బిజినెస్‌కు అడ్డుతగులుతూ, పాండిమోనియం క్రియేట్ చేయడం చాలా దురదృష్టకర పరిణామం. ప్రతిపక్షంలో ఉన్న చాలా మంది సభ్యులు అనుభవజ్ఞులు,

సమావేశాలలో ఏవిధంగా మెలగాలో కూడా తెలిసిన వ్యక్తులు. కానీ ఆ విధంగా వారు వ్యవహరించడం చాలా బాధాకరం. వారికి తెలియని విషయమేమిటంటే ఇక్కడ ప్రభుత్వానికి పాండిమోనియం క్రియేట్ చేస్తే అది వార్తల్లో ఇష్యూ అవుతుంది, దానిని చూసి మురిసిపోవచ్చు అని అనుకుంటున్నారు తప్ప, ఇక్కడ నిర్వహించే విధులను ప్రజలు సున్నితమైన కోణంలో మనల్ని గమనిస్తున్నారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసలను ప్రజలు గమనిస్తారు. మన శబ్దాలను, గుండె చప్పుళ్లను కూడా వింటారు. కాకపోతే మనతో విభేదించరు. అవసరం వచ్చినప్పుడు వాళ్ల నిర్ణయాన్ని ప్రకటిస్తారు. ఈరోజు ప్రతిపక్షం చేసిన చర్య అత్యంత హేయమైనది, హీనమైనదని సభాపతిగా బాధతో ఈ వ్యాఖ్యానం చేస్తున్నాను. చాలా బిల్లులు ఉన్నాయి. ఈ బిల్లులన్నీ సభలో ప్రవేశపెట్టిన తరవాత ప్రతిపక్షం కూడా బిల్లుల చర్చల్లో పాల్గొని, వాళ్ల నిర్ణయం కూడా చెప్పాలి. వాళ్ల వాదనను కూడా బలంగా వినిపించమనండి, మనం కాదని అనడం లేదు. మాట్లాడేందుకు సమయం ఇస్తే దానిని పొలిటికల్‌గా లీడ్ చేస్తారు, Poke చేస్తారు. గమనిస్తున్నాను. దాని వల్ల ఇక్కడున్న ట్రెజరీ బెంచ్‌వాళ్లు కూడా shout చేస్తున్నారు. సభకు సహకరించాలి. ఈ విధంగా చేయడం కరెక్టు కాదు. ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన రోజు చాలా మానసికంగా మదన పడుతుంటాను. గౌరవ సభ్యులు ఎందుకు ఈవిధంగా బిహేవ్ చేస్తున్నారో, వాళ్లను ఈరోజు సస్పెండ్ చేశామే, సస్పెండ్ చేశామే అని నాకు ఒక్కొక్కసారి నిద్ర కూడా పట్టదు. కానీ వాళ్లకు అది లేదు. సస్పెండ్ అయిపోదాం అని వారికి ఉంటే నాకు ఇక ప్రత్యామ్నాయం లేదు, సభను నడిపించాలి, ఈరోజు బిజినెస్‌లో ఎన్నో బిల్లులు ఆమోదం పొంది చట్టాలు కావాలి. సువిశాల ప్రజా ప్రయోజనాలను పరిరక్షించే దిశగా బిల్లులను చట్టాలు చేయాలి. సభను అడ్డుకొని పాండిమోనియం చేస్తే వారిని సస్పెండ్ చేసి సభను ముందుకు నడిపించాలి. నాకు అంతకంటే ప్రత్యామ్నాయం లేదు. విజ్ఞతతో వాళ్లను convince చేసే ప్రయత్నం చేసి success కావాలి, లేదా వాళ్లు convince కాకుండా పాండిమోనియం సృష్టిస్తే వాళ్లను సభ నుంచి బయటికి పంపించటమే నాకున్న ప్రత్యామ్నాయ మార్గం. కాబట్టి ఆ పరిస్థితిలో ప్రతిరోజు ఆ పని చేయాల్సి రావడం చాలా దురదృష్టకరం. విజ్ఞత కలిగిన, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా మనకిది మంచి సంప్రదాయం మాత్రం కాదు. అంతవరకు నేను చెప్పగలను. మనకు Ethics, Privileges Committees ఉన్నాయి. వాటిద్వారా నియమావళి కొన్ని నియమ నిబంధనలను కఠినతరం చేసేందుకు కొన్ని సవరణలు తీసుకురావలసి ఉందని భావిస్తూ వీటిని సభ ముందు పెడుతున్నాను. మీరందరూ దీనికి అనుమతిస్తే సభను సజావుగా నడిపించడానికి కావలసిన కొన్ని నిర్ణయాలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఈరోజు కరెక్టుగా వెళితే మనకు సవరణలు అవసరం లేదు. కానీ నేడు ఆ పరిస్థితి లేదు. అందుకే సభను, గౌరవ సభానాయకులను అభ్యర్థిస్తున్నది, అప్పీలు చేస్తున్నది ఏమంటే ఈ సభ అనుమతిస్తే భవిష్యత్తులో శాసనసభ సమావేశాలు సజావుగా సాగేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు ఎథిక్స్, ప్రివిలేజెస్ కమిటీలను సమావేశపరుచుకొని, సభను పకడ్బందీగా నడిపించగలిగే కొన్ని అంశాలను పరిశీలనలోకి తీసుకునేందుకు సవరణలు చేసుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. దీనిని సభ ముందు పెడుతున్నాను. సభ ఆమోదిస్తే తప్పనిసరిగా ముందుకు వెళతామని తెలియజేసుకుంటున్నాను.

ఉ.11.00

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు చంద్రబాబునాయుడు గారు సభలో ఉంటారేమో, కనీసం ఈరోజు అయినా ఆ పెద్దమనిషి సభలో ఉంటే అమూల్ టాపిక్ చర్చకు వస్తుంది. ఏ రకంగా రైతులకు, అక్కా-చెల్లెమ్మలకు అమూల్ మంచి చేస్తుంది. అటువంటి మంచి చేసే కార్యక్రమాన్ని ఒక నాయకుడిగా మెచ్చుకోవలసింది పోయి, దానిని స్వాగతించాల్సింది పోయి, దానిని కూడా వాళ్లు ఏరకంగా వక్రీకరించి అడ్డుకుంటున్నారో, వాళ్లు ఏ స్థాయికి దిగజారి మాట్లాడతారో చూద్దామని అనుకున్నాను. అమూల్‌తో partnership వల్ల ఏ రకంగా అక్కా-చెల్లెమ్మలకు మేలు జరుగుతుంది. పాలధరల్లో ఏ రకంగా రేట్లు పెరుగుతాయి. ఏ రకంగా అమూల్ అధిక రేట్లు ఇచ్చి కొనుగోలు చెయ్యడమే కాకుండా, వాళ్లు సంపాదించే లాభాల్లో బోనస్ రూపంలో సంవత్సరానికి రెండుసార్లు మళ్లీ ఈ పాలు పోసే అక్కా-చెల్లెమ్మలకే రీ-డిస్ట్రిబ్యూట్ కూడా చేస్తారు. అంత గొప్ప కార్యక్రమం అమూల్ చేస్తున్నప్పుడు అవన్నీ చంద్రబాబునాయుడుగారికి అర్థం అయ్యేట్టుగా చూపించి ప్రజలకు చంద్రబాబునాయుడు గారు చేస్తున్న మోసం, అన్యాయం అర్థమవుతాయి అని అనుకున్నాను. ఆయనకు కుళ్లు, కుట్ర రాజకీయాలు ఎక్కువ కాబట్టి ఆ పరిస్థితి రాకూడదు అని ఏకంగా పోడియం దగ్గరకు వాళ్ల ఎమ్మెల్యేలు రావడం, ఒక aspect లో అయితే ఏకంగా పోడియం దాటి మీ చైర్ దగ్గరకు వచ్చి మీమీద పడే పరిస్థితిలోకి కావాలని తన ఎమ్మెల్యేలను పంపించి ఒక పద్ధతి ప్రకారం తను సస్పెండ్ చేయించుకోవడం, ఆ సస్పెన్షన్ తరవాత ఆయన బయటకు వెళ్లి ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవి-5 ద్వారా ఒక అబద్ధాన్ని వక్రీకరించి నిజం కాకపోయినా అబద్ధాన్ని నిజంగా ఎలా చూపించాలో అందులో వాళ్లు అంతా దిట్టలు. అమూల్ టాపిక్ పైన అయినా చంద్రబాబునాయుడు గారు ఉంటే కాస్త చెబుదామని అనుకున్నాను. ఈరోజు ఈనాడు పేపర్ (ఈనాడు పత్రికను సభకు చూపిస్తూ) ఈ పేపర్ చూస్తే ఈ పేపర్‌కు అసలు ఈనాడు అని పేరు పెట్టుకుని అసలు ఈ పేపర్‌కు క్రెడిబిలిటీ ఉందా అని నాకు అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని అబద్ధం అని తెలిసి దాన్ని ప్రజలకు చెప్పిన అబద్ధాన్ని వందసార్లు చెప్పి చెప్పి అది నిజంగా మార్చవచ్చు అన్న గోబెల్స్ ప్రచారానికి సాక్ష్యం ఈనాడు లాంటి పేపర్. ఈనాడు ఏ స్థాయిలో దిగజారిపోయి ప్రచురిస్తున్నారు అన్న దానికి నిదర్శనం ఇది. దానిలో 'పెన్షన్-టెన్షన్', 'బీసీలు అంటే జగన్‌కు అంత చులకనా' అని చంద్రబాబునాయుడు గారు అన్నారు అని, 'పెన్షన్, చేయూత పై సీఎం చెప్పినవి అన్నీ అబద్ధాలే' అని చంద్రబాబునాయుడు గారు అనడం దానిని కూడా పెద్ద హెడ్డింగ్‌తో రాయడం. ఎన్నికలకు ముందు ఏమి జరిగింది? ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి పెట్టాం? ఆ తరవాత ఏమి చేస్తున్నాం అని ఏకంగా వీడియో క్లిప్పింగ్స్ వేసి చూపిస్తే కనీసం వాళ్ల కళ్ల ముందర ఎవరు చూసినా కూడా దానిని కరెక్టే కదా ఇది నిజం కదా అని ఎవరికైనా అనిపించే పరిస్థితిలో అది నిజం అని తెలిసి కూడా దానిని అబద్ధంగా ప్రొజెక్ట్ చేస్తూ ఈ విధంగా పతాక శీర్షికల్లో ఒక పేపర్ అమ్ముడు పోతే నిజంగా రేపొద్దున్న వాళ్లకు విశ్వసనీయత ఉంటుందా అని అడుగుతున్నాను. ఇదే పెన్షన్ల గురించి రాశారు కాబట్టి ఆ టాపిక్ గురించి మళ్లీ ఒకసారి ప్రజెంటేషన్

ద్వారా చూపిస్తాము. నిజం ఏమిటనేది కనీసం యావత్ రాష్ట్రం అంతా తెలుసుకోవాలి, చూడాలి. ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఒక టీవీ-5లాంటి పత్రికలు, ఒక చంద్రబాబునాయుడు గారు వీళ్లందరూ కలిసి ఏ రకంగా అబద్ధాలను నిజం చెయ్యాలి అని చెప్పి ఏరకంగా అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. ఏ రకంగా వీళ్లంతా అమ్ముడు పోయి ఒక పార్టీని బలపరచడం కోసం వీళ్లంతా అడుగులు వేస్తున్నారు అనేది ప్రజలందరికీ కూడా తెలియాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, ఒక్కసారి మీరు అనుమతిస్తే టీవీ స్క్రీన్‌ను వాడుకుంటాము. చంద్రబాబునాయుడు గారు పెన్షన్‌ను రూ.1000 నుంచి రూ.2000 లు పెంచుతూ ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారు అనేది ఒక్కసారి చూపిస్తాను.

(స్క్రీన్‌పై జీవో నెం.13 కు సంబంధించిన డిటైల్స్ ప్లే చేశారు)

వాళ్లు ఇచ్చిన జీవో.ఎమ్.ఎస్.నెం.13 ఇచ్చిన తేదీ **sequence of events** ఒక్కసారి 25.01.2019న. ఏప్రిల్‌లో ఎలక్షన్స్. ఈ పెద్దమనిషి జీవో ఇచ్చింది 25.01.2019 అది కూడా జనవరి చివర్లో. అంటే అండర్‌లైన్ చేసిన లైన్ ఒకసారి చూడండి. **Government have decided to enhance the scale of pension from Rs.1000 to Rs.2000 per month.** అధ్యక్షా, మొత్తం 4 సంవత్సరాల 10 నెలలు ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం ఎన్నికలకు రెండు నెలల ముందు మాత్రమే రూ.1000లను రూ.2000లకు పెంచి క్రెడిట్ తీసుకోవడం అనేది మోసం కాదా, అబద్ధం కాదా, అన్యాయం కాదా అని అడుగుతున్నాను. ఇది ఈనాడుకు, ఆంధ్రజ్యోతికి, టీవీ-5కు కనపడదా అని అడుగుతున్నాను. రెండవది ఇదే పెద్దమనిషి చంద్రబాబునాయుడుగారు ఆయన హయాంలో పెన్షన్లు ఎంత ఇచ్చేవారు అనేది ఒకసారి గమనించమని చెప్పి సవినయంగా అడుగుతున్నాను.

(టీవీ స్క్రీన్‌పై **monthly pensions disbursement details** సభలో ప్రదర్శించారు)

అక్టోబర్-2018లో అంటే ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు ఆయన ఇస్తున్న పెన్షన్ల సంఖ్య 45,98,000 **to be precise.** ఎన్నికలకు వెళ్తున్నామని తెలిసి ఆ తరవాత జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే అప్పుడు పెన్షన్ల సంఖ్య పెంచారు. పెంచి దానిని 51,00,000లకు తీసుకువచ్చారు. తన హయాంలోనే 6,00,000 మందికి పెన్షన్లు రావడం లేదు, అర్హత ఉండి కూడా ఇవ్వడం లేదు అని తనకు తెలుసు. తెలిసి 4 సంవత్సరాల 6 నెలలు పూర్తిగా వాళ్లను పట్టించుకోకుండా వదిలేసి ఆ తరవాత ఎన్నికలల్లో లబ్ధి పొందాలనే దురుద్దేశంతో ఎన్నికలకు ఆరు నెలల ముందు నుండి పెంచడం మొదలు పెట్టారు. జనవరి నుంచి అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ అంటే నాలుగు నెలల ముందు. నాలుగు నెలల కోసం మాత్రమే సంఖ్యను పెంచారు. ఇది అన్యాయం కాదా?ఇది మోసం కాదా? ఇది అబద్ధం కాదా? ఇది ధర్మమేనా? ఇది ఈనాడుకు, ఆంధ్రజ్యోతికి, టీవీ-5కు కనిపించదు. ఇంత దారుణంగా ఎన్నికలకు ముందు రూ.1000ని రూ.2000 చేస్తారు. ఎన్నికలకు నాలుగు నెలల

ముందు పెన్షన్ల సంఖ్యను 45లక్షల నుంచి 51 లక్షలకు ఎన్నికలకు నాలుగు నెలల ముందు చేస్తారు. అదే మన ప్రభుత్వం ఈరోజు ఎన్నికలు లేవు. ఎన్నికలకు ఇంకా చాలా సంవత్సరాల సమయం ఉంది.

ఉ.11.10

అయినా కానీ ఒకసారి మనం ఈరోజు ఎంత ఇస్తున్నామో గమనించాలి. 59,54,000 పింఛన్లకు రూ.1448కోట్లు పంపిణీ చేస్తున్నాం. మనసు పేదవారిపై ఉంటే ఎలాంటి పాలన ఉంటుందనేందుకు ఇదొక నిదర్శనం. వారి ప్రభుత్వ హయాంలో వారు ప్రతి నెలా పింఛన్లకు ఎంత మొత్తం ఇస్తున్నారో గమనించాలని కోరుతున్నాను. వారి కాలంలో పింఛన్లకు చెల్లిస్తున్న మొత్తం సమారుగా రూ.550కోట్లు కూడా లేదు. ఇపుడు మా ప్రభుత్వం పింఛన్లకు రూ.1500 కోట్లు చెల్లిస్తున్నది. రూ.500 కోట్లు ఎక్కడ, రూ.1500కోట్లు ఎక్కడ? వాస్తవాలు ఇవైతే ఈ వాస్తవాలన్నీ తెలిసి కూడా వాస్తవాలను వక్రీకరించాలని, మోసం చేయాలని, సత్యదూరమైన మాటలు ఆడాలని ఈ పత్రికలు, టీవీలు ఈవిధంగా పనికట్టుకొని చేస్తుంటే వీరసలు మనుషులేనా అని అడుగుతున్నాను. ఎన్నికల సమయంలో పింఛన్ల గురించి నేనేమి అన్నానో కూడా ఒకసారి చూద్దాం. పెద్దమనిషి చంద్రబాబు నాయుడుగారు ఈనాడు పేపర్లో రాస్తూ పింఛన్లు, చేయూతపై సీఎం చెప్పినవన్నీ సత్యదూరమైన మాటను ఏరకంగా మొదటిపేజీలోనే వేశారు. పింఛన్లకు సంబంధించి ఎన్నికలకు ముందు మేం ఏమి చెప్పాం, ఎన్నికల ప్రణాళికలో మేం ఏం పెట్టామన్నది కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. ఎన్నికల సమయంలో నా ప్రసంగాన్ని, ఎన్నికల మేనిఫెస్టోలో మేం ఏమి పెట్టామో ఒకసారి టీవీలో ప్లే చేయాల్సిందిగా కోరుతున్నాను.

సభలో వీడియో ప్లే చేశారు.

"ప్రతి అవ్వ దగ్గరకు, ప్రతి తాత దగ్గరకు వెళ్లండి, ఆ అవ్వను, తాతను ఒకే ఒక మాట అడగండి. మూడు నెలల కింద మీకు ఎంత పింఛను వస్తుందని ఆ అవ్వను అడగండి. ఆ అవ్వ పింఛను ఇచ్చేవారు కాదని చెబుతుంది. లేకపోతే వెయ్యి రూపాయలు మాత్రమే ఇచ్చేవారు అని అవ్వ చెబుతుంది. అప్పుడు ఆ అవ్వను ఎన్నికలు రాకపోయి ఉంటే జగనన్న రెండు వేలు ఇస్తానని చెప్పకపోయి ఉంటే ఈ చంద్రబాబు రెండు వేల రూపాయలు ఇచ్చేవారా అని ఆ అవ్వను ఒకసారి అడగండి. ఆ అవ్వకు, తాతకు చంద్రబాబు నాయుడు చేసే మోసాలకు మోసపోవద్దు అని చెప్పండి. ఇరవై రోజులు ఓపిక పట్టు అవ్వా, అన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం, ఆ తరవాత ఆ పింఛనును మూడు వేల వరకు పెంచుకుంటూ పోతారని ప్రతి అవ్వకు చెప్పండి. "

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఏమి చెప్పారో ఒకసారి వినండి.

సభలో వీడియో ప్లే చేశారు.

"ఇవాళ్టి నుంచి ఎన్నికలు వచ్చాయి. ఇవాళ్టినుంచి రెండు నెలల కింద పింఛను ఎంత వచ్చేదని ప్రతి అవ్వను అడగండి. పింఛను వచ్చేది కాదు నాన్నా అని ఆ అవ్వ అంటుంది. లేకపోతే రెండు నెలల కిందటవరకు నెలకు వెయ్యి రూపాయలు ఇచ్చేవారని ఆ అవ్వ చెబుతుంది. అప్పుడు ఆ అవ్వను ఎన్నికలు రాకపోయి ఉంటే జగనన్న రెండు వేలు ఇస్తానని చెప్పకపోయి ఉంటే ఈ చంద్రబాబు రెండు వేల రూపాయలు ఇచ్చేవారా అని ఆ అవ్వను ఒకసారి అడగండి. ఆ అవ్వకు, తాతకు చంద్రబాబు నాయుడు చేసే మోసాలకు మోసపోవద్దు అని చెప్పండి. వారం రోజులు ఓపిక పట్టు అవ్వా, ఆ తర్వాత జగనన్న ముఖ్యమంత్రి అవుతాడని చెప్పండి. మీ మనవడు ముఖ్యమంత్రి అయిన తరవాత ఆ పింఛనును మూడు వేల వరకు పెంచుకుంటూ పోతారని ప్రతి అవ్వకు చెప్పండి. "

అధ్యక్షా, ప్రతి మీటింగ్‌లోనూ చెప్పింది ఏమంటే, రెండు వేల నుంచి మూడు వేల రూపాయలకు పెంచుకుంటూ పోతామని చెప్పాను. అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి రాశామో కూడా ఒకసారి గమనించమని కోరుతున్నాను. రెండే రెండు పేజీలున్న మా ఎన్నికల మేనిఫెస్టో ప్రతి గ్రామ సచివాలయంలోనూ కనిపిసుంది. ప్రతి చోటా ఈ ఎన్నికల మేనిఫెస్టో కనిపించే కార్యక్రమం చేస్తున్నాం. ప్రతి ఇంట్లోనూ మా మేనిఫెస్టో కనిపిస్తుంది. దానిలో పింఛన్ల గురించి మేం చెప్పిన మాట ఏమిటంటే, ప్రస్తుతమున్న పింఛను అర్హత వయస్సును 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గిస్తాం, అవ్వ తాతల పింఛనును మూడు వేల రూపాయలవరకు పెంచుకుంటూ పోతాం, ఎన్నికల సభల్లో ఏమి చెప్పామో, ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి పెట్టామో ఇపుడు కరెక్ట్‌గా దానిని అమలుచేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను రూ.2250 చేశాం, వచ్చే జూలైలో రూ.2500 చేస్తాం, ఆ తరవాత మరలా జూలైకి మరలా పెంచుతాం, ఎన్నికల సమయంలో పెంచడం కాకుండా ఎన్నికలకు వెళ్లే లోపల మూడు వేల రూపాయలకు పెంచుకుంటూ పోతామని ఏ మాట చెప్పామో కచ్చితంగా ఆ మాట ప్రకారం మా మేనిఫెస్టోను ఖురాన్‌గా, బైబిల్‌గా, భగవద్గీతగా భావించి చెప్పిన ప్రతి మాటా తూ.చా తప్పకుండా అమలుచేస్తుంటే, వాస్తవాలు మన కళ్లముందు ఈవిధంగా కనిపిస్తుంటే ఆ వాస్తవాలను ఎలా వక్రీకరించాలా అని ఆరాటపడే కార్యక్రమంలో భాగంగా సత్యదూరమైన మాటలు చెబుతున్నాడని చంద్రబాబు తెలిసి కూడా చంద్రబాబు చెప్పేవన్నీ నిజాలన్నట్లుగా, ప్రభుత్వం చేసేవి మోసాలన్నట్లుగా, సత్యదూరమైన మాట అన్నట్లుగా ఈ మాదిరిగా (ఈనాడు పత్రికను చూపిస్తూ) బిల్డప్ ఇచ్చి ప్రొజెక్షన్ ఇస్తుంటే అసలు ఇవి పేపర్లేనా అని అడుగుతున్నాను. ఈనాడు పేపర్ చదివితే ప్రజలకు ఏమైనా మంచి జరుగుతుందా అని ప్రజలందరూ ఆలోచించమని కోరుతున్నాను. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, టీవీ5 ఇలా అమ్ముడుపోయిన మీడియాద్వారా చంద్రబాబు నాయుడు రాజకీయాలు చేస్తుంటే కేవలం తనను, తన ఎల్లో మీడియాను నమ్ముకొని రాజకీయాలు చేస్తున్నారు.

జూలై 8న దివంగత నేత రాజశేఖరరెడ్డిగారి పుట్టినరోజున రూ.2500 పింఛను పెంచబోతున్నాం. మరలా సంవత్సరం అంటే 2022 జూలై 8న దివంగత నేత రాజశేఖరరెడ్డిగారి పుట్టినరోజున రూ.2750

పింఛను పెంచబోతున్నాం. 2023 జూలై 8న దివంగత నేత రాజశేఖరరెడ్డిగారి పుట్టినరోజున రూ.3000 పింఛను పెంచబోతున్నాం. ఇచ్చిన మాటలో ఏమాత్రం పొరపాటు లేకుండా ఒక మాట ఇస్తే ఆ మాటకు కట్టుబడి నిలబడే మనస్తత్వం ఉన్న మనుషులం. ఎక్కడా మోసాలు, అబద్ధాలు ఉండవు. ఇదే విధంగా చేయూత పథకం గురించి కూడా నిన్న సభలో చూపించాను. అసెంబ్లీలో అందరూ చూస్తుండగానే చేయూత విషయంలో ఎన్నికల సమయంలో ఏమి చెప్పామో, ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పామో అన్నది క్లియర్‌కట్‌గా నిన్న ప్లే చేశాం. క్లియర్‌కట్‌గా ప్లే చేసి సాక్ష్యాధారాలతో సహా చూపిస్తే పింఛను, చేయూతపై సీఎం చెప్పినన్నీ అబద్ధాలని ఈవిధంగా ఏరకంగా రాయగలుగుతారు? చేయూత పథకానికి సంబంధించి ఎన్నికల సమయంలో ఏమి చెప్పాం, ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పామో ప్లే చేయాలంటే మరో మూడు నాలుగు నిమిషాలు పడుతుంది, అది కూడా ఒకసారి చూపిస్తాను.

ఉ.11.20

అధ్యక్షా, ఈ రెండు విషయాల మీద రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టత రావాలి. ఎందుకంటే ఒక మనిషి ఈ మాదిరిగా అబద్ధాలు చెప్పిందే చెప్పి, చెప్పిందే చెప్పి నిజమని చెప్పి నమ్మించే ప్రయత్నం చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నప్పుడు ఆ మనిషి నైజం ఎలాంటిదన్నది ప్రజలందరికీ తెలియాలి. ఆయనను మోస్తున్న ఇలాంటి పేపర్లు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ.5 ఎలాంటివో వాళ్ల నైజం ఎలాంటిదో ప్రజలందరికీ తెలియాలి కాబట్టి ఒకసారి వై.ఎస్.ఆర్.చేయూత వీడియోను మీ అనుమతితో మరొకసారి సభలో ప్రదర్శిస్తాము.

(ఈ సందర్భంలో తేది.03.09.2018న పాదయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగ సభలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగును సభలోని ఎల్ఇడి తెరలలో ప్రదర్శించారు)

("వై.ఎస్.ఆర్.చేయూత అనే ఈ కార్యక్రమం గురించి ఇంతకు ముందు నేను అన్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కల పరిస్థితి గురించి నేను చెప్పాను. ఒకవారం రోజులు వీళ్లు పనులకు వెళ్లడం మానేస్తే, ఏదైనా జ్వరం వచ్చి వీళ్లు పనులకు పోలేని పరిస్థితి ఉంటే ఆ అక్కలు ఇంట్లో పస్తు పడుకునే పరిస్థితిలో ఉన్నారు. ఆ కుటుంబాల కోసం, ఆ అక్కల కోసం నేను చెబుతున్నాను. అప్పట్లో ఇటువంటి అన్యాయమైన పరిస్థితుల్లో అక్కలు ఉన్నారు కాబట్టి ఆ అక్కలకు తోడుగా ఉండాలంటే 45 సంవత్సరాలకే పింఛను ఇవ్వాలని ఆరోజుల్లో నేను చెబితే 45 ఏళ్లకే అక్కలకు పింఛను ఏమిటి అని వెటకారం చేశారు. 45 సంవత్సరాలకే పింఛను ఏమిటని వెటకారం చేసిన ఆ సూచనను కూడా పరిగణనలోకి తీసుకుని వై.ఎస్.ఆర్. చేయూత అన్న కొత్త పథకానికి నాంది పలుకుతున్నామని నేను ఇవాళ చెబుతున్నాను. ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా అమలు చేస్తామని మీ అందరికీ చెబుతున్నాను. ఇవాళ ఒక్కసారి మనమంతా వివిధ కులాలకు సంబంధించిన కార్పోరేషన్లు కావాలని అడుగుతాం. కార్పోరేషన్లు కావాలని ఎందుకు అడుగుతామో తెలుసా ఆ కార్పోరేషన్ల ద్వారా మనకేమైనా డబ్బులు వస్తాయేమో, ఆ కార్పోరేషన్ల ద్వారా మనకేమైనా మంచి జరుగుతుందేమోనని ఆశ. కానీ ఒక్కసారి వివిధ

కులాలకు సంబంధించిన కార్పోరేషన్ల పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఇవాళ కార్పోరేషన్ల పనితీరు ఏ విధంగా ఉందో తెలుసా లంచాలు తీసుకుని నచ్చిన వారికి మాత్రమే, నచ్చినంత మాత్రమే ఇచ్చే అన్యాయమైన పరిస్థితిలో ఉంది. ఇవాళ కార్పోరేషన్ల పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుసా? ఊరిలో వెయ్యి మంది ఉంటే కనీసం ఐదు మందికి కూడా డబ్బులు ఇచ్చే పరిస్థితి ఇవాళ లేదు. ఆ ఐదు మందికి కూడా ఎవరికి ఇస్తున్నారో ఎవరికీ తెలియదు. వాళ్లకు లంచాలు ఇస్తే, వాళ్లకు నచ్చితే, ఆ నచ్చిన వాళ్లకు మాత్రం లంచాలు తీసుకుని ఇచ్చే పరిస్థితి ఇవాళ కార్పోరేషన్లలో కనిపిస్తున్నది. ఆ ఇచ్చేది కూడా ఏమిటో తెలుసా? 20 శాతం లబ్ధిదారుడు భరించాలి, 30 శాతం సబ్సిడీ ఇస్తారు, 50 శాతం లోన్ ఇస్తారట. వాస్తవ పరిస్థితి ఏమిటో తెలుసా, ఆ 50 శాతం లోన్ ఎప్పుడూ రాదు. అవునా, కాదా? ప్రభుత్వం తరపున వచ్చే ఆ 30 శాతం సబ్సిడీ సొమ్ము కోసం ఏకంగా లంచాలు ఇవ్వందే ఇచ్చే పరిస్థితి లేదు. ఊరిలో వెయ్యి మంది ఉంటే ఐదు మందికి కూడా ఇవ్వని పరిస్థితుల్లో ఇవాళ కార్పోరేషన్ జరుగుతున్నది. వివిధ కులాలకు సంబంధించిన ఈ కార్పోరేషన్లను, ఇంత అధ్వాన్నమైన పరిస్థితుల్లో నడుస్తున్న ఈ వ్యవస్థలను కనీసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్లను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. ఈ కార్పోరేషన్లలో పారదర్శకంగా ప్రమాణాలు తీసుకుని వచ్చి 45 సంవత్సరాలు దాటిన ప్రతీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన ప్రతీ అక్కకు,ప్రతీ కుటుంబానికి అక్షరాలా రూ.75,000 ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాను. రెండవ ఏడాది నుంచి దశల వారీగా ఆయా కార్పోరేషన్ల ద్వారా పూర్తి పారదర్శకతతో ఎలాంటి లంచాలకు తావు లేకుండా ప్రతీ అక్కకు, ప్రతీ కుటుంబానికి అందేటట్లుగా చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. మొదటి ఏడాది ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామ సెక్రటేరియట్‌లు పెట్టబోతున్నాం. ఈ గ్రామ సెక్రటేరియట్లలో చేయబోయే కార్యక్రమం ఏమిటో తెలుసా, ప్రతీ గ్రామంలోనూ ఆ గ్రామానికి చెందిన 10 మంది పిల్లలకు అక్కడే ఉద్యోగాలిస్తాము. ఇవాళ పింఛన్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. రేషన్ కార్డు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. మరుగుదొడ్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఇల్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్‌మెంటు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఆరోగ్యశ్రీ కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఈ లంచాలు లేనిదే ఏ పని కూడా జరగని పరిస్థితి. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసి మీ గ్రామంలోనే గ్రామ సెక్రటేరియట్ తీసుకువస్తాను. మీ పది మంది పిల్లలకు మీ గ్రామంలోనే ఉద్యోగాలిస్తాను. రేపొద్దున మీకు పింఛన్లు కావాలన్నా, ఇల్లు కావాలన్నా, రేషన్ కావాలన్నా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు కావాలన్నా లేక వై.ఎస్.ఆర్.చేయూత పథకం కావాలన్నా ఎవ్వరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు. ఏ రాజకీయ నాయకుడి చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఏ కలెక్టర్ చుట్టూ తిరగాల్సిన పని లేదు. మీరు వెళ్లి అప్లికేషన్ పెట్టండి. అప్లికేషన్ పెట్టిన 72 గంటలలోనే మీకు ఉచితంగా వచ్చేట్లుగా చేస్తానని హామీ ఇస్తున్నాను. ఇందులో భాగంగానే మొట్ట మొదటి గ్రామ సెక్రటేరియట్ మొదటి సంవత్సరంలో తీసుకుని వచ్చి పెడతాం. రెండో సంవత్సరం పూర్తిగా లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో పూర్తి పారదర్శకంగా గుర్తించే కార్యక్రమం చేస్తాం. రెండవ ఏడాది నుంచి ప్రతీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కకు, ప్రతీ కుటుంబానికి మొత్తంగా రూ.75,000 వచ్చేట్లు, నాలుగు దశల్లో ఉచితంగా

ఇచ్చేట్లు చేస్తామని హామీ ఇస్తున్నాను. ఇవి ఆయా కార్పోరేషన్ల ద్వారా వై.ఎస్.ఆర్. చేయూత అన్న కార్యక్రమం ద్వారా చేస్తామని మీ అందరికీ చెబుతున్నాను".)

అధ్యక్షా, మేనిఫెస్టోలో కూడా వై.ఎస్.ఆర్.చేయూతకు సంబంధించి ఏమి పెట్టామని ఒకసారి చెబుతాను. (మేనిఫెస్టో కాపీ వీడియో క్లిప్పింగును సభలోని ఎల్ఇడి తెరలలో ప్రదర్శించారు)

అధ్యక్షా, మేనిఫెస్టోలో ఏమి పెట్టామన్నది మీ కళ్ల ముందే కనిపిస్తోంది. వై.ఎస్.ఆర్.చేయూత ద్వారా ప్రతీ బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ అక్కలకు తోడుగా ఉంటాము. ప్రస్తుత కార్పోరేషన్ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ అందరికీ మేలు జరిగేలా ఏ కొందరికో అరకొరగా ఇస్తూ అది కూడా లంచం లేనిదే ఇవ్వని పరిస్థితులను మారుస్తూ పారదర్శక ప్రమాణాలను తీసుకువస్తాం. 45 సంవత్సరాలు నిండిన ప్రతీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కలకు వై.ఎస్.ఆర్.చేయూత ద్వారా మొదటి ఏడాది తర్వాత దశల వారీగా రూ.75,000 ఆయా కార్పోరేషన్ల ద్వారా ఉచితంగా ఇస్తాము. ఎగ్జాక్ట్‌గా ఇదే విషయం మేనిఫెస్టోలో కూడా చెప్పాం. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఎక్కడ అబద్ధాలు చెప్పాము. ఎవర్ని మోసం చేశామని నేను అడుగుతున్నాను. ఇంత స్వచ్ఛతతో పాలన అందిస్తుంటే, ఇంత న్యాయంగా పాలన అందిస్తుంటే ఈర్ష్యతో, కేవలం తన వాళ్లకు సంబంధించిన మనిషి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోలేదన్న ఒకే ఒక్క బాధతో, కడుపు మంటతో, దుగ్ధతో ఈ మాదిరిగా మొహమాటం లేకుండా, ఈ మాదిరిగా పేపర్‌ను, టీవీలను నడుపుతున్నప్పుడు ఒక బాధ్యత ఉంది అన్న విషయం కూడా కనీసం మరచిపోయి ఈ మాదిరిగా చేస్తూ ఉంటే న్యాయమేనా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈరోజు 24,55,534 మంది అక్కలకు చేయూత అన్న పథకం ద్వారా రూ.4604 కోట్లు బటన్ నొక్కి నేరుగా వాళ్ల అకౌంట్‌లోకి డబ్బును ట్రాన్స్‌ఫర్ చేశాము.

ఉ.11.30

చెయ్యడమే కాకుండా ఆ అక్కలను ఈరోజు చెయ్యిపట్టుకుని నడిపిస్తున్నాము. ఆ అక్కలకు డబ్బులను ఇవ్వడమే కాకుండా ఆ డబ్బులకు ఒక దారి చూపిస్తున్నాము. ఆ డబ్బులతో ఆ అక్కలు recurring sustainable income సంపాదించే మార్గాలను చూపిస్తున్నాము. వాటి కోసమని ఎంఓయులు చేశాము. పెద్దపెద్ద కంపెనీలను తీసుకొచ్చాము. రిలయన్స్, ఐటీసీ, Hindustan Unilever, ప్రోక్టర్ అండ్ గ్యాంబల్, అమూల్, అల్లనా గ్రూపు ఇటువంటి పెద్దపెద్ద సంస్థలతో గవర్నమెంటు ఎంఓయులు చేసి, వాళ్లందర్నీ రాష్ట్రానికి తీసుకొచ్చి, వాళ్లందరితో ఈ అక్కచెల్లెమ్మలకు నేరుగా వ్యాపార లావాదేవీల పరంగా వారితో టైఅప్ చేసి, నేరుగా sustainable income వచ్చే విధంగా చేస్తున్నాము. అందులో భాగంగానే ఈరోజు దాదాపు 77 వేల రిటైల్ షాపులు గ్రామాల్లో కనిపిస్తున్నాయి. అక్కలకు మేలు చేసే విషయంలో వాళ్లంతా హిందుస్థాన్‌లివర్, ఐటీసీ, ప్రోక్టర్ అండ్ గ్యాంబల్‌కు సంబంధించిన సరుకులు, వాళ్లు డీలర్లుగా మారి సరుకులను అమ్ముకోవడం ద్వారా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడి బ్రతికే కార్యక్రమాలు జరుగుతున్నాయి. 4 లక్షల 69 వేల ఆవులు గేదెలకు సంబంధించిన యూనిట్స్‌ని,

ఒక్కొక్క యూనిట్‌లో ఒక ఆవు, ఒక దూడ లేదా కడుపుతో ఉన్న ఒక ఆవుగానీ గేదెగానీ, అటువంటివి నాలుగు లక్షల 69 వేల మంది అక్కలకు మేలు చేసే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక రెవల్యూషన్ తీసుకువచ్చే కార్యక్రమాలను చేసి, అమూల్ వారితో టైఅప్ చేసి ఇప్పుడు దొరికే పాల రేటుకన్నా ఎక్కువ రేటుకు అమూల్ కొనుగోలు చేసేటట్లుగా చూస్తున్నాము. అమూల్ సంస్థకు ఓనర్లు లేరు. ఆ సంస్థకు ఓనర్లు ఎవరో తెలుసా అధ్యక్షా? పాలు పోసే అక్కాచెల్లెమ్మలే అమూల్ కంపెనీకి ఓనర్లు. వాళ్ళ లాభాలను కూడా పెట్టుకోరు. అధిక రేటునిచ్చి కొనుగోలు చేయడమే కాకుండా, ఆ తర్వాత వాళ్ళు సంపాదించే లాభాల్లో కూడా సంవత్సరానికి రెండుసార్లు బోనస్‌ని ఈ అక్కచెల్లెమ్మలకు వెనక్కు ఇస్తారు. ఇంత మంచి సంస్థ ద్వారా టైఅప్ చేసి, అమూల్ కంపెనీని మన రాష్ట్రానికి తీసుకువచ్చి, 4 లక్షల 69 వేల మంది అక్కచెల్లెమ్మలకు మేలు చేసేటట్లుగా, వారితో పశువులను కూడా కొనుగోలు చేయించి, అమూల్ కంపెనీతో టైఅప్ చేయించి వారి చెయ్యిపట్టుకుని నడిపించే కార్యక్రమాలను చేస్తున్నాము. 2 లక్షల 49 వేల మేకలు గొర్రెలకు సంబంధించిన యూనిట్లు ఒక యూనిట్‌లో 14 ఆడవి ఒక మగది ఉంటాయి. అటువంటివి 2 లక్షల 49 వేల యూనిట్లను అక్కలకు డిస్ట్రిబ్యూట్ చేసి, అక్కలకు మేలు చేసే కార్యక్రమం చేస్తున్నాము. ఈ 24 లక్షల 55 వేల 534 మంది అక్కల్లో 6 లక్షల చిల్లర మంది వితంతువులు ఉన్నారు. వారికి వితంతు పింఛన్ ఇస్తున్నాము కదా అని ఈ చేయూతను ఎగరగొట్టలేదు. అటువంటి వాళ్లకు ఇంకా ఎక్కువగా మనం ఉపయోగపడాలని, అటువంటి వాళ్లకే ఇంకా ఎక్కువగా సహాయం చేయాలని, వాళ్ళు వితంతువులుగా ఉన్నారనే ఉద్దేశంతో వారికి వితంతు పింఛన్‌ను ఇవ్వడమే కాకుండా, చేయూత పథకం ద్వారా కూడా చెయ్యిపట్టి నడిపిస్తున్నాము. ఇంత మనస్సు పెట్టి ప్రతి పథకాన్ని కూడా అమలు చేస్తుంటే, ఈ మాదిరిగా ఒక దురుద్దేశంతో, ఈ మాదిరిగా రాస్తుంటే, ఈ మాదిరిగా చూపిస్తూ ఒక పథకం ప్రకారం చేస్తుంటే వీళ్లను మనుషులు అనాల్నా లేక ఏమనాల్నో ప్రజలే గమనించమని కోరుతున్నాను. ఇప్పటికైనా ప్రజలకు మంచి జరిగేలా వీళ్లలో మార్పు వస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పినిపె విశ్వరూపు(SRI PINIPE VISWARUPU): అధ్యక్షా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ఆవేదనతో న్యూస్ పేపర్లో రాస్తున్న రాతల గురించి, టీవీలో వస్తున్న కథనాల గురించి ఆయన పడుతున్న ఆవేదనను మా అందర్నీ కలిచివేసింది. ఉదాహరణకు మేమందరం వెళ్లి అనేక సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగాము. మీరు రూ.3 వేలు ఇస్తుమంటున్నారు కదా! రూ.3 వేలని ప్రకటించమని అడిగాము. ఎందుకంటే రూ.2 వేలను పెంచుకుంటూ వెళ్లి రూ.3 వేలు ఇస్తామంటున్నారు కాబట్టి మనం రూ.3 వేలు ఫిగర్‌ని ప్రకటిద్దామని మేము చాలా మంది శాసనసభ్యులం ఎన్నోసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాము. అప్పటికి ఇంకా మేము ఎంపిక కాలేదు. రూ.3 వేలు ఫిగర్ చెప్పమంటే, ఆయన ఎప్పుడు కూడా ఏదైతే మేనిఫెస్టోలో పెట్టామో, మీటింగ్‌లో చెప్పామో, ఫుల్‌స్టాప్ కామా కూడా తేడా లేకుండా ఒక్క చిన్న డీవియేషన్ కూడా లేకుండా, ఏది చెప్పారో అదే అమలు చేస్తున్నారు. ఇంత సిన్సియర్‌గా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి గారు,

చెప్పిన ప్రతి అంశాన్ని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి గారిని, వాళ్లెవరో క్రెడిబిలిటీలేని నాయకులు, అసలు నిజాయితీ అంటే తెలియని వ్యక్తులు, 650 హామీలను ఇచ్చి 6 హామీలను కూడా నెరవేర్చని నాయకులు మాట్లాడితే, దయచేసి ముఖ్యమంత్రిగారి లాంటి వ్యక్తులు బాధపడాల్సిన అవసరం లేదు. అంతెందుకు చేయూత పథకం విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో చెప్పారు. చేయూత కంటే ముందు తూర్పు గోదావరి జిల్లా బోర్డర్‌లో పింఛన్‌ని 45 సంవత్సరాలకు తగ్గిస్తానని చెప్పారు. మళ్లీ విశాఖపట్నం వెళ్లే సరికి వెంటనే దానిని సవరించుకుని, పోనీ పాదయాత్ర అంతా చేయూత క్రింద రూ.3 వేలు, 45 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని చెప్పలేదు. తూర్పు గోదావరి జిల్లాలో చెప్పి జస్ట్ బోర్డర్ మారిన మరుసటి రోజే, కేవలం నాలుగు రోజుల్లోనే స్పష్టంగా నేను 45 సంవత్సరాల వారికి పింఛన్ ఇస్తానన్న మాట వాస్తవం కానీ కేవలం 45 సంవత్సరాలకు పింఛన్ అంటే విమర్శలు వస్తున్నాయి కాబట్టి, నేను దానిని మార్చుకుని 45 నుంచి 60 సంవత్సరాల వ్యక్తులకు ఏమి రావడం లేదు కాబట్టి ఏదో ఒకటి చేయాలనే ఒక బృహత్తరమైన ఆలోచనతో ఆయన ఆలోచించి 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు వారికి చేయూత అనే ఒక అద్భుతమైన పథకాన్ని విశాఖపట్నంలో ప్రకటించి, చెప్పింది చెప్పినట్లు అమలు చేస్తుంటే, ఈరోజు కేవలం దురుద్దేశంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారనే బాధతో, జెలసితో, కుట్రతో కుతంత్రాలతో గౌరవ ముఖ్యమంత్రి గారి మీద ఈ పత్రికలు ఈ విధంగా రాస్తున్నాయి. ఈ అంశం మీద నాకంటే ధర్మాన ప్రసాదరావు గారి లాంటి సీనియర్ మాట్లాడితే చాలా క్లుప్తంగా రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుంది. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కలత చెందాల్సిన అవసరం లేదు. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు వివరించిన తీరును చూశాము. ఎంత మైన్యూట్‌గా ఎంత సూక్ష్మంగా అంటే ఎక్కడో గిరిజన మహిళలు, ఎస్సీ మహిళలు, ఎస్టీ మహిళలు, బడుగు బలహీన వర్గాల మహిళలు పూటకు తిండి లేని వాళ్లు, బాలింతరాళ్లుగా ఉంటే వాళ్ల గర్భస్త శిశువు ఎంత బాధపడతాడోనని, వాళ్లకు బ్రెయిన్ పెరగాలంటే ఏమేమి చేయాలని ఆలోచించి, సంపూర్ణ పోషణ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకం ద్వారా, ఇంతకు ముందు రూ.5.00 కోట్లను కూడా ఇవ్వకపోతే, ఆ పథకం క్రింద రూ.19 కోట్లను ఇచ్చి, వాళ్లు రెండు లక్షలు రెండున్నర లక్షల మందికి ఇస్తుంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు 25 లక్షలు, 30 లక్షల మంది బాలింతల గురించి ఆలోచించి, అంటే అంత మైన్యూట్‌గా కూడా ఆలోచించి అమలు చేస్తున్నారు. అంతేకాదు గోరుముద్ద పథకం గురించి ఆలోచిస్తే, మధ్యాహ్న భోజన పథకంలో ఇవాళ హాస్టల్లో, స్కూళ్లలో భోజనం చేసే వాళ్లంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు. వారి యొక్క ఆహారం గురించి కూడా ఆలోచించి గోరుముద్ద లాంటి పథకం విషయంలో ఏపూట వారికి ఏమి పెట్టాలి, వారికి విటమిన్స్ సరిగ్గా దొరకుతున్నాయా లేదా, వారి ఫుడ్‌లో ఐరెన్ సక్రమంగా ఉందా లేదా ఇలా అన్నీ ఆలోచించి ఇంత సూక్ష్మంగా ఆలోచిస్తున్న ముఖ్యమంత్రిగారు బహుశా భారతదేశ చరిత్రలో మళ్లీ మనం చూడబోమని తెలియజేస్తున్నాను.

గత శాసనసభలో బహుశా 2004 అనుకుంటాను. దివంగతనేత ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఒక అంశంలో ప్రతిపక్షాల వారు మాట్లాడారు. మాట్లాడితే, ఆయన

సమర్థించుకుని ఒకటి చెప్పారు. ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత 5 సంవత్సరాల కోసం హామీలిస్తాం, 5 సంవత్సరాల్లో చేసి చూపిస్తామన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ డీవియేషన్ కూడా లేకుండా, కామా ఫుల్‌స్టాప్ కూడా తేడా లేకుండా ఇంత స్వచ్ఛందంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నప్పుడు, చిత్తశుద్ధి ఉన్నప్పుడు, సిన్సియారిటీ ఉన్నప్పుడు, ఆవేదన ఉన్నప్పుడు, చేయాలనే తపన ఉన్నప్పుడు, సున్నిత మనస్తత్వం ఉన్న వాళ్లు చాలా బాధపడతారు. కానీ అటువంటి దున్నపోతులాంటి వ్యక్తులు, దున్నపోతుమీద వర్షం కురిసినా ఏమి కాదని, 650 హామీలనిచ్చి అందులో ఏ ఒక్క హామీని కూడా స్పష్టంగా అమలు చేయని అటువంటి నాయకులు మాట్లాడితే దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారి లాంటి సెన్సిటీవ్ నాయకులు అంత బాధపడాల్సిన అవసరం లేదని పేర్కొంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): అధ్యక్షా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలమైన మేమంతా ఈ రోజు సమాజంలో చాలా అణగద్రొక్కబడిన వాళ్లము. ఆర్థికంగా రాజకీయంగా అన్ని రకాలుగా మమ్మల్ని బాగా దెబ్బతీసిన పరిస్థితుల్లో మేము పైకి వచ్చాము. నిజంగా జగన్‌మోహన్‌రెడ్డిగారిని ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కులస్తులు జీవితాంతం మరువకూడదు. ఎందుకంటే పేదవాడ్ని కోటీశ్వరుడ్ని చెయ్యాలి, పేదవాడ్ని విద్యావంతుడ్ని చెయ్యాలి, పేదవాడు రాజకీయంగా ముందుకు రావాలి, పేదవాడు ముందుకొచ్చిన రోజే ఈ స్వాతంత్ర్యానికి అర్థం ఉందనే ఒక దృక్పథంతో పేదవాళ్ల పైన తపన పడుతూ, ఇటువంటి స్కీములను అమలు చేస్తుంటే, జగనన్నకి ఇంకా బాగా చేయాలనే తపన ఉందని సాక్షాత్తు స్పీకర్ గారి నోటి నుంచి కూడా రావడం జరిగింది.

ఉ.11.40

అధ్యక్షా, మీ నోటి ద్వారా కూడా వచ్చింది. ఇటువంటి స్కీములను పేద ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తుంటే జగనన్నకు మరింతగా పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలనే తపన ఉందనే మాట సాక్షాత్తు తమరే గౌరవ సభాపతి స్థానం నుండి సభకు తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రయోజనం చేకూరుతోంది. ఈ సందర్భంగా నేను కొన్ని ఉదాహరణలు చెప్పి ప్రధాన ప్రసంగానికి రాదలిచాను.

అమ్మఒడి పథకం ద్వారా ఎస్సీ కుటుంబానికి రూ.15 వేలు, అదే విధంగా ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ కుటుంబాలకందరికీ రూ.15 వేల చొప్పున సంవత్సరానికి ఒకసారి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతోంది. వై.ఎస్.ఆర్ .చేయూత పథకం క్రింద సంవత్సరానికి ప్రతి

కుటుంబానికి రూ.18,750/-లచొప్పున, వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక క్రింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.27,000/- లు అందుతోంది. వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక క్రింద డప్పు కళాకారులకు రూ.3 వేల నుండి రూ.12 వేల చొప్పున మొత్తం రూ.36వేలు అందుతోంది. అదే విధంగా వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకం క్రింద రూ. 13,500/- లు సంవత్సరానికి అందించడం జరుగుతోంది. మత్స్యకారులకు కూడా పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. అక్కడ కూడా కులాలను చూడలేదు. ముఖ్యమంత్రి గారు మత్స్యకారులనే కోణంలో చూడలేదు. వ్యవసాయం ఎవరు చేస్తున్నారో, ఆ వృత్తి ఎవరు చేస్తున్నారో అనేది చూడకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనే తారతమ్యం లేకుండా పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా జగనన్న వసతి దీవెన పథకం క్రింద రూ.20వేలు అర్హులైన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి ఒకసారి ఇవ్వడం జరుగుతోంది. వై.ఎస్.ఆర్. వాహన మిత్ర పథకం క్రింద రూ.10 వేలు, వై.ఎస్.ఆర్. లా నేస్తం పథకం క్రింద చాలా మంది లాయర్లకు కూడా నెలకు రూ. 5 వేల చొప్పున సంవత్సరానికి రూ.60 వేల గౌరవ వేతనం క్రింద ఆందించడం జరుగుతోంది. అదే విధంగా చేనేత కార్మికులకు వై.ఎస్.ఆర్. చేనేత నేస్తం పథకం క్రింద సంవత్సరానికి రూ. 24 వేలు, జగనన్న చేదోడు పథకం క్రింద రూ.10 వేలు ఇవ్వడం జరుగుతోంది.

అధ్యక్షా, ప్రతి ఎస్సీ కుటుంబానికి సంవత్సరానికి రూ.2,79,025/- లు మన ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల వల్ల లబ్ధి చేకూరుతోంది. అదే విధంగా ఎస్సీ కుటుంబానికి కూడా రూ.2,79,250/- లు, బీసీ కుటుంబానికి కూడా రూ.2,43,250/- లు అదే విధంగా మైనారిటీ కుటుంబానికి సంవత్సరానికి రూ.2,33,250/- లు, కాపు కుటుంబానికి రూ.1,49,500/- లు, ఇతరులకు రూ. 2,24,000/- లు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరుతోంది.

అధ్యక్షా, పథకాల ముఖ్యోద్దేశం గురించి చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. దళితులు, దళితులు అని పదే పదే ప్రతిపక్షపార్టీ నేత, వారి పార్టీ నాయకులు ఇక్కడ మాట్లాడుతున్నారు. ఈ చర్చ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గారు మరియు వారి సభ్యులు కూడా ఉండింటే బాగుండేది. ఇందాక చెప్పిన స్కీములు, పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమంటే పేదవాడి సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం తపనపడే వ్యక్తి, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే సాధ్యపడింది. భగవంతుడికి తరతమ భేదం లేకుండా అందరూ సమానమే. భగవంతుడి స్వరూపుడే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. అందుకే వారు ప్రతి పేదవాడి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతున్నాడు. నేను నిన్ననే శాసనపరిషత్తులో ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు గారి కుమారుడు, ఎమ్మెల్సీ శ్రీ నారా లోకేష్ బాబు గారికి కూడా చెప్పాను. ఏమి పథకాలయ్యా మీవి అని వారంటే నేను గట్టిగా చెప్పాను. నాది చిత్తూరు జిల్లా నీది చిత్తూరు జిల్లానే, రావయ్యా పోదాం, ఎక్కడైనా మీ సామాజిక వర్గమే ఉన్న గ్రామానికి పోదాం, మా జగన్మోహన్ రెడ్డి గారు మాకు ఉపయోగపడలేదని ఏ వ్యక్తి అయినా అంటే నేను రాజీనామా చేస్తాను, నీవు, మీ నాయన కూడా శాశ్వతంగా రాజకీయల నుంచి తప్పుకుంటారా అని సవాలు విసరడం జరిగింది.

అధ్యక్షా, వాళ్లు ఎస్సీల గురించి మాట్లాడతారు. ఎందుకు చెబుతున్నానంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కేవలం ఓట్ల కోసమే వాళ్లు ఉపయోగించుకున్నారు. ముఖ్యంగా బీసీలను ఓటు బ్యాంకు క్రింద తెలుగుదేశం పార్టీ వాడుకుంది. ఆనాడు సినిమాల్లో ఎన్టీ రామారావు గారు కృష్ణుడి వేషం వేశారు కాబట్టి నిజంగానే రాష్ట్రంలోని యాదవులంతా కూడా రామారావు గారిని ఒక దేవుడిగా పూజించేవాళ్లు. వారు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసినప్పుడు యాదవులంతా వెన్నుదన్నుగా నిలిచారు. ఆ తరవాత చంద్రబాబు నాయుడు గారు యాదవుల ఓట్లు తీసుకున్నాడే గానీ కనీసం యాదవ కులానికి ఎప్పుడైనా ఇటువంటి స్కీమ్స్ వారి ప్రభుత్వ హయాంలో అమలుచేశాడా? అమ్మఒడి అనే మాట ఎప్పుడైన ఆయన మనస్సులో తట్టిందా? పేద పిల్లవాడిని పాఠశాలకు పంపించి ఇంగ్లీషు మీడియం చదువు చెప్పించాలనే ఆలోచన చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడైనా వారు అధికారంలో ఉన్నప్పుడు వచ్చిందా? నిన్న నేను శాసనపరిషత్తులో శ్రీ నారా లోకేష్ బాబు గారికి, శ్రీ యనమల రామకృష్ణుడు గారికి కూడా చెప్పాను. మీ బిడ్డలు మాత్రం లండన్‌లో చదవొచ్చు కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదువు నేర్చుకోకూడదా అని అడిగాను. జగన్మోహన్ రెడ్డి గారు ఇంగ్లీషు మీడియం చదువును పేద పిల్లలకు చెప్పించాలనే ఆలోచన రావడానికి గల ప్రధాన కారణం ఈ సమాజంలో పేద పిల్లలు కూడా విద్యావంతులు కావాలి, సమాజంలో పేద పిల్లలు కూడా మంచి మంచి చదువులు నేర్చుకుని ఆర్థికంగా బాగుపడాలి, సమాజంలో రాజకీయ సమానత్వం రావాలనే ఏకైక దృక్పథంతో భారతదేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి కూడా ఆ విధమైన ఆలోచన చేయలేదు. ఎస్సీ ఎమ్మెల్యేకు ఉప ముఖ్యమంత్రి, ఎస్టీ మహిళ ఎమ్మెల్యేకు ఉప ముఖ్యమంత్రి, బీసీ ఎమ్మెల్యేకు ఉప ముఖ్యమంత్రి అలాగే మైనారిటీ ఎమ్మెల్యేకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు కాపు వర్గం ఎమ్మెల్యేకు కూడా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదే. ఈ విషయాలను నేను నిన్న శాసనపరిషత్తునందు లేవనెత్తితే వాళ్లు నోరే తెరవలేదు. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న సొంత నిర్ణయమే అదని ఈరోజున నేను ఘంటాపథంగా చెబుతున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత నాకు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారు. ఆ తరవాత బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి గారు తిరుమలకు వచ్చారు. ఆ సమయంలో నాకు నిజంగానే కొంత సుస్తీ జరిగితే తిరుపతికి నేను వెళ్లినప్పటికి కూడా నేను ముఖ్యమంత్రి గారిని కలవలేకపోయారు. ఆ సమయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు కూడా ముఖ్యమంత్రి గారితో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. నేను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు ఇరువురం దాదాపు 30 సంవత్సరాలుగా అన్నదమ్ములుగా అన్యోన్యంగా రాజకీయంగా, స్నేహితంగా మెలిగాము. ఆయన ఎక్కడ ఎప్పుడు కూడా ఎస్సీ అనే వ్యత్యాసం చూపలేదు. ఇంకా చెప్పాలంటే ఎస్సీల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు. నేను భగవంతుడి సాక్షిగా చెబుతున్నాను. ఆనాడు నేను కూడా తిరుపతి పోయినప్పుడు నాకు కొంత సుస్తీ చేసిన కారణంగా బ్రహ్మోత్సవాల్లో

పాల్గొనలేకపోయాను. శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ చైర్మన్ మరియు పరమ భక్తుడు కాగా వారి సతీమణి గారు కూడా పరమ భక్తురాలే. చెప్పాలంటే ఆమె భక్తి పద్యాలు బ్రాహ్మణులకంటే ఎక్కువగా స్పష్టంగా చెబుతుంది. పూజారులకంటే ఎక్కువగా పద్యాలు, శ్లోకాలు చెప్పేటువంటి వ్యక్తి అయిన శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారిని జగనన్న ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ చైర్మన్‌గా చేశారు. మేము బ్రహ్మోత్సవాలకు తిరుపతి వెళ్లాం, ఆరోజు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యడ్యూరప్ప గారు కూడా తిరుమల వచ్చారు. ఆరోజున శ్రీ వై.వి.సుబ్బారెడ్డి గారు ఏమని చెప్పారంటే మీరెవరూ తిరుమల రావొద్దండి, సి.ఎమ్. గారు పోతారు, కర్ణాటక సి.ఎమ్. గారు వస్తారు, కచ్చితంగా మంత్రులందరూ క్రిందనే ఉండండని వారు చెప్పారు. సాక్షాత్తు గౌరవ వైద్య ఆరోగ్య శాఖ ఉప ముఖ్యమంత్రి గారు కూడా ప్రక్కనే సభలో కూర్చున్నారు. నేను ఆయన్నుద్దేశించి ఒక మాట అన్నాను. మీరు జగనన్నకు తోడుగా అడుగులో అడుగువేస్తూ నడుస్తున్నారు, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా జగనన్న ఏ విధంగా ముందుకుపోతున్నారో, అదే విధంగా మీరు కూడా పోతున్నారు, బ్రహ్మాండంగా కరోనాను ప్రభుత్వపరంగా ఎదుర్కొంటున్నారు, మాది కూడా రిజర్వ్డ్ నియోజకవర్గం, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, మా నియోజకవర్గ కేంద్రంలో రెండు 50 bedded Hospital ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అందు నిమిత్తం సిఫార్సు చేసి ప్రతిపాదించారు, ఇంతవరకు హాస్పిటల్ ఏర్పాటు జరగలేదనే విషయాలను మాట్లాడుకుంటూ మేము వెళ్లాం.

అధ్యక్షా, ఎందుకు వివరంగా చెబుతున్నానంటే కొంత బాధేస్తోంది. మేమిద్దరం గౌరవ ముఖ్యమంత్రి గారి ముందు నిల్చున్నది వాస్తవం. మమ్మల్ని వారు చూడటం, ఆ తదుపరి చైర్లు తీసుకువచ్చిన కారణంగా మేము కూర్చున్నాం. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఏ విధంగా అవాస్తవాలు, అభూత కల్పనలు సృష్టించారో అర్థం కావడం లేదు. వారి పార్టీలోకి ఎస్సీలు ఎందుకు పోయారో నాకు అర్థం కాలేదు.

అధ్యక్షా, అప్పుడే టీ.వీ-5, ఈనాడు తదితర వాటిల్లో అవాస్తవాలను, వాళ్లు సృష్టించిన సంఘటనలను ప్రసారం చేయిస్తారు. ఏమీ జరగపోయినా జరిగినట్టుగా సృష్టించిడం వాళ్లకే సాధ్యం. ఏ విధంగా అవాస్తవాలను ప్రసారం చేశారంటే, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును, ముఖ్యమంత్రి గారిని ప్రస్తావిస్తూ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అప్పర్ కమ్యూనిటీకి సంబంధించిన మంత్రి అహంకారంతో ఒక దళితుడ్ని నిలబెట్టి ఈ విధంగా అవమానపర్చడం ఎంతవరకు సమంజసం అనే రీతిగా రెచ్చగొట్టే ప్రసారాన్ని ప్రచారం చేశారు. అధ్యక్షా, నేను ఈరోజున ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు గారికి చెబుతున్నాను. నేను ఒక దళితుడిగా ఎక్కడా అవమానపడలేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : త్వరగా ముగించండి.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి(SRI KALATTUR NARAYANASWAMY): అయిపో వచ్చింది సర్. ఒక దళితుడిగా ఉన్న వ్యక్తినైన నాకు తిరుచానూరులో వేంచేసిన శ్రీ పద్మావతి అమ్మ వారికి పట్టు చీరె (పట్టువస్త్రాలు) సమర్పించమని అప్పగించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది. (చప్పట్లు) ముఖ్యమంత్రి గారు ఒక దళితుడినైన నాకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన సందర్భంలో ఒక ఎస్సీ ఎమ్మెల్యేకు ఆ పదవి ఇవ్వడం సంతోషమనే మాటను ఏ నోటి నుండి వెలువడలేదు. ఆరోజు ఎవరూ కూడా ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు, వారి పార్టీ నాయకులు నన్ను గానీ, ముఖ్యమంత్రి గారిని అభినందించిన దాఖలాలు లేవు. ఒక దళితుడు పద్మావతి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించినప్పుడు కూడా ఎవరూ ఒక మాట మాట్లాడలేదు. ఎందుకు ఇంత వివరంగా నేను సభలో చెబుతున్నానంటే, దళితులను కేవలం ఓట్ల సమయంలో వాడుకుని, దళితులకు ఒక తప్పుడు సంకేతం ఇచ్చేందుకు మీడియాను తప్పుడు సమాచారంతో వాడుకునే ప్రయత్నం తెలుగుదేశం పార్టీ నేత, నాయకులు వాడుకుంటున్నారు. చివరకు ఒక సంఘటనలో నన్ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయమని కూడా రెచ్చగొట్టే విధంగా మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఒక మహిళ విషయం ప్రస్తావిస్తున్నాను. ఆమె డాక్టర్ అనే విషయం నాకు తెలుసు, ఇది దేవాలయం, అవాస్తవాలను చెప్పను. ఆమె ఏ కులం అని నాకు తెలియదు. ఎందుకంటే మాలో రెండు కులాలున్నాయి. మాల, మాదిగ వర్గాలుగా ఉంటాయి. ఆమెది, నాది ఒకే కమ్యూనిటీ అని, ఆమెను నేనే ఏదో ట్రాన్స్ఫర్ చేసినట్టుగా అభూతకల్పన సృష్టించి, అవాస్తవాలను మీడియాలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నించడం బాధకరం. ఆ విషయంలో నన్ను బర్తరఫ్ చేయమన్నాడు. ఈరోజున నేను ఒకటే చెబుతున్నాను. మాల, మాదిగ అనే వాళ్ళు, నా శరీరం వల్చి చెప్పులు కుట్టిస్తే కూడా జగన్మోహన్ రెడ్డి గారికి ఋణం తీర్చుకోలేను. మాల, మాదిగ అనే విధంగా రెండు వర్గాలుగా చీల్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. గతంలో ఇరువురం ఒకే వర్గంలో ఇమిడి ఉన్నాం. ఆయన గారి నిర్వాకం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆవేదన ఒకటే. వీళ్ళు విడిపోయినారు, మనం రాజకీయం చూడకూడదు, వీళ్లను సమానంగా చూడాలి, అందుకే మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, అట్లాగే బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, రాజకీయ సమానత్వం తీసుకుని వచ్చి శభాష్ అనిపించుకున్నాడో, విడిపోయిన మమ్మల్ని మళ్లీ ఒకటిగా చేసిన ముఖ్యమంత్రి గారికి నేను తలవంచి నమస్కరిస్తున్నాను. ఇదంతా ఎందుకు మాట్లాడుతున్నానంటే తెలుగుదేశం పార్టీ ఎంత సేపు ఎస్సీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటోంది. తెలుగుదేశం పార్టీ పుట్టిందే ఎస్సీలకు శత్రువుగా పుట్టింది. మొదట మా నియోజకవర్గంలోనే అరాచకం సృష్టించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఆ తరువాత రెండవ సంఘటన కారంచేడులో జరిగింది. ఆ రెండింటికి వారి హయాంలో న్యాయం జరగలేదు. చివరిగా నేను ఒక మాట చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీలో ఉండే ఎస్సీ సామాజిక నాయకులు కేవలం ఎమ్మెల్యే టిక్కెట్లు కోసమో, ఎం.పీ.టిక్కెట్లు కోసమో, ఒకవేళ సర్పంచ్ టిక్కెట్లు కోసమో, ఎం.పి.టి.సి.టిక్కెట్టు కోసమో ఎస్సీ రిజర్వేషన్ ఉంది కాబట్టే ఆశించి ఆ పార్టీలో ఉండొచ్చు, తప్పులేదు.

కానీ ఆ పార్టీలో ఉండే ఎస్సీలకు ఎస్సీలే శత్రువులుగా ఉంటారు. అందువల్ల నేను చంద్రబాబు నాయుడు గారికి మళ్లీ చెబుతున్నాను. దయచేసి ఇప్పటికైనా మీ మైండ్‌సెట్ మార్చుకోండి, లేకపోతే నీ జీవితాంతం బాధపడతావు, ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారు తనకు పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచారనే కారణంగా ప్రజలందరూ చంద్రబాబు నాయుడు గారికే వెన్నుపోటు పొడిచారు, అదే ప్రజలు మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ఓట్ల రూపంలో ఉరిశిక్ష విధించారు. కచ్చితంగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు నాయుడు గారికి ప్రజల చేత ఓట్ల రూపంలో ఉరిశిక్ష తప్పదు.

ఉ.11.50

ఎందుకంటే ప్రజలు ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు గారికి వెన్నుపోటు పొడిచి, ఉరి శిక్ష విధించినంతపని చేశారు. చంద్రబాబు గారి జీవితాంతం ప్రజల చేత ఎన్నికల సమయంలో ఇదే తరహాలో ఉరి శిక్ష తప్ప మరే శిక్ష వేయించుకోరు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను పేద ప్రజలను దోపిడీ చేసినందుకే ఆ శిక్ష వేసి ప్రతిపక్షంగా అక్కడ కూర్చునేందుకే పరిమితం చేశారు. వారి జీవిత కాలంలో ఇంకెప్పుడూ గెలుపొందలేరు. రాష్ట్రంలోని ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తప్ప వేరే ఇతర పార్టీలకు ఓటు వేస్తారన్న నమ్మకం నాకు లేదు. అటువంటి చరిత్ర సృష్టించిన జగన్మోహన్ రెడ్డి గారిపైన పత్రికల్లో లేనిపోని రాతలు రాస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న, చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు గురించి ఒక్క రాత కూడా రాయని పత్రికలను పత్రికలు అంటారా అధ్యక్షా ? ప్రజా, ప్రభుత్వ పక్షాన ఉండకుండా కేవలం కోటీశ్వర్ల కోసమే ఉండి కోటీశ్వర్ల కొమ్ము కాసే పత్రికలు, మంచి మాట, పనిని ప్రచురించకుండా ఉండేవి పత్రికలేనా అధ్యక్షా! అటువంటి పత్రికలపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజలంతా ప్రభుత్వం పక్షాన ఉన్నారు ప్రభుత్వం తప్పు చేయలేదు కాబట్టి అటువంటి పత్రికలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటీవల నా నియోజకవర్గంలోని నావద్దకు వచ్చిన బార్బరు నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరాలను తెలుసుకోగోరగా మా తండ్రికి పింఛను అందుతోందనీ, మా కుమారుడి చదువుకు సంబంధించి అమ్మఒడి క్రింద నా భార్యకు రూ.15,000లు అందాయి, డ్వాక్రా లోన్ కింది కొంత సొమ్ము అందింది, నాడు-నేడు పేరుతో పాఠశాలలను చూస్తుంటే నా పిల్లలను అక్కడే చదివించాలనిపిస్తోంది, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం బాగుంది, గతంలో లాగా వాసన రావడం లేదు మేమంతా తృప్తిగా ఉన్నాం బ్రహ్మాండంగా తింటున్నాం అని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు పేదవాళ్ల పక్షపాతిగా ఉన్నాడనిపించింది. శాశ్వతంగా రాష్ట్రంలో పరిపాలన అందిస్తాడు జీవితాంతం ముఖ్యమంత్రిగా చేస్తారు. కాబట్టి ఈరోజు నుండి చంద్రబాబు నాయుడు గారిని మర్చిపోవాలని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు(SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): అధ్యక్షా, గత నాలుగు రోజులుగా ఇదే తంతు జరుగుతోంది ఈ రోజు కూడా అదే జరుగుతుంది. కానీ

రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్యమో ఏమో కానీ ఒక వ్యక్తి మాత్రమే పరిపాలన చేయాలని ఆయన పరిపాలన ఉంటేనే వాళ్ల వ్యాపారాలు, సంస్థలు క్షేమంగా ఉంటాయని నమ్మిన కొన్ని సంస్థలు ఈనాడు ఆంధ్రజ్యోతి తొలినుండి కూడా ఎందుకో జగన్మోహన్ రెడ్డి గారి మీద ఒక కక్షపూరితమైన వాతావరణాన్ని అవలంభిస్తూ వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి గారిని ప్రత్యేకంగా టార్గెట్ చేస్తూ ఆయన ముఖ్యమంత్రి కాకూడదని ముఖ్యమంత్రి కాకుండా ఉండటం కోసం కావల్సిన అన్నీ వార్తలను పుంఖాలు, పుంఖాలుగా రాసుకుంటూ వచ్చాయి. కానీ గమనిస్తే జగన్మోహన్ రెడ్డి గారి ప్రయాణం అంతా పార్లమెంట్ సభ్యునిగా కాక మునుపు నుండి, మొట్టమొదటి సారి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనప్పటి నుండి వారి తండ్రి మరణం తరువాత జరిగిన పరిణామాలు చూద్దాం. తన తండ్రి మరణాన్ని చూసి తట్టుకోలేక గుండె పగిలి చచ్చిపోయిన గుండెలను, పేద ప్రజల కోసం ఓదార్పు యాత్ర ద్వారా పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలోనైనా ఆయనను తగ్గించి చూపించాలని ఆయన పోరాటాన్ని తగ్గించాలన్న కుయుక్తి రాజకీయాలు గతంలో జరిగాయి, ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. మీరు ఈరోజన గమనించండి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ ఫలాలు తింటున్న వారందరూ ఎసీ,ఎస్టీ, బీసీ మైనారిటీలు. దొంగరాతలు రాసిన పత్రికలు పల్లెలకు పోతే తెలుస్తుంది ఎంతమంది పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్న విషయం తెలుస్తుంది. 45సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ఈ రోజున రూ.75వేలు ఇవ్వాలనే ఆలోచన అంతకుముందు పరిపాలించిన ఏ ఒక్క నాయకుడుకి అయినా వచ్చిందా అని మీ ద్వారా అడుగుతున్నాను. వారు కోరుకునే చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు పరిపాలనలో ఇటువంటి సంక్షేమ పథకాలు తీసుకు రావాలన్న ఆలోచన ఎందుకు రాలేదు ? మీ మేథస్సును ఉపయోగించి మీ మందీ, మార్బలం అంతా ఆయనకు ఎందుకు సూచనలు, సలహాలు ఇవ్వలేదని అడుగుతున్నాం. ఈనాడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు గ్రామాల్లో సస్యశ్యామలంగా ఉంటూ, మూడు పూటలా సంతృప్తిగా భోజనం చేస్తున్నారు. 30.60లక్షల ఇళ్లు ఇవ్వబోతున్న ఈ శుభ సందర్భంలో ఆయనను టార్గెట్ చేస్తే వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారి జోలికి వచ్చి, వైఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని తగ్గించాలని చూస్తే ఈ సభలో ఉన్న 151 మంది శాసనసభ్యులు 22 మంది పార్లమెంట్ సభ్యులు, గ్రామాల్లోని పేదవారు, అణగద్రొక్కబడిన వారు, వెనుకబడిన వర్గాలు యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసుకుంటున్నాను. గ్రామాల్లో నివసించే పేదవాని గుండె చప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి. పేదవాని ఆలోచనలో నుండి పుట్టిన వారే మా నాయకుడు. నారా చంద్రబాబు నాయుడు గారిని కాపాడుకోడానికి కార్పొరేట్ సెక్టార్, ధనవంతులు, మందీ మార్బలం, కోటానుకోట్ల కోటీశ్వరులు ఉన్నారు కానీ ఈరోజు వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని కాపాడుకోటానికి, వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని పది కాలాల పాటు ఉంచుకోవడం కోసం గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సిద్ధంగా ఉన్నారని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు ఒక పత్రిక, కార్పోరేట్ సెక్టారు ఆపితే ఆగే వారు కాదు. ఓ సినిమాలో విలన్ ఏమన్నారంటే అది సామాన్యమైన గుండె కాదురా ఆ బిడ్డను బ్రతుకనీయండి ఆ గుండె బ్రతికితే కొన్ని వందల మందికి అన్నం పెడుతారని సినిమాల్లో చెప్పినట్లుగా ఈ రోజు ఆ గుండెను ఆపాలని, ఆ గుండెలోని ఆలోచన తగ్గించాలని ఆయనను

భయపెట్టాలని ఆపాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కార్పోరేట్ సెక్టార్లకు చెబుతున్నాం. మీరు ఆపితేనో, ఆగమంటేనో, కుయుక్తులు చేస్తేనో, కుట్రపూరితమైన రాతలు రాస్తే ఆగే గుండె కాదని చెబుతున్నాను. ఆయన వైఎస్. రాజశేఖరరెడ్డి సుపుత్రుడు, వైఎస్. జగన్మోహన్ రెడ్డి గుండె అని చెబుతున్నాను. ఆనాడు ఢిల్లీలో వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ఆపాలని, రాజకీయంగా అణగద్రొక్కాలని సోనియాగాంధీ సమక్షంలో కుట్ర జరిగింది. ఆనాడు కూడా ఇదే చంద్రబాబు, ఆంధ్రజ్యోతి, ఈనాడు కుమ్మక్కై రాజకీయాలు జరిపారు. ఆగిందా అధ్యక్షా, ఆ రోజున ఒక్కరే పోరాడారు. ఈ రోజున ఒక్కరే పోరాడుతున్నారు. వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అంటే ఒక వ్యక్తి కాదు అధ్యక్షా ఒక మహా శక్తి. ఆ శక్తిని ఆపడానికి మీ పత్రికలు సరిపోవు. ఇచ్చిన ఆసరా అయినా, చేయూత అయినా, ఇవ్వబోయే 30.00 లక్షల ఇళ్లు అయినా అందులోనూ అత్యధికంగా లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో ఎనభై శాతం ఉన్న ఆ మైనారిటీలు ఎదిరించే గుండెలు కలిగి ఉన్నవారే. వారంతా ఈ జగన్మోహన్‌రెడ్డి గారి వెంటనే ఉన్నారన్న సంగతి తెలుసుకోవాలని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

మ.12.00

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కోపరేటివ్ డెయిరీలు, అలాగే ఈమధ్య జరిగిన ఏపీ అమూల్ భాగస్వామ్యం గురించి ఈరోజు ఈ శాసనసభలో చర్చ జరగడం, ఈ చర్చ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష నాయకులు సభలో ఉండి దీనిమీద ఏవైనా సూచనలు, సలహాలు ఇస్తారేమో, దీనిపైన వాళ్లకు ఏమైనా అభ్యంతరాలుంటే సభాముఖంగా తెలియజేస్తారేమోనని ఈరోజు సభలో ఉన్న సభ్యులే కాకుండా ఈ రాష్ట్రం మొత్తం కూడా ఎదురు చూస్తోంది. కాకపోతే ఇది చాలా అనూహ్యమైన నిర్ణయం. ఈ ఏపీ అమూల్ భాగస్వామ్యం గురించి సభలో చర్చిస్తే చంద్రబాబునాయుడుగారికి ఏం కష్టమో నాకైతే ఏమీ అర్థం కాలేదు. అలాగే ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మీడియా గురించి చాలా ఆవేదనను వ్యక్తం చేశారు. దీని గురించి ఒక్క విషయం ఈ సభ దృష్టికి తీసుకొద్దామనుకుంటున్నాను.

అధ్యక్షా, ఎప్పుడూ కూడా ఎల్లో మీడియా అన్నది తప్పుడు రాతలు రాస్తూ, ప్రజల్లోకి ఒక తప్పుడు సమాచారం డెలిబిరేట్‌గా పంపిస్తోంది. అదేవిధంగా మొన్న ఒకానొక సందర్భంలో ప్రభుత్వం అధికారికంగా ఒక ప్రెస్‌మీట్ పెట్టి అందర్నీ పిలిచి ఒక సమాచారాన్ని ఇచ్చి దీనిని ప్రజలకు చేరవేయండీ అని చెబితే కొన్ని పత్రికలు, కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఉద్దేశపూర్వకంగా దానిని ప్రజలకు చేరువ చేయటానికి సాహసం చేయలేదు. సాహసం చేయలేదని అనటం లేదు, ఉద్దేశపూర్వకంగా చేయలేదని నేనైతే అభిప్రాయపడుతున్నాను. అలాంటి పత్రికల మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ సభ చర్చించాలని కోరుతున్నాను. ఎందుచేతంటే మన ప్రభుత్వ ప్రకటలను లక్షలు లక్షలు ఖర్చుపెట్టి ఆ మీడియాకు ఇస్తున్నాము. ఉదయం లేచి చూడగానే పెద్ద పెద్ద హెడ్డింగ్స్‌తో ఈ ప్రభుత్వ ప్రకటనలను ఆయా పత్రికల్లో మనం చూస్తుంటాము. ఎక్కడా మనం పక్షపాతం అనేది చూపించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వ ప్రకటనలతో ఆయా పత్రికలు ఈరోజు నడుస్తున్నాయి. మరి అలాంటి పత్రికలు

అధికారికంగా ప్రభుత్వం నిర్వహించిన ఒక ప్రెస్‌మీట్‌ను కవర్ చేయకపోవడానికి కారణాలను సైతం ఈ సభ చర్చించాలని, దీనిమీద అవసరమైతే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా సభా నాయకుడి దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఇకపోతే చంద్రబాబునాయుడుగారు ఎలాంటి కారణం లేకుండా సభ నుంచి బయటికి వెళ్లిపోవడమన్నది చాలా ఆశ్చర్యం కలిగించే అంశం. ఇదేంటీ ఇలా వెళ్లిపోయారూ అని సభ్యులందరూ దీనిపైన చర్చించుకుంటున్నారు. కానీ ఆయన వెళ్లిపోడానికి ఒక కారణం ఉంది. చాలా ఆవేదన, బాధ, మనసులో ఒకరకమైన దుగ్ధ ఆయనకు ఉంది. ఎందుచేతంటే ముందుగా ఈ డెయిరీ డెవలప్‌మెంట్ గురించి చర్చిస్తామని. అసలు ఈ డెయిరీ డెవలప్‌మెంట్‌లో లాభాలు ఎలా ఉంటాయనేది ఒకసారి ఈ సభ దృష్టికి తీసుకొద్దామనుకుంటున్నాను. సాధారణంగా ఆవు పాలు 3.5శాతం ఫ్యాట్‌తో ఉన్నవి డెయిరీలన్నీ కూడా రైతులకు లీటరుకు రూ.23 నుంచి 25లు చెల్లిస్తాయి. అదే గేదె పాలు అయితే 9.5శాతం ఫ్యాట్‌తో ఉన్న వాటికి లీటరుకు సుమారుగా రూ.54 నుంచి 55లు చెల్లిస్తాయి. తిరిగి డెయిరీ వాళ్లు వినియోగదారులకు ఒక లీటరు పాలు అమ్మినప్పుడు దాంట్లో 3.5శాతం ఫ్యాట్ ఉన్న పాల ప్యాకెట్లను మనకు అమ్ముతుంటారు. సాధారణంగా ఆ పాల ప్యాకెట్లలో 70శాతం ఆవు పాలు, 30శాతం గేదె పాలు ఉంటాయి. ఆ లీటరు పాలను ఏ డెయిరీ అయినా అటు ఇటుగా సుమారుగా రూ.58లకు అమ్ముతున్నాయి. ఈ రూ.58లలో 70శాతం ఆవు పాలు, 30శాతం గేదె పాలు ఉన్నాయి. ఒకసారి వాల్యూషన్స్ చూస్తే ఆవు పాలను మనం కొన్నది లీటరుకు రూ.23 నుంచి 25లు. గేదె పాలను మనం రూ.54కు కొంటే ఒక ప్యాకెట్ దగ్గర డెయిరీలకు యావరేజ్‌గా రూ.25 లు మార్జిన్ ఉంటుంది. రూ.25లు ఆవు పాలలో 70శాతం అంటే రూ.16లు అది, గేదె పాలు రూ.54లు ఉంటే 30శాతం అంటే అది ఒక రూ.16లు. ఈ రూ.58లలో (-) రూ.32లు మనం కట్ చేసుకుంటే = 26రూపాయలు ఒక లీటరు దగ్గర మార్జిన్ ఉంది. అలాగే ఆవు, గేదె పాల నుంచి వెన్నను తీస్తాము. ఒక లీటరు పాల నుంచి 40గ్రాముల వెన్నను తీస్తాము. 40గ్రాముల వెన్నను తీసేసరికి ఆ లీటరు పాల ధర ఒక రూపాయి తగ్గుతుంది. అదే 40గ్రాముల వెన్నను తిరిగి మనం రూ.15లకు విక్రయిస్తున్నాము. అంటే ఒక్క రూపాయి తగ్గింది, రూ.15లు పెరిగింది. ఆ రూ.26ల మార్జిన్‌లో ఒక రూపాయి తగ్గితే రూ.25లు, వెన్న రూ.14లు యాడ్ అయితే ఇంచుమించుగా ఒక డెయిరీకి ఒక లీటరు పాలకు రూ.39లు లాభం వస్తుంది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేటు డెయిరీలు కలిపి సుమారు 60లక్షల లీటర్ల పాలను ప్రొక్యూర్ చేస్తున్నాయి. ఈ రాష్ట్రంలో మొత్తంగా తీసుకుంటే సంవత్సరానికి రూ.76,650కోట్లు వ్యాపారం ఒక డెయిరీ ఇండస్ట్రీలో జరుగుతోంది.

ఇప్పుడు హెరిటేజ్ తీసుకుందాం. హెరిటేజ్ అయితే రోజుకు సుమారు పది లక్షల లీటర్ల పాలను ప్రొక్యూరు చేస్తోంది. ఇవన్నీ వాస్తవాలే. మరి అలా తీసుకుంటే లీటరుకు రూ.35లు చొప్పున మార్జిన్

తీసుకుంటే 365రోజులకు లీటరుకు రూ.35లు చొప్పున రోజుకు పది లక్షల లీటర్ల ప్రకారం తీసుకుంటే సంవత్సరానికి రూ.1277కోట్లు ఒక్క హెరిటేజ్ సంస్థ లాభాలు సంపాదిస్తుందని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మరి ఇంత లాభం సంపాదిస్తున్నప్పుడు, ఇలాంటి అంశం మీద ఈ శాసనసభలో చర్చ పెడితే చంద్రబాబునాయుడుగారికి బాధ, కోపం ఉండదా? అందుకే ఆయన సభ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఈ రాష్ట్రంలో ఉన్న డెయిరీ వ్యవస్థ ఏ రకంగా ఉంది, అసలు ఏ రకంగా నిర్వీర్యమైంది, దీనిని గాడిలో పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారనేది కొంత క్లుప్తంగా మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలు చాలా ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. ఈ డెయిరీకి సంబంధించి సుమారు ఆరు శాతం జిడిపిలో భాగంగా ఉండి సంవత్సరానికి రూ.36,630కోట్లు GVA (Gross value added) కింద ఆర్జిస్తుంది. ఈ డెయిరీతో ఉన్న ఉపయోగం ఏమంటే రైతులకు ఉన్న ఆదాయాన్ని రెట్టింపు చేయటానికి అవకాశం ఉన్న అద్భుతమైన మెకానిజమే ఈ డెయిరీ రంగం. అలాగే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్నప్పుడు ఆ సమయంలోనే రైతులకు ఒక హామీ ఇవ్వడం జరిగింది. రేపు పొద్దున్న మన ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రతి రైతుకు కూడా లీటర్‌కు నాలుగు రూపాయలు అదనపు ఆదాయం చేకూర్చే విధంగా ఈ డెయిరీలన్నింటినీ కూడా revive చేస్తామని ఆరోజే హామీ ఇవ్వడం జరిగింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

అలాగే ఈ రాష్ట్రంలో సుమారు కోటి జంతువులు ఉన్నాయి. 40లక్షల ఆవులు, 60లక్షల గేదెలు ఉన్నాయి. వీటిలో ఇంచుమించుగా 60లక్షల మిల్కింగ్ యానిమల్స్ ఉన్నాయి. పాల ఉత్పత్తిలో దేశంలోనే మనం నాల్గవ స్థానంలో ఉన్నాము. అలాగే చూసుకుంటే రోజుకు 412లక్షల లీటర్ల పాలు ఈ రాష్ట్రంలో సేకరణ జరుగుతోంటే, ప్రైవేటు డెయిరీలన్నీ కలిపి 69లక్షల లీటర్ల పాలను ప్రొక్యూరు చేయగలుగుతున్నాయి. డొమెస్టిక్ యూసేజెస్‌కు అంటే మన ఇంటి అవసరాలకు మనం వాడుకునేది రోజుకు సుమారుగా 123లక్షల లీటర్ల పాలు. 219లక్షల లీటర్ల పాలు unorganized sector అంటే కోపరేటివ్ డెయిరీలు లేకుండా మధ్యవర్తులకు ఎంతో కొంత ధరకు అమ్మేయడం, అసలు రైతులకు డెయిరీ రంగం ప్రోపర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అందుబాటులో లేని పరిస్థితిలో రోజుకు ఈ 219లక్షల లీటర్ల పాలు unorganized sector లో అమ్ముడుపోతున్నాయి. అలాగే సుమారు 27లక్షల మంది మహిళలు ఈ రంగం మీద ఆధారపడి ఉన్నారు. ఈ పాడి పరిశ్రమలో ఉన్న ఇబ్బందులు ఇప్పుడే చెప్పాను. ఇంచుమించుగా 76శాతం పాల వసూలు unorganized sector లో ఉండటం వల్ల ఈ ప్రైవేటు exploitation చాలా ఎక్కువగా ఉంది. ప్రస్తుతమున్న ప్రభుత్వ కోపరేటివ్ డెయిరీలన్నీ కూడా నిర్జీవం

అయిపోయి, ఉన్న డెయిరీ ప్లాంట్లను కూడా సక్రమంగా వినియోగించకపోవడం వల్ల రైతులు తీవ్రమైన దోపిడీకి గురయ్యే పరిస్థితి ఈరోజు ఈ రాష్ట్రంలో ఉంది.

అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డెయిరీ డెవలప్‌మెంట్ ఏ రకంగా అభివృద్ధి చెందిందనేది క్లుప్తంగా మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

మ.12.10

Upto 1971 Dairy Development Department అని ఉండేది. In 1974 Andhra Pradesh Dairy Development Corporation Limited (APDDCL) ఒక సంస్థను తయారుచేసి entire commercial activities in Andhra Pradesh comes under APDDCL. కోఆపరేటివ్ సెక్టార్ దేశంలో అభివృద్ధి చెందిన తరువాత according to the Andhra Pradesh Co-operative Societies, 1964 (APCS) Andhra Pradesh Dairy Development Co-operative Federation (APDDCF) 1981లో ఏర్పాటుచేసుకున్నాం. APDDCF 3 tier mechanism develop చేసింది. గ్రామ స్థాయిలో ఒక కోఆపరేటిక్ సొసైటి ఉంటుంది. ఇవన్నీ కలిపి జిల్లా స్థాయిలో district union పెట్టుకొని, దాని చైర్మన్ బోర్డ్ డైరెక్టర్‌గా ఉండి రాష్ట్ర స్థాయిలో Apex Body APDDCF, వీటన్నింటికి Governing Body గా third upper tier లో ఉంటుంది. This is the three tier system and it is not only in Andhra Pradesh, దేశం మొత్తం మీద ఈ రకంగా ఉండేది. ఏపీడీడీసీఎఫ్ ఆధ్వర్యంలో ఆనాడు combined AP లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాల milk procurement కలిపి శ్రీవిజయ విశాఖ డెయిరీ అని విశాఖపట్నంలో ఒక డిస్ట్రిక్ట్ యూనియన్‌ను Andhra Pradesh Co-operative Societies, 1964 Act (APCS) కింద మనం ఏర్పాటుచేసుకున్నాం. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలో మొత్తం ఎనిమిది డిస్ట్రిక్ట్ యూనియన్స్‌ను పెట్టుకున్నాం. In the year 2000 Godavari Shed Area కింద డిస్ట్రిక్ట్ యూనియన్‌ను పెట్టి, తరవాత East Godavari Shed Area ని West Godavari Milk Shed Area అని విభజించాం. అనంతపురంలో కూడా మిల్క్ డిస్ట్రిక్ట్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకోగలిగాం. All these come under APDDCF 1964. చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి.

Andhra Pradesh Mutually Aided Co-operative Societies, Act (APMACS) అనేది 1995వ సంవత్సరంలో వచ్చింది. ఇది కోఆపరేటివ్ సొసైటీల నుంచి కొద్దిగా దూరం జరిగింది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడానికి అవకాశం ఉన్న చట్టం ఇది. గతంలో ఉన్న ఆపరేషన్స్ అన్నీ కూడా APDDCF district unions ఆధ్వర్యంలో ఉండేవి. APMACS Act వచ్చిన తరవాత ఒక్కొక్క district unions కూడా ఈ APMACS Act లోకి వెళ్లాయి. District unions ఏ కాలంలో APMACS Act లోకి మారాయన్నది చాలా ప్రధానమైన అంశం. అంతకుముందు APCS కింద ఉన్న district unions తరవాత APMACS Act ప్రకారం ప్రయివేటు వ్యక్తుల్లోకి విజయ విశాఖ డెయిరి 1999లో APMACS

Act convert అయింది. 1999 లో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరన్నది మనం ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. 2000-01 లో కృష్ణా డెయిరీ, 2002లో ప్రకాశం డెయిరి, నెల్లూరు డెయిరీ, కర్నూలు డెయిరీ, 1997లో గుంటూరు డెయిరీ APMACS act కింద convert అయ్యాయి. ఈ ఆరు డెయిరీలు కూడా 1997 నుంచి 2007 మధ్యన APCS నుంచి APMACS act convert అయ్యాయి. ఆ కాలం మొత్తం మన రాష్ట్రానికి ఒకే ముఖ్యమంత్రి గారు ఇప్పటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు. ఆ కాలంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారు.

ఈ రాష్ట్రంలో కోఆపరేటివ్ డెయిరీలు నిర్వీర్యం అయ్యాయని, APDDCF నామమాత్రంగా మిగిలిపోయిందని అనుకుంటున్నామో దానికి బీజం ఈనాడు పడలేదు. 2014 ఎన్నికల తరవాత చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరవాత హెరిటేజ్ బాగా లైమ్‌లైట్‌లోకి వచ్చింది. రాష్ట్రంలో ముందు చూపు ఉన్న రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు తప్ప ఎవరూ ఉండరని తెలియజేస్తున్నాను.

2005లో విశాఖ డెయిరి, ప్రకాశం, గుంటూరు 2013లో private limited dairies గా మారిపోయాయి. These are against the rules, Cooperative Societies Act కింద ఇచ్చినపుడు properties ను operational management కు ఇస్తాం. దానిపై పూర్తిస్థాయి హక్కుల్ని ఇచ్చే పరిస్థితులు లేవు. MACS Act కు మార్చడానికి ముందు కొన్ని రూల్స్ ఉన్నాయి, ఆ వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది.

MACS Act కింద మార్పు చేయాలంటే returning of the Government share capital if any or any MoUs అంటే ప్రభుత్వ పెట్టుబడి ఉంటే దానిని ఇచ్చివేయాలి, ఎంఓయూలు ఉంటే వాటిని క్యాన్సిల్ చేయాలి. Any outstanding loans due or guarantees given by the Government, డ్యూస్ క్లియర్ చేసి no objection certificate తీసుకొన్న తరవాత MACS Act కింద మార్పు చేయాలి. ఈ డెయిరీలు ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా అప్పుడున్న ప్రభుత్వాల సహకారంతో చేశాయి. I am once again reiterating the term కేవలం ప్రభుత్వాల సహకారంతో సొంత మనుషులను డెయిరీల్లో పెట్టుకొని MACS Act కింద మార్పు చేశారు.

ఇంతకుముందు నేను ఆరు డెయిరీల పేర్లు చెప్పాను, అందులో చాలా గమ్మత్తుగా చిత్తూరు డెయిరీ లేదు. విశాఖపట్నం, కృష్ణా, ప్రకాశం, గుంటూరు, కర్నూలు, నెల్లూరు ఉన్నాయి గానీ చిత్తూరు మాత్రం లేదు. I was so stunned. ఇన్ని డెయిరీలు MACS Act కింద convert చేశారు చిత్తూరు డెయిరీని MACS Act కింద ఎందుకు కన్వర్ట్ చేయలేదని నేను చాలా ఆశ్చర్యపోయాను. భయంకరమైన విషయం ఏమంటే ఆనాడు చిత్తూరు డెయిరీకి చైర్మన్‌గా నరసింహులు నాయుడు అనే వ్యక్తి ఉండేవాడు.

(ఇప్పుడు కూడా ఉన్నాడు, అతని పేరు దొరబాబు అని అధికారపార్టీ సభ్యులు బియ్యపు శ్రీ మధుసూదన్ రెడ్డి, డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు)

ఆయన చంద్రబాబు నాయుడు గారి మనిషి. ఆయన ఆధ్వర్యంలో ఈ చిత్తూరు డెయిరీని చాలా తెలివిగా కోఆపరేటివ్ సొసైటీ కిందనే ఉంచారు. ఒకవేళ దీనిని MACS Act కింద లేదా ప్రయివేటు కంపెనీ కింద మార్చితే అది ఆయనకు పోటీ అవుతుంది. అందకని చిత్తూరు డెయిరీని MACS Act కింద మార్పు చేయకుండా Co-operative Societies Act కిందనే ఉంచారు. చిత్తూరు డెయిరీ అనేది దేశంలోనే పేరుగాంచింది. ఆ కాలంలోనే సుమారు 3 లక్షల లీటర్ల సామర్థ్యం milk procurement కలిగిన ఈ డెయిరీని ఉద్దేశపూర్వకంగా Co-operative Societies Act లోనే ఉంచి పోటీలో లేకుండా చేశారు. చివరికి దాని పరిస్థితి ఎలా ఉందంటే 2003లో దాని ఆస్తులు లిక్విడేట్ చేద్దామని ప్రభుత్వానికి అప్పీల్ చేసుకునే పరిస్థితి వచ్చింది. 2003 నాటికి డెయిరీని నిర్వహించలేము, వాటి ఆస్తులను లిక్విడేట్ చేయాలని, తాము తీవ్రంగా నష్టపోతున్నామన్న పరిస్థితికి తీసుకొచ్చారు. 2003లో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరు అన్న విషయాన్ని ఈ సభ గ్రహించాలి.

డెయిరీలు నిర్వీర్యం అయిపోవడం అనేది ఒక ప్లాన్ ప్రకారం, organized, orchestrated manner లో చేశారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో డెయిరీలనేవి ఉండరాదు. ఈ డెయిరీల వల్ల వేలాది కోట్ల వ్యాపారం జరుగుతుందన్న లక్ష్యం పెట్టుకొని నెమ్మదిగా వాటిని నిర్వీర్యం చేశారు. చిత్తూరులో AP Co-operative Societies Act కింద ఉంటే ఈ డెయిరీని నిర్వీర్యం చేసి అక్కడ హెరిటేజ్ అనే ఒక డెయిరీ అభివృద్ధి చెందింది. Chittoor District is a primary procurement District for Heritage. దీనిని ప్రధానంగా మేము చెప్పాలి. హెరిటేజ్ డెయిరీ చిత్తూరు జిల్లాను primary procurement జిల్లాగా చేసుకొని, ఆ డెయిరీ యజమాని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న డెయిరీని పూర్తిగా నిర్వీర్యం చేసుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు వేలకోట్లకు అధిపతిగా కొన్ని రాష్ట్రాల్లో హెరిటేజ్‌ను విస్తరించి ఒక పెద్ద సామ్రాజ్యం కింది చంద్రబాబు నాయుడు గారు తయారుచేశారు.

మ.12.20

అలా అని చెప్పి ఈరోజు ఏపి అమూల్ అన్నది హెరిటేజ్‌కు పోటీ కాదు. మనం హెరిటేజ్‌కు పోటీగా అమూల్‌ని తీసుకొచ్చామని ఎవరైనా అంటే దానిని తప్పు అని అంటాను. ఒక్క హెరిటేజే కాదు, ఏ ప్రైవేటు డెయిరీకి అయినా ఏపి అమూల్ అన్నది పోటీ కానే కాదు. ఇందాకే చెప్పాను. సుమారుగా 200లక్షల లీటర్లు పైబడి అనార్గనైజ్డ్ సెక్టార్‌లో ఉంది. పెద్ద ఎత్తున వ్యాపారం చేసి ఈ 200లక్షల లీటర్ల పాల సేకరణను ఆర్గనైజ్ చేయాలనుకున్నా వాళ్లు చేయలేరు. వాళ్లకు ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆ మార్కెటింగ్

స్కేలు లేదు. దాన్నంతటినీ ఆర్గనైజ్ చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉంది. ప్రైవేటు డెయిరీలకు ఉన్న కెపాసిటి 60లక్షల లీటర్లు. ఇలాంటి పరిస్థితుల్లో, జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర చేసినప్పుడు ఈ కష్టాలన్నీ చూసి వాటన్నిటినీ అప్పుడే అధ్యయనం చేశారు. అధికారంలోకి వచ్చిన తరవాత వీటన్నిటినీ ఆర్గనైజ్ చేయాలనే ఉద్దేశంతో నేడు అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామే తప్ప ప్రతిపక్షం ఏదో భయపడుతున్నట్టు, మామీద వాళ్లేదో దుష్ప్రచారం చేస్తున్నట్టు, ఏదో ప్రైవేటు డెయిరీలకు పోటీ అనో, హెరిటేజ్‌కు పోటీ అనో కాదు. వాళ్లు పోటీ అనుకుంటే రైతులకు ఇచ్చే ధరను పెంచమనండి. మాకేం అభ్యంతరం లేదు. పోటీ కాదు అనుకుంటే వాళ్లను మౌనంగా ఉండమని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఇకపోతే ఆ తరవాత ప్రభుత్వాలు మారి Andhra Pradesh Diary Development Cooperative Federation Limited (APDDCF) ఆధ్వర్యంలో ఉన్న డిస్ట్రిక్ట్ యూనియన్స్ అన్నీ కూడా నెమ్మనెమ్మదిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అప్పటికి APDDCF కు ఏమి మిగిలింది అనేది ఒకసారి చూసుకుంటే 2014లో రాష్ట్రం విడిపోయేటప్పటికీ హైదరాబాదులో మనకు మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ఉండేది. మన అనుమతి తీసుకోకుండా తెలంగాణ వాళ్లు జీఓ జారీ చేసి వాళ్ల రాష్ట్రంలో దానిని కలిపేసుకున్నారు. అంతేగాకుండా మన రాష్ట్రం నుంచి సుమారుగా మూడు లక్షల లీటర్ల పాలు APDDCF ఆధ్వర్యంలో ఉన్న చిన్న చిన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యూనిట్ల ద్వారా మనం ప్రొక్యూర్ చేస్తుండేవాళ్లం. ఆ మిల్క్‌ను కూడా వాళ్లు నిరాకరించిన పరిస్థితి. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగిన తరవాత కూడా రోజుకు మూడు లక్షల లీటర్ల పాలను మనం ప్రొక్యూర్ చేసినా వాళ్లు deny చేశారు. తద్వారా రైతులకు మద్దతు ధర కూడా ఇవ్వలేని చాలా అగమ్యమైన పరిస్థితిలోకి మనం వెళ్లిపోయాము. మార్కెటింగ్ సదుపాయాలు, చెల్లింపులు లేవు. ప్రొక్యూర్‌మెంట్ బిల్లులను చెల్లించలేదు, నిర్వహణా ఖర్చులకు కూడా మనదగ్గర డబ్బులు లేవు, ఉన్న చిన్న చిన్న డెయిరీల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి కార్మికులకు, సిబ్బందికీ జీతాలు కూడా ఇచ్చే పరిస్థితిలో మనం లేము, gradually our APDDCF became so weak and negligible after bifurcation. ఇప్పుడున్న APDDCF పరిస్థితిని కూడా ఒకసారి సభ దృష్టికి తీసుకురావాలి. అప్పుడే ఈ అమూల్‌తో ఎందుకు ఒప్పందం చేసుకున్నామనేది ఈ డేటా ద్వారా మనకు అర్థం అవుతుంది.

ఇప్పుడున్న పరిస్థితిలో APDDCF కు ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి ఒకసారి మీకు చెబుతున్నాను. 2017-18లో 1262 గ్రామాల్లో మనం మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ చేస్తుండేవాళ్లం. 2018-19 వచ్చేసరికి 1100 గ్రామాలు అయింది. 2019-20కి వచ్చేసరికి అంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి 800 గ్రామాల్లోనే మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ చేస్తున్నాము.

అదేవిధంగా యావరేజ్ మిల్క్ కలెక్షన్ తీసుకుంటే చాలా negligible. Over a period of time initially 2017-18 సంవత్సరానికి గాను మొత్తం లక్షల్లో తీసుకుంటే 225లక్షల లీటర్లు, 2018-19కు

వచ్చేసరికి 200లక్షల లీటర్లు ఉంది, 2019-20కు వచ్చేసరికి 130లక్షల లీటర్లకు తగ్గిపోయింది. That is how it is in a declining manner.

అదేవిధంగా మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ మనం తీసుకుంటే 2017-18సంవత్సరానికి గాను లీన్ టైమ్‌లో టోటల్ మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ 110లక్షల లీటర్లు ఉంటే, ఫ్లష్ టైంలో 103లక్షల లీటర్లు ఉంది, 2018-19కు చాలా gradual గా 92లక్షల లీటర్లు నుంచి 60 లక్షల లీటర్లకు అలా తగ్గిపోయింది.

అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీసుకుంటే APDDCF ఆధ్వర్యంలో మొత్తంగా మనకు 141బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ ఉన్నాయి. అందులో కేవలం 26మాత్రమే పనిచేస్తూ, మిగిలిన 115 బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ నిర్వీర్యం అయిపోయే పరిస్థితులు ఉన్నాయి.

బిజినెస్ ఆపరేషన్స్ చూసుకుంటే ప్రతి సంవత్సరం కూడా నష్టాల్లోనే ఉంది. 2014-15కి గాను రూ.66లక్షలు, 2016-17కు రూ.59లక్షలు, 2017-18కు కోటి రూపాయలు, 2018-19కు రూ.2.63కోట్లు నష్టం వచ్చింది. 2019-20లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఇంచుమించుగా రూ.3.50కోట్లు ప్రతి సంవత్సరానికి నష్టం వస్తోంది. దాన్ని మెయింటెయిన్ చేసే పరిస్థితే లేదు. చాలా సందర్భాల్లో చాలా మంది విజయ డెయిరీని చంపేస్తున్నారు, విజయ బ్రాండ్‌ని మార్చేస్తున్నారని మాట్లాడారు. విజయ బ్రాండ్ అనేది మన APDDCF brand. ఆ బ్రాండ్ మీద మనం మిల్క్ కలెక్ట్ అయిన తరవాత మిల్క్ ప్యాకెట్లను, మిల్క్ ప్రొడక్ట్స్‌ను తయారుచేసి విజయ బ్రాండ్‌మీద మనం మార్కెట్ చేస్తుంటాము. విజయ బ్రాండ్ ప్రధానంగా హైదరాబాదు మరియు సికింద్రాబాదు ప్రాంతాలలో మార్కెట్ చేస్తుంటాము. దాన్ని మనం ఫ్రాంచైజ్ బేసిస్‌లో బయటికి ఇచ్చి ఉన్నాము. ఆ ఫ్రాంచైజ్ వాళ్లకు సొంత ప్లాంట్ ఉంది. వాళ్లు సుమారుగా రోజుకు 70,000లీటర్లు విజయ బ్రాండ్ మీద హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ ఏరియాల్లో వాళ్లు మార్కెట్ చేస్తున్నారు. ఈ రకంగా చాలా మంచి లక్ష్యాలతో మొదలైన ఈ APDDCF రైతులకు మేలు చేసేందుకు దేశం మొత్తం కూడా Three Tier విధానంతో మొదలైంది. ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రభుత్వ డెయిరీలను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో నెమ్మదినెమ్మదిగా APDDCF నిర్వీర్యం అయిపోయే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజా సంకల్ప యాత్ర చేసినప్పుడు అనేక మంది పాడి రైతులతో నేరుగా మాట్లాడటం, వారికి అదనపు ఆదాయం చేకూర్చడానికి డెయిరీ రంగం అత్యంత ముఖ్యమైనదని గ్రహించారు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే 2019-20 బడ్జెట్ సమావేశాల్లోనే వారికి కొంత బడ్జెట్‌ను కేటాయించారు. డెయిరీ ఫార్మర్స్‌కు లీటరకు నాలుగు రూపాయలు అదనంగా ఇస్తామని మొదటి బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించారు. ఏ రకంగా ఇది సాధ్యం అని నేను ఆరోజునే చాలా ఆశ్చర్యపోయాను. APDDCF negligible operations చేస్తోంది, అసలు గ్రామాల్లో ఎక్కడా ప్రోపర్ ఆర్గనైజింగ్ సొసైటీలు లేవు, గ్రామాల్లో ఎక్కడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, మంచి ప్లాంట్లు లేవు, ఇవేవీ లేకుండా నాలుగు రూపాయలు ఎలా అదనంగా జగన్మోహన్‌రెడ్డిగారు ఇస్తారని చాలా ఆశ్చర్యపోయాను. ఆరోజు అనిపించింది. అంటే ఒక నాయకుడికి, ఒక నిర్వాహకుడికి ఉన్న తేడాను ఈ సభ దృష్టికి

తీసుకొస్తున్నాను. సింపుల్‌గా చెప్పాలంటే జగన్మోహన్‌రెడ్డిగారికి, చంద్రబాబునాయుడుగారికి ఉన్న తేడా. జగన్మోహన్‌రెడ్డిగారిని ఒక లీడర్ కింద చూస్తాము, చంద్రబాబునాయుడుగారు he is a manager. అంటే ఆయన ఒక నిర్వాహకుడు. లీడర్ లక్షణాలు ఎలా ఉంటాయంటే, they will develop a vision, they will find a way forward. మేనేజర్లు ఎలా ఉంటారంటే they will meet their objectives and they will delegate their tasks in a proper manner. మేనేజర్లు అడ్మినిస్ట్రేషన్ చేస్తారు. లీడర్లు ఎలా ఉంటారంటే they always people focused గా ఉంటారు. అంటే ప్రజలే లక్ష్యంగా నాయకులు పనిచేస్తూ ఉంటారు. మేనేజర్లు ఎలా ఉంటారంటే వర్క్ ఫోకస్. అంటే ఒక ప్రోపర్ స్కిల్డ్ పర్సనల్‌ను అందులో పడేస్తే పని సక్రమంగా జరిగిపోతుంది అని. ఇది మేనేజర్లు చేసే పని. నాయకుడు ఎలా ఉంటారంటే they will shape the culture and they will drive the integrity. మేనేజర్లు ఎలా ఉంటారంటే they will enact the existing culture and they will maintain its status. ఇదీ జగన్మోహన్‌రెడ్డిగారికి, చంద్రబాబునాయుడుగారికి ఉన్న తేడాను క్లుప్తంగాఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో జగన్మోహన్‌రెడ్డిగారు అమూల్‌తో ఒప్పందం చేసుకున్నారు.

మ.12.30

అమూల్ గురించి మనం ఒకసారి చర్చించుకోవాలి. Amul is a brand, విజయ డెయిరీ మనకు ఎలా బ్రాండ్? APDDCF(Andhra Pradesh Dairy Development Cooperative Federation) brand Vijaya. మనకు APDDCF ఎలాగో గుజరాత్ వాళ్లకి Gujarath Cooperative Milk Marketing Federation (GCMMF) అలాగే. వాళ్లు అమూల్ అనే బ్రాండ్ పేరు మీద మార్కెటింగ్ చేస్తూ ఉంటారు. ఈ దేశంలో ఈరోజు ఏదైనా ఒక కో-ఆపరేటివ్ సంస్థ నిలబడగల్గింది, మనుగడ గల్గింది అంటే కేవలం అమూల్ మాత్రమే. అమూల్ ఈ రాష్ట్రంలో ఉన్నట్లుగా సుమారుగా అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. ప్రపంచంలో సుమారు 50 దేశాల్లో దీని presence ఉంది. GCMMF గురించి నేను ఎందుకు ఇంత గొప్పగా చెబుతున్నాను అంటే దీని యజమానులు ఎవరో ప్రైవేటు వ్యక్తులు కాదు, దీని యజమానులు రైతులే. GCMMF కూడా మనలాగే three tier system. వాళ్లకు గ్రామాల్లో కో-ఆపరేటివ్ సొసైటీస్ ఉన్నాయి. కో-ఆపరేటివ్ సొసైటీస్ పైన డిస్ట్రిక్ట్ యూనియన్స్ ఉన్నాయి. డిస్ట్రిక్ట్ యూనియన్స్ పైన అపెక్స్ బాడీ something like APDDCF it is a GCMMF, same cooperative system. ఈ కో-ఆపరేటివ్ విధానాలను ఎఫెక్టివ్‌గా అవలంభించడం వలన, ఎఫెక్టివ్‌గా ఫాలో చెయ్యడం వలన రైతులకు మంచి లాభాలు ఇవ్వడం వల్ల ఈ రోజు GCMMF అనేది అమూల్ బ్రాండ్‌ని ఒక పెద్ద వ్యవస్థ కింద తయారు చేసి దేశంలోనే విశ్వసనీయత ఉన్న సంస్థగా తయారు చేసుకోగలిగాయి. మన రాష్ట్రంలో infrastructure లేదు. రైతులకు మనం లీటరుకు రూ.4లు అదనంగా ఇస్తాం అని చెప్పాం. ఏ రకంగా దీన్ని చేరుకోవాలి. ప్రతిపక్షం వాళ్లు అన్నట్లు ప్రైవేటు డెయిరీలకు ఇచ్చేద్దామా? ప్రైవేటు డెయిరీలతో మనం MoUs చేసుకుందామా? హెరిటేజ్‌తో, సంగంతో, ఇంకొకటి, ఇంకొక దానితో మనం MoUs చేసుకుందామా? అప్పుడు లాభాలు ఎవరికి వస్తాయి? రైతుకు ఏదైనా అదనపు ఆదాయం

వస్తుందో, లేదో చెప్పలేము కానీ మొత్తం 200లక్షల లీటర్లు ఆర్గనైజ్ చెయ్యడం వలన ఆదాయం ఆయా MACS (Mutually Aided Cooperative Societies), ఆయా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలకు, దానిలో ఉన్న వాటాదారులకు లాభాలు వస్తాయి తప్ప రైతులకు లాభాలు వచ్చే పరిస్థితి లేదు. ఈరోజు మనం అమూల్‌తో ఒప్పందం చేసుకోవడానికి ప్రధానమైన లక్ష్యం రైతులకు లాభం చెయ్యడానికి, రైతులకు అదనపు ఆదాయం ఇవ్వడం కోసం. అలాగే కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా వచ్చిన లాభాలను సైతం వాళ్లకే పంచాలనే ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి అమూల్ సంస్థ ఇంతవరకూ ఏ రాష్ట్రంతో కలిసి పనిచెయ్యలేదు. Andhra Pradesh is the first of its kind. ఇది జగన్మోహన్‌రెడ్డిగారి మీద ఉన్న నమ్మకం. దేశం మొత్తం జగన్మోహన్‌రెడ్డి గారి గురించి చెప్పుకుంటున్నారు. ఆయన నాకు మంత్రి పదవి ఇచ్చారు కాబట్టి జగన్మోహన్‌రెడ్డిగారిని నేను గట్టిగా పొగిడితే నాకు ఇంకా longevity పెరిగిపోతుంది అనేది నా ఉద్దేశం కాదు. మా ధర్మాన ప్రసాదరావుగారు చెప్పిన మాటలను మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. అలాంటి వ్యక్తికి ఉన్న విశ్వసనీయత వల్ల ఈరోజు అమూల్ సంస్థ మన రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని మన రాష్ట్రంలో ఉన్న unorganized sector లో entire milk collection ను మేము ఆర్గనైజ్ చేస్తాం. మీ లక్ష్యం రూ.4లు ఇవ్వాలని ఏదైతే ఉందో అంతకు మించి ఇస్తాము. కో-ఆపరేటివ్ సంస్థకు వచ్చిన లాభాలు రైతులకు మేము బోనస్ రూపంలో, డివిడెండ్ రూపంలో పంచి ఇస్తాం. రైతులను మేము కో-ఆపరేటివ్ సంస్థలో వాటాదారులుగా చేస్తాం అని ఈరోజు అమూల్ సంస్థ జగన్మోహన్‌రెడ్డి గారితో కలిసి పనిచెయ్యడానికి ముందుకు వచ్చిందని చెప్పి ఈ సందర్భంగా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నానని మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ MoU యొక్క ముఖ్య ఉద్దేశం ప్రొక్యూర్‌మెంట్ స్టేజ్‌లో గానీ, మార్కెటింగ్ స్టేజ్‌లో గానీ, branding of the consumer products గానీ, ఇన్వెస్ట్‌మెంట్‌లో గానీ, అన్ని దశలలో కూడా ఈ అవగాహనా ఒప్పందం ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మా ప్రధానమైన ఉద్దేశం to minimize adulteration of milk. ఈరోజు మార్కెట్‌లో దొరికే పాలల్లో 70శాతం ఆవుపాలు ఉన్నాయి. 30 శాతం గేదెపాలు ఉన్నాయి. ఏదైతే 3.5శాతం fat ఉన్న పాలు అంటే డైరెక్ట్‌గా ఆవుపాలు అని మార్కెట్ చేస్తూ ఉంటారు. That's adultrated milk. ఈ సభా ముఖంగా నేను చెబుతున్నాను. Adulteration minimize చెయ్యడం, at the same time రైతులకు మినిమమ్ సపోర్టింగ్ ప్రైజ్ ఇచ్చి consumer కు క్వాలిటీ ప్రోడక్ట్స్ ఇవ్వడమే దీని లక్ష్యం. మహిళా సాధికారతే లక్ష్యంగా, మహిళల అభివృద్ధే ధ్యేయంగా ఈ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో ముందు పెడుతోంది అని తెలియజేస్తున్నాను. మహిళలకు అదనపు ఆదాయం చేకూర్చాలంటే ఇలాంటి ఒక కార్యక్రమం చెయ్యాలని for the empowerment of the women in Andhra Pradesh State ఈరోజు A.P. Amul పనిచేస్తుంది అని ఈ సందర్భంగా ఈ సభ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో why Amul only? Why not something else? అని ఇక్కడ చర్చించుకోవాలి. ఒక హెరిటేజ్ డెయిరీనో లేకపోతే ఇంకొక ప్రైవేటు డెయిరీనో తీసుకుంటే వాళ్ల లక్ష్యం ఎలా ఉంటుంది? చాలా తక్కువ రేటుకి పాలు కొనాలి, చాలా ఎక్కువ రేటుకి

పాలు అమ్మాలి. అంటే వాళ్లకు గ్యాప్ చాలా ఎక్కువ ఉండాలి. ఆ గ్యాప్‌ని ఎవరైతే ఎఫెక్టివ్‌గా మేనేజ్ చెయ్యగలుగుతారో వారు ఆ కంపెనీకి బ్రహ్మాండమైన సిఈవో అయిపోతారు. ఎక్కడైనా ఇదేకదా మార్కెటింగ్ సూత్రం. Any marketing company least price కు ప్రొక్యూర్ చెయ్యగలగాలి, highest price కి అమ్మగలగాలి. లాభాలను ప్రైవేటులో అయితే వాళ్ల వాటాదార్లు పంచుకోవాలి. ఇదే వ్యాపార సూత్రం. ఈరోజు నేను చంద్రబాబునాయుడు గారిని అడుగుతున్నాను. ఈరోజు ఆయన ఈ సభలో లేరు కానీ, ఉండి ఉంటే మాత్రం ఆయనను కడిగేసి వదిలేసే వాడిని. ఆయన కాదు. ఏ ప్రైవేటు డెయిరీ అయినా సరే. ఈ గ్యాప్‌ని మీరు తగ్గించగలరా? అని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలోని చిన్న చిన్న డెయిరీలు అన్నింటిని వీళ్లు నాశనం చేస్తారని నిన్న వాళ్ల అబ్బాయి కౌన్సిల్‌లో మాట్లాడారు. మా లక్ష్యం అది కాదు. ఆర్గనైజ్ చెయ్యాలి. ఆర్గనైజ్ సెక్టార్‌లోకి entire milk collection తీసుకురావాలి. Why Amul అంటే, అమూల్ వాళ్ల లక్ష్యం గురించి వాళ్ల ఎండీ మాట్లాడుతూ మేము Quality product ను మాగ్జిమమ్ ప్రైజ్‌కు ప్రొక్యూర్ చేస్తాము. Minimum Possible price కు కన్స్యూమర్‌కు అమ్ముతాము. ఎంత బాగుంది ఈ ఫార్ములా. చాలా తక్కువ గ్యాప్ ఉంది. మాగ్జిమమ్ ప్రైజ్‌కు మేము రైతుల దగ్గర ప్రొక్యూర్ చేసి మినిమమ్ పాజిబుల్ ప్రైజ్‌కి మేము కన్స్యూమర్‌కి అమ్మి ఆ గ్యాప్‌ను రెడ్యూస్ చేసి కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా వచ్చే ఆదాయాలను సైతం కో-ఆపరేటివ్ సొసైటీలో ఉన్న రైతులందరినీ భాగస్వామ్యులుగా, షేర్ హోల్డర్‌లుగా చేసి రైతులను యజమానులుగా చేసి వాళ్లకు సంవత్సరానికి రెండు దఫాలుగా మేము బోనస్ రూపంలోను, డివిడెండ్ రూపంలోను ఇస్తామని మొన్న లాంచింగ్ ప్రోగ్రామ్‌లో ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఆయన చెప్పారు. ఆయన మాట్లాడుతుంటే నాకు అనిపించింది. ఈరోజు ముఖ్యమంత్రిగారు నా గురించి ఏమి అనుకుంటున్నారో తెలియదు కానీ నేను మంత్రిగా సక్సెస్ అయిపోయాను అని నేను అనుకుంటున్నాను. నాకు ఇంత కంటె ఏమీ అవసరంలేదు. ఆయన లక్ష్యాలలో నేను కూడా భాగస్వామ్యం అయిపోయాను. ఇది చాలు. అలా చూసుకుంటే జగన్మోహన్‌రెడ్డిగారి ఫిలాసఫీని మనం అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. లీడర్‌షిప్ గురించి మరొక మాట ఈ సభ దృష్టికి నేను తీసుకుని వస్తున్నాను. "A leader is one who knows the way, goes the way, and shows the way." అంటే నాయకుడికి దారి తెలియడమే కాకుండా బాటలు వెయ్యడం, తోవ చూపించడం కూడా తెలిసి ఉండాలి. ఇన్ని లక్షణాలు ఉన్న నాయకుడు ఈ రాష్ట్రంలో ఇక్కడ ఉన్న మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అని చెప్పి ఈ సభకు నేను తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఈ జిసిఎమ్ఎమ్ఎఫ్ మోడల్ కూడా మన ఏపిడిడిసిఎఫ్ మోడలే. ఇప్పుడు ఉన్న మన కోఆపరేటివ్ సొసైటీస్ అన్నింటినీ how we are reviving అంటే గతంలో మన గ్రామ స్థాయిలో కో-ఆపరేటివ్ సొసైటీస్ లేవు. ఇప్పుడు మనం గ్రామ స్థాయిలో కో-ఆపరేటివ్ సొసైటీస్‌ను ఏర్పాటు

చేస్తున్నాం. ఈ రాష్ట్రంలో సుమారుగా 10,600 పైబడి రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ఈ 10,600 పైగా రైతు భరోసా కేంద్రాలలో 9,899 పొటెన్షియల్ మిల్క్ కలెక్షన్ విలేజెస్ ఉన్నాయి. పొటెన్షియల్ మిల్క్ కలెక్షన్ అంటే more than 500 litres supply చేసే గ్రామాలు ఉన్నాయి. ఇప్పటికీ 9,899 పొటెన్షియల్ మిల్క్ సెంటర్స్‌ను ఐడెంటిఫై చెయ్యగలిగాం. ఆ 9,899 పొటెన్షియల్ మిల్క్ సెంటర్స్ ఉన్న అన్నీ ఆర్‌బికె లెవెల్స్‌లో ఈరోజు మహిళా కో-ఆపరేటివ్ డెయిరీ సొసైటీస్(MCDS) అని మనం తయారు చేస్తున్నాం. దీనినే పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు అని అంటున్నాం. 9,899 మహిళా కో-ఆపరేటివ్ డెయిరీ సొసైటీస్ (MCDS) లను మనం తయారు చేస్తున్నాం.

మ.12.40

ఇవన్నీ కూడా సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం ఏర్పాటుచేసుకుంటున్నాం. ఈ సొసైటీలోని రైతులైన సభ్యులు 11మంది సభ్యులను ఎన్నుకుంటారు.

(బెల్)

అధ్యక్షా, మీరు నాకొక పదినిమిషాలు సమయం ఇవ్వాలి. మా ఆవేదన మేం చెప్పుకోవాలి. ప్రధాన ప్రతిపక్ష సభ్యుడు సభలో ఉంటే ఆ నిజాలన్నీ ఆయనకు కూడా తెలిసేవి.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ సీదిరి అప్పలరాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, వారిలో ఒక చదువుకున్న అమ్మాయిని పెట్టుకుని, ఆ సహకారసంఘానికి చెందిన యాక్టివిటీస్ మేనేజ్ చేసుకోవడానికి పెట్టుకుంటారు. వాటికి ఈ ప్రభుత్వం చేయూతనిస్తుంది. రూ.16లక్షల నుంచి రూ.17లక్షల విలువతో మిల్క్ కలెక్షన్ సెంటర్‌ను మనమే కట్టించబోతున్నాం . వారి కోసం ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ పెట్టిస్తున్నాం. వారికోసం బల్క్ చిల్లింగ్ యూనిట్స్ రైతు భరోసా కేంద్రాలలో, సహకార సంఘాలలో, పాలసేకరణ కేంద్రాలలో ఈ ప్రభుత్వమే ఏర్పాటుచేస్తుంది. ప్రభుత్వం వాటి ఆపరేషనల్ మేనేజ్‌మెంట్‌ను ఆయా సొసైటీలకే ఇచ్చి వారి ద్వారానే వాటి నిర్వహణ కార్యక్రమం చేస్తుంది.

(గౌరవ సభాపతిఅధ్యక్షస్థానంలో ఉన్నారు)

సహకార వ్యవస్థను పునరుద్ధరించడమంటే, బలోపేతం చేయడమంటే ఇదే. నాయకుడికి అలాంటి ఆలోచన, దూరదృష్టి, లక్షణం ఉండాలి. తాను అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఏరకంగా దానిని మనం ప్రాపర్‌గా డెలివర్ చేయగలమో అనే మెకానిజాన్ని గుర్తించి ఈరోజున ఆంధ్రప్రదేశ్ అమూల్ భాగస్వామ్యం చాలా బ్రహ్మాండంగా విజయవంతమవుతుందని ప్రజలందరూ నమ్ముతున్నారు. అందుకోసం 9,899 బీఎంసీలు కట్టించడానికి రూ.1362కోట్లు ఖర్చు అవుతుంది. మిల్క్ కలెక్షన్ సెంటర్లు అంటే కెపాసిటీ బిల్డింగ్స్ కట్టించడానికి రూ.1674కోట్లు ఖర్చు అవుతుంది. సుమారు

రూ.3000కోట్లతో ఈ ప్రభుత్వం సహకార సొసైటీలను పునరుద్ధరించి బలోపేతం చేయడానికి మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.3000కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నది. ఈ ప్రభుత్వం రూ.3000కోట్లు ఖర్చు పెట్టి అమూల్‌కు ఇచ్చేస్తుందా అని నిన్న ఎవరో అన్నారు. రూ.3000కోట్లు మహిళా సహకార సొసైటీలను బలోపేతం చేయడానికి ఇస్తున్నాం. ఆ మహిళా సహకార సంఘాలు ఆ గ్రామంలోని పాలను సేకరించి బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్లలో నిల్వ చేసుకొని అక్కడ నుంచి రవాణా, మార్కెటింగ్ అనేవి ఫార్వర్డ్ లింకేజ్ కింద జీసీఎంఎంఎస్‌వారు వారికున్న మౌలికవసతులను వినియోగించుకొని ప్రాసెస్ చేసి, మార్కెటింగ్ చేసి దేశ వ్యాప్తంగా వారికున్న స్కేల్ ఆఫ్ మార్కెటింగ్ ద్వారా మార్కెటింగ్ చేసి తద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మొన్ననే పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాలలో 400 గ్రామాలలో ఏపీడెయిరీకి సంబధించిన బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్లున్నాయో ఆ గ్రామాలను తాత్కాలికంగా రిపేర్లు చేసి వాటిలో పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటుచేయాలని మహిళా సహకార పాల సొసైటీల ద్వారా ఎంపిక చేసి మొదలు పెట్టాం. అది ముఖ్యమంత్రిగారు ఆన్‌లైన్‌లో మాట్లాడినపుడు మహిళలు ఏమి చెప్పారో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చూశారు.

ఏ డెయిరీలు పాలకు ఎంత ధర ఇస్తున్నాయని ఒకసారి ఈ సందర్భంగా తెలియజేస్తాను. 3.5శాతం వెన్న 8.5శాతం ఎస్ఎన్ఎఫ్ ఉన్న పాలకు హెరిటేజ్ డెయిరీ లీటరు రూ.23 చెల్లిస్తున్నది. అమూల్‌కు రూ.28 చెల్లించాలని చెప్పాం. 6శాతం వెన్న 9.5ఎస్ఎన్ఎఫ్‌కు హెరిటేజ్ సంస్థ రూ.33.60 ఇస్తుంటే మన అమూల్ రూ.39 ఇస్తున్నది. దొడ్ల డెయిరీ వారు ఆరుశాతం వెన్న ఉన్న పాలు రూ.34 కొంటుంటే మనం రూ.39 ఇస్తున్నాం. జెర్సీ డెయిరీ కూడా రూ.34.80 కొంటుంటే మనం రూ.39 ఇస్తున్నాం. పదిశాతం వెన్న ఉన్న గేదెపాలకు హెరిటేజ్, సంగం రూ.58 ఇస్తుంటే మనం రూ.64.70 ఇస్తున్నాం. జెర్సి డెయిరీ వారు రూ.60 కొంటున్నారు మనం రూ.64.97 పైసలు అంటే సుమారు రూ.65 ఇస్తున్నాం. ఏ దశలో చూసినా ఆవు పాలు, గేదె పాలు అయినా లీటరుకు వెన్న శాతం ఎంత ఉన్నా కనీసం ఐదు రూపాయలు నుంచి ఏడు రూపాయలవరకు అదనంగా రైతులకు ఇస్తున్నామని చాలా గర్వంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. స్ట్రాటెజిక్ పార్టనర్‌షిప్‌లో చాలా ముఖ్యమైన అంశం ఏమిటంటే,ఫీడ్‌ను జీసీఎంఎంఎస్ గుజరాత్‌లో కొన్ని ఫీడ్ ప్లాంట్లు పెట్టి నో ప్రాఫిట్, నో లాస్ విధానంలో ఫీడ్ సరఫరా చేస్తున్నది. మన రాష్ట్రంలో అదేవిధమైన విధానాన్ని తీసుకొస్తున్నాం. దీనిలో అత్యంత ప్రధానమైనది డెయిరీ రంగంలో వెటర్నరీ సర్వీసెస్ సమర్ధవంతంగా అందించినట్లయితే దీనిని మరింత విజయవంతంగా చేయగలం. ఇందుకోసం ముందుగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడంతోపాటు వాటిలో యానిమల్ హజ్బెండ్రీ అసిస్టెంట్లను నియమించారు. దేశంలో ఎక్కడా లేనటువంటి వెటర్నరీ నెట్‌వర్క్ మన రాష్ట్రంలో ఉంది. మన రాష్ట్రంలో కోటి జనాభాకు పది వేల రైతు భరోసా కేంద్రాలలో పదివేల మంది యానిమల్ హజ్బెండ్రీ అసిస్టెంటున్నారు. ప్రతి వెయ్యి పశువులకు యానిమల్ హజ్బెండ్రీ అసిస్టెంట్లు ఒక వెటర్నిటేరియన్ ఉన్నారు. వారికి పైన స్పెషలైజ్డ్ డాక్టరు ఉండి

ఈదేశంలోని రాష్ట్రాలన్నింటిలో మంచి వెటర్నరీ నెట్‌వర్క్ ఉంది. ఈ రాష్ట్రంలోని ఎపిడిడిసిఎఫ్ సహకార డెయిరీలు నిర్వీర్యమైపోయాయి. ఇపుడు మనం ఆంధ్రప్రదేశ్ అమూల్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అదనపు ఆదాయం కల్పిస్తున్నాం. క్లుప్తంగా ఒక మాటలో చెప్పాలంటే, జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ బాగుచేసే పని పెట్టుకున్నారు. ప్రభుత్వ విద్యను ఈ రాష్ట్రంలో పూర్తిగా మరిచిపోయినపుడు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మా పిల్లలకు సీట్లు ఇప్పించండి అని రికమెండ్ చేసే పరిస్థితిలోకి తీసుకొచ్చారు.

(గౌరవ ఉపసభాపతిఅధ్యక్షస్థానంలో ఉన్నారు)

అలాగే వైద్యరంగంలో ప్రభుత్వాసుపత్రులలో చికిత్స పొందడానికి ప్రజలు చాలా నామోషీగా భావించేవారు. ఇపుడు నేను చెప్పేదానికన్నా ఇంతకంటే పెద్ద ప్రెయిజ్ మరొకటి ఉండదు. కొవిడ్ సమయంలో మా శ్రీకాకుళంలోని రిమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ చేయమని కోరేవారు. Rajiv Gandhi Institute of Medical Sciences established Dr.Y.S.Rajasekhara Reddy. అలాంటి మెడికల్ కాలేజీ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డిగారి కాలంలో కొవిడ్ సమయంలో రోగులకు చాలా బ్రహ్మాండమైన సర్వీస్ ఇచ్చింది. నాకు ఫోన్ చేసి మమ్మల్ని రిమ్స్‌కు రిఫర్ చేయమని వేలాది మంది ఫోన్లు చేసి కోరారు. రిమ్స్‌ను మాత్రమే కాకుండా చిన్న పిహెచ్‌సిని కూడా ఆధునీకరించడానికి నాడు-నేడు కింద ఇచ్చి వైద్యరంగాన్ని జగన్మోహన్‌రెడ్డిగారు బ్రహ్మాండంగా సమర్థవంతంగా మేనేజ్ చేయగలుగుతున్నారు.

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను కూడా దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా చేయడానికి సహచర మిత్రులు కన్నబాబు గారు చాలా సమర్థవంతంగా చెప్పారు. దానికి అనుబంధ రంగాలంటే మా శాఖలో పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధితోబాటు మత్స్యశాఖ కూడా వస్తుంది. ఆ శాఖలకు నన్ను మంత్రిగా నియమించి ఈ రాష్ట్రంలోని ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించడానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జగన్మోహన్‌రెడ్డిగారి గురించి ఎవరో రాసి నాకు పంపించారు. దానిని ఈ సభలో చదివి నా ప్రసంగాన్ని ముగిస్తాను. డియర్ సర్, మీ పట్టుదల, సాధించాలనే కాంక్ష, భవిష్యత్తును చూసే మీ దూరదృష్టి అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే మీ ధైర్యం ఎందరో నిరాశావాదులకు ఆదర్శం. చిన్న చిన్న విషయాలలో సైతం ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు మీ పయనం ఒక పాఠం.

మ.12.50

ఎవరో వస్తారు, ఏదో చేస్తారు అని ఎదురు చూసిన సామాన్యులకు మీ పాదయాత్ర ఒక ఉపశమనం. ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన నెలలోనే మీ విప్లవాత్మక పాలన, మీ మనోధైర్యానికి నిదర్శనం. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనే మీ విప్లవాత్మక పాలన, మీ మనోధైర్యానికి నిదర్శనం.

ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని నిలదొక్కుకునే మీ మనో నిబ్బరం చాలా మందికి స్ఫూర్తిదాయకమని తెలియచేస్తూ జయహో జగన్ అని ఈ సభ ద్వారా మీదృష్టికి తీసుకువస్తూ సెలవు". ధన్యవాదాలు.

శ్రీ కురసాల కన్నబాబు(SRI KURASALA KANNABABU): అధ్యక్షా, థ్యాంక్యూ. ఈరోజు రాష్ట్రంలో కోఆపరేటివ్ డెయిరీలు, వాటి ఆవశ్యకత, అదే విధంగా అమూల్‌లో భాగస్వామ్యం పైన చర్చ జరుగుతున్న సందర్భంగా కొన్ని అంశాలు ఈ సభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఇప్పుడే గౌరవనీయులైన మంత్రివర్యులు అప్పల రాజు గారు ఎప్పటి నుంచి మార్పులు వచ్చాయో చెప్పుకుంటూ వచ్చారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు డెయిరీస్ పితామహుడు సభలో ఉంటారేమో అనుకున్నాను. కానీ ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఈ రాష్ట్రంలో బ్రహ్మాండంగా నడుస్తున్న పాడి పరిశ్రమని కేవలం కొందరి ప్రయోజనాల కోసం మనం చూస్తుండగానే వ్యవస్థని కుప్పకూల్చే విధంగా తయారు చేశారు. అమూల్‌తో భాగస్వామ్యం అంటే ఒక చిత్రమైన ప్రచారం చేస్తున్నారు. ఒక కార్పోరేట్ కంపెనీకి ఈ రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమని కట్టబెట్టినట్లుగా, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చాలా ఉదారంగా, చాలా ఆస్తులు వాళ్లకు అప్పగించేస్తున్నట్లుగా ఒక దుష్ప్రచారాన్ని రాష్ట్రంలో చేస్తున్నారు. కానీ వాస్తవాలు ఏమిటనేది మీదృష్టికి ఒకసారి తీసుకుని రావాలి.

అధ్యక్షా, అమూల్ ఏ విధంగా ఏర్పడిందనే దాని గురించి ఒకసారి హిస్టరీ చదివితే middlemen exploitation ని పాడి రైతులు ఎదుర్కోవడం దగ్గర 1946లో మొదలైంది. మేము పాలు ఉత్పత్తి చేస్తున్నాము గానీ మమ్మల్ని మోసం చేస్తున్నారు ధర రావడం లేదు, క్రమక్రమంగా ఈ పాడి పరిశ్రమని మేము వదిలేస్తున్నాము, మమ్మల్ని ఏమి చేయమంటారని కొంత మంది పెద్దలు సర్దార్ వల్లభాయ్ పటేల్ వద్దకి వెళ్లి చెప్పారు. ఆయన ఏమి చెప్పారంటే ఎవడో మిడిల్‌మేన్ వచ్చి మీ దగ్గర కొనడం ఏమిటి, మీరే ఒక సహకార స్ఫూర్తితో ఒక సంఘంగా ఏర్పడి మీరు కార్యకలాపాలు మొదలుపెట్టండి అని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు, మొరార్జీదేశాయ్ గారి లాంటి వాళ్లందరూ సపోర్ట్ చేయడం మొదలు పెట్టారు. ఆ రకంగా ఒక మూవ్‌మెంటు మొదలైంది. 74 సంవత్సరాల తరువాత ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో అదే పరిస్థితి ఉంది. పాడి కోసం రైతులు పశుపోషణ చేసినా ప్రయోజనం లేని స్థితికి, చివరకు గ్రామాల్లో కూడా పాల ప్యాకెట్ కొనుక్కుని త్రాగితే మంచిది అనుకునే స్థితికి ఇవాళ వ్యవస్థ వచ్చింది. ఎందుకంటే ప్రైవేటు డెయిరీల గుత్తాధిపత్యం, సహకార డెయిరీలను కళ్లముందే చంపేయడం, ఇవన్నీ రైతాంగం చూస్తున్నారు. ఈ క్రమంలో మరలా ఈ రాష్ట్రంలో సహకార వ్యవస్థని స్ఫూర్తిదాయకంగా మార్చి లక్షలాది మంది రైతు కుటుంబాలకు, మహిళలకు పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయం రప్పించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అమూల్ అనే ఒక సహకార సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. కానీ బయట ఏమి చెబుతున్నారంటే అమూల్ అంటే ఒక కార్పోరేట్ సంస్థ అని దానికి మొత్తం వ్యవస్థని అప్పగించేస్తామన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఇప్పుడే మంత్రివర్యులు కొంత సమాచారం చెప్పారు. కానీ అసలు కోఆపరేటివ్ యాక్టు నుంచి మ్యాక్స్ యాక్టుకి, మ్యాక్స్ యాక్టు నుంచి కంపెనీస్ యాక్టుకి ఎందుకు ఈ డెయిరీలు మారాల్సి వచ్చింది? ఎందుకంటే కోఆపరేటివ్ APCS Act,

1964 తీసుకుంటే దీంట్లో నామినేటెడ్ డైరెక్టర్స్ ఉంటారు. స్పెషల్ ఆఫీసర్ ఉంటారు. స్టేట్ లెవల్‌లో, లేదా విలేజ్ లెవల్‌లో ఈ సంస్థలు పనిచేస్తూ ఉంటాయి. తరువాత మ్యాక్స్ యాక్టు తీసుకుని వచ్చారు. 1995లో అదొక పెద్ద మోడల్ యాక్టు అని, సహకార రంగ స్ఫూర్తిని ఇది బ్రహ్మాండంగా కాపాడుతుందని తెలుగుదేశం పార్టీ పెద్ద ప్రచారం చేసి ఆరోజు ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకుని వచ్చారు. దీంట్లో అసలు స్టేట్ లెవల్లో ప్రభుత్వం జోక్యం చేసుకునే అవకాశం చాలా తక్కువ చేశారు. చివరకు 1964 యాక్టు అయితే పీరియాడికల్‌గా ఆడిట్ చేయించవచ్చు. కానీ మ్యాక్స్ యాక్టులో సెల్ఫ్ ఆడిట్ ఉంటుంది. ప్రభుత్వ జోక్యం లేదు. 1964 యాక్టు ప్రకారం నష్టాలు వస్తే, to recover of losses from the concerned అని ఉంది. ఎవరైతే సంబంధిత వ్యక్తులుంటారో నష్టాలకు బాధ్యులైన వారి నుంచి రికవరీ చేయించవచ్చు. కానీ మ్యాక్స్ యాక్టులో no recovery of losses from the concerned అని ఉంది. ఎవరైనా తప్పు చేసినా, దానిని ఉద్దేశపూర్వకంగా చంపేసినా లాసెస్‌ని దాని నుంచి రికవరీ చేయకుండా మ్యాక్స్ యాక్టులో ఒక అవకాశం కల్పించారు. మ్యాక్స్ యాక్టు వల్లనే ఈ వ్యవస్థ అంతా దెబ్బతింటోందని అందరూ బాధపడుతున్న పరిస్థితుల్లో మరలా కంపెనీస్ యాక్టు వచ్చింది. 1964 యాక్టుకి, 1995 మ్యాక్స్ యాక్టుకి తేడా చెబుతాను. 1964 యాక్టులో "the Government can suspend the body and appoint expert committees as TAC special officer. మ్యాక్సు యాక్టులో the Government cannot suspend the body and cannot appoint expert committees as TAC special officer. అంటే ఏమిటి? తప్పు చేసినా ఎంత కాలమైనా సరే వాళ్లు కొనసాగవచ్చు. ఎవరి మీదా ఏ చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి లేదు. అలాగే the Government can extend loan or grant to the society to make it viable. అనేది 1964 యాక్టులో ఉంది. మ్యాక్స్ యాక్టులో the Government cannot extend loan or grant to the society to make it viable. అంటే ఏ దశలోనూ కూడా ప్రభుత్వం వేలు పెట్టడానికి వీలు లేకుండా మ్యాక్స్ యాక్టుని తీసుకుని వచ్చారు. ఈ విధంగా చేసినప్పుడు మ్యాక్స్ యాక్టు మీదనే బోల్డన్ని అభ్యంతరాలు ఉంటే సడెన్‌గా సొసైటీ యాక్టు నుంచి మ్యాక్స్ యాక్టులోకి మారిన ఈ డెయిరీస్ కంపెనీస్ యాక్టులోకి ప్రభుత్వ జోక్యం లేకుండా, ప్రభుత్వ అనుమతి లేకుండానే మారిపోయాయి. కంపెనీ యాక్టు అంటే మీకు తెలుసు. అదొక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ లాగా ప్రభుత్వ జోక్యం ఉండదు. ఎవరి జోక్యం ఉండదు. ఆడిట్‌లు ఉండవు. వారిష్టానుసారంగా నిర్వహించుకోవచ్చు.

అధ్యక్షా, 1995లో మ్యాక్స్ యాక్టు వచ్చిన తరవాత మొత్తం ప్రభుత్వ డెయిరీలన్నీ సిక్ అయిపోయే పరిస్థితి వచ్చినప్పుడు దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు మొత్తం వీటన్నింటినీ రివైజ్ చేయాలని 2006లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1995 యాక్టు నుంచి ఈ డెయిరీలు మినహాయించాలి, మిగతా క్రెడిట్ సొసైటీలకు ఇది వర్తింప చేయవచ్చనే ఉద్దేశంతో ఒక యాక్టు తీసుకుని రావడానికి నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు దీనిమీద సుప్రీంకోర్టు వరకు వెళ్లి దీనిని నిలుపుదల చేయించారు. అంటే ఆ చట్టాన్ని రద్దుపరిచేలా సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు వచ్చాయి. దీనిమీద ప్రేమ ఎవరికుంటుంది? ప్రతీ సంవత్సరం కోట్లాది రూపాయలు టర్నోవర్ చేస్తున్న డెయిరీలకే

ఉంటుంది. వాళ్ళు ఏమి చేశారంటే ఇదేదో ప్రభుత్వమే మొత్తం ఆధిపత్యం చేయబోతున్నది. ఈ రైతాంగం ఏర్పరచుకున్న పెద్ద వ్యవస్థ అంతా కుప్పకూలిపోయేటట్లు చేయబోతున్నారు అని ఒక దుష్ప్రచారాన్ని తీసుకుని వెళ్లారు. అయితే మ్యాక్స్ యాక్టు నుంచి వీళ్లు కంపెనీస్ యాక్టుకి మారిపోయినప్పుడు దానికి సంబంధించి ప్రభుత్వ ఆస్తులు ఏవైతే వాళ్ల దగ్గర ఉంటాయో ఆ ఆస్తులన్నీ తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. కానీ అప్పగించలేదు. స్వతహాగా, సొంతంగా వాడుకుంటున్నారు. దానిమీద ప్రభుత్వం స్వాధీనం చేసుకుందామనుకున్న ప్రతీసారీ కోర్టులకు వెళ్లి ఆపారు. నేను సూటిగా అడుగుతున్నాను. 2014-19కి మధ్య ఈ రాష్ట్రంలో సహకార డెయిరీ వ్యవస్థను కాపాడటం కోసం ప్రభుత్వం ఏదైనా ఒక్క చర్య తీసుకున్న దాఖలా ఉందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఉదాహరణకి నేను సంగం డెయిరీ గురించి మాట్లాడతాను. 1978లో Guntur District Milk Producers Cooperative Union గా ఇది 1964 యాక్టు కింద రిజిస్టర్ అయింది. ఆ తరువాత 1997లో ఈ యూనియన్‌ని మ్యాక్స్ యాక్టు కింద మార్చారు. 2011లో మిషనరీని ఏర్పరచుకోవడానికి దీనికి అవసరమైన పెట్టుబడికి ప్రభుత్వం దాదాపుగా రూ.36 కోట్ల విలువైన సపోర్ట్ చేసింది. అయితే 2011లో చాలా చిత్రంగా District Cooperative Officer ఏమి రాశాడంటే, ఆయన చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి, అసలు ప్రభుత్వం ఏ గ్యారెంటీ ఇవ్వలేదు కాబట్టి ఇవన్నీ కూడా ఆరోజు గవర్నమెంటు బాధ్యతగా ఇచ్చింది కాబట్టి ఈ ఆస్తులన్నీ వీళ్లవే అని రాశారు. ఒక అధికారి ఏదైతే రాశాడో ఆయన రాసిన ప్రతీదీ తప్పని అన్నీ వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆ తరువాత నిరూపణ అయింది. 2013లో ఇది కంపెనీస్ యాక్టుగా మారిపోయింది. దీనిమీద హైకోర్టు స్టేటస్‌కో ఇస్తే ఈ ఎసెట్స్‌ని ప్రభుత్వానికి ఇచ్చేయండి, మీరు ప్రైవేటు కంపెనీకి వెళ్లిపోయారని అంటే మరలా సుప్రీంకోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

మ.1.00

అధ్యక్షా ఇదే కాకుండా విశాఖ డెయిరీ కూడా సేమ్ స్టోరీ, 1983లో 1964 యాక్ట్ క్రింద స్టార్ట్ చేసిన దానిని మళ్లీ నెమ్మదిగా ఉత్తరాంధ్రా అంతా పని చేస్తున్న క్రమంలో ఈ మ్యాక్స్ యాక్ట్ నుంచి కంపెనీ యాక్టు క్రిందకు మారింది. మారినప్పుడు ట్రైబ్యునల్‌కి వెళ్లితే, ఆ ట్రైబ్యునల్‌లో ఏదైతే డెయిరి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందో అదంతా కూడా ప్రభుత్వానిదని ట్రైబ్యునల్ తీర్పునిచ్చింది. ఆ తీర్పు పైన మళ్లీ హైకోర్టుకెళ్లారు. ఇదంతా 2006 సంవత్సరములో జరిగింది. ఆ కేసు నేటి వరకు కోర్టులో పెండింగ్‌లో ఉంది. దీని గురించి నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇప్పుడేదో అమూల్‌కి ఆస్తులను ధారాదత్తం చేస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్న సందర్భంగా, ఇవాళ ప్రైవేటు కంపెనీలుగా నడుస్తున్న డెయిరీల చేతిలో వందల కోట్ల రూపాయల ఆస్తులు అక్కడ ఉన్నాయి. దానిని మనమేమి వెనక్కు తెచ్చుకునే పరిస్థితులు కనిపించడం లేదు. ఇదే కాకుండా పాల సేకరణ దగ్గర మొదలుపెడితే ఏ అంశాన్ని తీసుకున్నా ప్రైవేటు డెయిరీల గుత్తాధిపత్యం అనేది రాష్ట్రంలో చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఏనాడు కూడా డెయిరీలకు

సంబంధించి ఒక సంక్షేమ కార్యక్రమం గానీ లేదా రైతాంగానికి పాడిపశువుల పోషణ కార్యక్రమం చేయడానికి ఎక్కడా చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఒక్క కార్యక్రమాన్ని కూడా చేపట్టిన దాఖలాలు లేవు. చిత్తూరు డెయిరీ గురించి మనం చూసినట్లయితే, నిజంగా అది ఒక హిస్టారికల్ డెయిరీ. ఈ రాష్ట్రంలో ఏర్పడిన తొలి డెయిరీ కూడా చిత్తూరు డెయిరీ. అయితే దీనిని కేవలం ఒక ప్రైవేటు డెయిరీ కోసం చంపేశారు. ఎలాగంటే చాలా సిస్టమేటిక్‌గా జరిగింది. ఒక చెట్టును చంపాలంటే వేళ్లను దెబ్బతీయాలన్నట్లుగా, పాలుపోసే రైతులకు డబ్బులివ్వడం మానేశారు. ఒక రైతు పాలు పట్టుకెళ్లి ఇస్తే ఆ పేమెంటు రావడానికి నెలల తరబడి వీళ్లచుట్టు తిరగాల్సిన పరిస్థితుల్లో అసలు ఈ డెయిరీకి పోయడం కన్నా ఎక్కడన్నా బయట పోసుకోవచ్చు లేదా పశువులను పెంచడం మానేయడం మంచిదనే పరిస్థితికి రైతులను తీసుకొచ్చి, క్రమక్రమంగా దానంతట అది మునిగిపోయే పరిస్థితిని క్రియేట్ చేశారు. అదే కాకుండా దానితోబాటు రూవెన్ టిటిడికి నెయ్యి సరఫరా చేస్తే కూడా ఆ డబ్బులు ఇచ్చేవారు కాదు. చివరికి ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయి మూతపడిపోయింది. ఇవాళ దాని ఆస్తులను లిక్విడేట్ చేయడానికి కూడా కుదరని పరిస్థితికి తీసుకొచ్చారు. చంద్రబాబునాయుడు గారు నిన్న సభలో మాట్లాడుతూ, ఏదో అమూల్‌ని తీసుకొచ్చి, పెద్ద డెయిరీలను మీరేమి చేయలేదు, చిన్న డెయిరీలను చంపేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మాట్లాడుతున్నారు. పెద్ద డైయిరీలని కాదు ఇవాళ రూ.2,700 కోట్ల టర్నోవర్ అని హెరిటేజ్ వారు ప్రకటించుకున్నారు. రూ.2700 కోట్ల విలువైన పాల ఉత్పత్తుల్లో సింహ భాగం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కొంటున్నారు. మేమేమంటున్నామంటే మీరు ఏ రోజైనా మీ ప్రైవేటు డెయిరీలో ఒక సామాజిక బాధ్యతగా ఈ రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమ అభివృద్ధికి ఏమైనా చేశారా అని అడుగుతున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది చాలా చిత్రమైన కేసు. 2007లో ఒక రోజున పత్రికల్లో ప్రచురితమైన కొన్ని వార్తల పైన స్పందించి ఒక ప్రెస్‌మీట్ పెట్టాము. నేను హైదరాబాద్‌లోనూ అంబటి రాంబాబు గారు గుంటూరులోనూ, ఇద్దరం ఒకే రోజు ప్రెస్‌మీట్ పెట్టాము. అంశం ఏమంటే బ్యాంక్ ఆఫ్ బరోడా గేదెలను కొనుక్కోవడానికి రైతులకు లోన్ ఇచ్చింది. ఇచ్చి దాంట్లో క్లాజ్ ఏమంటే ఆ బ్యాంక్‌లో ఎవరైతే లోన్ తీసుకున్నారో వాళ్లందరు పాలు హెరిటేజ్‌కే పొయ్యాలనే నిబంధన పెట్టారు. మేమేమి మాట్లాడామంటే మీకు అధికారం ఉంది కాదా అని, దానిని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రైతుకు లోన్ ఇచ్చేంతవరకు మాత్రమే మీ బాధ్యత. ఒకవేళ ఆ రైతు ఋణాన్ని తిరిగి చెల్లించకపోతే అతని మీద చట్టపరమైన చర్యలను తీసుకోవాలి. అలా కాకుండా పాలు ఎక్కడ అమ్మాలో కూడా మీరే ఎట్లా చెబుతారు. ఒకవేళ మీ దగ్గర లోన్ తీసుకుని ఇల్లు కట్టుకుంటే ఆ ఇల్లు ఎవరికి అద్దెకివ్వాలో మీరే చెబుతారా, ఇది చాలా తప్పు, ఇది అన్యాయం, రైతుకు ఎక్కడ అధిక ధర లభిస్తే అక్కడ పాలు అమ్ముకుంటాడు, మీరు లోన్ ఇచ్చేవరకే మీ బాధ్యత అని ప్రెస్ మీట్ పెట్టి చెప్పాము. పెడితే హెరిటేజ్ కంపెనీ నా మీద అంబటి రాంబాబు గారి మీద పరువు నష్టం దావా వేసింది. ఇప్పటికీ ఆ కేసు నడుస్తోంది. రేపు 9వ తేదీని హైదరాబాద్ హైకోర్టులో వాయిదా ఉంది. దావా వేస్తూ దాంట్లో హెరిటేజ్ కంపెనీ అఫిడవిట్ ఇచ్చారు. అందులో ఏమని చెప్పారంటే ఈ కంపెనీ ఇప్పటి నుంచి కాదు 2007

నుంచే ఈ విధానం నడుస్తోంది. దాదాపుగా అన్ని బ్యాంకులు కలిపి రైతులకు రూ.200 కోట్లను గేదెలను కొనుక్కోవడానికి ఋణాలిస్తే వాళ్లందరు హెరిటేజ్ డెయిరీకి సహకరించడం కోసమే రైతులందరు పని చేయాలనే నిబంధన ఆ రోజు నుంచే ఉందని చెప్పారు. ఎన్నెన్ని బ్యాంకుల పేర్లను రాశారంటే పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, కరూర్ వైశ్యా బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఈ విధంగా వీళ్లందరూ ఎవరైతే ఋణాలను ఇచ్చారో ఇది ఇప్పటి నుంచి కాదు ఎప్పటి నుంచో ఉంది. హెరిటేజ్ డెయిరీ ఫార్మర్స్ వెల్ఫేర్‌కి మేము ఎంతో చేస్తున్నాము కాబట్టి, దాంట్లో భాగంగా ఈ బ్యాంకు ఋణాలన్నీ టైఅప్ చేశాము. కాబట్టి వాళ్లు మాకు పాలు ఇవ్వడమే న్యాయమని వాదిస్తూ అఫిడవిట్‌ని ఫైల్ చేశారు. వాళ్లు ఏమంటారంటే ఇది నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి దానికి ఎం.డి.గానో ఛైర్మన్‌గానో ఉన్నారు. అంత మాత్రానా ముఖ్యమంత్రిగా ఆయన దీనిని ప్రభావితం చేసినట్లు ఎట్లాగవుతుంది. 2007 నుంచే ఈ విధానాన్ని మేము అమలు చేస్తున్నామన్నారు. మేమేమనుకున్నామంటే 2017లో ఇదేదో కొత్తగా చేశారేమో అనుకున్నాముగానీ, వాళ్లు ఆ అఫిడవిట్‌లో నిజం చెప్పారు కాబట్టి 2007 నుంచే ఈ విధంగా బ్యాంకు ఋణమిస్తే ఆ ఋణాలను తీసుకున్న రైతులు హెరిటేజ్ వారికే పాలుపోసేలాగా ఏర్పాటు చేసుకున్నారనే విషయం వారి అఫిడవిట్ ద్వారా తెలిసింది. మేమేమి అడుగుతున్నామంటే ఇది న్యాయమా? ఆ రోజు ఇదే అడిగాము ఈ రోజు అదే అడుగుతున్నాము. ఈ పద్ధతి న్యాయమా? ఒక బ్యాంకు ఇవాళ లోన్ ఇచ్చింది. అమూల్ వచ్చి లీటర్‌కి రూ.70 ఇస్తానంటుంది. వేరే డైరీ ఎక్స్‌వైజెడ్ డెయిరీ వాళ్లు రూ.50 ఇస్తారు. ఏ డెయిరీకి పాలు పోయాలో బ్యాంకు చెబుతుందా? ఎవరు చెప్పాలి? ఆ రైతు నిర్ణయించుకోవాలి. ఎందుకంటే ఋణగ్రహీత అతను కాబట్టి చెల్లింపులు అతను చెయ్యాలి కాబట్టి. అంటే అర్థమేమిటి అధ్యక్షా? చివరికి పాల సేకరణ దగ్గర కూడా వీళ్లు కొత్తగా పెట్టుబడులు ఏమి పెట్టలేదు. పోనీ పాలు పోసే రైతులకు ఏమైనా చేశామా అంటే కొత్తగా పెట్టుబడులు పెట్టింది ఏమి లేదు. నిన్ననే నేను నెట్‌లో చూశాను. వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఆ కంపెనీకి నారా చంద్రబాబు నాయుడు గారే ఉన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన ఆ వ్యవహారాలను చూడకపోవచ్చు. ఆ విషయాన్ని మేము లేవనెత్తితే పరువు నష్టం దావా అంటున్నారు. ఈ రాష్ట్రంలో రైతుల భాగస్వామ్యం ఉన్న డెయిరీలు నాశనమైపోతే చంద్రబాబు నాయుడు గారు పట్టించుకోకపోతే ఈ రాష్ట్ర రైతాంగానికి అది పరువు నష్టం కాదా అని అడుగుతున్నాను. కేసును ఎదుర్కొంటాము. ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన అదే చెప్పారు. మీరు రైతుల పక్షానే మాట్లాడారు కదా తప్పేముంది, Let it be అని చెప్పారు. ఒక కార్పొరేట్ కంపెనీ వారు రైతాంగాన్ని ఏ విధంగా వినియోగించుకున్నారనే దానికి ఇదొక ఉదాహరణ కాదా అని అడుగుతున్నాను. హెరిటేజ్ వారు ఫైల్ చేసిన పరువునష్టం కేసు విషయంలో ప్రూవ్ అయితే చట్టపరంగా ఏ శిక్ష విధిస్తారో ఆ శిక్ష విధిస్తారు. కానీ రైతుల పక్షాన మాట్లాడితే పరువునష్టం కేసు వేస్తారా? ఇది పద్ధతేనా? ఈరోజు అలాంటి వ్యవస్థలన్నింటిని సరిదిద్దే కార్యక్రమాన్ని చేస్తూ చేయూత పథకం ద్వారా వాళ్లంతట వాళ్లే రూ.75 వేలతో యూనిట్లను

కొనుక్కునే విధంగా మీలో ఎవరు ముందుకొస్తారంటే 4 లక్షల 89 వేల మంది మహిళలు ముందుకొచ్చారు. అంటే ఎంత డిమాండ్ ఉందో చూడండి. ఈ బ్యాంకులు వాళ్లంతట వాళ్లే ఈ మహిళలకు లోన్స్ ఇచ్చి ఉంటే, పెద్ద డెయిరీలే ప్రోత్సహించి మహిళలకు ఋణాలను ఇప్పించి మార్కెట్లో పోటీ పడి మేము కొంటామని చెప్పి ఉంటే, ఇవాళ ఈ పరిస్థితి వచ్చేదా అధ్యక్షా. ఒక ప్రక్కన సహకార చట్టాలను మార్చేశారు. ఇంకొకప్రక్కన ప్రభుత్వ ఆస్తులను సొంత ఆస్తులుగా అనుభవిస్తున్నారు. నిన్ననో మొన్ననో మేము ధరల గురించి చెప్పాము. నా ప్రసంగం సందర్భంగా మాట్లాడినప్పుడుగానీ, గౌరవ పెద్దలు మా ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడుగానీ, ఆ ధరల గురించి చెప్పాము. సంఘం డెయిరీ నుంచి ఒక నోట్‌ను రిలీజ్ చేశారు. లేదు లేదు మేము ఈ రేట్లకు కొంటున్నామని. కానీ మేమిచ్చిన రేట్లు క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఇచ్చినవి. మా అధికారులు గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని ఇచ్చాము తప్ప దాంట్లో ఎక్కడా మసిపూసిమారేడుకాయ చేయాల్సిన అవసరం మాకు లేదు. ఈ డెయిరీ వ్యవస్థను కాపాడటమంటే నిజమైన క్షీర విప్లవం ఇప్పుడు ప్రారంభమవుతుంది.

మ.1.10

అమూల్ లాంటి సంస్థ భాగస్వామ్యం చేయడమన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి గొప్ప ముందుచూపుగా నేను భావిస్తున్నాను. తీసుకెళ్లి ఏదైనా ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పితే మీరు తప్పు పట్టినా పర్వాలేదు. మేము వ్యవస్థ బాగుచేస్తాం, అక్కా చెల్లెమ్మలకు అధిక రేటు ఇస్తాం, వాళ్ల ఆర్థిక పరిస్థితిని వృద్ధి చేస్తాం, ప్రతి గ్రామములో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్‌ను ఏర్పాటుచేసి, ప్రతి గ్రామములో కలెక్షన్ సెంటర్స్‌ను పెట్టి పాలు సేకరించగా ఆదాయం వచ్చిన తరవాత ఆదాయాన్ని బోనస్‌లు కూడా ఇస్తామని మేము చెబుతుంటే, అందులో మీకు ఏమి తప్పు కనబడుతోందని నేను ప్రతిపక్షపార్టీ నాయకులను అడుగుతున్నాను. బయట పేపర్లలో స్టేట్‌మెంట్స్ చూస్తుంటే బాధేస్తోంది. గౌరవ ఎమ్మెల్సీ లోకేష్ బాబు గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. మా డెయిరీని మీరేమి చేయలేరని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అసలేమి మీ డెయిరీని ఏదోచేయడానికి మేము ఈ పనేమి చేయలేదు. హెరిటేజ్ డెయిరీని ఏదో ఒకటి చేయలని మేము ఈ పని చేయడం లేదు. మీరు అపాధించుకుంటున్నారు. మీరు చర్చకు నిలబడలేక హౌస్ నుంచి ఇవాళ బయటకు వెళ్లిపోయారు. ఏదో ఒక వంక చూపి సభ నుంచి బయటకు వెళ్లారు. మీకు మీరుగా అపాదించుకుని పోయారు. వ్యవస్థను బాగుచేయాలని ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు తప్ప ఫలానా డెయిరీని ఇబ్బందుల పాటు చేయాలనే ఉద్దేశంతో కాదు. ఈరోజు పాల డెయిరీల అభివృద్ధికి సంబంధించి ఇంకా లోతుకు వెళ్తే చాలా వాస్తవాలు, నిజాలు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, గోదావరి మిల్క్‌షెడ్ కానివ్వండి, గోదావరి మిల్క్‌షెడ్‌లో రెండు ఉన్నాయి. అందులో ఒకటి తూర్పు గోదావరి కాగా రెండవది పశ్చిమ గోదావరి మిల్క్ షెడ్. ఎప్పుడో పాలసేకరణ చేస్తే ఆ రైతాంగానికి పడ్డ బాకాయిలు ఇప్పటికీ కూడా చెల్లించలేదు. ఇప్పటికి కూడా ఇవ్వలేదు.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి(SRI KATASANI RAMBHUPAL REDDY)(పాణ్యం): అధ్యక్షా, నేను డెయిరీ చైర్మన్‌గా ఉన్నప్పుడు బకాయి మొత్తం చెల్లించాం.

శ్రీ కురసాల కన్నబాబు(SRI KURASALA KANNABABU): అధ్యక్షా, మా పార్టీలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్సీలు కొంతమంది పెద్దలు మరియు ఇందాక గౌరవ ఎమ్మెల్యే గారు చెప్పినట్టుగా గతంలో డెయిరీలకు చైర్మన్లుగా పనిచేశారు. రాయలసీమలాంటి కరవుపీడిత ప్రాంతంలో పంటలు పండుతాయో, ఎండుతాయో తెలియని దగ్గర దాన్ని మళ్లీ ఆదుకోవాలంటే పాడి పరిశ్రమ ఒక్కటే దిక్కు. అలాంటిది రాయలసీమ ప్రాంతంలో కూడా దీన్ని చంపేశారు. నిజంగా గత పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇవాళ ఏదైతే చిత్తశుద్ధిని మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రదర్శిస్తున్నారో ఆనాడు 2014 నుండి 2019 సంవత్సరం మేము అధికారంలోకి వచ్చే వరకు మీకూ ప్రదర్శించే అవకాశం వచ్చింది కానీ ఆ ప్రయత్నమేమి చేయలేదు. అప్పుడే మీరు సహకార పాల డెయిరీలను బతికించాల్సింది. వాళ్ల మ్యాక్స్ సొసైటీస్ (మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్) వెనుక ఎవరున్నారు, కంపెనీ యాక్ట్‌ల క్రింద మారిపోవడానికి కారకులెవరు అనేది తేలాలి.

అధ్యక్షా, నిన్న మా సహచర మంత్రి కొడాలి నాని గారు కూడా చెప్పారు. జిల్లాల వారీగా పాల సేకరణను గతంలో కొంత మంది నాయకులు పంచుకున్నారు, పాలు సేకరించడం, వాళ్లకు వాళ్లే పోటీపడుతున్నట్టుగా నటించడం ఇవన్నీ చేశారని ఉదాహరణలతో ఆయన చెబుతున్నాడు. వాళ్లకు ఎంత సేపు స్వప్రయోజనాలు, కార్పొరేట్ ప్రయోజనాలే తప్ప ప్రజల ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు ఏనాడు పట్టించుకోలేదు. ఇవాళ నేను మళ్లీ చెబుతున్నాను. సహకార వ్యవస్థను పూర్తిగా సంస్కరిస్తామని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీ ప్రకారం నాబార్డ్‌కు సంబంధించిన నాబ్‌కాన్స్ సంస్థతో ఇవాళ సహకార వ్యవస్థను పునరుద్ధరించడం కోసం ఒక కమిటీని కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇదివరకే ఏర్పాటుచేశారు. ఆ కమిటీ ప్రాథమిక నివేదిక ఇప్పుడే వచ్చింది. త్వరలోనే కమిటీ తుది నివేదిక వచ్చిన వెంటనే, సహకార రంగంలోని డెయిరీలను, సహకార రంగంలోని చక్కెర కర్మాగారాలను పూర్తిగా ఆధునీకరిస్తామని ఆనాడు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ, కల నెరవేరబోతోంది.

అధ్యక్షా, సహకార రంగం అంటే సహకార చక్కెర ఫ్యాక్టరీలు. మీ దగ్గర కూడా అవి ఉన్నాయి. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మొత్తం వాటిని అమ్మేయడం తప్ప పునరుద్ధరించలేదు. ఇవాళ మళ్లీ చెరకు తోట రైతులకు ఆనాటి నుండి పడ్డ బకాయిల దగ్గర్నుంచి, ఎంప్లాయిస్ జీతాల దగ్గర్నుంచి మా ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారు. ఇవ్వడమే కాకుండా మళ్లీ ఆయా కర్మాగారాలను పునరుద్ధరిస్తున్నారు, రివైవ్ చేస్తున్నాం. చాలా దురదృష్టమేమిటంటే ఆనాడు చంద్రబాబు నాయుడు గారు మూతబడ్డ కర్మాగారాలను తిరిగి

బతికించండని చెప్పినప్పటికీ ఆ ప్రయత్నమేమి చేయలేదనే విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేసే కార్యక్రమాన్ని మానేయమని, వ్యక్తుల మీదో, లేకుంటే కొంత మంది మీదో కావాలని చేస్తోన్న కార్యక్రమంలాగా ప్రచారం చేయొద్దని గౌరవ ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాను. ఎందుకంటే రివైవల్ అనేది ఎక్కడైనా మళ్లీ దెబ్బతింటే లక్షలాది మంది పాడిపరిశ్రమలో ఉన్న రైతాంగానికి, లక్షలాది మంది మహిళా రైతులకు ఈ పాడి పరిశ్రమలో ఉన్న అక్కా చెల్లెమ్మలకు నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. మీరే చెబుతున్నారు. పెద్ద డెయిరీలకు ఏమీ కాదని మీరే చెబుతున్నారు. దయచేసి డెయిరీలను ప్రోత్సహించండి. గ్రామాల్లో అడ్డుపడకండి. మొన్ననే ట్రైల్ బేసిస్ మీద కొన్ని గ్రామాల్లో అధికారులు ఏర్పాటుచేస్తే అక్కడ నెట్‌వర్క్స్ కట్ చేశారు, మీటర్స్ పాడు చేశారనేది ఫోటోస్‌తో సహా ఆధారాలు వచ్చినాయి, ఎవరికి అవసరం? అక్కడ రైతులకు అవసరమా? ఎవరైతే ఆ రంగంలో లాభాలు చూస్తున్నారో వాళ్లే దాన్ని పాడుచేస్తున్నారు తప్ప మరొకటి కాదు. కచ్చితంగా చెబుతున్నాను. మహిళా రైతులను, మహిళా సభ్యులను ఈ రంగంలో ఇప్పుడు నిష్ణాతులుగా తయారుచేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారు గౌరవనీయులు జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచన ప్రకారం చేస్తున్నాం. ఇకపై కాబోతున్న వేల మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అనేది బ్రహ్మాండంగా వెలుగొందుతుందనేది మీకు తెలియజేస్తున్నాను. అంతేకాదు నేను ఈ సందర్భంగా రివైవల్ కోసం పూర్తిస్థాయిలో ఇంకా ఆలోచించడం, ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునే కార్యక్రమం మీద ఆలోచన చేయాల్సిన అవసరం ఉందనేది కూడా మీదృష్టికి తీసుకువస్తూ, సహకార రంగంలో ఇప్పుడు ఏవైతే లోపాలు ఉన్నాయో, మ్యాక్స్ సొసైటీస్‌కి సంబంధించి, ఇతరత్రా ఉంటే వాటిని సరిదిద్దడానికి కూడా మన ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనేది మీద్వారా సభ దృష్టికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి(SRI KATASANI RAMBHUPAL REDDY): స్పీకర్ సార్, మీద్వారా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎవరైతే పాలు పోస్తున్న వారందరికీ కూడా ఒకటే చెబుతున్నాను. నేను 1985 సంవత్సరం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నాను. నేటి వరకు గతంలో ఏ ముఖ్యమంత్రి గారు కూడా రైతులకు ముఖ్యంగా పాడి రైతుల మీద శ్రద్ధ పెట్టలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాడి రైతు సంక్షేమం మీద శ్రద్ధ, దృష్టిసారించి నిర్ణయాలు తీసుకున్నందుకు గానూ మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి కావడానికి గాను నేను పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆనాడు రాజీనామా చేసిన తరవాత గతంలో నేను డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా పనిచేశాను. చిత్తూరు జిల్లా పాల డెయిరీ చైర్మన్‌గా ఉన్న నాటి పరిస్థితిని వివరిస్తున్నాను. భారతదేశం మొత్తానికే చిత్తూరు జిల్లా పాల డెయిరీ ప్రసిద్ధి. కా ఫీజును ట్యూబ్‌లో పెట్టి అమ్మే పరిస్థితి ఉన్న చిత్తూరు జిల్లా పాల డెయిరీని చంద్రబాబు నాయుడు గారి హయాంలో హెరిటేజ్ డెయిరీ అభివృద్ధి కోసం సర్వనాశనం చేయడం జరిగింది.

దానితో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోని పాడి రైతులకు బకాయి పడిన రూ.1.00 కోటి మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతలకు పాత బకాయి మొత్తాన్ని చెల్లించడం జరిగింది. మార్కెట్‌లో పాల రేటు తగ్గితే రైతులకు నష్టం వస్తుంది. ఆనాడు పాడి రైతులను పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. పాడి రైతులకు సరైన రేటు లేకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న పాల డెయిరీల యూనియన్లను massive గా మార్చి, యూనియన్లను సొంత సంస్థలకు వాడుకోవడం వల్లే మొత్తం డెయిరీలన్నీ మూతపడే దశకు చేరుకున్నాయి. మీరు స్పీకర్ స్థానంలో ఉన్నారు. మీకు చెప్పనవసరం లేదు. ఎమ్మెల్యేగా ఉన్న వాళ్లు ఇంకొక elective body లో ఎన్నిక కావడానికి అవకాశం లేదు. కానీ సంగం డెయిరీకి చైర్మన్‌గా ఉన్న వ్యక్తి విషయంలో ఎవరు ఏమి మాట్లాడినా ఆయన్నే కంటిన్యూ చేసిన పరిస్థితిని మనం గతంలో చూశాం, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మనం చూశాం. వాళ్లే ఈరోజు పాడి రైతుల గురించి, అమూల్ గురించి మాట్లాడుతున్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పాడి పరిశ్రమను వృద్ధి చేయడానికి, పాడి రైతులను ముఖ్యంగా మహిళలను ఆదుకోవడానికి అమూల్‌తో ఒప్పందం చేయడం ద్వారా అక్కా చెల్లెమ్మలకు ఉజ్వల భవిష్యత్తు ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. సంతోషకరం. అమూల్ సంస్థను భాగస్వామ్యం చేయడం వల్ల తన సొంత సంస్థ హెరిటేజ్ డెయిరీకి నష్టం వస్తుందనే కారణంగానే చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం పార్టీ నాయకులు అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. రైతులకు మంచి జరిగే నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని ప్రతిపక్షపార్టీ సభ్యులు విమర్శించడం చాలా అన్యాయము. ఇప్పటికైనా సరే తెలుగుదేశం పార్టీ నాయకులు మారాలి. రైతులకు మంచి చేస్తోన్న ప్రభుత్వానికి అవకాశం ఉంటే సలహాలు, సూచనలు చేయమని ప్రతిపక్షపార్టీ సభ్యులను కోరుతున్నాను. నేను దగ్గర దగ్గర 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ పాడి పరిశ్రమకు, పాలు పోస్తోన్న పాడి రైతుల సంక్షేమం కోసం పాటుపడుతోన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కిలారి వేంకట రోశయ్య(SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): అధ్యక్షా, సహకార డెయిరీలను గత ప్రభుత్వం ఏ విధంగా నిర్వీర్యం చేసిందో మనకు తెలును. ఎందుకంటే సహకార డెయిరీల విషయంలో భారతదేశంలో ప్రొఫెసర్ కురియన్ గారు వైట్ రెవెల్యూషన్ తీసుకువచ్చారు. వారి ఆధ్వర్యంలో 1975-1978 మధ్య కాలంలో ఉద్యమం వచ్చింది. దానికి అనుగుణంగానే దేశవ్యాప్తంగా అన్ని సహకార డెయిరీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కోవలోనే 1978వ సంవత్సరంలో గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలో సంగం డెయిరీని నెలకొల్పడం జరిగింది. ఆనాడు కృష్ణా మరియు గుంటూరు జిల్లా రైతులందరూ కలిసి వాళ్లు డబ్బులు పోగు చేసుకుని సంగం డెయిరీకి పది నుంచి ఇరవై ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. ఆరోజు ఇండియన్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వాటా 70 శాతం, అలాగే ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర ప్రభుత్వం తరపున 30 శాతం వాటాతో కలిపి మొత్తం వంద శాతం పెట్టుబడితో సంగం డెయిరీ కోఆపరేటివ్ యూనియన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందాక మినిస్టర్ గారు చెప్పినట్టుగా కోఆపరేటివ్ సొసైటీ నుంచి మ్యాక్స్ సొసైటీస్, మ్యాక్స్ సొసైటీస్ నుంచి ప్రొడ్యూసర్ కంపెనీ క్రిందకు ఏ విధంగా మలుచు కున్నారో మనకు తెలుసు. ఇక్కడ మేము ఒకటే కోరుతున్నాము. సంగం డెయిరీ విషయంలో గత ప్రభుత్వ హయాంలో అన్నింటినీ నిర్వీర్యం చేసుకుని దశల వారీగా జిల్లాల వారీగా ఏవిధంగా జిల్లాలను పంచుకున్నారో మనకు తెలుసు. ప్రకాశం జిల్లా ఒకటి, గుంటూరు, కృష్ణా, వైజాగ్ వంటి జిల్లాలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ విధంగా పంచుకున్నారో మనం చూశాం.

మ.1.20

ఇక్కడ నేను ఒకటి కోరుకుంటున్నాను. గత ప్రభుత్వం ఏవైతే నిర్వీర్యం చేస్తూ జిల్లాల వారీగా ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలను తెలుగుదేశం నాయకులు ఏధంగా పంచుకున్నారో మనం చూశాం. ప్రొడ్యూసర్ కంపెనీ కింద సంగం డెయిరీ మార్చుకున్నారు. మార్చుకోవాలంటే ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అనుమతి కావాలి. అనుమతి లేకుండా డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఒప్పందం చేసుకున్నట్లుగా సృష్టించుకుని దానిని మళ్లా కంపెనీస్ యాక్ట్ కింద మార్చుకున్నారు. ఏవరైతే ఆఫీసర్ నేను సంతకం పెట్టలేదనీ, తరువాత పెట్టాను అని అన్నారో ఆ విషయం న్యాయస్థానం పరిశీలనలో ఉంది. కానీ సంగం డెయిరీ విషయంలో ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కమీషనర్ అనుమతి తీసుకోకుండా నేరుగా ఢిల్లీలో ఆనాటి తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుని ద్వారా తెలుసుకుని ప్రొడ్యూసర్ కంపెనీ కింద మార్చుకున్నారు. గౌరవ మంత్రి గారు చెప్పినట్లు దీనిలో ఉండే లభాలు రూ.34 చొప్పున ఏ విధంగా మిగులుతుంది 70 శాతం ఆవుపాలలో 30 శాతం గేద పాలను కలిపి అమ్ముకున్నారో ఏ విధంగా లబ్ది పొందుతున్నారో తెలుసు. ఈ విషయాలన్ని పాడి రైతులకు చెప్పకుండా దాచి ఉంచారు. సంగం డెయిరీ ప్రొడ్యూసర్ కంపెనీ కిందకు మార్చే సందర్భంలో కేవలం 311 సొసైటీలు మాత్రమే ఉన్నాయి. ఈ రోజు 1411 సొసైటీలు ఉన్నాయి. అంటే వారు సొసైటీలను పెంచుకుంటూ పోతున్నారు. బినామీ సొసైటీలను ఫామ్ చేసుకుని అందులోని లాభాలను తినేసే విధంగా తయారు చేసుకుని సంగం డెయిరీని నడుపుతున్నారు. దీనిమీద మంత్రివర్యులను, ప్రభుత్వాన్ని కోరుకునేదేమనగా సమగ్ర విచారణ జరిపించాలని కోరుకుంటున్నాను. సంగం డెయిరీలో 70శాతం సెంట్రల్ గవర్నమెంట్, 30 శాతం స్టేట్ గవర్నమెంట్ ఆస్తులు ఉన్నాయి. ఆ విచారణలో ఫేక్ సొసైటీల పేరుతోలాభాలను తినేస్తున్న సమాచారం బయట పడగలదు. మహిళా సాధికారిత కింద, మహిళా కోఆపరేటివ్ మిల్క్ యూనియన్స్‌ను ఏర్పాటు చేసి వారికి లాభాలు వచ్చే విధంగా, లాభాలను పంచే విధంగా అమూల్ సహకార సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడంతో డెయిరీ డెవలప్‌మెంట్ మరింతగా వృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి నేను మద్దతు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, మా చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల దుస్థితి గురించి తమకు తెలియజేయాలి. ఒక దశలో చిత్తూరు జిల్లా సహకార శాఖ పరిధిలోని పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలు మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న పరిస్థితులు ఉండగా, ఏరోజు అయితే హెరిటేజ్ సంస్థ అడుగుపెట్టిందో అప్పుడు పాల సహకార సంఘాల వ్యవస్థ అంతా హెరిటేజ్ కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. ఆ సంస్థ ఏ ధర నిర్ణయిస్తే ఆ ధరకు పాలు ఇవ్వాల్సిందే. చంద్రబాబు నాయుడు గారు ఘనత వహించినటువంటి మా జిల్లాను గురించి చెప్పుకోవాలంటేనే నాకు బాధగా ఉంది. మదనపల్లి, పీలేరు, చిత్తూరులోని మదర్ డెయిరీ కానీ, తిరుపతి శ్రీ బాలాజీ డెయిరీ కానీ నిర్వీర్యం అయ్యాయి. ఈ పరిస్థితి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగింది. అమూల్ సంస్థ అనేది సహకార చట్టం ద్వారా ఏర్పడిన అతి పెద్ద సంస్థ. దేశ వ్యాప్తంగా అమూల్ అంటే మంచి పేరు ఉంది. ఒక దశలో అమూల్ పాలు, పాల పదార్థాలకు మంచి గిరాకీ ఉండేది. అటువంటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడంతో ప్రతిపక్ష పార్టీకి ఎందుకు ఇంత బాధ కలుగుతుందో అర్థం కాలేదు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికంగా నష్టపోయిన పాడి రైతులు ఎవరంటే అది చిత్తూరు జిల్లా పాడి రైతులే అని చెప్పవచ్చు. అందుకు కారణం హెరిటేజ్ సంస్థ, చంద్రబాబు నాయుడు అని తెలియజేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు అమూల్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంతో పాడి రైతులకు న్యాయం జరుగుతుంది. అమూల్ సంస్థ ఇచ్చే ధరకు మరో నాలుగు రూపాయలు ఎక్కువ ధర ఇస్తాను అని చెప్పడం సంతోషదాయకం, ఇదొక శుభపరిణామం. ఈ నిర్ణయంతో నేను ఏకీభవిస్తున్నాను, బలపరుస్తున్నాను.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, అమూల్ డెయిరీని తీసుకురావడం వలన జరిగే మార్పు రాష్ట్రంలోని పాడి రైతులకు జరుగబోయే మేలు ఏమంటే ఇందులో ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఏమనగా Amul is also a cooperative body. అందులో ఎవరు యజమానులు అంటే పాలు పోసే పాడి రైతులే యజమానులు. అమూల్ ఈరోజు దేశంతోనే కాదు ప్రపంచంతోనే పోటీలో ఉంది. Today, Amul is competing with the world. అమూల్ రోజు ప్రపంచంలోనే ఎనిమిదవ స్థానంలో ఉంది. దేశంలోనే ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కానీ ఏ సెక్టార్ తీసుకున్నప్పటికీ Amul is the biggest company and it is better to say as biggest cooperation. పెద్దపెద్ద మల్టీ నేషనల్ కంపెనీస్. అధ్యక్షా మల్టీనేషనల్ కంపెనీస్‌తోనూ, ప్రపంచ వ్యాప్తంగా ఉండే 50 దేశాలతో పోటీపడే పరిస్థితి ఉంది. అమూల్ సంస్థతో వచ్చే లాభాలను క్లుప్తంగా చెప్పాలంటే అమూల్‌లో ఎవరూ వాటాదారులు లేరు లాభాలను తీసుకోవాలని ఆశపడే వారూ లేరు. పాల ఉత్పత్తి దారులే వాటాదారులు. లాభాలన్నీ వారే తీసుకుంటారు. That is how the cooperative sector functions. అత్యధిక ధర పాలుపోసే అక్కా చెల్లెమ్మలకు ఇవ్వడమే కాకుండా ఆదాయాన్ని కూడా పంచడం జరుగుతుంది. లాభాలను సంవత్సరానికి రెండు సార్లు బోనస్ కింద తిరిగి పంచుతారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే ఒక ప్రభుత్వ పెద్దగా, కుటుంబ పెద్దగా మనం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఎలా ఉన్నాయని ఆలోచనలో చూస్తే, నేను పాదయాత్ర చేస్తున్న సందర్భంలో నా వద్దకు చేతిలో వాటర్ బాటిల్ తీసుకువచ్చిన అక్కాచెల్లెమ్మలు మినరల్ వాటర్ బాటిల్ తీసుకుని వచ్చి అన్నా .. ఈ వాటర్ బాటిల్ ధర అప్పట్లో రూ.21 అనో రూ.23 గా ఉంటే మాకు ఇచ్చే పాల ధర కూడా లీటరు రూ.21 అని చెప్పుకున్నారు.

మ.1.30

అధ్యక్షా, నా పాదయాత్రలో తిరుగుతున్నప్పుడు నా దగ్గరకు వచ్చి ఇలా మినరల్ వాటర్ బాటిల్ తీసుకుని చూపిస్తూ, అన్నా, మినరల్ వాటర్ బాటిల్ ధర రూ.21లు ఉంది, మేము లీటరు పాలు అమ్మితే మాకు వచ్చేది కూడా రూ.21లే అని చెప్పారు. అంటే ఒక మినరల్ వాటర్ బాటిల్‌కు కూడా పాల రేటుతో సమానంగా పాలు అమ్ముకోవాల్సిన దుస్థితిలో ఇవాళ అక్కాచెల్లెమ్మలు ఉన్నారంటే నిజంగా ఎంత దారుణమైన పరిస్థితిలో ఇవాళ పాడి పరిశ్రమ ఉందనేది ఆలోచన చేయాలి. మొన్న అమూల్‌ను ప్రారంభించినప్పుడు వీడియో కాన్ఫరెన్స్‌లో చాలామంది అక్కాచెల్లెమ్మలు నాతో మాట్లాడటం జరిగింది. అన్నా, రేటు గిట్టుబాటు కాక మాకున్న పశువులను మేము అమ్ముకుంటున్నాము, మీరు అమూల్‌ను తీసుకురావడం వలన మళ్లీ దీంట్లో మాకు భవిష్యత్తు కనిపిస్తోంది అన్నా అని చెప్పి ప్రతి అక్కాచెల్లెమ్మ మాట్లాడటం జరిగింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ మాదిరి రాష్ట్రంలో పరిస్థితి ఎందుకు ఉంది, ఒక పద్ధతి ప్రకారం పాలు పోసే రైతులకు, పాలు పోసే అక్కచెల్లెమ్మలకు మంచి రేటు రాని పరిస్థితి ఎందుకు ఉంది అని ఒక్కసారి గమనించినట్లయితే, కోఆపరేటివ్ సెక్టారన్నది ఒక పథకం ప్రకారం పూర్తిగా ఖూనీ కాబడింది కాబట్టి. కోఆపరేటివ్ సెక్టార్‌ను ఒక పథకం ప్రకారం పూర్తిగా ఖతం చేసేసి, చంపేశారు. ఎప్పుడైతే కోఆపరేటివ్ సెక్టార్ లేకుండా పోతుందో అప్పుడు ప్రైవేటు డెయిరీలు వాళ్లకు ఇష్టమొచ్చిన రేట్ల ప్రకారమే ఇస్తాము, ఈ రేటు కన్నా ఎక్కువ ఇవ్వము అంటారు. గత్యంతరం లేని పరిస్థితిలో పాలను ప్రైవేటు కంపెనీల వాళ్లకైనా పోయాలి, లేకపోతే మూసుకుని పోవాలి, లేకపోతే ఉన్న పశువులను అమ్ముకోవాలి. ఈ రకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తయారైంది. మన రాష్ట్రంలో ఇవాళ కోఆపరేటివ్ సెక్టార్ల పరిస్థితి ఎందుకు ఇంత దారుణంగా వచ్చిందనేది ఒకసారి గమనించినట్లయితే, ఒక పద్ధతి ప్రకారం వీటిని చంపేశారు. మన కర్మ ఏమంటే కేవలం ఒకే ఒక వ్యక్తి. ఆ వ్యక్తి ఒక ప్రైవేటు డెయిరీని స్థాపించడం, ఆ ప్రైవేటు డెయిరీని తాను స్థాపించాడు కాబట్టి దానిని లాభాలలో పెట్టుకునేందుకు రాష్ట్రంలో ఉన్న మొత్తం కోఆపరేటివ్ సెక్టార్లను చంపేశాడు.

అధ్యక్షా, ఒకసారి గమనించినట్లయితే Andhra Pradesh Cooperative Societies (APCS) Act, 1964 ప్రకారం 9 జిల్లా లెవల్ కోఆపరేటివ్ యూనియన్స్ ప్రారంభమయ్యాయి.

అక్కడినుండి ప్రయాణం బాగా జరిగింది. Till 1974, Diary development activities ప్రభుత్వమే నడిపిస్తోంది. In 1974, they were brought under Andhra Pradesh Diary Development Corporation. 1981లో Three Tier Cooperative System ను డెయిరీ ఇండస్ట్రీలో ప్రవేశపెట్టారు. 1995లో Mutually Aided Cooperative Societies (MACS Act) ను తీసుకొచ్చారు. అప్పుడు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1992లోనే చంద్రబాబునాయుడుగారు హెరిటేజ్‌ను స్టార్ట్ చేశారు. ఆ తరవాత 1995లో ఎన్‌టి రామారావుగారిని పొడవడం, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి కావడం మనకందరికీ తెలిసిన విషయమే. 1995లో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి కాగానే Andhra Pradesh Mutually Aided Cooperative Societies (APMACS) Act ను తీసుకొచ్చిన తరవాత ఆరు జిల్లాల మిల్క్ యూనియన్లను గుంటూరులో 1997లో, విశాఖపట్టణంలో 1999లో, కృష్ణాలో 2001లో, ప్రకాశంలో 2002లో, నెల్లూరులో 2002లో, కర్నూలులో 2002లో ఇవన్నీ కూడా ఒక పద్ధతి ప్రకారం APMACS Act లోకి కన్వర్ట్ చేశారు. ఇవన్నీ కూడా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న వీటిని APMACS Act లోకి తీసుకురావడం జరిగింది. APMACS Act ఏమి చెబుతుంది అంటే ఏదైనా సొసైటీ, యూనియన్ ఏదైనా AP MACS కు కన్వర్ట్ కావాలీ అంటే ఈ AP Cooperative Sector లో ఉన్న ఈ కోఆపరేటివ్ సొసైటీలు అన్నీ కూడా ప్రభుత్వానికి సంబంధించిన షేర్ కాపిటల్ వెనక్కి ఇచ్చేయడం, ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు వెనక్కి ఇచ్చేయడం, ఇవి రిఫండ్ చేయడానికి ప్రభుత్వంతో ఒక MoU చేసుకోవడం చేయాలి.

అధ్యక్షా, ఇంతకుముందు చెప్పిన ఆరు జిల్లాల మిల్క్ యూనియన్లు నార్మ్స్ అన్నీ వాయిలేట్ చేసి APMACS కు కన్వర్ట్ అయ్యాయి. APMACS కు కన్వర్ట్ కావడం ఒక రకమైన అన్యాయం అయితే, రెండవదేమంటే ఈ మధ్య కాలంలో జిల్లా యూనియన్స్ విశాఖపట్టణంలో 2006లో, గుంటూరులో 2013లో, ప్రకాశంలో 2013లో వీటిని ప్రొడ్యూసర్ కంపెనీల కింద కూడా కన్వర్ట్ చేసేశారు. వీటిని MACS చేయడమే అన్యాయం అంటే, MACS నుంచి ఏకంగా ప్రొడ్యూసర్ కంపెనీల కింద కన్వర్షన్ చేయడం కూడా జరిగింది. ఆశ్చర్యం ఏమంటే, there is no provision in APMACS for incorporation of a union under Companies Act. In APMACS for incorporation of a union under Companies Act. ఎటువంటి ప్రొవిజన్ లేకపోయినా కూడా జరిగిపోయింది. Even then all the above three unions got themselves incorporated as producer companies misrepresenting the fact. అంటే APMACS చేయడమే తప్పు. ఆ MACS ద్వారా నడిపించే ఈ యాజమాన్యాలు ఏ స్థాయికి వెళ్లిపోయాయంటే వాళ్లు misrepresenting of facts చేసి ఏకంగా అవి ప్రొడ్యూసర్ కంపెనీలుగా మార్చుకోవడం జరిగింది. కోఆపరేటివ్ సొసైటీలను ఒక పథకం ప్రకారం కొంతమంది ప్రైవేటు ఓనర్‌షిప్స్‌లోకి తీసుకునే కార్యక్రమం జరుగుతూ ఉంటే ఏ స్థాయిలోకి ఈ వ్యవస్థ దిగజారుతూ వస్తుందనేదానికి ఇది ఒక నిదర్శనం.

As on date, East Godavari, West Godavari, Kadapa, Chittoor and Ananthapur 5 unions APCS Act కింద ఉన్నాయి. కృష్ణ, నెల్లూరు, కర్నూలు ఈ మూడు యూనియన్స్ APMACS కింద ఉన్నాయి. ఇంకొక మూడు గుంటూరు, ప్రకాశం, విశాఖ డైరీలు ఇవి Indian Companies Act కింద పూర్తిగా ఉన్నాయి. అంటే ఒక పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేస్తూ వచ్చారు. ఒకసారి మనం గమనించినట్లయితే ఇక్కడున్న వాళ్లందరికీ తెలుసు. ఈరోజు సంగం డెయిరీ ఒక కోఆపరేటివ్ డెయిరీ అని ఎవరైనా చెప్పగలుగుతారా? ఈరోజు మీకూ తెలుసు నాకూ తెలుసు. ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అనే వ్యక్తి సంగం డెయిరీని ఒక ప్రైవేటు సంస్థ కింద నడుపుతున్నారు.

మ.1.40

అది అందరికీ తెలిసిన విషయమే. విశాఖ డెయిరీ గురించి మనందరికీ తెలిసిందే. దాన్ని కూడా ఒక ప్రైవేటు కంపెనీ కింద నడిపే పరిస్థితికి తెచ్చారు. ఇవాళ AP Cooperative Sectors లో పనిచేస్తున్న ఈ డెయిరీలు ఆ స్థాయిలోకి వెళ్లాయంటే అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే ఆయననే దగ్గర ఉండి ఖూనీ చేసుకుంటూ వచ్చాడు. తాను ఏ స్థాయిలో ఖూనీ చేసుకుంటూ వచ్చాడంటే చిత్తూరు డెయిరీ గురించి మంత్రి గారు చాలా చక్కగా చెప్పారు. Chittoor Dairy and Heritage Dairy competition రెండూ ఒకే జిల్లా. చిత్తూరు జిల్లాలో పూర్తిగా ఖూనీ చేయడానికి ఏమి చేశాడంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు డెయిరీ పరిస్థితి ఎలా ఉందంటే తమ అనుమతితో స్క్రీన్‌పై వివరాలు తెలుపుతాను అధ్యక్షా.

(సభలో ఏర్పాటుచేసిన టీవీ స్క్రీన్‌పై వివరాలు ప్రదర్శించారు)

2003లో ఈ పెద్దమనిషి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు డెయిరీని ఏకంగా మూసేస్తూ "Now, therefore, in exercise of powers conferred on me under Section 64 (1) of the APCS Act, 1964 order is hereby issued directing that the Chittoor District Cooperative Milk Producers Union Limited be wound up under Section 64 (1) of the APCS Act."

ఏకంగా మూసేసే కార్యక్రమం జరిగింది. ఏ పద్ధతిలో దీనిని మూసేయడం జరిగిందని ఒకసారి గమనిస్తే ఆశ్చర్యకరమైన విషయం తెలుస్తుంది. బి.ఎన్.రాజసింహులు గారు చిత్తూరు డెయిరీ ఛైర్మన్‌గా పనిచేశాడు, ఇతన్ని దొరబాబు అని కూడా అంటారు.

(ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు సార్ అని కొంతమంది అధికారసభ్యులు అన్నారు)

చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఛైర్మన్‌ను చేయడమే కాకుండా ఈ పెద్దమనిషి చిత్తూరు డెయిరీని మూసేయించాడు కనుక రివార్డు కింద ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు.

(షేం... షేం... అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

కోఆపరేటివ్ సెక్టార్లను ఏ లెవెల్‌లో మూసేయిస్తున్నారో అనడానికి ఇదొక నిదర్శనం. చంద్రబాబు నాయుడు గారి హెరిటేజ్ కంపెనీ కూడా అదేవిధంగా ఉంటుంది. వారు అధికారంలో ఉన్నప్పుడు హెరిటేజ్ కంపెనీకి లాభాలు పెరుగుతాయి, షేర్లు పెరుగుతాయి. తమరి అనుమతితో షేర్ ప్రైస్ వివరాలు స్క్రీన్‌పై చూపెడుతాను అధ్యక్షా.

(సభలో ఏర్పాటుచేసిన టీవీ స్క్రీన్‌పై వివరాలు ప్రదర్శించారు)

చంద్రబాబు నాయుడు గారిని చూస్తే share rigging కూడా చేస్తాడేమో అనిపిస్తుంది. షేర్ ప్రైస్‌ను ఒకసారి గమనించినట్లైతే చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉంటే షేర్ల లాభం పెరుగుతుంది, దిగిపోగానే తగ్గుతుంది. National Stock Exchange, January, 1991 నుంచి ఈరోజు వరకు ఏమి జరిగిందో చూడండి.

01-01-1999 తేదీన రూ.2.89 షేర్ ప్రైస్ ఉంది, 12-12-2003న ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు రూ.26.90 షేర్ వాల్యూ ఉంది. ప్రభుత్వం మధ్యంతర ఎన్నికలకు వెళ్లే నాటికి షేర్ ధర పది రెట్లు పెరిగింది. 2009 ఎన్నికల ముందు 09-04-2009 నాడు షేర్ ధర రూ.16.35కు పడిపోయింది. ఆ కాలంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలో లేడు కాబట్టి పడిపోయింది. 2003లో ఆయన అధికారంలో చివరి రోజు రూ.26.90లకు పోయిన షేర్ ధర 2009లో ఆయన అధికారంలో లేనపుడు ఏకంగా రూ.16.35కు తగ్గిపోయింది. అంటే అధికారంలో ఉంటే షేర్ విలువ పెరుగుతుంది, అధికారంలో లేనపుడు తగ్గుతుంది.

తరవాత సైకిల్-కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కిరణ్ కుమార్ రెడ్డి గారి సర్కార్ రావడం, కిరణ్ కుమార్ రెడ్డి గారి సర్కార్‌కు చంద్రబాబు నాయుడు గారు విప్ జారీ చేసి సపోర్ట్ చేయడం మనం చూశాం. కిరణ్ కుమార్ రెడ్డి గారి సర్కార్ హయాంలో రూ.35ల నుంచి వంద రూపాయలకు షేర్ ఎగబాకింది. ఆ తరవాత 2014లో ఈ పెద్దమనిషి ముఖ్యమంత్రి అయ్యాడు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరవాత వంద రూపాయలు ఉండే షేర్ 2017 డిసెంబర్ కంతా రికార్డు స్థాయిలో రూ.827లకు పోయింది. ఈయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షేర్ ధర ఈ మాదిరిగా ఎగబాకుతుంటే దీనిని share rigging అంటారా.. ఏమనాలో నాకు తెలియడం లేదు.

ఆ తరవాత బాబు గారు ముఖ్యమంత్రిగా దిగిపోయిన తరవాత 2020 మార్చి నాటికి మరలా రూ.205 లకు తగ్గింది. ఏమి జరుగుతుందో ఒకసారి గమనించండని కోరుతున్నాను. బాబు అధికారంలో ఉంటే తన డెయిరీ షేర్ ధర పెరిగింది. బాబు అధికారం నుంచి దిగితే పేదలందరి ఆదాయం పెరిగింది మన ప్రభుత్వంలో పేదలందరికీ అందే బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ పెరిగింది.

ఈ పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు తన అధికారాన్ని ఉపయోగించి ప్రజలకు మంచి చేయాలనే ఆరాటం తక్కువగా ఉంటుంది. It is ANI (Asian News International) report on 30-12-2016, "Bank of Baroda, Heritage Foods sign MoU; intends easy loan to farmers". ఆయన ముఖ్యమంత్రిగా ఉంటూ బ్యాంక్ ఆఫ్ బరోడాతో హెరిటేజ్ ఫుడ్స్ ఎంవోయూపై

సంతకం వేస్తాడంటా! Intends easy loans to farmers....Leading public sector bank, Bank of Baroda has announced signing of an MoU with Heritage Foods Ltd. (HFL) with an objective to provide dairy loans to the farmers through the network of Bank of Baroda branches pan India. We have entered memorandum of understanding with Heritage Foods Ltd. to work jointly to provide dairy loans to the farmers. This relationship of Bank of Baroda, one of the premier banks of our country with Heritage Foods Ltd. will immensely benefit the farmers in increasing their productivity and earnings under allied activities.

రాష్ట్ర ముఖ్యమంత్రి బ్యాంకుల ద్వారా రైతులకు లోన్లు ఇప్పించి ఆ లోన్లు ఇప్పించినందుకు హెరిటేజ్‌కు పాలు పోయాలని ఏకంగా ఎంవోయూలు రాసుకుంటుంటే ఏ రకంగా చేస్తున్నారు, ఏ రకంగా ఉపయోగపడుతున్నారు, ఏ రకంగా గవర్నెన్స్ జరుగుతుందో స్పష్టంగా తెలుస్తుంది, ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. ఇంత దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే, రాష్ట్రంలో పాడి పరిశ్రమ ఉన్న రైతులకు, అక్కాచెల్లెమ్మలకు సరైన ధర రాని పరిస్థితుల్లో ప్రైవేటు యాజమాన్యాల కబంధ హస్తాల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో.. ఎక్కడైనా cooperative sector active గా ఉంటే వాటి వల్ల ఒక పోటీతత్వం సృష్టించబడుతుంది.

మ.1.50

కో-ఆపరేటివ్ సెక్టార్ వల్ల పోటీ క్రియేట్ అవుతుంది. కో-ఆపరేటివ్ సెక్టార్ కన్నా ఐదు రూపాయలు ఎక్కువ అక్కాచెల్లెమ్మలకు ఎప్పుడైతే ఇవ్వడం మొదలు పెడుతుందో కాంపిటేషన్‌లో ఉన్న వాళ్లు కూడా సాధారణంగా ఇస్తుంటారు. కాబట్టి అప్పుడు ఆటోమేటిక్‌గా వీళ్లు కూడా తప్పనిసరిగా ఎక్కువ రేటు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దానివల్ల మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న 27లక్షల పైగా మహిళలకు మేలు జరుగుతుంది. ఈరోజు ఒకసారి గమనించినట్లయితే, ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్ మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ అంటే మనదగ్గర ఉన్న డెయిరీలు ఇవాళ ఏ పరిస్థితిలో ఉన్నాయనేది కూడా ఒకసారి గమనించాలి. ఎందుకంటే అమూల్‌ని తీసుకురావడం కోసం మనం కష్టపడ్డాం. అమూల్ వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని మనం కష్టపడ్డాం. అమూల్ రాకపోయినట్లతే ఈరోజు మన పరిస్థితి ఏమిటనేది ఒకసారి గమనించినట్లయితే ఆంధ్రప్రదేశ్ డయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ ఫెడరేషన్‌లో ఇవాళ పరిస్థితి ఏమిటీ అని చూస్తే చాలవరకు బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ మూతపడ్డాయి. కేవలం 800గ్రామాల్లో మాత్రమే పాలు ప్రొక్యూర్‌మెంట్‌కు పరిమితి అయిన స్థితి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో వాటిని మూసేశారు. మిషనరీ అంతా పాడైపోతోంది. పూర్తిగా ప్రైవేటు కంపెనీలకు కాంపిటేషన్ ఇచ్చే పరిస్థితిలో కూడా లేరు. ఇవాళ ఈ ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పరిస్థితి ఈవిధంగా ఉంది.

ఇంతకుముందు సుదీర్ఘంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇవాళ ఏరకమైన పరిస్థితిలో ఉందో కూడా చెప్పడం జరిగింది. పరిస్థితి ఈ మాదిరిగా

ఉంటే ప్రైవేటు డెయిరీలు అనుసరించిన అనైతిక పద్ధతుల వల్ల మరియు పాడి పరిశ్రమ రైతులలో అవగాహన లేనందువల్ల సహకార పాల సంఘాల్లో నష్టాలు పెరిగిపోవడం వలన పాడి పరిశ్రమ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పూర్తిగా వెళ్లిపోవడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు డెయిరీల దోపిడీల వలన పాడి పరిశ్రమ సహకార సంఘాలు సరిగా పనిచేయని కారణంగా, డెయిరీ ప్లాంట్ల సామర్థ్యాన్ని సక్రమంగా వినియోగించుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేదీ:21.07.2020న అమూల్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అక్కాచెల్లెమ్మలను చేయి పట్టుకొని నడిపించాలని, వాళ్లను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకురావాలనే తపన. రైతులకు ఉత్తమ పాల ధరను అందించడం, అక్కా చెల్లెమ్మలకు మంచి పాల ధర అందించడం ప్రాథమిక ముఖ్య ఉద్దేశం. వినియోగదారులకు కూడా నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించడం. ప్రైవేటు డెయిరీల మాదిరి లాభాలకోసం నాణ్యతలో వాళ్లు కాంప్రమైజ్ కారు. వినియోగదారులకు కూడా నాణ్యమైన పాలు వస్తాయి, పాల ఉత్పత్తులు కూడా అందించడం జరుగుతుంది. అమూల్‌ను మార్కెటింగ్ అనుసంధానం కోసం ఎంచుకోవడం జరిగింది. అమూల్ గురించి ఇందాకే చెప్పాను. మార్కెటింగ్ కోసం వీళ్లను ఎంతవరకు ఉపయోగించుకోవాలి అంటే ఎందుకంటే ఒక వ్యవస్థను మనం క్రియేట్ చేయాలి. ప్రతి గ్రామంలోనూ మహిళలందరినీ పైకి తీసుకురావాలంటే ఆ మహిళల చేత కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్ తీసుకురావాలి. ప్రతి గ్రామంలోనూ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్‌ను, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్‌ను పెట్టించాలి. పెట్టించిన తర వాత ఆ అక్కాచెల్లెమ్మలకు చేయూత ద్వారా 4,69,000 యూనిట్ల ఆవులు, గేదెలు కూడా సప్లై చేస్తున్నాం. వీటిద్వారా వాళ్లు పాలు అక్కడ పోస్తారు. వాళ్లు పోసిన తరవాత ఇవి అమూల్‌కు అమ్మాలి. అమూల్ ఇక్కడ నుంచి కొనుగోలు చేసి రైతులకు ఎక్కువ ధర ఇస్తుంది. అమూల్ కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి ఎక్కువ లాభం సంపాదించి, ఆ సంపాదించిన లాభంలో కూడా మళ్లీ బోనస్‌గా అక్కాచెల్లెమ్మ లకు వెనక్కి ఇవ్వడం, ఇది ఎంత గొప్ప కార్యక్రమం అంటే అంత గొప్ప కార్యక్రమం.

(బల్లలు చరిచారు)

భారతదేశ సహకార రంగంలో పనిచేస్తున్న అతి ఉత్తమ డెయిరీ ఇవాళ అమూల్. దీని ఉనికి ఇవాళ 50 దేశాలకు పైగా ఉంది. ఇంతకుముందు నేను చెప్పినట్టు పాల ఉత్పత్తుల కోసం విస్తృత మార్కెట్ నెట్ వర్క్ కలిగి ఉండటం దీని గొప్పతనం. Amul stands in 8th place in the world. It is the biggest dairy in the country. అమూల్, సంవత్సరమంతా రైతులకు ఈ మంచి పాల కొనుగోలు ధరను చెల్లించడమే కాకుండా సంవత్సరం చివరలో నిర్వహణా నిధులను కూడా రైతులకు బోనస్‌గా ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత 9899 గ్రామాలలో దాదాపుగా 10641 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 9899 గ్రామాలను milk potential ఉన్న గ్రామాలుగా ప్రభుత్వం గుర్తించింది. 11,000 పంచాయతీల్లో సుమారు 9,899 గ్రామాల పరిధిలోకి పోతున్నాము అంటే almost అన్ని పంచాయతీల్లో మనం కనిపిస్తూనే ఉన్నాం. ఈ 9,899 గ్రామాల రైతు భరోసా కేంద్రాల పరిధిలో మహిళా డెయిరీ సహకార సంఘాలను స్థాపిస్తాం, స్థాపించడమేగాకుండా వీళ్లకు అక్కడ

రూ.3000కోట్లతో భవనాలు కట్టించడం, ఒక్కొక్క భవనానికి సుమారు రూ.16,90,000 ఖర్చు అవుతుంది. ఆ భవనాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ ఒక్కొక్కదానికి సుమారు రూ.10,00,000లు ఖర్చు అవుతుంది. అది కూడా పెట్టించడం జరుగుతుంది.

అదేవిధంగా ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను కూడా పెట్టడం జరుగుతుంది. పాలు వచ్చినప్పుడు నాణ్యత, ఫ్యాట్ ఎంత ఉందనేది వాళ్ల కళ్లముందే అదేగ్రామంలో కనిపిస్తుంది. ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ఒక్కొక్క యూనిట్‌కు రూ.1,40,000లు అవుతుంది. ఒక్కొక్క చోట మిషనరీ కాంపోనెంట్ కింద దాదాపు రూ.11,40,000లు కూడా అవుతుంది. NREGA funds ను ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా ఈ భవనాలను కట్టడం జరుగుతోంది. ఒక్కొక్క భవనానికి సుమారు రూ.16,90,000లు ఎస్టిమేట్ అవుతుంది. ఈ 9899 రైతు భరోసా కేంద్రాల పరిధిలోనే ఈ భవనాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ ఇవన్నీ పక్కపక్కనే కనిపిస్తాయి. గ్రామీణ ఎకానమీలో ఒక ఊపు వస్తుంది. అమూల్, పాలను కొని అత్యధిక ధర రైతులకు ఇవ్వడం, అత్యధిక ధర ఇవ్వడమేగాకుండా 10రోజుల్లోనే అక్కాచెల్లెమ్మలకు నేరుగా వాళ్ల బ్యాంకు అకౌంట్‌లో DBT ద్వారా చెల్లిస్తారు. ఎక్కడా మధ్యవర్తి లేడు.

మ.2.00

నేరుగా వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లోకి Direct Bank Transfer ద్వారా సొమ్ము వెళ్తుంది. అక్కడ ఎవరికి కూడా లంచాలు ఇవ్వవలసిన పని లేదు. మధ్యవర్తి ఉండడు. నేరుగా అమూల్ సంస్థ వాళ్లకు ఇస్తుంది. దీనిలో భాగంగా మొదటి దశలో వైయస్ఆర్ కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే మొదటి దఫా కింద 400 గ్రామాలలో ఈ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 7000 ఆవులను చేయూత కార్యక్రమం ద్వారా డిస్ట్రిబ్యూషన్ చెయ్యడం జరిగింది. వచ్చే ఫిబ్రవరి నాటికి మరో లక్ష యూనిట్‌ల ఆవులను, గేదెలను డిస్ట్రిబ్యూషన్ చెయ్యడం జరుగుతుంది. 2022 ఫిబ్రవరి నాటికి మరో 3,69,000 యూనిట్స్ కూడా డిస్ట్రిబ్యూషన్ చెయ్యడం జరగుతుంది. అంటే ఫిబ్రవరి 2021 నాటికి లక్ష యూనిట్ల ఆవులు, గేదెల డిస్ట్రిబ్యూషన్ కంప్లీట్ అవుతుంది. ఆగస్టు 2021 నుంచి మొదలు పెట్టి ఫిబ్రవరి 2022లో మరో 3,69,000 యూనిట్స్ మళ్లీ డిస్ట్రిబ్యూషన్ చెయ్యడం జరుగుతుంది. ఇవన్నీ పూర్తిగా అనుసంధానం చేయడం జరుగుతుంది. అమూల్ ఇచ్చే ధరలు ఎలా ఉన్నాయి అని ఒకసారి గమనించినట్లైతే, ఏ రకంగా అమూల్ వల్ల మేలు జరుగుతుంది అనేది ఒకసారి గమనించండి. ఇవి క్షేత్రస్థాయిలో మనం సేకరించిన పాల వివరాలు.

(సభలో స్క్రీన్‌పై పాల రేట్లను ప్రదర్శించారు)

దీని ప్రకారం చూస్తే గేదె పాలు ఒకసారి గమనించినట్లైతే హెరిటేజ్ డెయిరీ రూ.33.60పైసలు ఇస్తోంది. దొడ్ల డెయిరీ రూ.34.20పైసలు ఇస్తోంది. అదే అమూల్ డెయిరీ రూ.39.00 ఇస్తుంది. ధరల మధ్య

వ్యత్యాసం హెరిటేజ్ డెయిరీతో కంపేర్ చేస్తే రూ.5.40 పైసలు, దొడ్ల డెయిరీతో కంపేర్ చేస్తే రూ.4.80 పైసలు కనిపిస్తోంది. అదే ఆవుపాలు ఒకసారి గమనించండి. ఈ ఆవు పాలు అయితే హెరిటేజ్ డెయిరీ రూ.23.00 ఇస్తూ ఉంటే అమూల్ డెయిరీ రూ.28.00లు ఇస్తోంది. అంటే డిఫరెన్స్ దాదాపుగా రూ.5.00లు. గేదెపాలు 10%fat, 9%SNF అయితే హెరిటేజ్ డెయిరీ రూ.58.00 ఇస్తూ ఉంటే అమూల్ డెయిరీ రూ.64.97పైసలు అంటే రూ.65.00 ఇస్తోంది. అంటే డిఫరెన్స్ రూ.7.00. అంటే ఎక్కడ చూసినా ఇప్పుడు ఇచ్చే రేట్ల కన్నా ఎక్కువ రేటుకి పాలు అమూల్ డెయిరీ కొనుగోలు చేస్తోంది. ఎక్కువ రేటుకి అమూల్ కొనుగోలు చెయ్యడమే కాకుండా ఆ తరవాత సంపాదించిన లాభాలను బోనస్ కింద మళ్లీ రీడిస్ట్రిబ్యూట్ చేస్తోంది అని అంటే దీనివల్ల ఎంత మంచి జరుగుతోంది అనేది ఒకసారి గమనించుకోవల్సిన అవసరం ఉంది. ఈ మధ్య కాలంలోనే లోకేష్ అనే వ్యక్తి టీవీల ద్వారా, ఆంధ్రజ్యోతి అనే పత్రిక ద్వారా Heritage will not die if Amul comes అని మాట్లాడారు. ఆయన అన్న మాటలు తెలుగులో చెప్పాలంటే అమూల్ వచ్చినందువల్ల హెరిటేజ్ చావదు అని. He says they will go to other States and procure milk అంటే వేరే రాష్ట్రాలకు వెళ్లి పాలు సేకరిస్తాం అని అన్నారట. అంటే ఇంత కాలం హెరిటేజ్ తక్కువ రేటు ఇస్తోందని. ఈ రకంగా స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం చూస్తే నాకు ఆశ్చర్యం అనిపిస్తోంది. నేను ఒకటే చెబుతున్నాను. ఇది చంద్రబాబునాయుడుగారి మీద కోపంతోనో, హెరిటేజ్ మీద కోపంతోనో అమూల్‌ను తీసుకురావడం జరగలేదు. మా radarలో చంద్రబాబునాయుడు is least.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

చంద్రబాబునాయుడిగారి కోసం అంతగా ఆలోచన చేసి, అంత బుర్ర పెట్టి, అంత మైండ్ స్పేస్ ఇచ్చి అంత ఎక్కువ చెయ్యాల్సిన అవసరం మాకు లేదు. ఆ మైండ్ సెట్ మాది కాదు. This is much beyond Chandrababu naidu. చంద్రబాబు కన్నా this is way beyond. దీని స్కేల్ అక్షరాలా 24,55,000మంది అక్కాచెల్లెమ్మలకు చేయూత ద్వారా డబ్బులు ఇస్తున్నాం. దాదాపుగా 87లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు ఆసరా ద్వారా డబ్బులు ఇస్తున్నాం. ఇంతింత డబ్బులు ఈ అక్కాచెల్లెమ్మలకు ఇస్తున్నప్పుడు మా తపన, తాపత్రయం ఏమిటంటే అక్కాచెల్లెమ్మలకు ఈ డబ్బులు సరైన పద్ధతిలో దారి చూపించగలిగితే, సరైన పద్ధతిలో ఇన్వెస్ట్‌మెంట్ రిస్క్ అనేది లేకుండా ప్రభుత్వమే చెయ్యి పట్టుకుని ఎక్కడా కూడా రిస్క్ లేని ప్రాజెక్టుల్లో వీళ్ల చేత డబ్బులు ఇన్వెస్ట్ చేయించగలిగితే రెగ్యులర్‌గా వీళ్లకు ఆదాయం వస్తుంది. ఆ ఆదాయంతో లక్షాధికారులు కాగలుగుతారు, మంచి మంచి జీవితాలు పొందే పరిస్థితి వస్తుంది అన్న తపన, తాపత్రయంతో ఈ రోజు అమూల్ సంస్థను ఈ రాష్ట్రానికి తీసుకువచ్చాం. ఇంతకుముందే సభలో అమూల్‌ని తీసుకురావడానికి గల ప్రధానమైన కారణం చెప్పా. అమూల్, ITC, Reliance, Procter and Gamble, Hindustan Uniliver, అదేవిధంగా మేకలు, గొర్రెలు తీసుకువచ్చిన కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశం అక్కాచెల్లెమ్మలకు మంచి జరగాలనే తపన, తాపత్రయంతో వచ్చినవి. కేవలం ఒక చంద్రబాబునాయుడు గారి కోసమో, ఒక హెరిటేజ్ కోసమో

ఆలోచన చేసే మనస్తత్వాలు మావి కావు. దీనివల్ల మంచి జరగాలని, అక్కా-చెల్లెమ్మల జీవితాలలో వెలుగులు రావాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీ పినిపె విశ్వరూపు(SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, నేను గతంలో Animal Husbandry & Diary Development మినిస్టర్‌గా పనిచేశాను. విశాఖపట్నంలో మెయిన్ హైవే ప్రక్కన విశాఖ డెయిరీ ఉంది. దానిలో వేలాది కోట్ల రూపాయల ఆస్తి, మెషినరీ ఉంది. మినిస్టర్‌గా కూడా ఆ డెయిరీని inspect చేసే అధికారం మనకు లేదు. ఆ డెయిరీలో ఎన్నో డీవియేషన్స్ జరగుతున్నాయి. MACS (Mutually Aided Cooperative Societies) Act ని ఏవిధంగా డీవియేట్ చేశారోనని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. విశాఖ డెయిరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ప్రజా సొమ్మును కాపాడి మళ్లీ దానిని ప్రజలకు పునరంకితం చెయ్యాలని కోరుతున్నాను. తప్పనిసరిగా దానిమీద ఎంక్వైరీ వేసి దానిని మళ్లీ ప్రజలకు అందించాలని కోరుతున్నాను. అదేవిధంగా విశాఖపట్నం అన్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఫైనాన్షియల్ క్యాపిటల్. త్వరలో విశాఖపట్నానికి చాలా భవిష్యత్తు కనపడుతోంది. అటువంటప్పుడు వేలాది కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అదేవిధంగా ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏ విధంగా వాళ్లు ప్రభుత్వాధినేతగా ఉంటూ తన కుటుంబసభ్యులు యజమానిగా ఉన్న సంస్థకు ఏ విధంగా మేలు చేశారో, ఏవిధంగా MoUలు చేసుకున్నారో. ANI report చేసిన వార్తలు చదివి వినిపించారు. మీరుగాని, మేము గాని, గౌరవసభ్యులు గానీ ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఒక మాట చెబుతాము. తెలిసి కానీ, తెలియక కానీ, ఏవిధమైన లాభాపేక్ష లేకుండా పనిచేస్తామని, బంధువులకు కానీ, స్నేహితులకు కానీ విషయాలను తెలియపరచం అని చెబుతాము. ఇక్కడ ఈ అగ్రిమెంట్‌లో రాజ్యాంగంలో తన oathని ఉల్లంఘించినట్లు కనపడుతోంది. ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పుడు దానిమీద ఏ విధంగా చర్య తీసుకోవాలి అనేది గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాబోయే రోజులలో ఇటువంటి రాజ్యాంగ పదవులకు అర్హత లేకుండా చంద్రబాబునాయుడిగారిని కట్టడి చెయ్యవలసిన అవసరం ఉంది. అదేవిధంగా దీనికి క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): విశ్వరూప్‌గారు ప్రజాస్వామ్యంలో people are the supreme. They have already given the punishment. ఆయన పర్‌ఫెక్ట్‌గా వెళితే ఇంకొక విధంగా ఉండేదేమో. అందుకే అచ్చెన్నాయుడిగారితో భగవద్గీత గురించి చెబుతూ నేను అన్నాను.

పవిత్రత తెలియదు. అంటే ఏ యుగంలోనైనా, ఏ జగంలోనైనా ధర్మం దారితప్పి అధర్మం ప్రజ్వరిల్లినప్పుడు ధర్మాన్ని తిరిగి పునఃప్రారంభించడానికి ఒక మహనీయుడు వస్తాడు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

దానినే భగవద్గీతలో చెబుతారు.

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

కాబట్టి ఆ సమయం వచ్చినప్పుడు మనకు ఒక మహనీయుడు వస్తాడు. ఆంధ్రరాష్ట్రంలో బాగా అరాచకం, అవినీతి, అధర్మం పెచ్చు పెరిగిపోయినప్పుడు దేవుడు పంపించిన దూతగా, మహనీయుడిగా (ముఖ్యమంత్రిగారి వైపు చూపిస్తూ) ఆయన వచ్చారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

మ.2.10

ఇంక దానిపైన చర్చ ఎందుకు? ఎవరి కర్మన వారు పోతారు. అందుకే అంటున్నాను. నేను పూర్తి చేయకముందే సభ్యులు చప్పట్లు కొట్టారు. మీకు కొంచెం లేటుగా మెచ్యూరిటీ ఉంది. థాంక్యూ.

SHORT DISCUSSION

Now, short discussion on "Arogyasri - Containing Corona - Government measures."

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI)ః అధ్యక్షా,

SHORT DISCUSSION ON "CONTAINING CORONA IN THE STATE - GOVERNMENT HEALTH POLICY"

COVID pandemic was unprecedented in its scale as well as quick spread across the world. During the pandemic Andhra Pradesh has risen to the challenge of Tracing, Testing, Isolation and providing Treatment to the infected people as well as in containing and controlling infection.

The first COVID-19 confirmed positive case was reported on 10th March'2020 in Nellore District. He is a foreign returnee. As on 30th November 2020, total of 1,00,57,854 samples have been tested in which 8,68,064 have tested positive and 91,89,790 negative with a positivity Rate of 8.78% . Andhra Pradesh stands first in India among big states with 1,88,349 tests per million population (1,01,211 all India average).

The first case of COVID-19 death was reported on 30th March'2020 in Krishna District. The current fatality rate as on 30thNovember 2020 is 0.81% with 6,992 reported deaths. (1.45% -India)

The first COIVD-19 positive case was discharged on 23rd March'2020. The recovery rate started improving from 44.56% on 5th July with effective case management strategy adopted by the state and currently is at 98.29% (93.81%-India) which is the best in the country.

S. No	District	Samples Tested	Positives		Recovered		Deaths	
			Positives	Positivity Rate	Recovered	Recovery Rate	Deceased	Fatality Rate
1	Ananthapur	813142	66975	8024	66170	98.80	589	0.88
2	Chittoor	793006	83961	10.59	82580	98.36	827	0.98
3	East Godavari	972485	122758	12.60	120809	98.56	636	0.52
4	Guntur	854178	73033	8.55	71154	97.43	649	0.89
5	Kadapa	690345	54522	7.90	53903	98.86	450	0.83
6	Krishna	806152	45499	5.64	43555	95.73	637	1.40
7	Kurnool	899261	60732	6.75	60065	98.90	486	0.80
8	Nellore	694579	61559	8.86	60350	98.04	495	0.80
9	Prakasam	713252	61662	8.65	60712	98.46	577	0.94
10	Srikakulam	685149	45733	6.69	45110	98.64	346	0.76
11	Visakhapatnam	763004	58369	7.65	57040	97.72	541	0.93
12	Vizianagaram	547950	40799	7.45	40380	98.97	235	0.58
13	West Godavari	825351	92642	11.22	91404	98.66	524	0.57
AP State Total		**10057854**	**868064**	**8.63**	**853232**	**98.29**	**6992**	**0.81**

Laboratory infrastructure in record time:

At the time of outbreak of n CoV A.P used to send samples to NIV Pune for COVID 19 testing as there are no labs in the state. By June, A.P has 150 COVID 19 Labs working 24*7.Presently, the capacity of Labs is 35,860 test a day. we are also doing rapid antigen tests and all put together approximately 70,000 to 75,000 tests being conducted per day.

S.No	District	Laboratory Name	Date of Starting Tests
1	Chittoor	SVIMS - Tirupati	7-Mar-20
2	Krishna	SMC - Vijayawada	13-Mar-20
3	East Godavari	RMC - Kakinada	18-Mar-20
4	Anantapur	GMC - Anantapur	23-Mar-20
5	Guntur	GMC - Guntur	1-Apr-20
6	YSR Kadapa	GMC - RIMS - Kadapa	5-Apr-20
7	Visakhapatnam	AMC - Visakhapatnam	6-Apr-20
8	Kurnool	GMC Kurnool	21-Apr-20
9	Chittoor	SVRR - Tirupati	21-Apr-20
10	Srikakulam	RIMS - Srikakulam	4-May-20
11	Nellore	ACSR MC - Nellore	5-May-20
12	Prakasam	RIMS - Ongole	5-May-20
13	Vizianagaram	MIMS - Vizianagaram	2-Jun-20
14	West Godavari	ASRAM - Eluru	14-Jun-20
15	AIIMS lab	Mangalagiri, Guntur	16-Jun-20
16	Private labs(4)	Kurnool, Vijayawada, Tadepalle, Tirupati	12-Jun-20

COVID19 Testing Labs:

SL No	District	CBNAT	CLIA	NACO	TRUENAT	VRDL	Grand Total
1	ANANTAPUR	1	0	1	7	2	11
2	CHITTOOR	2	0	1	7	4	14
3	EAST GODAVARI	0	0	0	7	1	8
4	GUNTUR	0	1	1	6	7	15
13	KADAPA	0	0	0	6	1	7
5	KRISHNA	1	1	0	7	8	17
6	KURNOOL	0	1	0	7	8	16
8	NELLORE	1	1	0	8	4	14
7	PRAKASAM	0	1	0	6	1	8
9	SRIKAKULAM	0	0	0	5	2	7
10	VISAKHAPATANAM	1	0	0	9	4	14
11	VIZIANAGARAM	0	0	1	6	1	8
12	WEST GODAVARI	0	0	1	9	1	11
-	**Grand Total**	**6**	**5**	**5**	**90**	**44**	**150**

Sample Collection Centres:

Andhra Pradesh followed Decentralised model of Sample Collection Centres. About 1519 facilities acted as the Sample Collection Centres ranging from Teaching Hospitals to Primary Health Centres. Apart from Centres, Mobile RRT Teams covered nook and corner of the state prioritising Containment Zones. To provide better access to citizens for testing 122 buses are set up as mobile units for Sample Collection Centres. These centers including mobile centers are equipped with all required COVID appropriate facilities with sufficient number of kits and waste disposable bins and cold boxes to preserve the samples collected. They were also equipped with computers and hardware required to computerise the data of samples collected in a real time basis to MSS portal and citizens will receive the acknowledgement soon after sample is collected and report is also sent to their registered mobile immediately after the sample is processed.

Sample Collection Centres – Institution Wise:

Sl. No.	Type of Institution	Number of Institutions
1	Teaching Hospitals	11
2	District Hospital	14
3	Area Hospital	28
4	Community Health Centers	195
5	Urban Primary Health Centers	243
6	PHCs	728
7	RRT Teams - Mobile	178
8	VERA Buses	70
9	APSRTC Buses	52
	Total	**1519**

Hospital Preparedness:

Unavailability of required health infrastructure is taken as a challenge and State of the Art health facilities have been created across the state fully geared up to face the surge. Today there are 243 Government and private sector hospitals serving as COVID hospitals with 37,044 beds including 4,516 ICU beds, 18,518 Non-ICU oxygen beds to treat patients in a decentralized manner, as there are COVID hospitals in every nook and corner of the state.

District	Total no.of Hospitals identified	ICU Beds	Non- ICU oxygen Beds	Non- ICU Non-Oxygen Beds	Total Available bedsin identified Hospitals
Anantapur	38	283	1971	1056	3310
Chittoor	26	513	1583	1235	3331
East Godavari	15	512	1486	513	2511
Guntur	40	530	1776	1946	4252
Kadapa	11	128	620	534	1282

Krishna	17	394	592	944	1930
Kurnool	21	492	2344	1551	4387
Nellore	11	260	1047	592	1899
Prakasam	11	135	717	419	1862
Srikakulam	11	.115	1143	661	1818
Visakhapatnam	22	804	3301	2243	6348
Vizainagaram	8	135	304	726	1165
West Godavari	12	215	1634	1097	2949
TOTAL	**243**	**4516**	**18518**	**13517**	**37044**

Clinical Management of the positive cases:

- We have observed that 85 % of the positive cases do not require clinical intervention. Of the balance, only 5% require treatment at a Health facility involving Oxygen supply. Hence, a strategy of proper triaging of positive patients is adopted in the State.

- People with no symptoms are managed at their residence provided a separate room with toilet is available, such persons in home isolation are checked by ASHA and ANM every day. Further in every district a call centre is setup where a group of doctors call up each such person in Home Isolation and provide teleconsultation services. The required medicines are provided to the persons in Home Isolation as a kit. If they have any underlying disease, medicines for such disease is also provided as well as immune boosting supplements. Our home isolation model has been a success in the sense that we don't have a single death in home isolation cases in the state.

- Severe symptomatic cases are directly admitted into hospitals and immediate treatment is started to reduce mortality.

104 Call Center:

The Government of Andhra Pradesh has operationalized a dedicated 104 call center from 3rd week of July 2020 with a toll-free number 104.

- Round the clock Central call center for COVID established at HCL technologies Vijayawada with 20 Medical officers and 60 call center executives.

- In Each district round the clock satellite call center established with 15 personnel with 2 landlines and 5 computers.
- These 104 call centers will have two categories of activities- Information and Action.

Information regarding

- Testing facilities, symptoms, health facilities, test result, ANMs, MOs, covid hospitals and beds availability.

- Actions will be about

    - Getting sample collected, testing done, hospitals admission/CCC admission, arrange transport from home to triage centers.

Setting up of Help Desk at COVID Hospital and COVID Care Centers:

As the cases were raising and there were more patients in the hospital a robust information dissemination system was put in place for informing the citizens about the availability of the beds in Hospitals and Covid Care Centers. At the same time, when patients are admitted in the hospitals and COVID Care Centers it is also essential to inform the relatives of the patients regarding the condition of the patients. Hence, a Help Desk is put up at all the COVID Hospitals and CCCs where relatives of the patients can avail information regarding their relatives. This help desk will be operating from 8 AM to 10 PM and is located within the Hospital / CCC premises at the entrance of the ward / building.

The help desk will ascertain information from the concerned hospital superintendent / duty doctor / CCC in charge as the case may be regarding the admissions, discharges or any deaths and update the same in the MSS portal. They also disseminate this information to the patients' relatives when approached.

A telephone facility is also be provided with connectivity into the ward / building so that the personnel manning the helpdesk communicates with the duty doctor of the ward / in charge of CCC to ascertain such information. The helpdesk personnel will also ensure that the vitals of the patients are updated once in a day, so that the status of the health of the patients can be shared with the relatives when asked.

CC Cameras:

CC Cameras have been fixed in all COVID Hospitals and COVID Care Centers to monitor the services round the clock from COVID command and control room and also to ensure all the patient services are being provided as per orders issued.

Quarantine Centers at district and constituency level:

District Collectors have identified buildings to establish quarantine center with the following facilities:

- At District HQ: minimum 200 beds with minimum 2 meter apart
- Assembly constituency: minimum 100 beds with minimum 2meter apart

- Facilities provided at the quarantine center
  - Infection prevention & control measures along with required PPE kits, masks, soaps, sanitizers, waste disposal facilities etc
  - Medical facilities -attached or nearby with frequent visit by doctors
  - Nursing and surveillance facilities
  - Food and drinking water, Toilet facilities
  - Dedicated ambulance services available on round the clock basis
  - CC Cameras and access control systems
- A Nodal officer was appointed at each quarantine center and contact details shared with state command and control center
- The referral hospital for suspected cases were also be identified
- Space needs was considered for separate administration units, clinical examinations/medical stations, food caterings, waste management etc
- Provided requisite security at the quarantine centers
- Persons quarantined
  - Those who provided direct care to COVID19 patient without proper PPE
  - Those who are staying in same close environment of COVID19 patient (at house hold, work place, gatherings, class rooms etc)
  - Those who travelled with the COVID19 patient in close proximity in any kind of conveyance within 14 days period before onset of symptoms in the COVID19 patient under consideration

IEC Activities carried out in Andhra Pradesh:

Andhra Pradesh is the first state to realise the importance of creating COVID appropriate behaviour in community in containing and controlling infection as early as June, 2020. To educate people and to inculcate covid appropriate behaviour a 360 degrees risk communication and education strategy is used in the State by Iinvolving all line departments dealing with community and virtual trainings have been completed to 1.06 crore House Hold covering rural SHGs, urban MEPMA groups, Village and Ward Secretariat staff, Anganwadi staff & NREGA Active job card holders. A massive mask wearing campaign is rolled out in the State with an aim of ensuring 100% mask compliance in rural and urban areas through IEC, Mass Media, Digital Media. State Government has distributed three re-usable masks to each person in the State to promote its wearing.

Intensive IEC Campaign:

Campaign Name: **MaaskeKavacham**

Tagline for the campaign: మాస్క్సరిగాపెట్టు, కరోనాఆటకట్టు

Campaign Logo:

1. Month-long Campaign was launched by Health Minister and Deputy CM in AP on **27th August 2020** targeting appropriate use, maintenance and disposal of Mask
2. The same is being continued with an intention to create awareness in the community.
3. The Government has also issued COVID Instant Order -83A and 83B on COVID appropriate behaviour with day wise activity for 10 days starting 21st October,2020
4. The Government has issued G.O.Rt No.520, dt.09.10.2020 on COVID appropriate behaviours with an intention to intensify IEC/BCC Activities
5. A new 50 days campaign is being planned to prevent escalation of cases during festival season

COVID Expenditure So far:

S.No	HoD	Expenditure
1	**APMSIDC** Procurement of PPEs, N95 Masks, other personal protection equipment, medical Equipment, Oxygen pipelines installation, Medicines, TRUNAT machine chips, negative pressure rooms, Surgical items ,Medicines, VTMs etc	Rs 640.00 Cr
2	**CEO AHCT** Establishment of Labs , procurement of lab reagents , Kits , HR at Labs	Rs 49.64 Cr
3	**AYUSH** Interventions for prevention and management of COVID	Rs 2.00 Cr
4	**DISTRICTS COLLECTORS** Testing, Contact tracing , Transportation, Quarantine, COVID Care Centers, IEC activities, mobility support to staff, administrative expenses	Rs 196.63 Cr
5	**COMMAND CONTROL CENTRE** OYO Rooms, APTDC, Salaries to COVID staff, IT Support activities, IEC activities, CC Cameras in COVID hospitals, SMS Services, other office expenditure	Rs 17.06 Cr
	Total expenditure	**Rs 905.32 Cr**

As on date the state is spending on average 4 crores per day on COVID management.

Procurement of N-95 Masks and PPE Kits

S.No	Item Name	Net Ordered Quantity	Net Ordered Value (in Crores)	Received Quantity	Under Transit	Stock as on 24/11/2020
1	N-95	2730000	24.08	2540000	190000	317510
2	PPE	3588000	167.92	3066000	522000	708266

Role of Village and Ward Volunteers:

- The Government of Andhra Pradesh has created a novel system of establishing Village and Ward secretariats.
- As many as 14,947village and ward secretariats have been established with full-fledged staff.
- Government has leveraged on the strength of availability of trained man power at the village and ward level during the COVID pandemic.
- The village and ward secretariats staff have worked in close conjunction with ANMs and ASHAs under the direct supervision of PHC medical officer/DM&HO:
    - In tracing the foreign returnees, Delhi returnees and their primary and secondary contacts.
    - In conducting 6 rounds of house to house fever survey, covering all the households in the state and in identifying the symptomatic cases, ILI, SARI, persons with comorbidity etc. and testing them for COVID19
    - In creating awareness among the community on elimination of stigma on COVID19
    - Playing a very major role in formation and management of containment clusters, contract tracing etc.
    - Played a major role in isolating the positive patients with either no symptoms, minor symptoms and restricting them to their houses and in tracking their health day by day for 28 days
    - Also supported the health department in distribution of 3 masks to each person
    - Supported the department in distributing the medicines to needy patients along with ANMs and ASHAs
    - Played a major role in disseminating IEC material on COVID appropriate behaviour.
    - Home Isolation kits consisting of medicines, masks, sanitizers and other consumables were distributed to all the COVID persons under home isolation.

గత తొమ్మిది నెలలుగా యావత్ ప్రపంచం, అదే విధంగా భారతదేశం కూడా కొవిడ్–19 అనే కరోనా వైరస్ ప్రభావంతో ఎంతగా అతలాకుతలమైనదో మనమందరం చూస్తున్నాం. మన రాష్ట్రంపై కూడా కరోనా వైరస్ తీవ్రమైన పరిస్థితులు చూపుతున్న పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి మార్గదర్శకత్వంలో, ముందు చూపుతో ప్రణాళికాబద్ధంగా కరోనా వైరస్ నియంత్రణా కార్యక్రమాలు, చర్యలు చేపడుతూ ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను, అదే విధంగా ప్రజలను కూడా అప్రమత్తం చేస్తూ ప్రతి రోజూ రాష్ట్రంలో అమలవుతున్న కరోనా నియంత్రణా

కార్యక్రమాలపై అనునిత్యం సమీక్షిస్తూ మా అందరికీ దిశానిర్దేశం చేస్తూ చేపట్టిన పటిష్టమైన చర్యల కారణంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా వైరస్‌ను నియంత్రించగలిగామనే స్థాయికి మనం వెళుతున్నాం. ఈ సందర్భంలో భారత ప్రధానమంత్రిగారు, నీతిఆయోగ్, జాతీయ మీడియా మన రాష్ట్రంలో కరోనా నివారణకు ఈ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యలను భారత ప్రధానమంత్రిగారు సైతం ప్రశంసించిన వైనం మీకు గుర్తు చేస్తున్నాను. ప్రపంచ ఆరోగ్య సంస్థతోబాటు ఐసీఎంఆర్ సూచనలు, సలహాలకు అనుగుణంగా అమలుచేస్తూ ప్రణాళికాబద్ధంగా చేపట్టిన విప్లవాత్మకమైన కరోనా నివారణ కార్యక్రమాలలో మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలబడడం మనకందరికీ గర్వకారణం. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో కరోనాపై జరుగుతున్న పోరాటంలో గత తొమ్మిది నెలలుగా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బందితోబాటు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పోషించిన పాత్ర చాలా ప్రశంసనీయమైనది. ఎంతో త్యాగనిరతితో తమ ప్రాణాలను సైతం తెగించి అటువంటి విపత్కర పరిస్థితుల్లో వారందరూ ముందుకు వచ్చి ఈ పోరాటంలో భాగస్వాములు కావడం మెచ్చుకోదగ్గది. గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులతోబాటు గ్రామ వాలంటీర్లు ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఆరు దశల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఆ సర్వేలు విజయవంతం కావడంవల్లే ఎక్కడెక్కడ కేసులు నమోదవుతున్నాయో తెలుసుకొనడానికి, దానికి అనుగుణంగా ఆ ప్రాంతంలో పాజిటివ్ కేసులు నమోదవుతున్న ప్రాంతంలో సరైన సమయంలో సరైన చికిత్స అందించడంద్వారా చర్యలు తీసుకోవడానికి అవకాశం లభించింది. కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వారికి అవసరమైన చికిత్సను అందించడానికి వారిని హాస్పిటల్స్‌కు పంపించడంతో వారికి వైద్యసదుపాయం పొందే అవకాశం కూడా సర్వేలద్వారా సమాచారం రావడం కరోనా నియంత్రణా కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చింది. అంతేగాకుండా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోబాటు కంటైన్‌మెంట్ జోన్లలో, ఆసుపత్రులలో, కోవిడ్ కేర్ సెంటర్లలో వారు అందించిన సేవలు కరోనా తీవ్రమైన ప్రభావం చూపుతున్న తరుణంలో వారు అందించిన సేవలు అత్యంత ప్రశంసనీయం. కంటైన్‌మెంట్ జోన్లలో, ఆసుపత్రులలో, కోవిడ్ కేర్ సెంటర్లలో శానిటేషన్ సిబ్బంది చాలా కీలకమైన పాత్ర పోషించారు. ఆసుపత్రులు, కంటైన్మెంట్ జోన్లు, కోవిడ్ కేర్ సెంటర్లలో శానిటైజేషన్ సక్రమంగా చేయకపోతే అక్కడ వైరస్ ఎక్కువగా వ్యాపించే అవకాశముంది. కోవిడ్ పేషెంట్లున్న ఆసుపత్రులలో టాయిలెట్స్, గదులు శుభ్రం చేయడం చాలా చాలా కష్టమైన పని. చూడడానికి అది చాలా చిన్న పనిలా కనిపించినా కూడా చాలా త్యాగనిరతితో చేయాల్సిన పని. అందుకు కూడా శానిటైజేషన్ సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలు కరోనా నియంత్రణలో ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు నివారణ కార్యక్రమాలు చేయడంలో ప్రధాన భాగస్వాములై కరోనా నియంత్రణలో మనం రాష్ట్రం ముందుకెళ్లడానికి కారణమైన వీరందిరికి కూడా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సైతం అనేక సందర్భాలలో వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పే కార్యక్రమంలో మనమందరం భాగస్వాములం అయ్యాం. మనం ప్రభుత్వపరంగా ఎన్ని నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ, ఎంత పటిష్టంగా చర్యలు అమలుచేసినప్పటికీ

ప్రజల భాగస్వామ్యం, సహకారం లేనిదే నివారణ కార్యక్రమాలు సఫలీకృతం కావు. ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రజలందరూ కూడా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరుగుతున్న నివారణ కార్యక్రమాలలో వారందరూ భాగస్వాములయ్యారు. లాక్‌డౌన్ సమయంలో, కంటైన్మెంట్ జోన్లు ఏర్పాటుచేసి కదలికలకు పరిమితి విధించినపుడు, ఇతర సందర్భాలలో ప్రభుత్వం ఇస్తున్న సలహాలు, సూచనలు పాటిస్తూ ఈరోజు ప్రభుత్వం తీసుకుంటున్న నియంత్రణ కార్యక్రమాలకు సంపూర్ణమైన మద్దతు అందించారు. అక్కడక్కడ ప్రజలు కొంత ఇబ్బందిపడినా కూడా సహకరించారు. కొవిడ్ 19 కేవలం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు, ఇదొక ప్రపంచ విపత్తుగా ప్రపంచ ఆరోగ్య సంస్థచే ప్రకటించబడి ప్రపంచంలో ఏ దేశం కూడా దీని బారినపడకుండా ఉండలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రదలందరూ ముందుకు వచ్చి ముఖ్యమంత్రిగారి ఆదేశాలకు అనుగుణంగా స్పందించి కరోనా నివారణ, నియంత్రణా కార్యక్రమాల్లో వారందరూ భాగస్వాములై ముందుకు వెళ్లినందున ఈరోజు ఈరాష్ట్రంలో కరోనా నివారణ, నియంత్రణ దిశగా ముందుకు వెళ్లగలుగుతున్నామని తెలియజేస్తున్నాను. వారందించిన సహకారం మరవలేనిది. మన రాష్ట్రంలో కరోనా నివారణకు మనం నియంత్రణ నివారణ చర్యలు చేపట్టడం కారణంగా దేశంలో ప్రతి పది లక్షల జనాభాకు 1,03,502 పరీక్షలు నిర్వహిస్తే మన రాష్ట్రంలో 1,91,568 పరీక్షలు చేశాం. మన రాష్ట్రంలో మనం చేసిన టెస్ట్‌లలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటె మనం ముందున్నాం.

మ.2.20

సమర్థవంతంగా నియంత్రణా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా మనం కరోనా వైరస్‌ని నియంత్రించగలుగుతున్నామని అంటే టెస్టులు అధికంగా చేయడం కూడా ఒక కారణం. మన రాష్ట్రంలో కొవిడ్ పాజిటివిటీ రేటు ఆగస్టులో 17.20శాతం ఉంటే దానిని నవంబర్ నెలకు 8.51శాతానికి తగ్గించగలిగాం. పాజిటివ్‌గా నమోదైన కేసులు 8,70,000 అయితే మన రాష్ట్రంలో రికవరీ అయిన కేసులు 8,56,000. దేశంలో రికవరీ రేటు 94.11శాతం ఉండగా మన రాష్ట్రంలో 98.42 శాతంగా మనం ఈ రికవరీ రేటులో ముందుకు వెళ్లగలుగుతున్నాము. అదేవిధంగా దేశంలో కోవిడ్ మరణాల రేటు 1.45శాతం ఉండగా మన రాష్ట్రంలో 0.81శాతానికి తగ్గించగలిగాము. ఈ విధంగా యాక్టివ్ కేసులు ప్రస్తుతం మన రాష్ట్రంలో 6,742 మాత్రమే నమోదై ఉన్నాయి. ఈరోజు ఇంత సమర్థవంతంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కరోనా నివారణా కార్యక్రమాలు అమలవుతున్నప్పుడు దీని ప్రభావం కొంత తగ్గినప్పటికీ కూడా ప్రజలు ఇక ముందు కూడా అత్యంత జాగ్రత్తగా ఉండవలసిన అవసరాన్ని మనం గుర్తుంచుకోవాలి. వారికి గుర్తు చేయాలి. ఎందుకంటే కొన్ని దేశాల్లోనూ, మన దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కరోనా వైరస్ అనేది రెండవ దశ ప్రారంభమవుతున్నట్లుగా మనం వింటున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ఇప్పటి వరకూ ఏ విధంగా ప్రభుత్వానికి సహకరిస్తూ కేంద్ర ప్రభుత్వం, ఐసిఎంఆర్, WHO అందరూ వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఏ విధమైన సూచనలు ఇచ్చారో అవన్నీ కూడా క్రింది స్థాయికి తీసుకు వెళ్లగలిగాం. అవన్నీ కూడా ప్రజలు పాటిస్తూ అంటే మాస్కులు ధరించడం గానీ లేదా బయటకు వచ్చినప్పుడు భౌతికదూరం పాటించడం

కానివ్వండి లేకపోతే లాక్‌డౌన్ సమయాల్లో ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉండటం గానీ వీటన్నింటిలో ప్రజల సహకారం కావాలి. గతంలో ఏ విధంగా అయితే చేశారో అదేవిధమైన సహకారాన్ని మేము ప్రజల నుంచి అర్థిస్తున్నాము. ఎందుకంటే ఈరోజు మనం కరోనా వైరస్‌ని నియంత్రించగలుగుతున్నాం. దాని స్థాయిని ప్రభావాన్ని తగ్గించగలుగుతున్నాం. కానీ వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోలేదు.

అధ్యక్షా, మొన్న ప్రధానమంత్రి గారు కూడా వ్యాక్సిన్ ఎప్పుడు వస్తుందో కచ్చితంగా చెప్పకపోయినప్పటికీ కూడా త్వరలో వ్యాక్సిన్ వస్తుంది అప్పటివరకూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన విషయాన్ని నేను మీదృష్టికి తీసుకువస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి వ్యాక్సిన్ వస్తుందో, మన రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించినా కూడా ప్రణాళికాబద్ధంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కోవిడ్‌కు సంబంధించిన వ్యాక్సిన్‌ని రాష్ట్ర స్థాయిలో దశల వారీగా పంపిణీ చేయడానికి పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ గానీ, జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ గానీ లేకపోతే మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలు గానీ దశల వారీగా అవన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నాము. మా టాస్క్‌ఫోర్స్‌ల్లో కేవలం అధికారులు మాత్రమే కాదు, స్వచ్ఛంధ సంస్థలను కూడా భాగస్వాములను చేస్తూ ఆ కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ప్రణాళిక అంతా సిద్ధం చేసుకుని ఉన్నాం. ఎప్పుడు కరోనాకు సంబంధించిన వ్యాక్సిన్ వస్తుందని కేంద్ర ప్రభుత్వం ద్వారా మనకు సమాచారం వచ్చినా, వ్యాక్సిన్ మనకు అందుబాటులోకి వచ్చినా కూడా వెంటనే దానిని దశల వారీగా కింది స్థాయికి తీసుకుని వెళ్లి అందరికీ అందజేసే విధంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి సన్నాహాలు చేస్తున్నాం. అంతవరకూ ప్రజలందరికీ కూడా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే మిగిలిన ప్రాంతాల్లోనూ, మిగిలిన దేశాల్లోనూ కూడా రెండవ దశ ప్రారంభమైనట్లుగా మనం వింటూ ఉన్నాం కాబట్టి అటువంటి పరిస్థితి మనకు ఇక్కడ రాకుండా ఉండాలంటే ఇప్పటి వరకూ ప్రజలందరూ అందించిన ఈ సహకారాన్ని ఇకముందు కూడా కొనసాగించాలని ప్రజలందర్నీ అభ్యర్థిస్తున్నాను. ఆ విధంగా ప్రజలందరూ సహకరిస్తే కచ్చితంగా మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏ విధంగా కరోనారహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దృఢమైన సంకల్పంతో ముందుకు వెళుతున్నారో తప్పకుండా రానున్న రోజుల్లో ఈ ప్రజా భాగస్వామ్యం, ప్రజా సహకారం ఉంటే గనుక అది తప్పకుండా సాధ్యమవుతుందని ప్రజలందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు నేను హాస్పిటల్స్‌కు సంబంధించి గానీ ఇతరత్రా కంటైన్‌మెంటు వివరాలకు సంబంధించి గానీ, కరోనా నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించి గానీ సభ ముందు పెట్టేముందు ఒక విషయాన్ని మీద్వారా సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకుని రావాలి. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఈ వైరస్ మన రాష్ట్రంలో మార్చి మొదటి వారంలో ప్రవేశించింది. 9 నెలలుగా రాష్ట్రంలో వైరస్ వచ్చిన తరువాత ఒక ప్రాంతానికి వెళ్లో లేకపోతే రోగుల వద్దకు

వెళ్లి పరామర్శించే పరిస్థితి ఎలాగూ లేదు. ఒక ప్రాంతానికి వెళ్లి ప్రజలకు మనోధైర్యం చెప్పి మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న పోరాటంలో కనీసం భాగస్వామ్యం కానక్కరలేదు. ఇంత ప్రపంచ విపత్తు సమయంలో ఐకమత్యంగా ప్రజలందరూ కూడా ముఖ్యమంత్రి గారితో కలిసి ఆ పోరాటంలో భాగస్వాములైతే ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడు ఏ విధంగా బాధ్యతారాహిత్యంగా ఈ 9 నెలలు ప్రవర్తించారో మనం చూశాం. ప్రజలకు మనోధైర్యం చెప్పే ప్రయత్నం చేయలేదు సరికదా ఆ ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించడం, వారిలో లేనిపోని భయాందోళనలు రేకెత్తించడం, ఇంకా ముందుకు వెళ్లి ఇంత సమర్థవంతంగా నియంత్రణా కార్యక్రమాలు చేసినటు వంటి ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వం పైన కూడా బురదజల్లే కార్యక్రమం ఈ విధంగా బాధ్యతారాహిత్యంగా ఎక్కడో హైదరాబాద్‌లో రాజప్రాసాదంలో కూర్చుని కనీస కర్తవ్యాన్ని కూడా నిర్వహించలేదు సరికదా అడుగడుగునా మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నివారణా కార్యక్రమాలకు అడ్డు తగులుతూ ఏ విధంగా ప్రవర్తించారో మనమందరం చూశాం. అధ్యక్షా, ఆయన హైదరాబాద్ నుంచి రాలేదంటే వయోభారం వల్లనో, లేదంటే ఏదైనా ప్రాణభయం వల్లనో ఆ వైరస్ సోకితే ఆ వయసులో ఏదైనా ఇబ్బంది కలుగుతుందన్న ఆలోచనతో హైదరాబాద్ నుంచి ఆయన ప్రజల మధ్యకు రాలేదని మనమందరం భావించాం. అందుకనే ఆ విషయం జోలికి మనం పోలేదు. కానీ ఆయన హైదరాబాద్‌లో కూర్చుని.... ఆయనకు చాలా అనుభవం ఉందని ఆయన చెప్పుకుంటూ ఉంటారు. కనీసం అంత అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి ఏరోజైనా ఇంట్లో కూర్చుని ఖాళీగా ఉన్నాను కదా అని జూమ్ కాన్ఫరెన్స్‌లలో వారి కార్యకర్తలతోనో, లేదా వారి నాయకులతోనో పిచ్చాపాటీ ఇష్టాగోష్ఠి కార్యక్రమాలు నిర్వహించుకుంటే తప్పు లేదు. ఇంకా ఖాళీగా ఉంటే చేతిలో పేపర్, పెన్ను ఉంటే మన ముఖ్యమంత్రి గారు చేసే ఈ కార్యక్రమాలు ఎక్కడ విజయవంతమైతే ఎక్కడ కరోనారహిత రాష్ట్రంగా ఈ రాష్ట్రం ముందుకు వెళుతూ ఉంటే ప్రజలందరి మన్ననలు ఎక్కడ పొందుతారో అన్న అసూయా, ద్వేషాలతో కేంద్ర ప్రభుత్వానికి ఖాళీ ఉన్నప్పుడల్లా ఒక లేఖ రాసేవారు. ఆరోజు ప్రజలందరూ ఉన్న పరిస్థితుల్లో ప్రజలకు మనోధైర్యం చెప్పాల్సింది పోయి, అమలు చేసే కార్యక్రమాలు ఎక్కడైనా సక్రమంగా అమలు కాకపోతే అది ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మని వాళ్ల నాయకులో, ఆయనో ఆ పని చేయాలి తప్ప అడుగడుగునా అడ్డుతగులుతూ లేనిపోని అవాస్తవాలను చిత్రీకరిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే కార్యక్రమం చేశారు. ఇవన్నీ కూడా ఒక బాధ్యత లేని ప్రతిపక్ష నాయకుడు ఎలా ఉంటాడో చంద్రబాబు నాయుడు గారిని చూస్తే మనకర్థమవుతుంది.

మ.2.30

కానీ ప్రజలందరూ నిర్ఘాంతపోయిన మరొక అంశమేమంటే, సరే ఇన్నాళ్లు ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తుంటే ప్రజలందరూ దాంట్లో భాగస్వాములవుతుంటే, ఈయన (గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నాడు. ప్రభుత్వం మీద బురదజల్లుతున్నాడు. ప్రజల మీద ఏదో కక్షగట్టినట్లుగా ప్రజలందరికీ లేనిపోని అవాస్తవాలను చెబుతూ,

వారికి ఇంకా నష్టం వాటిల్లేలా ఆయన మాట్లాడారు. వాటన్నింటి విషయంలో ఇవాళ ప్రభుత్వం ముందుకొచ్చి ఈరోజు అసెంబ్లీలో అంతకుముందు మీరు ఏదైతే విమర్శలు చేశారో, ఏదైతే మా మీద బురదజల్లారో వాటన్నింటికీ మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు చర్చకు రండని మేము అడిగితే ఆ చిన్న కారణాన్ని చూపి, అంటే ఎస్ఆర్ఇజిఏస్‌లో రోడ్లు, డ్రైన్లు ప్రజలకు అవసరమేగానీ, ఇంత ప్రపంచ విపత్తును మన రాష్ట్రం ఎదుర్కొంటున్న ఈ తరుణంలో, అసెంబ్లీలో ఉండి నిర్మాణాత్మకమైన ప్రజలకు మేలు జరిగే సూచనలు, సలహాలను ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకుడు, ఈ విధంగా కుంటిసాకులు చెప్పి, ఎందుకంటే రాష్ట్ర ప్రజలందరూ తీవ్రమైన భయాందోళనలను ఎదుర్కొంటున్న తరుణంలో, ప్రతి కుటుంబం ఎక్కడ ఆ వైరస్ మాకు సోకుతుందో, సోకితే మా కుటుంబ సభ్యులు ఎక్కడ మాకు దూరమైపోతారో అన్న భయాందోళనలతో 9నెలలుగా బ్రతికారు. ఇటువంటి సమయంలో అసెంబ్లీలో, ఇంత ఉన్నతమైన ఈ సభలో కరోనా వైరస్ పై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చర్చించేందుకు ముందుకు వచ్చినప్పుడు, కనీస బాధ్యత కూడా లేకుండా, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశమిస్తే, ఆ పదవిని అనుభవించి ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, రాష్ట్ర ప్రజానీకం విషయంలో ఈ విధంగా రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేసి, కనీసం చర్చలో పాల్గొనకుండా అసెంబ్లీని విడిచి వెళ్లిపోయాడంటే, ప్రజల ప్రాణాల పట్ల, ప్రజల ఆరోగ్యం పట్ల, చంద్రబాబు నాయుడుగారికి ఎంత శ్రద్ధ ఉందో రాష్ట్ర ప్రజలు గమనించాలి. అంతకుముందు మీరు చేసిన ఆరోపణలకు మీరు కట్టుబడి ఉన్నట్లయితే మీకు ధైర్యం ఉంటే ఈరోజు అసెంబ్లీలో కూర్చుని కరోనా నియంత్రణా కార్యక్రమాలపై మీరు చేసిన అవినీతి ఆరోపణలుగానీ, ఎక్కడైనా కార్యక్రమాలను సరిగ్గా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలుగానీ, ఇదిగో మేము రుజువులతోసహా చూపిస్తున్నాము, దీనిని మీరు సరిదిద్దుకోండని మీరు మాకు చెప్పేవాళ్లుకాదా అని అడుగుతున్నాను. అవేమి చెయ్యకుండా మీరు సభలో నుంచి కుంటి సాకులు చెప్పి బయటకు వెళ్లిపోయారంటే, ఒకప్రక్క రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల, ప్రజల ప్రాణాల పట్ల మీకున్న నిర్లక్ష్యం ఒక కారణమైతే, మరొక కారణం వారు చెప్పినవన్నీ అసత్యాలు, బురదజల్లే కార్యక్రమాలు మాత్రమేనని ప్రజలందరికీ ఈ సభ ద్వారా ఎక్కడ తెలిసిపోతుందోనన్న భయంతో వాళ్లు ఈ సభను విడిచి బయటకు వెళ్లిపోయారు. ఈరోజు చంద్రబాబు నాయుడు గారికి నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. సరే ప్రజల్లో భయాందోళనలు కలిగించే కార్యక్రమాలను చేశారు. ఇంత సమర్థవంతంగా కరోనా నియంత్రణా కార్యక్రమాలను అమలు చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారి మీద బురదజల్లే కార్యక్రమాలను చేస్తున్నారు. కానీ ఈ కార్యక్రమానికి సంబంధించి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ఏమి మాట్లాడినా, సూచనలు సలహాలను ఇస్తున్నప్పటికీ కూడా, ప్రతిపక్ష నాయకులు ఎంత అవహేళన చేస్తూ మాట్లాడారో మనమందరం చూశాము. అప్పుడు కరోనా రాష్ట్ర ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నప్పుడు వాటన్నింటికీ మనం సమాధానం చెబుతునే చంద్రబాబు నాయుడు గారు ఇది తప్పు మీరేదైనా సూచనలు సలహాలను చెప్పాలనుకుంటే సూటిగా చెప్పండి, తప్పకుండా వాటిని అమలు చేసే పరిస్థితి ఉంటే, అవి సక్రమంగా ఉంటే, తప్పకుండా మేము అమలు చేస్తామని మనం

చంద్రబాబు నాయుడు గారికి చెప్పినా కూడా, ఎంత వెకిలిగా, ఎంత అవహేళనగా ప్రవర్తించారంటే, ఈరోజు చంద్రబాబు నాయుడు గారిని నేను అడుగుతున్నాను. బ్లీచింగ్ పౌడర్ అనేది కరోనా వైరస్ చనిపోవడానికి ప్రధానమైన కారణమని వైద్య నిపుణులు చెబుతుంటే, ఆరోజున ప్రజలకు అవగాహన లేక మాస్కులను వాడిన తర్వాత ఎక్కడంటే అక్కడ పడేస్తారేమో దాని వల్ల వైరస్ వ్యాప్తి ఇంకా ఎక్కువ అవుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబితే, నిపుణులతో ముఖ్యమంత్రిగారు నిర్వహించిన ఆ సమీక్ష సందర్భంలో నేను కూడా ఉన్నాను. అప్పుడు ఆ నిపుణులు చెప్పిన మాటనే ముఖ్యమంత్రిగారు చెబితే దానికి సంబంధించి కూడా, వారి నాయకులు లేక చంద్రబాబు నాయుడుగారు కూడా బ్లీచింగ్ పౌడర్‌తో కరోనా వైరస్‌ను తరిమేస్తారంట అంటూ వెకిలిగా మాట్లాడారు. ఆ రోజు ప్రజలు ఉన్న పరిస్థితి ఏమిటి? ఆ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఏమిటి? చంద్రబాబు నాయుడు గారికి అంత వయస్సుండి, అంత అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి మాట్లాడిన మాటలు ఏమిటో మనం ఒక్కసారి ఆలోచన చేయాలి. ఈరోజు అదే బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగించి ఆ వైరస్‌ను మనం ఎదుర్కొంటున్నామా లేదా అని నేను తమరి ద్వారా చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. అదేవిధంగా ప్యారాసెటమల్ మందు గురించి మాట్లాడారు. ఆయనకు జ్వరం వస్తే ప్యారాసెటమల్ కాకుండా ఆయన సొంతంగా ఏదైనా మందును కనిపెట్టి తయారు చేసి ఆయన వాడుతున్నారా అధ్యక్షా? వైరస్‌కి సంబంధించి జ్వరం అనేది ఒక సింటమ్. జ్వరం వచ్చినప్పుడు ఎవరైనా ప్యారాసిటమల్ వేసుకుంటారని సమీక్షకు హాజరైన నిపుణులు అభిప్రాయపడగా, అదే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు చెబితే దానిని కూడా ఒక ఇష్యూగా చేసి, జ్వరం వస్తే ప్యారాసెటమల్ వెసుకోవాలట అన్నారు. ఆయనకు జ్వరం వస్తే ఏమి వేసుకుంటారో పోనీ చెబితే రాష్ట్ర ప్రజలందరు అదే మందును వాడతారు. ఈ విధంగా ప్రతి విషయాన్ని అవహేళన చేస్తూ ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ ఈ విధంగా మాట్లాడటాన్ని ప్రజలందరూ నిర్ఘాంతపోయారు.

చంద్రబాబునాయుడు గారు మీరు రాష్ట్రంలో ఇటువంటి విపత్కర సమయంలో, ప్రజలందరూ తీవ్రమైన ఆందోళనలో ఉన్నప్పుడు మీరు అవహేళన చేస్తూ ప్రభుత్వ పరంగా చేసే నియంత్రణా కార్యక్రమాలను అవహేళన చేస్తూ మీరు మాట్లాడిన మాటలు, మీరు చేసిన అవహేళన అదంతా కూడా జగన్‌మోహన్‌రెడ్డిగారినో మమ్మల్నో కాదు 6 కోట్ల మంది ప్రజలను మీరు అవహేళన చేశారు. వారిని అవహేళన చేస్తూ మాట్లాడారు. ఎందుకంటే ప్రతి కుటుంబం ఆ రోజున చాలా ఆవేదనతో ఉంది. వైరస్ ఎటుప్రక్క నుంచి వస్తుందో తెలియదు. ఎటుప్రక్క నుంచి ఆ వైరస్ వారి కుటుంబ సభ్యులకు సోకుతుందో తెలియదు కాబట్టి ప్రజలందరూ తీవ్రమైన ఆందోళనలో ఉన్న ఆ సమయంలో నిర్మాణాత్మకమైన సలహాలనిచ్చి ప్రజలందరికీ ధైర్యం చెప్పి వారి మధ్యకు వచ్చి నిలబడి ప్రజలను కాపాడే కార్యక్రమాలను చేయాల్సిన మీరు, ఈ విధంగా ఇంత బాధ్యతారాహితంగా, ఇంత వెకిలితనంగా 9 నెలల పాటు మీరు ప్రవర్తించిన తీరు నిజంగా రాష్ట్ర ప్రజలకు ఎంత నిరాశ కలిగించిందంటే, వాళ్లందరు నిర్ఘాంతపోయేలా, ఇదా చంద్రబాబు నాయుడు గారి నిజ స్వరూపమని నిర్ఘాంతపోయేలా ఆయన

ప్రవర్తించిన తీరు, ఈరోజు రాష్ట్ర ప్రజలెవ్వరు మర్చిపోలేకపోతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు.

ఈరోజు ప్రధానంగా కరోనా వైరస్ పట్ల మన రాష్ట్ర ప్రజలు మాత్రమే కాదు దేశం, ప్రపంచ జనాభా కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్న అంశం కరోనా వైరస్. దానిని మనం ఎలా నియంత్రించుకోవాలి? మన వరకు ఎలా రాకుండా చూసుకోవాలన్న ఆ కార్యక్రమంలో ప్రతిరోజు భాగస్వాములవుతున్నాము. ఇటువంటి సమయంలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లడానికి ప్రయత్నించిన తీరు, ఒక కుంటి సాకును అడ్డుపెట్టుకుని ఈరోజు ఉదయం వారు ప్రవర్తించిన విధానం, వారు అడిగే ఎన్ఆర్ఇజిఎస్ బిల్స్ అనేవి ఇప్పుడు జరిగే పనులకు సంబంధించిన కావు. అవి గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అత్యంత అవినీతితో, ఆయా గ్రామాల్లో రోడ్లను శాంక్షన్ చేస్తారు, శాంక్షన్ అయినట్లుగా ఆర్డర్ని చూపిస్తారు. రోడ్లు మాత్రం వేయరు, బిల్లు పేమెంట్ మాత్రం వచ్చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయల పనులకు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతోంటే, ఆ నేపథ్యంలో ఆ బిల్స్ని ఆపడం జరిగింది. ఆ బిల్స్ గురించి వాళ్లు ఎంత నీచ స్థాయికి దిగజారారంటే, ఇప్పుడు జరుగుతున్న ఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి ఏవైనా బిల్లులు ఆగాయంటే సరే కరోనా కంటే వాళ్లకు అవే ముఖ్యం కాబట్టి ఆ బిల్లుల గురించి గొడవ చేస్తున్నారని అనుకోవచ్చు. కానీ ఎప్పుడో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అసలు చెయ్యని పనులు, అవినీతిలో మునిగిపోయిన పనులు, చెయ్యకుండా బిల్స్ పెట్టి డబ్బులు ఇవ్వమని అడుగుతున్న పనులకు సంబంధించి వారు అసెంబ్లీలో ఈ విధంగా ధర్నా చేస్తుంటే, అది కరోనా గురించి కాదు అధ్యక్షా.

మ.2.40

అసలు ఈ ప్రజాసమస్యలపట్ల వారికి ఎంత చిత్తశుద్ధి, నిజాయితీ ఉందో, ప్రజల ప్రాణాలతో వారు ఏ విధంగా చెలగాటమాడుతున్నారో మనకందరికీ అర్థమవుతుంది.

అధ్యక్షా, ఈరోజు కరోనా సమయంలో, విపత్తు సమయంలో మిగిలిన అన్ని రాష్ట్రాల్లో, దేశంలో, ఇతర దేశాల్లో మొత్తం యావత్తు ప్రపంచంలో అందరు నాయకులు, పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజలు అందరూ ఏకతాటి మీదకు వచ్చి కరోనాపై యుద్ధం చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం వింత పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాత్రం కరోనాను సైతం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం వాడుకుంటూ ప్రజల ప్రాణాలతో సైతం చెలగాటుమాడుతూ ఆనందాన్ని పొందుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. ఇప్పటికైనా సరే నేను చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటి వరకు కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మేము, మా ప్రభుత్వం పటిష్టవంతంగా, ప్రణాళికాబద్ధంగా

చేపడుతున్న కరోనా వైరస్ నియంత్రణ కార్యక్రమాల వల్ల ఈరోజున నియంత్రించే స్థాయికి ప్రభుత్వం వెళ్లగల్గుతోంది. ఇటువంటి కీలకమైన దశలో ప్రతిపక్షం ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు మీరు చేసినటువంటి వెకిలిపనులు, లేకపోతే ఇప్పటి వరకు మీరు ప్రజలకు చేసినటువంటి ద్రోహాన్ని కట్టిపెడితే మంచిది. మేము గానీ, రాష్ట్ర ప్రజానీకం గానీ మీ నుంచి ఇంతకంటే ఎక్కువగా ఏమి ఆశించడం లేదు. మేము ప్రభుత్వం తరఫున చేస్తున్న కరోనా వైరస్ నియంత్రణ కార్యక్రమాలు ప్రజలకు చేరువు కాకుండా మీరు చేస్తున్న కుట్రలను ఆపండి. కనీసం మీరు ప్రజలకు ఏమి మేలు చేయనక్కర్లేదు. మీరు హైదరాబాద్‌లో కూర్చొని కేవలం అసెంబ్లీ జరుగుతున్నప్పుడు మాత్రమే అమరావతికి వస్తున్నారు. సమావేశాలు ముగిశాక మళ్లీ మీరు వెళ్లి హైదరాబాద్‌లోని మీ రాజప్రాసాదంలో కూర్చుంటున్నారు. మీరు అదే చేయండి. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కరోనా వైరస్ నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించి మీరు ఏదైనా కుట్రలు చేసి రాజకీయ స్వార్థం కోసం, రాజకీయ పబ్బం గడుపుకోవాలని మళ్లీ ఓట్ల పేరుతో రాజకీయం చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ప్రయత్నం చేస్తే మాత్రం భవిష్యత్తులో ప్రజలు మిమ్మల్ని క్షమించరు, అంతకు ముందు మీకు చెప్పిన గుణపాఠాన్ని తిరిగి తిరిగి తిరిగి మళ్లీ తీర్పు చెప్పడానికి ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారు, ఉంటారనే విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి తెలియజేస్తూ ఇకనుంచైనా బుద్ధి తెచ్చుకుని ఆయన ముఖ్యమంత్రి గారు మాట్లాడే మాటలపైనో, లేకపోతే ముఖ్యమంత్రి గారు అత్యంత పటిష్టంగా చేపడుతోన్న కరోనా వైరస్ నియంత్రణ కార్యక్రమాలను అవహేళన చేస్తూ మాట్లాడటానికో, అవహేళన చేయడానికో దాని ద్వారా అమాయకమైన రాష్ట్ర ప్రజల భవిష్యత్తుతో, వారి పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడితే మాత్రం మళ్లీ మళ్లీ చెబుతున్నాను కచ్చితంగా రాష్ట్ర ప్రజలందరూ ఇప్పటికే తీవ్రమైన మనోవేదనతో చంద్రబాబు నాయుడు గారి వింత ప్రవర్తన పట్ల నిర్ఘాంతపోయి, నివ్వెరపోయి ఉన్నారు. కచ్చితంగా ఎన్నికల వరకు కూడా కాదు, ఈలోపే ప్రజల వద్దకు వెళ్లితే చెప్పులతో, రాళ్లతో కూడా కొట్టే పరిస్థితి చంద్రబాబు నాయుడు గారికి , తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వస్తుందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇదే సమయంలో రాష్ట్రంలో సుమారుగా తొమ్మిది నెలలుగా కరోనా వైరస్ ప్రభావితం చేస్తోంది. 2020 మార్చి మాసం మొదటి వారం సుమారు 10వ తారీఖు తరవాత మొదటి కరోనా వైరస్‌కు సంబంధించిన మొదటి కేసు నెల్లూరు జిల్లా కేంద్రంలో నమోదైంది. అంతకు ముందే కరోనా వైరస్ మన రాష్ట్రంలో కూడా ప్రవేశించే అవకాశం ఉందని మనకు తెలిసినప్పటి నుండి మనం ప్రభుత్వపరంగా ముందే అప్రమత్తమై, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ముందే అప్రమత్తమై ప్రభుత్వ యంత్రాంగాన్ని, మమ్మల్నందరినీ కూడా సిద్ధం చేశారు. అప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు కూడా వచ్చాయి, లాక్‌డౌన్ కూడా విధించడం జరిగింది. లాక్‌డౌన్ కూడా అత్యంత సమర్థవంతంగా ప్రజలందరి సహకారంతో ప్రభుత్వం అమలుచేయగల్గింది. ఆ సమయంలోనే కంటైన్మెంట్ చేయడం కూడా జరిగింది.

అధ్యక్షా, కంటైన్మెంట్ చేయడమంటే ఆ ప్రాంతంలో నివసించే ప్రజలనెవ్వరినీ కూడా ఇండ్లల్లో నుంచి బయటకు రానీవ్వకుండా అక్కడ గేట్లు వేసో, ఇండ్లకు తాళాలు వేసే పని ప్రభుత్వం చేయలేదు. కంటైన్మెంట్ జోన్‌లో ఎక్కడైతే అత్యధికంగా కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదై ఉన్నాయో అక్కడ, ఆ ప్రాంతానంతటిని కంటైన్మెంట్ జోన్‌గా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం జరిగింది. అక్కడ రెడ్ జోన్, ఆరెంజ్ జోన్ మరియు గ్రీన్ జోన్ అని గుర్తించడం జరిగింది. ఆయా జోన్లలో అప్పుడున్నటువంటి పరిస్థితిని బట్టి, కేసుల సంఖ్యను బట్టి జోన్లు మారుతుంటాయి. ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ జోన్ల సిస్టమ్‌ను ఇంప్లిమెంట్ చేయడం జరిగింది.

అధ్యక్షా, కరోనా వైరస్ వల్ల ప్రభుత్వానికి ఎక్కడ కూడా ఆదాయం లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎక్కడ కూడా ఆశాజనకంగా ఉండేది కాదు. అటువంటి పరిస్థితుల్లో ప్రజలందరు కూడా ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తరపున, ముఖ్యమంత్రి గారు ఏమి చేసినా, చేయకపోయినా పర్వాలేదు, కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆదాయం లేదు, ఆదాయాన్ని కోల్పోయాం కాబట్టి ఉన్నంతలో మనం జాగ్రత్తగానే ఉందామని సర్దుకుపోయే పరిస్థితి కూడా ఆరోజు ఉంది. కానీ మన ముఖ్యమంత్రి గారు అలా ఆలోచన చేయలేదు. ప్రభుత్వం తరపున బాధ్యత కల్గిన ముఖ్యమంత్రిగా నేను ఉన్నాను, ఇటువంటి విపత్కర సమయంలో ప్రజల ఆరోగ్య రక్షణ మాత్రమే కాదు వాళ్ల జీవితానికి సంబంధించి కూడా వాళ్లు ఏవైతే కోరుకుంటారో వాటిని తీర్చాలనే ఆలోచన చేయడం జరిగింది. ఎందుకంటే కరోనా సమయంలో, లాక్‌డౌన్ సమయంలో ప్రజలు కంటైన్మెంట్ జోన్ల నుంచి బయటకు వచ్చి పనులకు వెళ్లి రెండు పూటలా భోజనం చేసే పరిస్థితి ఉండదు. ఎందుకంటే మన రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువ, వాళ్లందరూ నిత్యం బయటకు వెళ్లి కూలీ, నాలీ చేసుకుంటూ, తాత్కాలికంగా ఏదైనా ఉద్యోగం చేసుకుంటూ, మళ్లీ వాటిమీద వాళ్లకు వచ్చే ఆదాయంతో మాత్రమే రెండు పూటలా తిండికి గడవాలి తప్ప వాళ్ల దగ్గరేమి లక్షలకు లక్షల రూపాయలు నిల్వ ఉండే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితుల్లో ఒకపక్కా లాక్‌డౌన్ నిబంధనలను ప్రభుత్వం అమలుచేయాలి, అమలుచేస్తే మళ్లీ ప్రజలు బయటకు వెళ్లి పనులు చేసుకునే పరిస్థితి లేదు, పనులు కూడా దొరకని పరిస్థితి, పరిశ్రమలు మూతపడ్డాయి, ఆఫీసులు కూడా మూతపడ్డాయి తద్వారా వాళ్లకు ఎక్కడ కూడా ఆదాయం లేదు. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వానికి ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నా కూడా ప్రతి కుటుంబానికి, పేద మధ్య తరగతి కుటుంబానికి రూ.1,000/- లు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. కేవలం డబ్బు ఇవ్వడం మాత్రమే కాదు. ఒక నెల రేషన్ ముందుగానే ఇచ్చాం, రేషన్ కూడా కొంత పరిమాణం పెంచి ఇచ్చాం, ఆ కార్యక్రమాన్ని ఇంకా ఇప్పటి వరకూ కొనసాగిస్తూనే ఉన్నాం, మొదట్లో రూ.1,000/- లు నగదు మొత్తం పేద, మధ్యతరగతి కుటుంబాలకు విడివిడిగా ఇచ్చాం, ఆ మొత్తాన్ని మళ్లీ దశల వారీగా రూ.2,000/- లకు పెంచి ఇచ్చాం, కేవలం నగదు, రేషన్ మాత్రం ఇవ్వడమే కాకుండా వాళ్ల అవసరం మేరకు ప్రతి విషయంలో కూడా ముఖ్యంగా ఆర్థిక సహాయం చేయడంలో, వాళ్లకు కావల్సిన నిత్యావసర వస్తువులు ఇంటికి సరఫరా చేసే అంశంలో ప్రభుత్వం చేదోడు వాదోడుగా

ఉండేది. ప్రజలు ఇండ్లల్లోనుంచి బయటకు వచ్చి నిత్యావసర వస్తువులు కొనుక్కునే పరిస్థితి లేదు, ప్రతి చిన్న విషయంలో కూడా ప్రజలు ఇండ్లలో ఉన్నప్పుడు వాళ్లకు ఆర్థికంగా సహాయం చేయడం, అదే విధంగా రేషన్ ఒక నెల ముందుగా ఇవ్వడం, ఇంకా అధిక క్వాంటిటీ రేషన్ ఇవ్వడం, దానితో పాటు నిత్యావసర వస్తువులు కూడా ప్రతి ఇంటింటికి గ్రామ వాలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. నిత్యావసర సరకులులేక ఏ కుటుంబం పస్తు ఉండకూడదనే కోణంలో ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేసింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత సూక్ష్మంగా ఆలోచించారంటే కూరగాయలకు సంబంధించి కూడా ఎక్కడో ప్రజలు రైతు బజార్లకు వెళ్లి కరోనా వైరస్ అధికంగా ఉన్న పరిస్థితుల్లో కూరగాయలు తెచ్చుకోలేకపోతే, కనీసం ప్రజలు తమ పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించమని ప్రభుత్వపరంగా మనం చెబుతున్నాం కానీ వాళ్లకు కనీసం తినడానికి తిండి గింజలు తప్ప బలవర్ధకమైన ఆహారం అందించే అవకాశం ఉండదన్న ఆలోచనతో రైతు బజార్లను కూడా వికేంద్రీకరించే చర్యలు ప్రభుత్వపరంగా చేపట్టడం జరిగింది. ఎక్కడైతే రెడ్ జోన్లు ఉన్నాయో, ఎక్కడైతే కంటైన్మెంట్ జోన్ క్రిందకు ప్రాంతాన్ని తీసుకువచ్చామో, ఆయా ప్రాంతాలకు దగ్గరగా రైతు బజార్లను ఏర్పాటు చేయడమేకాదు ఆయా వీధి చివర్లో కూడా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వపరంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ జన జీవన విధానానికి ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా మనం ప్రభుత్వపరంగా చేయగలిగాం. అంతేకాకుండా ఆ సమయంలో నిత్యావసర వస్తువుల, సరకుల ధరల విషయంలో ఎక్కడన్నా బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుందేమోనని 1902 అని ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసి అటువంటి సమయంలో అందరూ అదే పని చేస్తారు అని చెప్పలేం గానీ ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఎక్కడో ఒకచోట అక్రమాలు జరుగుతూ ఉంటాయి, అవినీతి, ప్రజా దోపిడి ఇటువంటి సమయాన్ని ఆసరాగా తీసుకుని అవినీతి చేయడానికి కొంతమంది ప్రయత్నం చేయవచ్చు కాబట్టి వారి బారిన కూడా ప్రజలు పడకుండా కాపాడాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి చౌక దుకాణం దగ్గర, ప్రతి నిత్యావసర వస్తువులు అమ్మే దుకాణం దగ్గర డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటుచేసే విధంగా, సరకుల ధరలను తప్పనిసరిగా బోర్డ్ పైన ప్రదర్శించాలని ఆ రేటుకన్నా ఎవరైన అధిక రేటుకు సరుకులు అమ్మితే 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు మీరు కాల్ చేయండని తద్వారా జరిగే అవినీతిని నేను అరికడతానని ప్రజలకు చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. ఈవిధంగా ప్రభుత్వం ప్రతి కార్యక్రమాన్ని అత్యంత పటిష్టంగా, చిత్తశుద్ధితో అమలుచేయడం జరుగుతుంది. కరోనా వైరస్‌కు సంబంధించిన టెస్ట్‌ల విషయంలో కూడా ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. మనం చేసే టెస్ట్‌ల్లో per million చూస్తే మనమే దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా ఎక్కువగా ఉన్నాం. దానికి గల ప్రధాన కారణం ఎక్కడైతే రెడ్ జోన్స్ ఉన్నాయో, ఎక్కడైతే మనం ఏరియాను కంటైన్మెంట్ చేశామో ఆ ప్రాంతంలో ప్రత్యేకమైన దృష్టిని పెట్టాం. టెస్ట్‌లు చేసే విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపించాం. ఎందుకంటే అక్కడే ప్రైమరీ కాంటాక్ట్‌లు, సెకండరీ కాంటాక్ట్‌లు ఎక్కువగా ఉండే పరిస్థితి, అవకాశం ఉంటుంది. అక్కడ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించి అక్కడెక్కడైతే కరోనా వైరస్‌కు సంబంధించిన పాజిటివ్ కేసులు

ఎక్కువగా నమోదైై ఉన్నాయో అక్కడే మనం లాక్‌డౌన్ నిబంధనలు విధిస్తూ రెడ్ జోన్, కంటైన్మెంట్ చేస్తాం కాబట్టి ఆ పరిధిలో విస్తృతంగా కరోనా టెస్ట్‌లు చేయడం జరిగింది. టెస్ట్‌లు చేయడం వల్ల మనకు వచ్చే ఉపయోగమేమిటంటే, ఎక్కువ వైరస్ వ్యాప్తి చెందకుండా, ముందే మనం పాజిటివ్ కేసులను ఐడెంటిఫై చేసి, వాళ్లకు చికిత్స ముందుగానే మనం చేయగల్గితే, దానికి సంబంధించి మనం తొందరగా అక్కడ వైరస్‌ను కంట్రోల్ చేయగల్గుతాం అన్న ఉద్దేశంతో ఆ ప్రాంతంలో అధికంగా కూడా కరోనా టెస్ట్‌లు చేయడం జరిగింది. అదే విధంగా టెస్ట్‌ల సంఖ్య విషయంలో మన రాష్ట్రంలో నేటికి 1,02,29,745 సంఖ్యలో ప్రభుత్వపరంగా టెస్ట్‌లు చేయడం జరిగింది.

మ. 2.50

టెస్ట్‌ల విషయంలో రాష్ట్రంలో నేటికి 1,02,29,745 టెస్ట్‌లు చేశాం. ఈ టెస్ట్‌ల విషయంలో మరొక మాటను కూడా చెప్పాలి. టెస్ట్‌లు ఎక్కువగా చేస్తే కేసులు బయటపడుతాయేమో కేసులు ఎక్కువగా బయట పడితే మనకేమన్నా అప్రతిష్ఠ వస్తుందేమోనని కేసులు సంఖ్య తక్కువగా చూపించుకుండా, భయపడకుండా, అటువంటి ఆలోచన చేయకుండా టెస్ట్‌ల విషయంలో ఒక కోటికి పైగా టెస్ట్‌లు చేసే పరిస్థితికి ఈనాడు వచ్చాం. ఎక్కడా భయపడలేదు ధైర్యంగా ముందుకు వెళ్లాం. టెస్ట్‌లు ఎక్కువగా చేస్తూ పాజిటివ్ కేసులను వెంటనే గుర్తించి, వారికి చికిత్స చేసినట్లైతే వైరస్ ఉన్నట్లు గుర్తించిన వ్యకితోపాటుగా వారి ద్వారా ఇతరులకు వైరస్ సోకకుండా ఇతరులను కూడా కాపాడినట్లౌతుంది, వైరస్ వ్యాప్తిని అరికట్టగలం అన్న ఉద్దేశంతో ఎక్కడా వెనుకంజ వేయకుండా ముందుకు సాగాం. ఒక సమయంలో అయితే సుమారు రూ.కకోట్లు కేవలం టెస్ట్‌లకే ఖర్చు చేశాం. అలాగే ప్రతీ అంశంలోనూ, టెస్ట్‌ల విషయంలోనూ ధైర్యంగా ముందుకు వెళ్లాం. కరోనా నియంత్రణకు సంబంధించి రాష్ట్రంలో ఈ విధంగా ముందుకు వచ్చి పనులు చేశాం. ఎక్కడైతే కంటైన్‌మెంట్, రెడ్ జోన్‌గా చేశామో అక్కడ 122 సంజీవిని బస్సులను కూడా పెట్టడం జరిగింది. ఎందుకంటే ఆ కంటైన్‌మెంట్ ప్రాంతం నుండి బయటకు వచ్చి టెస్ట్‌లు చేయించుకోవాలనుకునే పరిస్థితి ఉంటుందో ఉండదో అని బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రాంతంలో ప్రతిరోజూ సర్వే కూడా జరుగుతుండేది. కేసుల సంఖ్య పెరుగుతోందేమోనన్న అభిప్రాయంతో ప్రతీరోజూ సర్వే చేయడం అనుమానిత లక్షణాలున్న వారిని సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన హాస్పిటల్‌కు తీసుకువెళ్లి ఏ వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉన్నాయో గుర్తించి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కంటైన్‌మెంట్, రెడ్‌జోన్ ప్రాంతంలోని వారినందరినీ కాపాడటం జరిగింది. కేవలం నిబంధనలు పెట్టి వదలి వేయలేదు అని చెప్పడం మా ఉద్దేశం. ఈ విధంగా టెస్ట్‌లు మొదలుపెట్టే నాటికి రాష్ట్రంలోని దుస్థితి ఏమిటంటే టెస్ట్‌కు వచ్చిన వ్యక్తుల నుండి తీసుకున్న శ్యాంపిల్స్‌ను హైదరాబాద్ కానీ, పూణే కానీ పంపించాల్సిన పరిస్థితి ఉండేది. మన రాష్ట్రంలో తీసుకున్న శ్యాంపిల్స్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లినప్పుడు అప్పటికే అక్కడా కూడా ఆ వ్యాధి వ్యాపించి పోయింది అక్కడ వారు సేకరించిన శ్యాంపిల్స్ టెస్ట్ చేసిన తరువాత మన శ్యాంపిల్స్ టెస్ట్ చేసేవారు. ఆ రిపోర్టులు మనకు చేరే సరికి ఇక్కడ ఎటువంటి పరిస్థితి ఉంటుందో ఆలోచించుకోవాలి. ఈ

వ్యాధి దేశ వ్యాప్తంగా వ్యాపించే నాటికి మన రాష్ట్రంలో ఒక్క ల్యాబ్ కూడా లేనటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. అటువంటి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 150 ల్యాబొరేటరీస్ ఏర్పాటు చేసుకోగలిగామంటే ఆ ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది కాదా అని అడుగుతున్నాను. వ్యాధి నియంత్రణా కార్యక్రమాలపట్ల ఎంత చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే ఈ రోజు తొమ్మిది నెలల క్రిందట ఒక్క ల్యాబొరేటరీని కూడా తీసుకురావడానికి కష్టం అయితే ఈరోజు ఆ సంఖ్య 150 ల్యాబొరేటరీలకు పెంచుకోగలిగాము. ల్యాబొరేటరీస్‌ను పెంచుకుంటేనే సరిపోదు దానితోపాటుగా గతంలో పరీక్షలు చేయించుకునేందుకు ఏ టీచింగ్ హాస్పిటల్‌కో, జిల్లా హాస్పిటల్‌కో లేదా ప్రైవేట్ ల్యాబొరేటరీస్‌కు వెళ్లాల్సి వచ్చేదేమోనన్న అపోహ ఉండేది. ఆ అపోహను నివారిస్తూ ప్రజలందరకూ మీరు ఎక్కడకో వెళ్లనవసరం లేదంటూ ఎవరూ ఆందోళన పడవద్దు మీ సమీపంలోని ఏ ఆరోగ్య కేంద్రంకు అయినా వెళ్లండి అక్కడ శ్యాంపిల్స్ తీసుకుంటారు అని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1519 చోట్ల శ్యాంపిల్ కలెక్షన్ కేంద్రాలను కూడా ప్రజల వద్దకే తీసుకు వచ్చాం. చిన్నచిన్న పొరపాట్లు ఎక్కడో ఒకచోట జరుగుతుంటాయి. రెండు, మూడు రోజులు ఆలస్యం అన్నది సహజంగానే జరుగుతుంటాయి. ఇంత పెద్ద విపత్తు వచ్చిన సమయంలో ఎక్కడన్నా ఒకచోట భోజనం కొంత ఆలస్యం జరిగింది, కాదనడం లేదు. మా దృష్టికి వచ్చిన ప్రతీ పొరపాటును మేము సరిచేసుకున్నాం. మా గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలు ఇచ్చారు, ఎక్కడన్నా కొవిడ్ కేర్ సెంటర్, హాస్పిటల్స్‌లో భోజనం సకాలంలో అందకపోయినా, నాణ్యమైన భోజనం అందక పోవడం వంటివి ఎక్కడన్నా చిన్న పొరపాటే కదా అని నిర్లక్ష్యం చేయవద్దని, ఆ సమస్యను పరిష్కారం చేయండి ప్రజలకు అండగా నిలబడండి అని చెప్పినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దేశంలో ఇతర రాష్ట్రాల్లోనూ, ప్రాంతాల్లోనూ ఎక్కడా లేనటువంటి విధంగా ఆరు దశల్లో మన రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ ఆరుసార్లు సర్వే చేయడం జరిగింది, అలా చేయడం అంటే మాటలు కాదు. ఇంతకు మునుపు నేను చెప్పినట్లుగా గ్రామ వాలంటీర్స్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వీరంతా ఇంటింటా చేపట్టిన సర్వేల్లో భయపడకుండా చురుకుగా పనిచేశారు. ఎందుకంటే, అప్పుడున్నటువంటి పరిస్థితుల్లో వారికి సంబంధించిన సమీప బంధువులు అయినా కూడా ఎవరి దగ్గరకూ ఎవరూ వెళ్లలేని పరిస్థితులు ఉండేవి. అటువంటి సందర్భంలో వారంతా ఒక టీమ్‌గా ఉండి ఇంటింటికి వెళ్లి ఎక్కడైనా అనుమానిత లక్షణాలు కలిగిన వారు ఉన్నారేమో, ఇతర అనుమానితులు ఉన్నారా ఎవరైనా బయటకు చెప్పుకోలేనటువంటి వారు ఉన్నారా అని వారికి ఏమి కావాలనో వైద్య పరంగా ఏమి సహాయం కావాలి ఇంకేమైనా ఇతర సమాచారం కావాలేమో అని ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. అక్కడ ఎవరైనా అనుమానితులు ఉన్నట్లు గుర్తించినట్లైతే అక్కడున్న Rapid Respond Teamsకు తెలియజేయడం, లేదా సంబంధిత అధికారికి తెలియజేయడం, వారికి ఇచ్చిన డేటాను అప్‌లోడ్ చేయడం వంటి పనులను ఎంతో సమర్థవంతంగా, త్యాగనిరతితో వారి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారు. ఆరుసార్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఎక్కడ కేసుకు ఎక్కువుగా నమోదయ్యాయో అక్కడ కంటైన్‌మెంట్ జోన్ చేశాం. ఆ ప్రాంతంలో అత్యవసర చికిత్స అవసరమైన వారికి వెంటనే హాస్పిటల్‌కు తరలించడం, లేదా ఇంటి వద్దనే వారికి వైద్యం చేస్తే

సరిపోతుంది కరోనా లక్షణాలు కావు అని తెలిస్తే వారి ఇంటిదగ్గరే వైద్య సదుపాయాలు అందించడం చేశాం. ప్రణాళికా బద్ధంగా ఈ కార్యక్రమాలను చేపట్టాం. కంటైన్‌మెంట్ జోన్స్‌లో ప్రత్యేక శానిటైజేషన్ చేశాం. ఇంతకు మునుపే చెప్పాను శానిటరీ వర్కర్లు కూడా ఎంతో త్యాగ నిరతితో వారి ఉద్యోగాన్ని నిర్వర్తించారు. రెడ్‌జోన్, హాట్‌స్పాట్స్ లోకి ఎవరూ వెళ్లే పరిస్థితి లేని సందర్భంలోనూ శానిటరీ వర్కర్లు ఆ వీధి, ఆ ఇంటి గుమ్మం వద్దకు వెళ్లి శానిటైజేషన్ పనులు చేసి వచ్చారు. అటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు అప్పటి నుండి ఇప్పటికీ కూడా పదేపదే 104 కాల్ సెంటర్స్ గురించి చెబుతుంటారు. ఎవరికైనా అనుమానిత లక్షణాలు ఉంటే ఎక్కడికి వెళ్లాలి, ఏమి చేయాలి, కరోనా లక్షణాలు ఉంటే ఏమిచేయాలి, వ్యాధి సోకిందా, సోకకుంటే ఇటువంటి లక్షణాలు ఎందుకు ఉన్నాయి ఏమి చేయాలి అనేటటువంటివన్నిటిపై సామాన్య ప్రజలు ఎవరికీ అంత అవగాహన ఉండదు. అందుకనే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశంతో 104 కాల్ సెంటర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. కాల్ సెంటర్స్‌కు సంబంధించి ఉద్యోగస్తులను ఏర్పాటు చేయడమే కాదు, డాక్టర్స్ టీమ్‌ను ఏర్పాటు చేశాం. జిల్లాల్లోని కాల్ సెంటర్స్‌ను రాష్ట్రస్థాయి కాల్ సెంటర్స్‌తో అనుసంధానం చేయడం జరిగింది. కాల్ చేసి నేను ఫలానా చోటునుండి మాట్లాడుతున్నాను నాకు ఇటువంటి అనుమానిత లక్షణాలు ఉన్నాయని నా పరిస్థితి ఏంటి, ఏమి చెయ్యాలి అంటూ మాట్లాడితే వెంటనే సంబంధిత జిల్లాకు ఆ డేటాను ట్రాన్స్‌ఫర్ చేస్తారు. స్థానిక జిల్లాలోని సమీప Rapid Response Teams వెంటనే respond అవుతాయి.

మ.3.00

జిల్లాలో ఉన్న Rapid Response Teams (RRT) వెంటనే రెస్పాండ్ అవుతాయి. ఎవరైతే లక్షణాలున్నాయని ఫోన్ చేశారో వారిని సంప్రదించడం, వారికి తగిన సమాచారం, వారు ఎక్కడికి వెళ్లాలి, ఎలా వెళ్లాలి, వెళ్లిన తరవాత వాళ్లకు టెస్ట్‌లు చేశారా, రిపోర్టు వచ్చిందా, పోజిటివ్ రిపోర్ట్ వస్తే వారికి తగిన వైద్య సదుపాయం అందుతుందా అనే విషయాలన్నింటినీ మానిటర్ చేయటం, చివరికి మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం 104 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా, లేదా హెల్ప్ డస్క్ వద్దకు వెళ్లి బెడ్ కావాలని అడిగితే అరగంటలో వారికి బెడ్ కేటాయించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకున్నారు. ఈరోజు బెడ్ లేదు, సరైన వైద్యసదుపాయాలు లేవు అని ఎక్కడా కూడా మాట రాకుండా, మొదట్లో కొంచెం ఇబ్బంది పడినప్పటికీ, ఇంత పెద్ద వ్యవస్థను మనం ముందుకు తీసుకువెళ్తున్నప్పుడు, అరకొరగా మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ మేము పరిష్కరించుకుంటూ ఈరోజు ఈ స్థాయికి రాగలిగాము. ఆ కార్యక్రమంలో భాగంగానే ఎక్కడైనా 104సెంటర్‌కు ఎవరైనా కాల్‌చేసి మాకు ఈ ఇబ్బంది ఉంది, వారు హాస్పిటల్‌కు వెళ్లలేని పరిస్థితి ఉంటే 104 కాల్‌సెంటర్ నుంచే ఒక అంబులెన్స్‌ను పంపించి వారిని హాస్పిటల్‌కు తీసుకువెళ్లే విధంగా కూడా చర్యలు తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఇప్పుడు ఒక సందర్భం వచ్చింది కాబట్టి 104, 108ల గురించి చెబుతున్నాను. ఈ చంద్రబాబునాయుడుగారి నిర్వాకం గురించి కూడా ఒకమాట చెప్పాలి ఈరోజు. 104, 108ల

కార్యక్రమం ఆ దివంగత మహానేత డా.రాజశేఖరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఒక బృహత్తర కార్యక్రమం. ఆ కార్యక్రమం ఆ తరవాత అధికారంలోకి వచ్చిన ఏ ముఖ్యమంత్రి కూడా, 104, 108లు రాజశేఖరరెడ్డిగారు అసలు ఎందుకు ప్రవేశపెట్టారు, అవి ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్న కనీస ఆలోచన కూడా లేకుండా, చాలా అధ్యక్షా. చంద్రబాబునాయుడుగారి హయాంలో మన మనసుకు ఎంతో బాధ కలిగించే అంశం. ఒక రోడ్డు మీద మనం వెళుతూ ఉంటే ఒక చెట్టుకింద, లేకపోతే ఖాళీ గ్రౌండ్‌లో తుప్పు పట్టిపోయిన 104, 108 వాహనాలు చిన్న చిన్న కారణాలతో, ఏదైనా పెద్ద రిపేర్లు వచ్చినవో, లేకపోతే పెద్ద పెద్ద యాక్సిడెంట్లు అయి వాటిని పక్కన పెట్టారంటే కాదు. చిన్న చిన్న రిపేర్లు, ఒక షెడ్‌కు తీసుకెళ్లితే పది నిమిషాల్లో బాగు అయిపోయేటువంటివి, చిన్న సమస్య వస్తే చాలు దానిని తీసుకెళ్లి ఒక షెడ్ దగ్గరో, రోడ్డు పక్కనో.. ఎంత దారుణం అంటే, దానిని తీసుకెళ్లి ఎక్కడైనా వాటికి ప్రత్యేకంగా షెడ్లు వేయించి, అన్ని లక్షల విలువ చేసే ఆ వాహనాన్ని కాపాడటం కాదు, నిర్లక్ష్యం. ఎక్కడ పాడైపోయిందో అక్కడే వదిలేస్తారు. సంవత్సరం తరవాత కూడా ఆ వాహనం తుప్పు పట్టిపోయి అక్కడే ఉండే పరిస్థితి. అటువంటి పరిస్థితిల్లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిపోయిన 104, 108 ల వ్యవస్థను తరవాత అధికారంలోకి వచ్చిన మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తిరిగి గాడిన పెట్టడమే కాదు, ఆరోజు బెంజ్ సర్కిల్‌లో జరిగిన కార్యక్రమం. ఆ కార్యక్రమంలో అన్ని వేల 104, 108 వాహనాలు ఒక్కసారిగా అన్ని జిల్లాలకు వెళుతూ ఉంటే ఆ ప్రసంశలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ కూడా ఆ కార్యక్రమాన్ని, ఆ కార్యక్రమం యొక్క స్ఫూర్తిని మెచ్చుకున్నారు. 108 కార్యక్రమం అంటే ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఏ ఇబ్బందికైనా 20 నిమిషాల్లో ఆ వాహనం అక్కడికి వెళ్లి హాస్పిటల్‌కు తరలించి సత్వరమే వైద్య సదుపాయం అందించేలా, అదేవిధంగా మారుమూల గ్రామాలకు, ఏజెన్సీ ప్రాంతాలకు అందుబాటులో ఉండే విధంగా ఒక షెడ్యూల్ పెట్టుకుని నెలలో కనీసం ఒక్కసారైనా 104వాహనం ఆ గ్రామానికి వెళ్లి అక్కడ పరీక్షలు ఉచితంగా చేసి, మందులు పంపిణీ చేసి గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఒక మహత్తరమైన కార్యక్రమం. ఇటువంటి కార్యక్రమంలో భాగంగా ఆరోజు 108 వాహనాలు 412, అదేవిధంగా 104 వాహనాలు మండలానికి ఒకటి చొప్పున మొత్తం 656మండలాలకు మనం కొత్త వాహనాలను కొనటం జరిగింది. ఈవిధంగా 104, 108 వాహనాలను కొనటమే కాకుండా, ఇటువంటి విపత్కర సమయంలో కొవిడ్‌కు అంబులెన్స్‌లు ఏవిధంగా ఉపయోగపడ్డాయో చెప్పడానికి మీద్వారా ఈ దృష్టికి తీసుకొచ్చానని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇది అంతా ఒక ఎత్తు అయితే, సరే మనం ట్రేస్ చేశాం, వారందరికీ టెస్టులు చేశాం, దురదృష్టవశాత్తు చాలామందికి పాజిటివ్ వచ్చింది. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారి హయాంలో ఈ రాష్ట్రంలో అత్యంత దిగజారిపోయిన, భ్రష్టు పట్టిపోయిన వ్యవస్థ ఏదైనా ఉందీ అంటే అది వైద్య ఆరోగ్య వ్యవస్థ. మిగిలిన అన్ని రంగాలు కూడా భ్రష్టుపట్టిపోయాయి. అత్యంత దారుణంగా, ప్రజలకు అత్యంత అవసరమైన ఈ వైద్య ఆరోగ్య వ్యవస్థ అత్యంత నిర్లక్ష్యం కాబడింది. ఎంత

దారుణమంటే ఈ వైద్య ఆరోగ్య వ్యవస్థను, ఆసుపత్రులను ఓట్ల రాజకీయాల్లోకి వాడుకునే పరిస్థితికి చంద్రబాబునాయుడుగారు దిగజారిపోయారు. ఆయన పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో కనీసం ఒక్క ఆసుపత్రికి శంకుస్థాపన చేయలేదు కదా, ఒక్క ఆసుపత్రి నిర్మాణం చేయలేదు కదా, పైపెచ్చు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికలకు ముందు మాత్రం హడావిడిగా రాష్ట్రమంతా జీఓలు ఇచ్చేసి, మా పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఒకటి, రెండు జీఓలు వచ్చాయి. జీఓలు ఇవ్వటం అంటే కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం. అంటే ఎన్నికల్లో ప్రజల మధ్యకు ఓట్లు అడగటానికి వెళ్లినప్పుడు మీ ఊరికి ఈ ఆసుపత్రి ఇచ్చాం అని చెప్పుకోడానికి. దానికి finance concurrence ఉండదు, ఎటువంటి కేటాయింపులు ఉండవు ఒక జీఓ మాత్రం వచ్చేస్తుంది. ఆవిధంగా ఉత్తుత్తి జీఓలు ఇచ్చి దేనికీ పనికిరాకుండా చిత్తు కాగితాల్లా మిగిలిపోయే జీఓలు ఇచ్చి ప్రజలను ఆ రకంగా మోసం చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. వారి హయాంలో ఒక్క ఆసుపత్రి అభివృద్ధి చేయలేదు, ఎక్కడా ఒక మెడికల్ కాలేజీ పెట్టలేదు. ఏజెన్సీ ప్రాంతంలో అక్కడున్న పేద గిరిజనులకు సంబంధించి కనీసం ఒక్క ఆసుపత్రి నిర్మాణం చేయలేదు. ఆ దుస్థితి వల్లే గత ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కడా కూడా ఆసుపత్రులకు సంబంధించి, వాటి నిర్వహణకు సంబంధించి పట్టించుకోకుండా వైద్య ఆరోగ్య రంగాన్ని కూడా అవినీతిమయం చేయబట్టే ఈరోజు మనం కొవిడ్ నివారణ కార్యక్రమాల్లో మొదట్లో కొంత ఇబ్బందిపడాల్సిన పరిస్థితి వచ్చింది. కొవిడ్ మన రాష్ట్రంలో ప్రవేశించి తొలి కేసు నమోదైన పరిస్థితిలో నాలుగు ఆసుపత్రులను రాష్ట్రస్థాయి కొవిడ్ ఆసుపత్రులుగా అనౌన్స్ చేసి 448బెడ్లను ఏర్పాటుచేశాము. విజయవాడ, తిరుపతి, విశాఖపట్టణం, కర్నూలులో 448 పడకలతో ఒక రాష్ట్ర స్థాయి కొవిడ్ హాస్పిటల్స్‌ను మనం ఏర్పాటుచేసుకున్నాము. ఆ తరవాత అనతికాలంలోనే నాలుగు రాష్ట్రస్థాయి కొవిడ్ ఆసుపత్రుల స్థాయి నుంచి ప్రస్తుతం 243ప్రభుత్వ, ప్రైవేటు రంగ హాస్పిటల్స్‌ను కూడా కొవిడ్ సేవల కోసం సిద్ధం చేశాము. ఆరోజు 448 పడకలతో మాత్రమే మనం సిద్ధంగా ఉంటే ఈరోజు 37,044పడకలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్థాయిల ఆసుపత్రులలోనూ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. వాటిల్లో 4,516 ఐసియూ పడకలు, 18,518నాన్ ఐసియు బెడ్స్, ఆక్సిజన్ పడకలను మనం ఏర్పాటుచేసుకోగలిగాము. ఆరోజు ఆక్సిజన్ బెడ్స్ అంటే అవి కొవిడ్‌కు సంబంధించి ఎంత అవసరమనేది మనకు అనుభవపూర్వకంగా తెలుసు. ఆరోజుకు పదుల సంఖ్యలో ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంతవరకు, ఏదైనా పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ బెడ్స్ ఉన్నాయి తప్ప ఎక్కడా కూడా ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్న పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితి నుంచి ఈరోజు దాదాపు 4,516ఐసియు బెడ్స్, అదేవిధంగా 18,518 నాన్ ఐసియు ఆక్సిజన్ బెడ్స్‌ను మనం సిద్ధం చేసుకుని దాదాపుగా 37,000 బెడ్స్‌ను ఈరోజు కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే కార్యక్రమంలో భాగంగా అవన్నీ కూడా హాస్పిటల్స్‌లో సిద్ధం చేసుకున్నాము. దానితోపాటు ఈ రాష్ట్రంలో కొవిడ్ చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటల్స్‌ను కూడా వాటి అర్హతను బట్టి వాటికి అనుమతులు ఇవ్వటం జరిగింది. అనుమతులు ఇచ్చే పరిస్థితిలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహించినా, ఎక్కడైనా నిర్ధారిత రేట్ల కన్నా

ఎక్కువ రేటుకు వైద్యం చేసినట్టు మా దృష్టికి వచ్చినా వాటిమీద చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసు.

అదేవిధంగా మరొక ప్రధానమైన అంశం. కొవిడ్ రోగులకు ట్రీట్‌మెంట్ అందజేసే అంశంలో ఇతర రాష్ట్రాలు కూడా మనల్ని ఆదర్శంగా తీసుకున్నాయి.

మ.3.10

కొవిడ్‌ను ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకురావడం అంటే, దేశంలో ఏ రాష్ట్రం చేయలేని ఒక సాహసోపేత నిర్ణయం.

(సభ్యులు బల్లలు చరిచారు)

కొవిడ్‌కు సంబంధించి లక్షలాది రోగులు ఉన్నారు, వారందరిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువస్తే ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి ఆర్థికంగా చాలా భారమవుతుందని ఎంతోమంది చెప్పినా వినకుండా ఇది మన నైతిక బాధ్యత, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన బాధ్యత మనపై ఉంది అన్న ఆలోచనతో కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాం. అనంతరం ఆయనకు వచ్చిన సమాచారం బట్టి, కొవిడ్ తరవాత కూడా అనేకమంది ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొవిడ్ వచ్చిన తరవాత ట్రీట్‌మెంట్ అయితే చేయించుకుంటున్నారు, ఇంటికి క్షేమంగా వస్తున్నారు. తరవాత కొద్ది కాలంలోనే కొవిడ్ వచ్చి వెళ్లిన తరవాతపోస్ట్-కొవిడ్‌కు సంబంధించి అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. దానికి సంబంధించి, కరోనా సమయంలో సరైన ఆదాయం లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉంది అన్న ఆలోచన ముఖ్యమంత్రి గారి దృష్టికి వెళ్లిన వెంటనే పోస్ట్ కోవిడ్-కోవిడ్ అనంతరం ఏవైతే వ్యాధులు వచ్చే అవకాశం ఉందో వాటిని కూడా పూర్తిగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి తీవ్రమైన కేసులకు ఒక రేటు, తక్కువ తీవ్రత ఉన్న కేసులకు మరొకరేటు ధరలను నిర్ణయించాం. వ్యాధి పూర్తిగా నయం అయ్యేట్లుగా బాధ్యతను తీసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు.

కేవలం హాస్పిటల్‌కు సంబంధించి మాత్రమే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా 243 ఆసుపత్రులతోపాటు 119 Covid Care Centres (CCC) ను కూడా ఏర్పాటుచేశాం. అంటే కరోనా పాజిటివ్ వచ్చినా కూడా తక్కువ లక్షణాలు ఉండి, వయసులో కొంత చిన్న వాళ్లైతే వారికి ఆయా ప్రాంతాల్లో Covid Care Centres ఏర్పాటు చేసి, వారికి అవసరమైన చికిత్స అక్కడే అందేవిధంగా ప్రత్యేకంగా డాక్టర్ల బృందాన్ని ఏర్పాటుచేశాం. ప్రతి Covid Care Centres లో medical team ను ఏర్పాటు చేసి, కరోనా వైరస్ సోకిన ప్రతి రోగికి ప్రత్యేకంగా అబ్జర్వేషన్ పెట్టి వారికి సరైన చికిత్స అందించేవిధంగా బాధ్యత తీసుకున్నాం. Covid Care Centres లో అవసరమైన టెస్టులన్నీ కూడా జరిగాయి. X-ray, ECG,

blood profile, pulse oximeter, BP, clinical thermometer అన్నీ కూడా అందుబాటులో ఉన్నాయి.

ఎవరికైతే కరోనా పాజిటివ్‌గా Covid Hospitals, Covid Care Centres ల్లో నమోదైందో ఆరోగ్యశ్రీలో చేర్చి వైద్యం అందజేశాం. దీనితో మన బాధ్యత అయిపోయిందని ముఖ్యమంత్రి గారు అనుకోలేదు. ఆసుపత్రుల్లో అడ్మిట్ అయినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యేవరకు మనదే బాధ్యత, ఎటువంటి ఆర్థిక భారం లేకుండా, ఏవిధంగా వైద్య సహాయం అందజేస్తున్నామో, పూర్తిగా పరిశుభ్రమైన, నాణ్యమైన, బలవర్థకమైన ఆహారం అందచేసే బాధ్యత కూడా మనదే. కొన్ని కొన్ని చోట్ల అవసరమైతే ఎంత ఆర్థిక భారమైన కూడా నాన్-వెజ్ భోజనం కూడా అందించామన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. పౌష్టికాహారాన్ని పేషంట్ అడ్మిట్ అయినప్పటి రోజు నుంచి ఆరోగ్యవంతుడై తిరిగి బయటకు వెళ్లే వరకు వసతి, పరిశుభ్రమైన త్రాగునీరు, భోజనం ఉచితంగా అందించాం. శానిటైజేషన్ సిబ్బందిని ఏర్పాటుచేసి ఆ ప్రాంతాలను పూర్తిగా శానిటైజ్ చేయించాం.

ఈ కార్యక్రమాలు మాత్రమే కాదు, ప్రతి హాస్పిటల్‌లోనూ, ప్రతి కోవిడ్ కేర్ సెంటర్‌లోనూ రోగి కోసం వారి బంధువులు, మిత్రులు గానీ వస్తే వారు లోపలికి వెళ్లి వారి క్షేమ సమాచారాలు తెలుసుకొనే అవకాశం ఉండదు. అందకోసమే ప్రతి హాస్పిటల్‌లోనూ, ప్రతి కోవిడ్ కేర్ సెంటర్‌లోనూ ఒక help desk ఏర్పాటు చేయమని చెప్పాం. ఎక్కడైనా ఏర్పాటు చేయకపోతే, ఈరోజుకైనా ఏర్పాటుచేయండని ప్రతి హాస్పిటల్‌లో ఏర్పాటుచేయించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదే. హెల్ప్‌డెస్క్ అనేది మనకు వినడానికి చిన్నదిగా అనిపించినా మన తాలూకు రోగులు ఆసుపత్రి లోపల ఉంటే తెలుస్తుంది ఆ ఇబ్బంది. మనం ఆసుపత్రి దాకా వెళతాం, కానీ లోపల ఆ పేషంట్ ఎలా ఉన్నాడో, ఏమి చేస్తున్నాడో తెలియదు. క్షేమ సమాచారాలు కనుక్కోడానికి అందరికీ సెల్‌ఫోన్స్ ఉండవు కాదా! లోపల సరైన చికిత్స ఇస్తున్నారా, సరైన ఆహారం పెడుతున్నారా, సరైన మంచి నీళ్లు ఇస్తున్నారా, అసలు కరోనా నుంచి కోలుకుంటున్నాడా లేదా, మందులు ఇస్తున్నారా లేదా అనే విషయాలు తెలియజేసే డేటా హెల్ప్‌డెస్క్ దగ్గర ఉంటుంది.

కరోనా రోగి క్షేమ సమాచారాలు బంధువులకు తెలియజేయడమే కాదు, ఎవరికైనా ఇబ్బంది ఉంటే ఆ ఇబ్బందిని సరిచేయడమే కాదు, ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు పెట్టాం. డాక్టర్లు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకుంటూ ఉన్నాం. ఎవరైనా కరోనా పాజిటివ్ ఉంది మాకు లేదా మాకు కరోనా అనుమానిత లక్షణాలు ఉన్నాయని హెల్ప్‌డెస్క్‌కు వస్తే, వచ్చిన వారిని మాకు సంబంధం లేదు అని వెనక్కు పంపించి వేయకుండా వారికి తగినంత సహాయసహకారాలు అందజేసి, ఎక్కడైతే బెడ్ సౌకర్యాలు ఉన్నాయో, టెస్టులు ఎక్కడ చేస్తారో, ఆ టెస్టులకు సంబంధించి వారికి సమాచారం ఇవ్వడం, దురదృష్టవశాత్తు పాజిటివ్ వస్తే, వారికి బెడ్ సౌకర్యం ఎక్కడ ఉందో తెలియజేయడం, నాకు బెడ్ కావాలని

హెల్ప్‌డెస్క్‌కు సమాచారం వస్తే ఎక్కడైతే bed availability ఉందో అరగంటలో అక్కడకు పేషంట్‌ను పంపించే కార్యక్రమం చేస్తున్నాం. బృహత్తరమైన బాధ్యతను హెల్ప్‌డెస్క్ నిర్వర్తించింది.

హెల్ప్‌డెస్క్‌తోపాటు కొవిడ్ హాస్పిటల్‌లో ఉన్న అన్ని సౌకర్యాలు కలగజేయడంతోపాటు హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ సౌకర్యాలు పెంచాం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరవాత 55 వెంటిలేటర్స్ ఉండేవి. ఎంత దురదృష్టకరమంటే అధికారంలో నుంచి ప్రభుత్వం దిగిపోయిన తరవాత కూడా 55 వెంటిలేటర్స్ మాత్రమే ఉన్నాయి. మా ప్రభుత్వం అధికారం చేపట్టాక 3,181 వెంటిలేటర్స్‌లను పెంచుకోగలిగాం.

PPE(Personal Protective Equipment) kit ల గురించి మాట్లాడాల్సి వస్తే ప్రతిపక్షంలోనున్న నాయకులు కావాలని ఆ హాస్పిటల్‌లో పీపీఈ కిట్లు, N95 Masks లేవనో కావాలనే బురదజల్లే కార్యక్రమానికి సంబంధించి వాళ్లు మాట్లాడారే తప్ప, అందరికీ సరిపడేలా అందుబాటులోఉన్నాయి. ఏదైనా ట్రాన్స్‌పోర్ట్ సమస్య ఉన్నట్లైతే వాటిని సరిదిద్దాం, దాన్నే భూతద్దంలో చూపించి ప్రభుత్వంలోని వ్యవస్థ అంతా సరిగా నడవడం లేదని, నియంత్రణా కార్యక్రమాలు ఇలా చూపించే ప్రయత్నం చేసిన చంద్రబాబు నాయుడు గారు కూడా ఆలోచన చేయాలి. ఎక్కడైనా ఒక్క ఫిర్యాదైనా ఉందా అని నేను అడుగుతున్నాను. వాటిని ఎవరికి సరఫరా చేశామంటే ఆసుపత్రుల్లో త్యాగనిరతితో ప్రాణాలు సైతం పణంగా పెట్టే డాక్టర్లకు, స్టాఫ్‌కు, పారామెడికల్ స్టాఫ్‌కు, శానిటైజేషన్ సిబ్బందికి, ఇంటింటికీ సర్వేలు చేసే వాలంటీర్లకు, అందరికీ తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికీ అందించాం. ఆసుపత్రులకు వెళ్లి వైద్య సదుపాయం అందించే డాక్టర్లకు సైతం PPE Kits, N95 Masks అందించాం. వాటిని సమకూర్చుకోగలగాం, సరిపడా స్టాక్ కూడా పెట్టాం. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం.

ఇదంతా ఒక ఎత్తు అయితే హాస్పిటల్స్‌ల్లో, కొవిడ్ సెంటర్లల్లో సౌకర్యాలు కలుగజేశాం. దానితోపాటు home isolation కు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చాం. కరోనా లక్షణాలు లేని కోవిడ్ పేషంట్లు ఉంటే, ఇంట్లో సౌకర్యాలు ఉంటే, ఇంట్లో నాలుగైదు గదులు ఉండి తక్కువ కుటుంబ సభ్యులు ఉంటే, తాము హోం ఐసొలేషన్‌లో ఉంటామని అడిగితే వారికి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు హోం ఐసొలేషన్‌లో ఉండడానికి మేము అనుమతులు ఇచ్చాం. కేవలం హోం ఐసొలేషన్‌లో ఉన్నారని, వారి ఇంట్లో వాళ్లు సపోర్ట్‌గా ఉన్నారని వారిని మేము నిర్లక్ష్యంగా వదలివేయలేదు. వారిని ప్రతిరోజూ మానిటర్ చేస్తూ ఒక వ్యవస్థను ఏర్పాటుచేశాం. ప్రతిరోజూ వారి ఆరోగ్య పరిస్థితిని చూడడానికి ఒక మెడికల్ టీంను పంపించేవాళ్లం. మెడికల్ టీంను పంపించి వైద్యం అందించడమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మంది హోం ఐసొలేషన్‌లో ఉన్న పాజిటివ్ పేషంట్లందరికి కూడా మెడికల్ కిట్లు ఇచ్చాం.

ఐదు లక్షల మంది హోం ఐసొలేషన్‌లో ఉన్న వారందరికి కూడా మందులతోపాటు అక్కడ ఉపయోగపడే అన్ని రకాల మెడికల్ కిట్లను సరఫరా చేశాం.

మ.3.20

హోమ్ ఐసొలేషన్‌ను విజయవంతంగా నిర్వహించామంటే దానికి నిదర్శనం హోమ్ ఐసొలేషన్‌లో ఉన్న ఒక్క కరోనా రోగి కూడా మృతి చెందకపోవడమే. ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా ఆ కార్యక్రమాన్ని నిర్వర్తిస్తుందనడానికి ఇది ఒక నిదర్శనం. హోమ్ ఐసొలేషన్‌లో ఉన్న ఒక్క వ్యక్తి కూడా, ప్రభుత్వ ఆధ్వర్యంలో చికిత్స పొందుతున్న ఒక్క వ్యక్తి కూడా మృతి చెందిన పరిస్థితి ఈరాష్ట్రంలో ఎక్కడా లేదు. గతంలో చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు వైద్య ఆరోగ్య రంగాన్ని భ్రష్టు పట్టించడమే కాదు, ఉన్న సబ్‌సెంటర్లను, పిహెచ్‌సీలను, టీచింగ్ ఆసుపత్రులను, అన్నింటినీ శిథిలావస్థలోకి తీసుకురావడం, ఎన్నో ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, స్పెషలిస్టులు ఉండరు. ఎక్విప్‌మెంట్ ఉండదు, దాదాపు అన్ని ఆసుపత్రుల్లో ఇదే పరిస్థితి ఉండేది. మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత వీటన్నిటినీ రెక్టిఫై చేస్తూ రెగ్యులర్ నోటిఫికేషన్ ఇచ్చారు. అంతకుముందు ఎప్పుడు జరిగిందో నాకైతే తెలియదు. నాకు ఊహ తెలిసి ఇంత పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్ ఎప్పుడూ జరగలేదు. డాక్టర్లు, పారామెడికల్ స్టాఫ్ మొత్తం 9,712 మందిని రెగ్యులర్ నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చేసుకోవడం జరుగుతుంది. కొవిడ్ సేవల నిమిత్తం పెద్ద ఎత్తున సుమారు 32000 ఉద్యోగాల కొరకు ప్రభుత్వం నోటి ఫికేషన్ ఇచ్చి డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది మొత్తం 21,662మందిని తాత్కాలిక నియామకాలలో నియమించడం జరిగింది. తద్వారా ఎక్కడ ఏ ఆసుపత్రికి వెళ్లినా, ఏ కొవిడ్ సెంటర్‌కి వెళ్లినా, ఎక్కడా మాకు డాక్టర్ లేరు, సిబ్బంది లేరు, మాకు ట్రీట్‌మెంట్ ఇవ్వలేదనే మాట ఎక్కడా లేకుండా ఈ నియామకాలను పూర్తి చేసుకున్నాం. వీటితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 3500మంది పీజీ స్టూడెంట్స్, హౌస్ సర్జన్లు, నర్సులు వారి సేవలను కూడా ఉపయోగించుకోవడం జరిగింది. ఇదంతా ఒక ఎత్తు అయితే రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేకించి అవగాహన కార్యక్రమాలు, ప్రతి గ్రామ సచివాలయాల వద్ద, పబ్లిక్ సెంటర్లో కూడా హోర్డింగులు పెట్టి కొవిడ్ బారిన పడకుండా సురక్షితంగా ఉంటారనే అంశంపైన, దురదృష్టవశాత్తు ఒక వేళ కొవిడ్ సోకితే ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడ టెస్ట్ చేయించుకోవాలి, ఎక్కడ ట్రీట్‌మెంట్ చేయించుకోవాలి, ఈవిషయాలన్నిటిపైన కూడా ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్‌కు సంబంధించి భారతదేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చేపట్టిన ఈ నివారణ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో సత్ఫలితాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతోంది. ఈ పోరాటంలో భాగస్వాములు అయిన ఈ కొవిడ్ వారియర్స్ అందరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(బల్లలు చరిచారు)

డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి(DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట):
ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు కొవిడ్ నియంత్రణ పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కొవిడ్ యావత్ ప్రపంచ దేశాలను తొమ్మిది నెలల నుంచి గడగడలాడించింది. ఈ కొవిడ్ వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఇలాంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ కొవిడ్‌ని ఎలా ఎదుర్కొందనేది ఈరోజు మనం చర్చించు కుంటున్నాం. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్ నియంత్రణలో బాగా పనిచేసిందని మనం చెప్పుకోవడమే కాదు UK, Deputy High Commissioner, Andrew Fleming pointed out that the world should learn from Andhra Pradesh in tackling the corona virus pandemic. ఇంతకన్నా గొప్ప ప్రశంస ఎక్కడా లేదు. దానినిబట్టి అర్థమవుతుంది ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా కొవిడ్‌ను ఎదుర్కొన్నది అనేది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో వైద్య ఆరోగ్య వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం మనందరం కూడా చూశాం. ఆసుపత్రులకు వెళితే డాక్టర్లు లేరు, డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ జరగలేదు, స్టాఫ్ లేరు, మందులు లేవు, అట్లాగే 104, 108 సేవలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి. బహుశా 104,108 వాహనాలు రోడ్డుపై తిరుగుతుంటే చంద్రబాబునాయుడుగారికి రాజశేఖర్‌రెడ్డిగారు గుర్తొస్తుంటారు. అందువలన మనందరికీ గుర్తొస్తుంటారు. అవి ఎప్పుడూ కుయ్ కుయ్‌మని అంటుంటే రాజశేఖర రెడ్డిగారిని ప్రతిఒక్కరూ గుర్తు చేసుకుంటూ ఉంటారు. చంద్రబాబునా యుడుగారికి ప్రతి నిమిషం రాజశేఖర రెడ్డిగారు గుర్తు వస్తున్నారని ఈ వాహనాలను పూర్తిగా పక్కన పడేసి, చిన్న చిన్న రిపేర్లు ఉన్నా కూడా పట్టించుకోకుండా పక్కన పెట్టేయడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ నియంత్రణలో మూడు విధానాలు అనుసరించారు. ఒకటి tracing, testing and treating. మొట్టమొదటిది ట్రేసింగ్. మన రాష్ట్రంలో మొట్ట మొదటి కేసు మార్చి 10న నెల్లూరులో విదేశాల నుంచి వచ్చిన వ్యక్తి ద్వారా ఈ రాష్ట్రంలోకి వైరస్ ప్రవేశించడం జరిగింది. ఒక్క రోజులోనే ఆ కేసు పరిధిలో ఉన్న మూడు కిలోమీటర్లలో దాదాపు 20వేల కుటుంబాలను 40మంది టీమ్‌లతో ఆరోజు surveillance చేయడం జరిగింది. ఇలా చేయడానికి ముఖ్యకారణం మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థ అని ఈరోజు గొప్పగా చెప్పుకోవాలి. ఈ వ్యవస్థ రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ప్రపంచంలో కూడా ఇలాంటి వ్యవస్థ ఎక్కడా లేదు. ఈరోజు అమెరికాలో ఇన్ని వేల, లక్షల కేసులు రావడానికి కారణం ఇలాంటి వ్యవస్థ అక్కడ లేకపోవడమేనని మాలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డిగారి ముందుచూపు వల్ల వాలంటీర్ వ్యవస్థను ఆయన ప్రవేశపెట్టిన తరవాత ఆ వాలంటీర్ యొక్క ఉపయోగం ఏంటి అన్నది కరోనా పాండమిక్ వచ్చిన తరవాత ప్రజలందరికీ ఈరోజు అర్థమైందని చెప్పదలుచుకున్నాం. అలాగే ఒక కేసు వస్తే వాటి ప్రైమరీ కాంటాక్ట్‌లను గుర్తించడం, ఒక్కో ప్రైమరీ కాంటాక్టుకు ఆరుగురు చొప్పున, సెకండరీ కాంటాక్ట్‌కు 15మంది చొప్పున, వీళ్లందరినీ వెంటనే గుర్తించి వాళ్లను హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయడం, వారికి కావలసిన సదుపాయాలను సచివాలయ ఏఎన్‌ఎంలు, డాక్టర్లు, పోలీసు పర్సనల్స్ వీళ్లందరూ ఒక టీమ్‌గా ఏర్పడి అద్భుతంగా పనిచేశారు. జగన్మోహన్‌రెడ్డిగారు ఎప్పుడైతే వాలంటీర్లను నియమించారో, వాలంటీర్లు

అంటే మూటలు మోసేవాళ్లు, మగవాళ్లు లేని సమయంలో తలుపులు కొట్టడానికి వస్తుంటారని చంద్రబాబు నాయుడుగారు ఆరోజు ఎగతాళి చేశారు. కానీ ఇదే వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఈరోజు రాష్ట్రంలో కొవిడ్ సమయంలో కొన్ని వందల, వేల ప్రాణాలను కాపాడగలిగామంటే అది కేవలం ఈ వాలంటరీ వ్యవస్థ బాగా పనిచేయడం వలనేనని ఈరోజు గర్వంగా చెప్పదలుచుకున్నాను. అదేవిధంగా రెడ్ జోన్‌లో ఉన్న కుటుంబాలకు కావలసిన నిత్యవసర సరకులు, మందులు అందజేసి వాలంటరీలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రెడ్ జోన్స్‌లో 24x7 పనిచేశారు. వాళ్లందర్నీ ఈ సందర్భంగా అభినందించాలి. కొవిడ్ సమయంలో వాలంటరీ వ్యవస్థ చాలా చక్కగా పనిచేసింది.

అదేవిధంగా టెస్టింగ్ గురించి ఒకసారి మాట్లాడితే మొట్టమొదటి కేసు నమోదైనప్పుడు మనం హైదరాబాదుకి శాంపిల్ పంపించాల్సి వచ్చింది.

మ.3.30

మార్చి మొదటివారంలో మనం స్విమ్స్, తిరుపతిలో మొట్టమొదటి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించుకున్నాము. అప్పటి నుంచి అక్టోబర్ వరకు దాదాపు 150 టెస్టింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం. అది నిజంగా మన జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలనా దక్షత అని మనం ఈరోజు చెప్పుకోవాలి. కొవిడ్‌లో ముఖ్యంగా టెస్టింగ్స్. టెస్టింగ్ అండ్ టెస్టింగ్. Symptoms ఉన్నా సరే టెస్ట్ చేసి పాజిటివ్ అయితేనే మనం ఐసోలేషన్‌కు, లేదా కొవిడ్ కేర్ సెంటర్స్‌కు పంపించే కార్యక్రమం. ఇలాంటి టెస్టింగ్ చాలా ముఖ్యం. ఇక్కడ ఒక పాయింట్ చెప్పదలుచుకున్నాను. ఎప్పుడైతే మనం RT-PCR టెస్ట్‌లు చెయ్యదలుచుకున్నామో ఆ టెస్ట్‌ల వల్ల కొంచెం సమయం ఎక్కువ పడుతుంది. RT-PCR report వచ్చేటప్పటికీ మనకు మూడు, నాలుగు రోజులు పట్టే సమయంలో జగన్మోహన్‌రెడ్డిగారు TrueNat machines తెప్పించారు. దాదాపు 295 TrueNat machines ఈ రాష్ట్రానికి తీసుకువచ్చాం. TrueNat machines లో ఉదయం మనం sample పంపించి సాయంత్రానికల్లా మనం రిపోర్ట్ తెప్పించుకుంటున్నాం. దానివల్ల వెంటనే పేషెంట్లను ఐసోలేషన్ చెయ్యడానికి మనకు అవకాశం ఉంటుంది. వాళ్ల బంధువులను, వాళ్ల ప్రైమరీ కాంటాక్ట్స్‌ను, సెకండరీ కాంటాక్ట్స్‌ను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. దేశం మొత్తం ఉన్న TrueNat machines లో 40శాతం TrueNat machines మన రాష్ట్రంలోనే ఉన్నాయి. అలాగే ఈరోజు సుమారు కోటి పరీక్షలు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దాదాపు 10లక్షల మందిలో 2లక్షల మందికి టెస్ట్‌లు చేశామంటే అది మన ముఖ్యమంత్రిగారి ముందుచూపు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రోజుకు కనీసం 70వేల నుంచి 80వేల టెస్ట్‌లు చేస్తున్నాం. The highest record is 88,780 tests on a single day i.e., 31.10.2020. కాబట్టి ఎక్కువ టెస్ట్‌లు చేయిస్తే ఈ disease pandemic ని కంట్రోల్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది అని మన ప్రభుత్వం టెస్ట్‌ల మీద బాగా దృష్టి పెట్టి ఈ టెస్ట్‌లు చెయ్యడం జరిగింది. టెస్ట్‌లకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోంది. ఈరోజు ఒక RT-PCR చెయ్యాలంటే

రూ.2,900 అవుతుంది. ఒక rapid antigen test చెయ్యాలంటే సుమారు రూ.1500 అవుతుంది. ఏప్రభుత్వం చెయ్యలేదు. పక్క రాష్ట్రాలలో కూడా ప్రభుత్వమే టెస్ట్‌లు చేసిన సందర్భం లేదు. పక్క రాష్ట్రాలలో ప్రజలు ప్రైవేటుగా టెస్ట్‌లు చేయించుకోవడం, ట్రీట్‌మెంట్ కోసం ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లడం. కానీ మన రాష్ట్రంలో టెస్టింగ్‌లు మొత్తం ఉచితం. అలాగే దాదాపు 122 వీరా బస్సులు, 52 ఏపిఎస్ఆర్‌టిసి బస్సులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారి కోసం ఏర్పాటు చేశారు. ఎప్పుడైతే ఇంటర్ బోర్డ్ ట్రాన్స్‌పోర్ట్ ఎలౌ చేశారో తెలంగాణా నుంచి కానీ, ఇతర రాష్ట్రాల నుంచి కానీ అప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్లందరికీ టెస్ట్‌లు చేయించి వాళ్లు ఇంటికి వెళ్లే లోపు వాళ్ల రిపోర్టును పోలీసు స్టేషన్‌కు ఇన్‌ఫార్మ్ చెయ్యడం జరిగింది. దీనివల్ల మనం చాలా బ్రహ్మాండంగా ట్రేస్‌ఔట్ చేసి వీళ్లందరినీ కూడా ఐసోలేషన్‌కు పంపించాం. ఒకవైపు టెస్టింగ్, ట్రేసింగ్ జరుగుతూ ఉంటే మరొకవైపు చిన్న, మధ్య తరగతి కుటుంబాలు చాలామంది జీవనోపాధి కోల్పోవడం జరిగింది. ఈ సందర్భంగా మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అనేక రకాలుగా వాళ్లను ఆదుకోవడం జరిగింది. ఏప్రిల్ నెలలో మూడుసార్లు రేషన్ అందించడం, అలాగే రూ.1000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. నిత్యవసర సరుకులు కొనుక్కోవాలని ప్రతీ కుటుంబానికి రూ.1000 చొప్పున సుమారు రూ.1300కోట్లు ఖర్చు పెట్టారు. అలాగే కొవిడ్ బారిన పడి డిశ్చార్జ్ అయినపుడు వాళ్లకు రూ.2000 ఇవ్వడం జరిగింది. అలాగే చనిపోయిన వాళ్ల దహనసంస్కారాలకు రూ.15000 ఇవ్వడం జరిగింది. ఎవరైనా చనిపోయినప్పుడు ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. కనీసం వాళ్ల బంధువులు కూడా వాళ్లను cremate చెయ్యడానికి రాలేదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు social stigma మీద గొప్పగా మాట్లాడారు. వీళ్లంతా కొవిడ్ హీరోలు. వాళ్లందరినీ మనందరం తప్పకుండా మెచ్చుకోవాలి. Social stigma లేకుండా చనిపోయిన వాళ్లను cremate చెయ్యలేము అని ఎక్కడికక్కడ మున్సిపాలిటీలలో సపరేట్ టీమ్‌లను ఏర్పాటు చేసి cremate చెయ్యడానికి చర్యలు తీసుకున్నాం. అలాగే ముఖ్యమంత్రిగారు ఆరోగ్యశ్రీలో కొవిడ్ ట్రీట్‌మెంట్ చేర్చడం. ఈ కొవిడ్ ట్రీట్‌మెంట్‌ను ఆరోగ్యశ్రీలో చేర్పించి ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇవ్వడం అనేది నిజంగా ఏ రాష్ట్రంలో జరగలేదు. ఆరోగ్యశ్రీలో చేర్పించడం వల్ల చాలామంది పేదవాళ్లు ..... ఈరోజు మనం చూశాం. ఇతర రాష్ట్రాలలో ట్రీట్‌మెంట్‌కు రూ.15లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఖర్చుపెట్టుకుని వచ్చారు. కానీ మన రాష్ట్రంలో మొత్తం టెస్టింగ్, ట్రీట్‌మెంట్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. Even post-Covid sequel కు కూడా ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చెయ్యడం చాలా గొప్ప విషయం. అలాగే ఇందులో ముఖ్యమైన అంశం ఈరోజు remdesivir injection ఒక్కొక్క remdesivir course వాడాలంటే రూ.33,000 అవుతుంది. ఒక్కొక్క ఇంజెక్షన్ రూ.5500 అవుతుంది. అట్లాగే tocilizumab అనే ఇంజెక్షన్ ఉంది. సుమారు రూ.17500 అవుతోంది. ఈ రెండు ఇంజెక్షన్లను ప్రభుత్వమే అన్ని హాస్పిటల్స్‌లో అందుబాటులోకి తీసుకురావడం చాలా గొప్ప విషయం అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అలాగే ఈరోజు మరికొన్ని సంస్కరణలు తీసుకువచ్చారు. అద్దెకు ఉండే హాస్పిటల్ సిబ్బందిని యజమానులు ఖాళీ చేయించే పరిస్థితి. అలాగే ఎవరైనా ఇంట్లో కొవిడ్ పాజిటివ్ పేషెంట్ ఉంటే వెంటనే వాళ్లని ఖాళీ చేయించి పంపించే పరిస్థితి. అద్దెకు ఉండేవాళ్లని బలవంతంగా ఖాళీ చేయిస్తే యజమానుల మీద చర్యలు తీసుకుంటాం అని మన ప్రభుత్వం చట్టం చేసింది. అలాగే property tax, water tax exemption. ఈ సమయంలో ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు అని మార్పులు తీసుకువచ్చాం. అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారు ఏప్రిల్ 27వ తారీఖున కరోనా వైరస్‌తో సహజీవనం చెయ్యాలి తప్పదు అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనిమీద చంద్రబాబునాయుడు గారు, ప్రతిపక్షం, సోషల్‌మీడియా పెద్ద పెద్ద ట్రోల్ చేశారు. అప్పటికీ మన రాష్ట్రంలో కరోనా వచ్చి ఒక నెల రోజులు అయ్యింది. నెల రోజుల్లోనే ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను మూడు నెలల తరవాత ప్రధానమంత్రి మోదీ గారు చెప్పారు. తరవాత WHO Director-General Dr. Tedros Adhanom చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీవాల్ గారు చెప్పారు. అలాగే మొన్న మాజీ ముఖ్యమంత్రిగారి బావమరిది బాలకృష్ణగారు కూడా సహజీవనం చెయ్యాలని ఒప్పుకున్నారు. అయినా సరే చంద్రబాబునాయుడు గారు ఇంతవరకు ఒప్పుకోలేదు. అంటే ఎందుకు చెబుతున్నామంటే ఇంత చిన్న వయసులో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నెలరోజుల్లోనే కరోనాతో సహజీవనం చెయ్యాలని చెప్పడం జరిగింది. దానిని మనం నిజంగా మెచ్చుకోవాలి. ఎందుకంటే ఈవిషయం ఎవ్వరూ చెప్పలేదు. ప్రపంచవ్యాప్తంగా ఎవరూ కూడా ఈ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. WHO Director-General కూడా మూడు నెలల తరవాత ఈ మాట మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డిగారి ముందు చూపుతో వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం జరిగింది. ఈరోజు ఏవిధంగా వాలంటీర్ వ్యవస్థ ఉపయోగపడింది? రెండవది సహజీవనం చెయ్యాలనే స్టేట్‌మెంట్ ఇవన్నీ చూస్తే ముఖ్యమంత్రిగారు ఎంత ముందుచూపుతో ఆలోచన చేస్తున్నారో మనకి అర్థం అవుతుంది. ఇప్పుడు మూడు రాజధానుల ప్రస్తావన. ఈరోజు ముఖ్యమంత్రిగారు తన ముందుచూపుతో చేస్తున్న ఈ కార్యక్రమం తప్పకుండా భవిష్యత్తులో మూడు ప్రాంతాలు కూడా సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈసందర్భంగా ప్రతీ ఒక్కరు అభినందించాలి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అలాగే మరొక కార్యక్రమం. 104, 108 వాహనాలు 1068 జూలై 1వ తారీఖున కరోనా pandemic ఒకవైపు జరుగుతుంటే fleet of 104,108 vehicles నిజంగా ఇది గొప్ప కార్యక్రమం. ఎందుకంటే రూరల్ నుంచి వాహనాలలో కొవిడ్ పేషెంట్స్‌ను హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయడానికి అంబులెన్స్ డ్రైవర్స్ ఎవరూ రాలేదు. ఒకొక్క వెహికల్ ట్రాన్స్‌పోర్టుకు రూ.20,000 నుంచి రూ.25,000వరకూ ఛార్జ్ చేశారు. ఇలాంటి సమయంలో 104,108 సేవలు రూరల్ ప్రాంతంలో బ్రహ్మాండంగా పనిచేశాయి. నిజంగా అభినందించాలి. ఈరోజు కొవిడ్ సమయంలో కొన్ని వేల ప్రాణాలను కాపాడారంటే 104,108 వాహనాలు వల్ల. ఆ సమయంలో 104,108 వాహనాలు రావడం, రూరల్‌ప్రాంతంలో అందుబాటులో ఉండడం అనేది చాలా గొప్ప విషయం. అలాగే ప్రైవేటు ల్యాబ్‌లో కొవిడ్ టెస్ట్ ఒక్కొక్కటి రూ.1500 ఛార్జ్

చేస్తుంటే రూ.650లకే కొవిడ్ టెస్ట్ చెయ్యాలని చెప్పి ప్రభుత్వం వెంటనే ఆర్డర్స్ ఇవ్వడం వలన ఆరేట్లు కూడా పేదవాళ్లకు చాలా ఉపయోగపడ్డాయి.

మ.3.40

104 కాల్ సెంటర్‌ను రౌండ్ ద క్లాక్ ఉండేలా భారతదేశంలో ఏర్పాటుచేసిన మొట్టమొదటి రాష్ట్రం మనది. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను కరోనా నియంత్రణకు ఉపయోగించిన మొట్టమొదటి రాష్ట్ర ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. 104కాల్ సెంటర్‌లో రౌండ్ ద క్లాక్ 20మంది డాక్టర్లు, దాదాపు 60మంది కాల్ సెంటరు ఎగ్జిక్యూటివ్స్ పనిచేసి కరోనా రోగులకు టెస్టింగ్ ఎక్కడ చేయాలి, ఏ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే ఆలోచనతో వీరందరూ కూడా కాల్ సెంటర్‌ను వినియోగించుకోవడం చాలా అద్భుతం. కరోనా వలన దేశవ్యాప్తంగా మరణాల రేటు 1.46శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో అది కేవలం 0.81శాతం. అలాగే కరోనా టెస్టులు పది లక్షలకు 1.91లక్షల టెస్టులు మన రాష్ట్రంలో జరిగితే దేశవ్యాప్తంగా ఆ సగటు కేవలం 1.10లక్షలు. వీటన్నింటి మీద ఇండియా టుడే ఒక సర్వే చేసింది. నవంబర్ 2020లో స్టేట్ ఆఫ్ సర్వే అని ఒక సర్వేచేసింది. కోవిడ్‌పై పోరులో దేశవ్యాప్తంగా మన రాష్ట్రానికి మూడవ స్థానం ఇచ్చింది. The first place goes to a small State Assam and the second place goes to Tamil Nadu and the third place goes to Andhra Pradesh. మనం పనిచేస్తున్నందుకు అంతర్జాతీయంగా ప్రశంసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయి. తెలంగాణ హైకోర్టు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రశంసించింది. కరోనా రోగులకు దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇలాంటి సౌకర్యాలు కల్పించలేదు. కరోనా రోగులకు టెస్టింగ్, ట్రీట్‌మెంట్ నుంచి పోస్ట్ కొవిడ్‌తోబాటు వారికి భోజనాలు చాలా అద్భుతంగా పెట్టారు. రోజుకు రూ.500 ఖర్చుపెట్టినందున పెళ్లి భోజనాల కన్నా బ్రహ్మాండంగా ఉన్నాయి, ఇంకా మేం కొన్ని రోజులు హాస్పిటల్‌లోనే ఉంటామని చెప్పిన సందర్భాలు కూడా చూశాం. మన రాష్ట్రంలో ఇలా ఎక్కువ చర్యలు తీసుకున్నందుకు ఇతర రాష్ట్రాలనుంచి రోగులు మన రాష్ట్రానికి వచ్చారు. ఇతర రాష్ట్రాలలో టెస్టింగ్ తక్కువగా ఉండడంవలన ట్రీట్‌మెంట్ కూడా ఇతర రాష్ట్రాలకంటే మెరుగ్గా ఇస్తున్నందున ఆ తరవాత మన రాష్ట్రంలో కేసులు పెరగడం ప్రారంభమైనది. కేసులు పెరిగినా ఎక్కడా ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రులలో పడకలు పెంచడంతోబాటు 21,662 మందిని దేశంలో ఆరోగ్యరంగంలో ఏ రాష్ట్రం కూడా ఇంత భారీస్థాయిలో నియామకాలు జరగలేదు. (బెల్) ఈవిధంగా అన్ని రంగాలలో మనం పనిచేస్తూ ముందుకెళ్లాం. ఇంత బ్రహ్మాండంగా పనిచేసినప్పటికీ ఎక్కడా ఎలాంటి పబ్లిసిటీ లేదు. ముఖ్యమంత్రిగారు నీతి నిజాయితీతో నిరంతరం పర్యవేక్షిస్తూ పనిచేసిన తీరు చాలా అద్భుతం. గౌరవ ఆర్థిక మంత్రిగారు చంద్రబాబు నాయుడుగారి గురించి చెబుతుంటారు. దోమలపై దండయాత్ర అని కత్తి పట్టుకొని ఫోటో దిగారు. చంద్రబాబు నాయుడుగారు ఈ సమయంలో ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే కరోనాతో కత్తియుద్ధం అని టైటిల్ పెట్టి నాలుగు పోస్టర్లు వేసి చేతులు దులుపుకొనేవాడు. కానీ మన ముఖ్యమంత్రిగారు ఎక్కడా పబ్లిసిటీ లేకుండా దీక్షాదక్షతలతో పనిచేసిన తీరు చాలా గొప్పగా ఉంది. అలాగే ప్రభుత్వం కూడా మాస్కే కవచం పేరుతో విస్తృత ప్రచారం

కల్పించింది. మాస్కు సరిగా పెట్టుకో, కరోనా ఆటకట్టు అని ఇంటింటికీ మూడు మాస్కులు ప్రభుత్వం అందజేసింది. అలాగే ఒక ఉదంతం గురించి మాట్లాడుకోవాలి. విజయవాడలోని రమేష్ హాస్పిటల్ నిర్వహించిన కొవిడ్ సెంటర్లో పది మంది కొవిడ్ రోగులు సజీవ దహనం కావడం చాలాబాధాకరం. నా ఆసుపత్రిలో ఒక రోగి చనిపోతే డాక్టరుగా నేను చాలా బాధపడతాను. ఆ ఆసుపత్రి నిర్లక్ష్యం వలన పది మంది కొవిడ్ రోగులు సజీవదహనం అయ్యారు. ఆ సంఘటన గురించి తెలుగుదేశం పార్టీవారు ఒక్కరు కూడా మాట్లాడలేదు. దీనిలోకి పార్టీలను, కులాలను తీసుకొచ్చారు. ఒక కేసు విషయంలో కులాలు, పార్టీలను తీసుకొచ్చి మాట్లాడడం అవసరమా? అది చాలా ఘోరమైన తప్పు. విశాఖపట్నంలోని ఎల్జీ పాలిమర్స్‌లో 11మంది ప్రాణాలు కోల్పోతే నానా యాగీ చేశారు, అక్కడకు వెళ్లి నానా విమర్శలు చేశారు. రమేష్ హాస్పిటల్ దుర్ఘటన గురించి వారెందుకు మాట్లాడరు? సమాజంలో రెండు రకాల మనుషులుంటారు, తప్పు చేసినవారు, తప్పు చేయనివారు. అంతేకానీ, నీవాళ్లు, నావాళ్లు అని ప్రతివాళ్లను వెనకేసుకురావడం సరైన పద్ధతి కాదు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరవాత నిర్వహించిన మొట్టమొదటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సమావేశంలో ఒక మాట చెప్పారు. మావాళ్లు వస్తుంటారు, చూసీ చూడకుండా వదిలివేయమని చెప్పారు. కానీ మన ముఖ్యమంత్రిగారు మొట్టమొదటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సమావేశంలో ఒక మాట చెప్పారు. ఎవరైనా తప్పుచేస్తే వదలిపెట్టవద్దు అని తన పరిపాలనా దక్షతను నిరూపించుకున్నారు. ప్రభుత్వాలు ప్రజలకు సేవచేసి మెప్పు పొందాలి గానీ పబ్లిసిటీతో కాదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ నియోజకవర్గాలలో కరోనా సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాలు చేస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల వలనే కరోనా పెరిగింది. ఆంధ్రజ్యోతి, టీవీ5లలో పబ్లిసిటీతోబాటు హైకోర్టులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల మీద కేసులు వేశారు. కరోనా మృతుల దహన సంస్కారాలలో కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్‌గారు, తిరుపతి శాసనసభ్యులు కరుణాకర్‌రెడ్డి కూడా పాల్గొనడం చాలా గొప్పవిషయం, చాలా అరుదైన విషయం. ఇటీవల పాదయాత్రకు వెళ్లినపుడు నా నియోజకవర్గంలో ఒక ఊరికి వెళ్లాను. అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎదురయ్యాడు. నేను తెలుగుదేశం పార్టీ వైస్‌ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నాను. మా ప్రభుత్వ హయాంలో నాకు ఒక్క సంక్షేమ పథకం కూడా రాలేదు, వైకాపా ప్రభుత్వం వచ్చిన తరవాత అమ్మఒడి పథకం వచ్చింది, మా ఇంట్లో మా అమ్మగారికి పింఛను కూడా వచ్చిందని ఒక మాట చెప్పారు. మా పార్టీ పరిపాలన ఎలా ఉందని అడిగితే, జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన రాజకీయ నాయకునిలాగా లేదు, ఒక రాజు పరిపాలనలాగా ఉందని ఆయన చెప్పిన మాటలు గుర్తుచేస్తున్నాను. కరోనా విపత్తు సమయంలో ఈ ప్రభుత్వం చాలా పటిష్టంగా చర్యలు తీసుకుని బ్రహ్మాండంగా పనిచేసింది. అంతకన్నా ఏ ప్రభుత్వం కూడా మేలు చేయలేదు, కరోనా నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నదంటే మన ప్రభుత్వం కరోనా నియంత్రణలో తీసుకున్న చర్యలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.మొండితోక జగన్మోహనరావు(DR. MONDITHOKA JAGANMOHANA RAO) (నందిగామ): అధ్యక్షా, ధన్యవాదాలు. కరోనా నేపథ్యంలో ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు సభానాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. స్వర్గీయ జననేత, మహానేత రాజశేఖరరెడ్డిగారు ఆరోగ్యశ్రీ పథకానికి ఆ పేరు పెట్టడంలోనే ఆరోగ్యశ్రీ విశిష్టతను తెలియజేశారు. శ్రీ అంటే లక్ష్మీదేవి అంటే symbol of prosperity and wealth. Prosperity and wealth రెండూ కూడా ఆరోగ్యంతోనే ముడిపడి ఉన్నాయి. ఆరోగ్యం ఉన్న చోటే ప్రాస్పరిటీ ఉంటుంది, వెల్త్ ఉంటుంది. అందుకే ఆరోగ్యం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంత అవసరమో గుర్తించి ఆయన అప్పట్లో ఆరోగ్యశ్రీని ప్రారంభించారు. గతంలో ఈ కరోనా ప్యాండమిక్‌ను ఎదుర్కొనే ముందు ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీని రూ.630కోట్ల అప్పుతో ఈ ప్రభుత్వానికి వదిలివెళ్లారు. ఇంతకుముందు సహచర మిత్రుడు గోపిరెడ్డిగారు మాట్లాడారు. 104, 108 గురించి మనం ఎపుడు మాట్లాడుకున్నా మనకు గుర్తు వచ్చేది కుయ్, కుయ్, కుయ్‌మనే శబ్దం ఒకటే. గత ప్రభుత్వంలో ఈ శబ్దం కనుమరుగైనది. అపుడున్న ప్రొసీజర్లలో లేని ప్రొసీజర్ల కోసం బిపిఎల్ కుటుంబ సభ్యులు ఎవరైనా ఆసుపత్రిలో చేరి ఉంటే ప్రభుత్వ సహాయంకోసం ఎవరి దగ్గరకైనా వెళితే కచ్చితంగా మీరు పార్టీ మారితే లేకపోతే మా పార్టీ జెండా మీ ఇంటిమీద ఎగిరితే మేం సర్టిఫికెట్ ఇస్తాం, లేకపోతే లేదని చెప్పేవారు.

మ.3.50

అధ్యక్షా, ఎమర్జెన్సీలో చికిత్స తీసుకున్న తరువాత సిఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేస్తే మీ భుజం మీద మాపార్టీ కండువా ఉంటుందా, లేకపోతే మా పార్టీలోకి వస్తారా అని అడిగి ఆ విధంగా హామీ ఇచ్చిన వారికి మాత్రమే సిఎం రిలీఫ్ ఫండ్‌కి గానీ, ఎల్‌ఓసికి గానీ రెఫర్ చేసినటు వంటి పరిస్థితులు మనం చూశాము. ఇది గతం. ఇలాంటి అనారోగ్యశ్రీని ఆరోగ్యశ్రీగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా మార్చారనేది మనం చూస్తే రూ.630 కోట్ల రుణాలను తీర్చడమే కాకుండా గత 17 నెలల్లో దాదాపుగా రూ.2400 కోట్లను ఆరోగ్యశ్రీకి వెచ్చించారు. గతంలో 1297 నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఉండేవి. ఆ సంఖ్య ఇప్పుడు 1400కి పెరిగింది. ఇంతకు ముందు వెయ్యి ప్రొసీజర్స్ ఉంటే ఇప్పుడు 2436 ప్రొసీజర్స్‌కి, జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అంచల వారీగా పశ్చిమగోదావరి జిల్లాలో మొదలుపెట్టి మొన్న నవంబర్ నెలలో మొత్తం 13 జిల్లాలకు విస్తరించిన సంగతి మనకు తెలిసిందే. రేషన్ కార్డులో ఆదాయ పరిమితిని రూ.5లక్షలకు పెంచడమే కాకుండా ఇంతకు ముందు ఉన్న 1 కోటి 37 లక్షల కార్డులకు అదనంగా 1 కోటి 11 లక్షల కార్డులను చేర్చడమైనది. గతంలో మనం పరిశీలిస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కాకుండా రాష్ట్రం విడిపోయిన తరువాత మనకు out of the State లో రెండు హాస్పిటల్స్ మాత్రమే ఉన్నాయి. ఒకటి నిమ్స్, రెండవది బసవతారకం కేన్సర్ హాస్పిటల్. ఈ రెండే. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆసుపత్రుల సంఖ్య 130కి పెరిగింది. హైదరాబాద్‌లో 77, బెంగళూరులో

26, చెన్నైలో 27 ఆసుపత్రులు ఈ విధంగా నెట్‌వర్క్ ఆసుపత్రులను ఇతర రాష్ట్రాల్లో కూడా పెంచడం జరిగింది.

అధ్యక్షా, ఇంతకు ముందు, ఇప్పటికీ ఆరోగ్యశ్రీ ఏ విధంగా అభివృద్ధి చేసుకోగలిగాం అనేది పరిశీలిస్తే హాస్పిటల్స్ సంఖ్య పెంచడం కాదు, హాస్పిటల్స్‌లో సౌకర్యాలు కల్పించడం ద్వారా మనం నాణ్యతా ప్రమాణాలను పెంచుకున్నాం. అక్కడ అడ్మిట్ అయిన రోగులతో Interactive voice response system (IVRS) ద్వారా వాళ్లకు మార్కులిచ్చాము. నాణ్యతలని మెరుగుపరచుకోమని చెప్పాము. హాస్పిటల్‌లో హాస్పిటాలిటీ ఎలా ఉంది, ట్రీట్‌మెంటు ఏ విధంగా ఉంది, డాక్టర్స్ ఏ విధంగా ఉన్నారని వివిధ కోణాల్లో మనం నెట్‌వర్క్ హాస్పిటల్స్ అన్నింటినీ ఎప్పుడూ అబ్జర్వేషన్‌లో ఉంచాము. ఎలాంటి సేవలందిస్తున్నారనేది మనం చూశాం. ఇతర రాష్ట్రాల హాస్పిటల్స్‌లో ఇప్పటి వరకూ 17 సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో దాదాపుగా 700 పైచిలుకు ప్రొసీజర్స్‌ని మనం అందుబాటులోకి తీసుకుని వచ్చాము. దరిమిలా దాదాపుగా 5225 మంది రోగులు ఇతర రాష్ట్రాల్లో చికిత్సను పొందగలిగారు. ఈ రాష్ట్రంలో లేని వైద్య సదుపాయాలు బయట రాష్ట్రాల్లో పొందగలిగారు. అంతటితోటే ముఖ్యమంత్రి గారు వదిలేయలేదు. అడ్మిట్ అయిన రోగి, వైద్యం తరువాత..... ఉదాహరణకు సర్జరీ చేయించుకుంటే ఇంటికి వెళ్లిన తరువాత ఆ కుటుంబమంతా వాళ్లమీదే ఆధారపడి ఉంటుంది కాబట్టి ఆర్థికంగా చితికిపోయి ఉంటారు కాబట్టి కచ్చితంగా వాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో రోజుకి రూ.225/-, మాగ్జిమమ్‌గా రూ.5000/- ఇచ్చే విధంగా ఏర్పాటు చేసిన సంగతి మనకు తెలుసు. దాదాపుగా 2,50,000మంది రూ.163కోట్లను ఇప్పటికి వినియోగించుకోవడం జరిగింది. అదేవిధంగా మనందరికీ తెలుసు. పింఛన్లను కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10,000 చేసిన సంగతి, Thalassemia, sickle cell anemia, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్న కిడ్నీ, లివర్ బాధిత రోగులకు మనం పింఛన్లు ఇవ్వగలిగాం. అడ్మిట్ అయిన దగ్గరి డిశ్చార్జి అయి ఇంటికి నుంచీ వెళ్లిపోయే వరకూ కూడా ఎక్కడా ఎవర్నీ వదల్లేదు. ఇంతకుముందు 135 ప్రొసీజర్స్‌కు మాత్రమే ఫాలోఅప్ ఉండేది. ఇప్పుడు అట్లా కాదు. ఎన్ని జబ్బులకైతే మనం ఫాలోఅప్ ఇవ్వగలమో, ఉదాహరణకు ఒక సంవత్సరం, ఏడాది పాటు మందులు వాడాల్సి వస్తే అర్హత ఉన్న ప్రతీ దానికి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వం వైద్యం అందజేస్తుంది. నేను ఒక ముఖ్యమైన పాయింటు చెప్పదలచుకున్నాను. గత ప్రభుత్వంలో గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో పసిపిల్లలను ఎలుకలు కొరికిన సంఘటనలు చూశాం. ఆ పరిస్థితి నుంచి ఈరోజున హాస్పిటల్స్‌ని జగన్మోహన్ రెడ్డి గారు తీర్చిదిద్దుతున్న వైనాన్ని కచ్చితంగా ఈ సభ ద్వారా ప్రజలందరికీ తెలియచేయాలనుకుంటున్నాను. ఇప్పుడు నాడు-నేడులో భాగంగా దాదాపుగా 10,000 పైచిలుకు విలేజ్ క్లినిక్‌లను, 560 అర్బన్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా ఉన్నటువంటి 1100 పిహెచ్‌సీలని, ఏరియా హాస్పిటల్స్‌ని, 191 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లన్నింటినీ నాడు-నేడులో భాగంగా తీర్చిదిద్దుతున్న వైనం అందరూ గమనించాలి.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మూడు కేన్సర్ సెంటర్లు, రెండు కిడ్నీ స్పెషాలిటీ సెంటర్లు, గిరిజన ప్రాంతాల్లో ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన సంగతిని కూడా మనం ప్రజలందరికీ తెలియచేయాలి. ఆరోగ్యశ్రీని మనం ఎంత బాగా చేయగలం, ఎంత బాగా చేస్తే ఈ రాష్ట్రం ఆరోగ్యవంతంగా ఉంటుందనే దానిమీద దృష్టి పెట్టి వచ్చిన ఈ 17 నెలల కాలంలోనే మనం సాధించింది ఇది. ఇంకా ఒక మాట చెప్పి ముగిస్తాను. ఏ దేశమైనా, ఏ ప్రాంతమైనా, ఎక్కడైనా సరే ఆరోగ్య పరిస్థితి తెలియాలంటే రెండు ముఖ్యమైన పేరామీటర్లు ఒకటి IMR (Infant Mortality Rate) అంటారు. అంటే వెయ్యి మంది శిశువుల జననానికి, ఒక సంవత్సరం లోపు శిశువులు చనిపోతే వచ్చే రేటుని Infant Mortality Rate అంటారు. అలాగే MMR (Maternal Mortality Rate) అంటే ఒక లక్ష లైవ్ బర్త్‌కి తల్లులు ఎంత మంది చనిపోతున్నారు, ప్రెగ్నెంట్‌గా ఉన్న వాళ్ల దగ్గరి నుంచి డెలివరీ అయిన 42వ రోజు వరకు మరణించిన తల్లుల రేటు తీసుకుంటే ఈ రెండూ కూడా ఆ రాష్ట్రం లేదా ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి ఆరోగ్య స్థితిగతులని తెలియచేస్తుంది. అందులో భాగంగానే జగన్మోహన్ రెడ్డి గారు సంపూర్ణ పోషణ, సంపూర్ణ ప్లస్ పోషణలో ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నారు, అంగన్‌వాడీ కేంద్రాలను ఏ విధంగా తీర్చిదిద్దుతున్నారనే విషయం అర్థమవుతుంది. అంగన్‌వాడీ కేంద్రానికి ఇంతకు ముందు రూ.200వరకు ఖర్చు పెట్టేవారు. ఇవాళ రూ.1100 వరకు ఖర్చు పెట్టే స్థితికి మన రాష్ట్రం వచ్చింది. దాదాపుగా 30 వేల మంది పైచిలుకు గర్భవతులు గానీ, చిన్న పిల్లలు గానీ ఈ సంపూర్ణ పోషణ, సంపూర్ణ ప్లస్ పోషణలో ఉన్నారు. అంటే భవిష్యత్తులో ఈ ఆంధ్రప్రదేశ్‌ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా జగన్మోహన్ రెడ్డి గారు చర్యలు తీసుకుంటున్నారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆరోగ్యశ్రీ మొదలుపెట్టినప్పుడు ఒక మాట చెప్పారు. ప్రస్తుతం గవర్నమెంటులో వైద్య సదుపాయాలు లేనిచోట ఈ ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాలను ముఖ్యంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటు వంటి వైద్య, ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పూర్తిగా సమకూర్చుకున్న తరువాత ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని ఆనాడు చెప్పారు. ఆ దిశగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, మరలా తిరిగి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంతకు ముందు మనం కరోనా వైరస్‌కు సంబంధించిన అంశాలపైన ప్రజలు జాగ్రత్తగా ఉండవలసిన అంశాలపైన, ప్రభుత్వం చేపట్టే నియంత్రణా కార్యక్రమాలపైన మనం మాట్లాడాము. అత్యంత ప్రధానంగా డా.వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన విషయం, వాస్తవాలు తెలియచేయవలసిన అవసరం ఇంకా ఉంది. దానికోసమే మిమ్మల్ని అనుమతి అడగటం జరిగింది. అసలు ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి మీకందరకూ తెలుసు. అప్పుడు తమరు కూడా ఉన్నారు. ఆ విషయంలో దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి గారి మానసపుత్రిక ఈ

ఆరోగ్యశ్రీ కార్యక్రమం అప్పుడు ఆవిర్భవించిందన్న విషయం మీకు తెలుసు. ఆ తరువాత రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు అది ప్రారంభ దశ కాబట్టే ఆ ప్రారంభ దశలో ఆ కార్యక్రమాన్ని రూపుదిద్దినప్పుడు అదృష్టవశాత్తూ ఆ కార్యక్రమం కూడా పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఆ మహానేత సమక్షంలోనే ఆరోజు ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

సా.4.00

ఆ కార్యక్రమం అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని వ్యాధులు దానికి సంబంధించి కొన్ని పరిమితమైన నిధులు, అలా ఆ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఆ రోజు డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆ కార్యక్రమం వల్ల ఆ నాడు వేలాదిమంది ప్రజలు ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉపయోగించుకుని, ఆ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమం అనేది ఒక వినూత్నమైన కార్యక్రమంగా, దేశవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి వినడం కొత్తగా ఉండేది. అటువంటి బృహత్తరమైన ఆలోచనను చేసి, ఆరోగ్యశ్రీ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అన్ని వేలమంది, లక్షలమంది ప్రజలకు ప్రాణదానం చెయ్యవచ్చనే ఆలోచన బహుశా ఆయన ఒక డాక్టర్ కాబట్టి అటువంటి ఆలోచనను చేయగలిగారు. లేకపోతే మానవత్వం ఉన్న మనిషి కాబట్టి చేయగలిగారు. ఆ విధంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆ ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా అనేక వేల మంది, లక్షల మందికి ప్రాణదానం చేయగలిగారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా చంద్రబాబు నాయుడుగారి నిర్వాహకం గురించి ప్రస్తావించక తప్పడం లేదు. ఆ మహానేత మరణం తర్వాత జరిగిన అనేక సంఘటనల కారణంగా క్రమక్రమంగా ఆ ఆరోగ్యశ్రీ కార్యక్రమం నిర్వీర్యం కావడం జరిగింది. చంద్రబాబు నాయుడుగారి హయాంలో మరీ దారుణంగా, అసలు ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు, ప్రజల ప్రాణాలకు విలువ లేదు. అత్యంత దారుణంగా వైద్య ఆరోగ్య రంగాన్ని భ్రష్టుపట్టించి ప్రక్కన పెట్టడంతోబాటు కనీసం ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్నైనా సక్రమంగా అమలు చేస్తే ఎన్నో వేలమంది ప్రాణాలను కాపాడొచ్చు అన్న ఆలోచన కూడా లేకుండా, ఏదో ఆరోగ్యశ్రీ పథకం పేరు మారిస్తేనే దానికి సంబంధించి మేమేదో ప్రక్షాళన చేశాము, దానిని బలోపేతం చేశామని అనుకున్నాడేమో మాకైతే తెలియదుగానీ, ఈ కార్యక్రమాన్ని ఎంత భ్రష్టుపట్టించాడు, ఎంత దిగజార్చాడో పేద ప్రజలకు వైద్య సేవలు అందకుండా చేశాడో మనమందరం చూశాము.

అధ్యక్షా, ఎంత దిగజారుడుతనమంటే, ఆయన ముఖ్యమంత్రిగా దిగిపోయేనాటికి ఆరోగ్యశ్రీ క్రింద ఆసుపత్రులకు పెండింగ్ పెట్టి చెల్లించాల్సిన బిల్లులు రూ.477 కోట్లు. కనీసం దిగిపోయే ముందైనా ఆ బిల్లులను క్లియర్ చేయాలి, పేదవాడి ప్రాణాలను కాపాడాలి, ఆ పెండింగ్ బిల్లులను కట్టకపోతే పేదవాళ్లకు సంబంధించిన వైద్యాన్ని ఆసుపత్రుల వాళ్లు నిరాకరిస్తే కేవలం వాళ్లకు మాత్రమే కాదు, ఆ కారణంగా ఎన్నో వేల, లక్షల మంది ప్రజలు ప్రాణాలను కోల్పోతారని, కనీస ఇంకిత జ్ఞానం కూడా లేకుండా రూ.477 కోట్ల 40 లక్షలను బకాయిలు పెట్టి దిగిపోయిన ఘనుడు. వాళ్ల హయాంలో

జరిగిన కాంట్రాక్టర్ల బిల్లుల కోసం అయితే అసెంబ్లీలో ఆయన ఎన్ని ధర్నాలు చేస్తున్నాడో, కరోనా పై చేపట్టిన చర్చలో కూడా పాల్గోనకుండా దానిని బహిష్కరించి బయటకు వెళ్లిపోయాడో మనం చూశాము. ఆరోజు కేవలం రూ.477 కోట్ల బకాయిలను ఆసుపత్రులకు చెల్లించి ఉంటే ఎన్నో వేల ప్రాణాలు నిలబడతాయన్న ఆలోచన కూడా చేయలేదు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన ఎంప్యానల్ ఆసుపత్రుల్లో ఉన్న బకాయిలను మాత్రమే కాదు అధ్యక్షా, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అంటే ఉద్యోగులందరికీ అది ఒక ఆరోగ్య ప్రధాయిని. ఏ ఉద్యోగికైనా ఏదైనా వైద్య సేవలు అవసరమైతే ఇహెచ్ఎస్‌ను ఉపయోగించుకుని వైద్య సేవలను పొందుతారు. చంద్రబాబు నాయుడు గారు ఎంత మంది ఉద్యోగుల ఉసురు తీసాడోగానీ అక్షరాలా రూ.154 కోట్ల 16 లక్షలను ఆయన ముఖ్యమంత్రిగా గద్దె దిగేనాటికి బకాయిలు పెట్టి దిగిపోయాడు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు, ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన మాత్రమే కాదు, ఎక్కడో చంద్రబాబు నాయుడు గారు ఆ ఘోరాలు, ఆ పాపాలన్నీ చేసి వెళ్లాడు కదా అవి నేనెందుకు మోయాలన్న ఆలోచన చేయకుండా, ఆరోజు ఉన్న రూ.631కోట్ల బకాయిలను ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ ఆసుపత్రులకు చెల్లించడం జరిగింది. ఎంప్లాయిస్ హెల్త్ స్కీముకు సంబంధించి ఆ బకాయిలను తీర్చడం జరిగింది. రూ.631కోట్ల బకాయిలను చెల్లించడం మాత్రమే కాదు, ఆయన పాదయాత్ర సమయంలో ప్రజల మనోభావ్రాయాలను తెలుసుకున్నారు. ఆరోగ్యపరంగా ప్రాణ రక్షణ లేక గ్రామీణ మధ్యతరగతి ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో పాదయాత్ర సమయంలో స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కళ్లారాచూశారు. ఈరోజు నాడు నేడు కార్యక్రమం ద్వారా పీహెచ్‌సీ స్థాయి నుంచి టీచింగ్ ఆసుపత్రుల వరకు ఆధునీకరించి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, ఈ ఆసుపత్రులను తయారుచేసి పేద ప్రజలకు, ధనవంతులు పెద్దపెద్ద ఆసుపత్రుల్లో ఏ విధంగా వైద్య సేవలను పొందుతున్నారో అదే వైద్యాన్ని పేద ప్రజలకు కూడా అందజేయలన్న ఒక పవిత్రమైన లక్ష్యంతో, రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని నాడు నేడు కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆధునీకరిస్తున్నారు.

అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి సంబంధించి అనేక మార్పులుచేర్పులను చేస్తూ బలోపేతం చేస్తూ దానిని ఇంకా గ్రామీణ స్థాయిలోనూ, గిరిజన ప్రాంతానికి సంబంధించి, రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు చేరువగా తీసుకువెళ్లే విధంగా, ఏ విధంగా రూపకల్పన చేశారో మనం చూస్తున్నాము. ఆ కార్యక్రమంలో భాగంగా వైద్యం ఖర్చు వెయ్యి రూపాయలు దాటితే చాలా, అంటే వెయ్యి రూపాయలు అంటే దాదాపు ఉచితంగా, ఆరోగ్యశ్రీ కార్యక్రమం క్రింద ఉచిత వైద్యం అంటే ఎక్కడైనా అవినీతి జరగొచ్చు, లేకపోతే ఎక్కడైనా కొంత దుర్వినియోగం జరగొచ్చన్న ఆలోచనతో నామమాత్రంగా వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్న ఒక నియమాన్ని పెట్టి, ఆ వెయ్యి రూపాయలు దాటితే ఆ ఖర్చును ఆరోగ్యశ్రీ కార్యక్రమం పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగా అంతకు ముందు ఆరోగ్యశ్రీకి వైద్యం సేవలను పొందాలంటే ఆదాయ పరిమితి బిపిఎల్ కార్డు ఉన్న వారికి బిపిఎల్ ఆదాయ పరిమితి ఆరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి రూ.80

వేలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారికి లక్షా 20 వేలు ఉండేది. ఆ స్థాయి నుంచి ఆదాయ పరిమితిని రూ.5లక్షలకు పెంచడం జరిగింది. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తే ప్రత్యేకించి ఎంతో మంది కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఎన్నోసార్లు మన దగ్గరకు వచ్చారు. అయ్యా మేము కూడా పేదవాళ్లమే, ఇవేమి మాకు పర్మనెంట్ ఉద్యోగాలు కావు, మాకు కూడా ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని వర్తించేలా సహాయం చెయ్యండని అడిగితే, మనం అడగకుండానే ఎప్పుడైతే ఆదాయ పరిమితిని రూ.5లక్షలకు పెంచామో దాంతో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తున్న విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఈరోజు నెట్‌వర్క్ ఆసుపత్రులంటే, ఒకవైపు బిల్లులు చెల్లించకో ఇతరత్రా కారణాల వల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులన్నింటిలో ఆరోజు ఎటువంటి పరిస్థితి ఉండేదంటే, అత్యవసరంగా ఒక పేషెంటు వెళ్లి ఏదైనా వైద్య సౌకర్యం కావాలని అభ్యర్థిస్తే ఏ విధంగా నిరాకరించేవాళ్లో మనకు తెలుసు. కానీ ఈరోజు ఆ నెట్‌వర్క్ ఆసుపత్రులను బలోపేతం చేయడంతోబాటు పాత బకాయిలను చెల్లించడం, నెట్‌వర్క్ ఆసుపత్రుల పరిధిని పెంచడం జరిగింది. ఈనాడు నెట్‌వర్క్ ఆసుపత్రులంటే ఆరోజు 1200 ఉంటే 1200 నుంచి 1406 వరకు మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లో అంటే చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ నగరాల్లో పనిచేస్తున్న 137 కార్పొరేట్ ఆసుపత్రులను కూడా వివిధ రకాలైన క్యాన్సర్ చికిత్సలతోసహా మొత్తం అన్నింటినీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. క్యాన్సర్ చికిత్సలకు సంబంధించి అయితే పూర్తిగా క్యాన్సర్ చికిత్స నయమయ్యేవరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అవన్నీ నయమయ్యే విధంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో ఆ చికిత్సలన్నింటినీ చేర్చడం జరిగింది.

సా.4.10

అధ్యక్షా, దానికి సంబంధించి ఒక విషయం గమనించాలి. అంతకుముందు ఆరోగ్యశ్రీ క్రింద 1,059 చికిత్సలు మాత్రమే ఉండేవి. ఆ సంఖ్యను క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన చికిత్సతో కలిపి 2,436 చికిత్సలకు పెంచడం జరిగింది. కేవలం కొవిడ్‌కు సంబంధించే కాకుండా, ఈ సందర్భం కొవిడ్ సందర్భం కాబట్టి కొవిడ్‌ను మాత్రమే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడమే కాదు ఎక్కడ పేద ప్రజలకు ఎక్కువగా వ్యాధులు ప్రబలుతాయో, పేద ప్రజలు ఎక్కడ ఎక్కువగా వ్యాధుల భారీన పడతారోనని ఆలోచించి అన్ని వ్యాధులను, చివరకు డెంగ్యూ వంటి జ్వరాలను కూడా ఆరోగ్య శ్రీ క్రింద చేర్చడం జరిగింది. ప్రజలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడకుండా ఎటువంటి వైద్య సదుపాయం కావాలన్నా, డబ్బు ఖర్చు కాకుండా చూడటంతో పాటు వ్యాధికి గురైన వారు ముందు ఎటువంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు పడతారో ఉజ్జాయింపుచేసి ప్రతి వ్యాధిని దాదాపుగా 2,436 వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇన్ని వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టి ఆరోగ్యశ్రీ అంటే పేదవాడికి ఆరోగ్య రక్షణ కార్యక్రమాన్ని తీర్చిదిద్ది ఈరోజున పేదవాడి ముంగిట ఆరోగ్యాన్ని తీసుకువెళ్లిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. ఈ సందర్భంగా ఒక విషయం

మీద్వారా మనవి చేస్తున్నాను. పేద, మధ్య తరగతి ప్రజలందరికీ వైద్యం ప్రభుత్వపరంగా అందించాం, మళ్లీ వాళ్లను పూర్తిగా సంపూర్ణమైన ఆరోగ్యంతో వారి ఇంటికి సంతోషంగా పంపించి వారి పిల్లా పాపలతో, సుఖసంతోషాలతో జీవించేలా చేశాం. కానీ ఎవరికైనా అనారోగ్యం భారీన పడిన వ్యక్తి వైద్యం జరిగిన తరవాత, ఏదైనా ఒక ఆపరేషన్ జరిగిన తరవాత కూలీ, నాలీ చేసుకునే పరిస్థితి ఉండదు. ఇంటి దగ్గర మంచం మీద పడుకుంటే తిండి జరగడం కష్టంగా ఉంటుంది. ఆపరేషన్, వైద్యం జరిగిన వ్యక్తి ఆరోగ్యం కుదుటపడే వరకు మంచి ఆరోగ్యకరమైన భోజనం చేయాల్సి వస్తుంది. వైద్యం మాత్రం ఆరోగ్యశ్రీలో గౌరవ ముఖ్యమంత్రి గారి దయవల్ల ఉచితంగా వైద్యం, మందులు అన్ని అందుతాయి. కానీ వైద్యం తదుపరి అతను ఇంటికి వెళ్లిన తరవాత అతను పిల్లలతో పాటు పస్తులు ఉండే పరిస్థితి ఉంటుంది. అతనికి సరైన భోజనం కూడా అందే పరిస్థితి ఉండదు. అటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి కూడా వై.ఎస్.ఆర్. ఆరోగ్య ఆసరా కార్యక్రమం క్రింద ప్రతి రోజు రూ.225/-లు ఆ తరవాత పరిధి రూ.5వేలకు మించకుండా డాక్టర్ల సిఫార్సు మేరకు ఎన్ని నెలలు అవసరమైతే అన్ని నెలలపాటు కూడా ఆరోగ్య ఆసరా కార్యక్రమం క్రింద పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలో అమలుచేయడం జరుగుతోంది. ఈరోజుఎవరైనా వ్యక్తికి వైద్యం జరుగుతున్నప్పుడు, వైద్యం అయిపోయిన తరవాత ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకునే సమయంలో అతనితో పాటు కుటుంబ సభ్యులు పస్తులు ఉండకుండా ఈ విధంగా డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం జరిగింది.

అధ్యక్షా, గత చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించడం ద్వారా కొన్ని వేల, లక్షల మంది ప్రాణాలు పోవడానికి కారణమైతే ఈరోజు మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టిన తరవాత అదే ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని, డా.వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా, పటిష్టం చేయడం ద్వారా ఆ కార్యక్రమానికి సంబంధించి పేద ప్రజలకు చేరువగా తీసుకుపోవడం ద్వారా ఎన్నో వేల, లక్షల పేద కుటుంబాలకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి గారు.

అధ్యక్షా, ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో మార్పులు చేసిన తరవాత మొదటి దశలో పశ్చిమ గోదావరి ఆ తరవాత దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో కూడా ఆరోగ్య శ్రీ కార్యక్రమానికి సంబంధించి మార్పులు, చేర్పులు చేసిన తరవాత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దాదాపుగా ఈ అనతి కాలంలో 2,62,924 మంది లబ్ధిపొందారు. తద్వారా రూ.165.77కోట్లు ప్రభుత్వం ద్వారా ఈ కొద్ది కాలంలోనే ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి సంబంధించి పూర్తిగా ప్రక్షాళన చేసి ఏదైతే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎవరికీ కొరగాకుండా పోయిన ఆ కార్యక్రమానికి సంబంధించి మళ్లీ ఇంత పెద్దయెత్తున మార్పులు, చేర్పులు చేసి పేదవాడి చెంతకు ఆ కార్యక్రమాన్ని తీసుకువెళ్లడం జరుగుతోంది. అంతేకాకుండా పెన్షన్ల

కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడి బాధపడుతోన్న వారికి కూడా ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది.

అధ్యక్షా, ఎంతో మానవత్వం ఉంటే తప్ప ఇటువంటి కార్యక్రమాలను అమలుచేయడం చాలా కష్టం. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా ప్రభుత్వం నెలవారీ భృతి అందించడం జరుగుతోంది. కిమో డయాలసిస్, తలస్సేమియా మేజర్, సికిల్‌సెల్ తీవ్రమైన హిమోఫిలియా వంటి వ్యాధులతో బాధపడుతోన్న వారందరికీ దాదాపుగా రూ.10వేలు ప్రభుత్వపరంగా డాక్టర్ల సిఫార్సు మేరకు ఆర్థిక సహాయం పెన్షన్ల రూపంలో అందించడం జరుగుతోంది. అదే మాదిరిగా ఎలిఫెంటియాసిస్ గ్రేడ్ 4, పక్షవాతంతో బాధపడుతోన్న రోగులకు అంటే వీల్‌చైర్‌లో ఉన్నటువంటి వ్యక్తి లేదా మంచానికే పరిమితమైన వాళ్లకు, తీవ్రమైన కండరాల నొప్పి, ఇబ్బందితో బాధపడుతున్న వారితో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.5 వేలు పెన్షన్ క్రింద ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.3వేలు పెన్షన్ క్రింద ప్రభుత్వం డాక్టర్ల సిఫార్సు మేరకు ఇస్తోంది. ఎంతో మానవత్వం ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. ఎన్నో ప్రభుత్వాలు మారినా కూడా, ఎంతో మంది ముఖ్యమంత్రుల చుట్టు తిరుగుతూ అయ్యా, మేము ఈ పరిస్థితుల్లో జీవిస్తున్నాం, మిగిలిన వాళ్లకు పెన్షన్ ఇస్తున్నట్లే మాకు కూడా ఇవ్వండి, నెలవారీ డబ్బులు వచ్చే విధంగా వ్యాధికారణంగా కష్టపడలేని స్థితిలో మేము ఉన్నాం, మా కుటుంబాలు కష్టాల్లో ఉన్నాయి, మేము కష్టపడే పరిస్థితి కూడా లేదు, మేమున్న అనారోగ్యంవల్ల అని ఎంతో మంది ముందు మొరపెట్టుకున్న ఇటువంటి రోగులకు పెన్షన్లు ఇచ్చే కార్యక్రమాన్ని అమలుచేసే పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదు.

అధ్యక్షా, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోన్న వారందరికీ దాదాపుగా ఇప్పటి వరకు 56,072 మందికి పెన్షన్లు మనం ప్రభుత్వపరంగా ఇస్తే అందుకు ప్రభుత్వం రూ.33.37 కోట్లు నెలవారీ భృతి క్రింద ఇవ్వడం జరిగింది. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం అంటే కేవలం ఈ కార్యక్రమాలు చేయడమే కాదు, చాలా హాస్పిటల్స్‌లో ఎవరైనా అనారోగ్యానికి గురైన వ్యక్తి వైద్యం నిమిత్తం వెళ్లితే ఆ హాస్పిటల్స్‌లో సరైన సమాచారం ఇవ్వకపోవచ్చు, సరైన వివరాలు ఇవ్వకపోవచ్చు, సత్వరమే వైద్య సహాయం అందించలేకపోవచ్చు, హాస్పిటల్‌లో రోగి అడ్మిట్ అయిన తరవాత రోగికి కావల్సిన వైద్య సహాయాన్ని అందించడంలో నిర్లక్ష్యం చేయొచ్చు ఇవన్నీ సత్వరమే పరిష్కరింపబడాలంటే తక్షణమే అక్కడ ఒక హెల్ప్ డెస్క్‌తో పాటు ఆరోగ్య మిత్రలను నియమించడం జరిగింది. ప్రతి ఆసుపత్రిలో, నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో, ప్రతి ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య మిత్ర అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడం జరిగింది. అంతకుముందు కాలంలో కూడా ఆరోగ్య మిత్ర కొరత ఉంటే ఇటీవలి కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మళ్లీ మిగిలిన ఆరోగ్య మిత్రలను ఎక్కడైతే కొరత ఉందో అక్కడ భర్తీ చేయడానికి గానూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగానే రానున్న కొద్ది రోజుల్లోనే పూర్తి స్థాయిలో అన్ని హాస్పిటల్స్‌లో ఆరోగ్య మిత్రలను మనం ఏర్పాటుచేయడం జరుగుతుంది. అదే విధంగా

నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు వైద్యం నిమిత్తం వెళ్లే రోగులకు అన్ని రకాలుగా సలహాలు, సూచనలిస్తూ రోగులకు సహాయకారిగా ఉంటూ మళ్లీ పూర్తి వైద్యం అందిన తరవాత వాళ్లను మళ్లీ పూర్తి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసి ఇంటికి పంపించేవరకు కూడా రోగులకు మార్గదర్శకంగా ఉండేలా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, ప్రధానంగా ఒకటి చెప్పాలి. ఇదే సందర్భంలో ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి, ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి, అందరూ సంతోషంగా ఉన్నారు, ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి సంబంధించిన సేవలను వినియోగించుకోవడం ద్వారా అనారోగ్యం బారీన పడిన రోగులు తిరిగి ఆరోగ్యవంతులుగా, సంతోషంగా ఇంటికి చేరి కుటుంబసభ్యులతో కలిసి జీవిస్తున్నారు. అదే విధంగా కేవలం కొవిడ్‌కు సంబంధించి మాత్రమే మనం సమర్థవంతంగా కరోనా వైరస్‌ను నియంత్రణ చేయగలిగాం, లేకపోతే ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి సంబంధించి మనం ప్రక్షాళన చేయగలిగాం అని సరిపెట్టుకోకుండా నాడు నేడు అనే మహత్తరమైన కార్యక్రమాన్ని, బృహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకుని రాష్ట్ర స్థాయిలో ఏదో నాలుగైదు హాస్పిటల్స్‌ను మనం పేరుకు మాత్రమే స్ట్రెంథన్ చేసినా, లేకపోతే హాస్పిటల్‌కు సంబంధించి బాగుచేసినా, మనం వెళ్లి మొత్తం రాష్ట్రంలో ఉన్న హాస్పిటల్స్‌లో అన్ని వైద్య సౌకర్యాలను మెరుగుపర్చినట్టే అని అనుకోకుండా, లేకపోతే చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఇచ్చినట్టుగా ఉత్తుత్తి జి.వొ.లు ఇచ్చి, ఎన్నికల ముందు జి.వొ.లిచ్చి, నిధులు విడుదల చేయకుండా, ఆ విధంగా ప్రజలను మోసగించే ప్రయత్నం చేయకుండా ఎంతో చిత్తశుద్ధితో, ఎంతో నిజాయితీతో హాస్పిటల్స్‌నందు వైద్య సౌకర్యాలను మా ప్రభుత్వం మెరుగుపర్చడం జరిగింది.

అధ్యక్షా, మనకు ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు కూడా కేవలం 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా ఈరోజు క్రొత్తగా ఒకేసారి, ఇంతకుముందు ఎన్నడూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో లేని విధంగా 16 మెడికల్ కళాశాలలను రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ ఏర్పాటుచేసినటువంటి ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. కేవలం మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాదు, దానికి సంబంధించి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా ఏర్పాటుచేయడం జరుగుతోంది. ఎవరికైనా ఆ ప్రాంతంలో మెడికల్ కాలేజీ పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతంలో ఎవరికైనా సరే ఖరీదైన వైద్యం, మంచి వైద్యం, నాణ్యమైన వైద్యం అందాలంటే ఎక్కడో గుంటూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఒక టీచింగ్ హాస్పిటల్‌ను కూడా పూర్తి స్థాయి ఇక్విప్‌మెంట్స్‌తో,పూర్తి స్థాయి డాక్టర్లతో, సిబ్బందితో అందుబాటులో ఉండేట్టుగా చూడటం జరుగుతోంది. టీచింగ్ హాస్పిటల్‌కు, మెడికల్ కాలేజీకి, నర్సింగ్ కాలేజీకి సంబంధించి దాదాపు ఒక్కోదాని ఏర్పాటుకు రూ.450 నుంచి రూ.500 కోట్ల వరకు ఖర్చు చేయాలనేదే ప్రభుత్వ సంకల్పం. మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటల్స్ స్థాయి నుంచి పి.హెచ్.సి. స్థాయి వరకు కూడా రూ.16 వేల కోట్ల ఖర్చుతో బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈరోజు కేవలం రాష్ట్రంలో ఉన్న వైద్య, ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేయడానికి, పేదవాడికి ఆరోగ్యం అనేది ఒక

హక్కుగా ఇవ్వడానికి ప్రస్తుతం ఒక సంవత్సరంలో దాదాపుగా రూ.16 వేల కోట్లు ఖర్చుపెట్టడమంటే ప్రజల ప్రాణలపట్ల గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఎంత విలువ ఉంది అన్నది మనమందరం అర్థం చేసుకోవాలి. కేవలం మెడికల్ కళాశాలల ఏర్పాటే కాదు, కేవలం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఏర్పాటు చేయడమే కాదు, మనం పేపర్లలో చూశాం, అంతకు ముందు టీవీల్లో మనం చూశాం గిరిజన ప్రజానీకం ఎంతో మంది సరైన సమయంలో సరైన వైద్య చికిత్స అందక, ఎంతో మంది గిరిజనులు కొండలపై నుంచి క్రిందకు కూడా రాలేక ఎంత మంది ప్రాణాలు పోయాయే మనమందరం స్వయంగా చూశాం. అటువంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వైద్యం అంటే కేవలం ధనవంతులకో లేకపోతే పట్టణ, నగర ప్రాంతాల్లోనో ఉండే వాళ్లకు మాత్రమే హక్కుగా ఉండటం కాదు ఎక్కడైతే ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యంత పేదవారిగా గిరిజనులున్నారో వారికి కూడా వైద్యం అన్నది ఒక హక్కుగా ఇవ్వాలన్న ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్తగా ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను రాష్ట్రవ్యాప్తంగా ఉండే ఐదు ఐ.టి.డి.ఏ. (Integrated Tribal Development Agency) ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. స్పెషాలిటీ డాక్టర్ల నియామకం నుంచి అధునాతనమైన వైద్య ఇక్విప్‌మెంట్స్ ఉండేట్టుగా చూడటం జరుగుతోంది. అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను గిరిజన ప్రాంతాల్లోకే తీసుకుపోయి సరైన సమయంలో సరైన వైద్యం అందేలా చూడాలనే ధృఢ సంకల్పంతో గిరిజనుల ప్రాణ రక్షణకు కూడా నేను అండగా ఉన్నాను అని నిలబడినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లోనూ, మారుమూల ప్రాంతాల్లోనూ పి.హెచ్.సి. స్థాయి నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్ వంటి వాటిని అన్ని దశల్లోనూ దాదాపుగా రూ. 16 వేల కోట్లతో ఆధునీకరించడంతో పాటు కొత్త హాస్పిటల్స్ ఎక్కడ అవసరమో అక్కడ నిర్మాణం చేస్తూ రేపు భవిష్యత్తులో ప్రజలందరికీ కూడా కరోనా లాంటి ఇంకో విపత్తు దురదృష్టవశాత్తు మనం ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు కూడా అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉండే విధంగా పటిష్టమైన ప్రణాళికతో, వ్యూహ రచనతో ప్రజారోగ్యానికి ఇంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్తున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఆంధ్రరాష్ట్ర ప్రజలందరి తరఫున నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.20

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following message from the Chairman, Andhra Pradesh Legislative Council. In accordance with Rule - 147 of the Rules of Procedure and conduct of the Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 02nd, 03rd and 4th December, 2020 and transmitted to the Andhra Pradesh Legislative Council for its Consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 04th December 2020 without any amendments.

1. The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2020 (L.A.Bill No.33 of 2020).
2. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020 (L.A. Bill No.27 of 2020).
3. The Andhra Pradesh State Development Corporation Bill, 2020 (L.A. Bill No.28 of 2020).

5. The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 (L.A. Bill No.30 of 2020).

5. The Andhra Pradesh Disha (Special Courts for Specified Offences Against Women and Children) Bill, 2020 (L.A. Bill No.31 of 2020).

6. The Andhra Pradesh Land Titling Bill, 2020 (L.A. Bill No.32 of 2020).

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి(SRI BIYYAPU MADHUSUDHAN REDDY)(శ్రీకాళహస్తి): అధ్యక్షా, ఈ సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు, నన్ను ఈ సభకు సభ్యునిగా తీసుకు వచ్చిన గౌరవ సభానాయకునకు పాదాభివందనాలు. ప్రపంచం కరోనాతో భయపడే సమయం ఇంటి నుండి బయటకు రాలేకపోయాం. పక్కింటి వారిని ఏమైనా సహాయం అడిగేందుకు భయం, తీసుకునేందుకూ భయం. ఆవిధంగా భయపడే సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు చాలా ధైర్యం చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు చాలా ధైర్యం ఇచ్చారు భయపడకండీ ముందుగా మీరు జాగ్రత్తలు తీసుకుని ఇతరులకు సర్వీసు చేయండి ఏమీ కాదు అని చెప్పారు. ఆ ధైర్యంతోనే ప్రజాప్రతినిధులమైన మేమంతా మా ప్రాంత ప్రజానీకానికి సేవ చేసేందుకు ముందుకు వచ్చి సేవ చేశాం. చనిపోయిన వారిలో చాలా మంది కరోనా వలనే కాక భయంతో కూడా కొంతమంది చనిపోయారు. ధైర్యమే కాదు మనం కరోనాతో సహజీవనం చేయవలసి వస్తుంది అని ముందుగానే చెప్పారు. ఆ మాటలను కొన్ని రకాల మీడియాలు సహజీవనం చేయడానికి కరోనా అన్నది మహిళనా, పురుషుడా అంటూ హేళన కూడా చేశాయి. కానీ అన్నట్లుగానే చేయక తప్పలేదు, చేశాం. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలనే ప్రపంచ ఆరోగ్య సంస్థ, వ్లాదిమిర్ పుతిన్, డొనాల్డ్ ట్రంప్, ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణ మూర్తి గారు కూడా తెలియజేయడం జరిగింది. మన రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ

కనుక గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకు రాకుండా ఉండి ఉంటే రాష్ట్ర ప్రజానీకం చాలాచాలా ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రభుత్వం, దాతలు చేస్తున్న సహాయాన్ని దాతలతోపాటు ప్రభుత్వ సేవకుడుగా తమ ప్రాణాలను సైతం లెక్కపెట్టకుండా ఆ సహాయాన్ని ఇంటి గుమ్మం వద్దకు చేరవేశారు. కరోనా కాలంలో 16 సార్లు నిత్యావసర సరకులు ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ప్రజాప్రతినిధులుగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలు మేరకు మా ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేస్తున్న మమ్మల్ని గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉన్మాది అన్నారు. అంతే కాదు మధును అరెస్ట్ చేయాలి ఏ ప్రజా ప్రతినిధులపై అయితే కేసులు ఉన్నాయో వారిని అరెస్ట్ చేయాలి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు, స్థానిక ప్రజలకు సర్వీసు చేసేందుకు ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధి ఒక ఉన్మాది అయితే స్థానికేతర ప్రాంతం హైదరాబాద్, పొరుగు రాష్ట్రంలో కూర్చుని స్థానికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాసేవకులను ఉన్మాది అంటే వారిని ఏమనుకోవాలి, జూమ్ బాబా గారి మాటలను ఏమని అర్థం చేసుకోవాలి అధ్యక్షా? కరోనా కాలంలో వచ్చిన రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలకు పౌష్టికాహారం అందించాలని ఇంటింటికి చికెన్, గుడ్లు వస్త్రాలు సరఫరా చేశాం. ఆ సమయంలో వారి ప్రసార మాధ్యమాలు ప్రత్యేకించి నన్ను బీబీసి వరకు తీసుకువెళ్లి చూపించారు. అయితే చంద్రబాబు నాయుడు గారు పెద్ద వయస్కులు సుమారు 75 సంవత్సరాలు ఉండొచ్చు. ఆయనకు కరోనా వస్తుందేమోనని భయపడ్డారు, భయమనేది సహజమే. కానీ వారి కుమారుడికి ప్రజా సేవ చేయడానికి ఎందుకు భయం? వారు చిన్న వయస్కులే కదా! గున్న ఏనుగు ఉన్నట్లుగా ఉన్నారు. వారు ముందుకు వచ్చి ఇక్కడ ప్రజలకు సేవ చేయవచ్చు కదా? గతంలో ఆయన రాష్ట్రం నుండి మంత్రి పదవి కూడా పొందారు, మూడు శాఖలకు మంత్రిగా పనిచేశారు. అటువంటి వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావచ్చు కదా! సర్వీసు చేయాలి అంటే చేయాలన్న మనస్సు ఉండాలి. మంచి మనస్సు ఉన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో కరోనా టెస్టింగ్ కిట్స్ దొరకని సందర్భంలో పోటీపడి ఇతర దేశాల నుండి కిట్స్ తెప్పించారు. ఎవరూ ఇంతటి రిస్క్ తీసుకోలేదు. అది చేయాలన్న మనస్సు అంటే అలా ఉండాలి కానీ చేసే వారిని నింధించకూడదు. (సభలో చప్పట్లు) అందుకు మనందరం గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాలి. మన పొరుగు రాష్ట్రం కర్ణాటకతో నాకు అటాచ్‌మెంట్ ఉంది. కరోనా సమయంలో 104,108 వాహనాలు వరుసగా ఉండి ఆపదలో ఉన్న వారికి సేవకు సిద్ధంగా ఉండటాన్ని గమనించాను. కరోనా కాలంలో కొన్నిచోట్ల డబ్బులు ఇవ్వడం కూడా చూశాం. రాష్ట్రం అప్పులపాలు చేసి పోయారు గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగుగా లేకపోయినప్పటికీ కూడా ముఖ్యమంత్రి గారు కష్టకాలంలోనూ ప్రజలకు ఈ విధమైన సేవలు ఎలా చేయగలుగుతున్నారు అంటూ ఆశ్చర్యపోయింది కర్ణాటక ప్రభుత్వం. కర్ణాటక ప్రభుత్వం కూడా మన సర్వీసును ఆదర్శంగా తీసుకుని పనిచేశారు. ఎందుకంటే మన ముఖ్యమంత్రి గారు గ్రీన్ జోన్, రెడ్ జోన్ అంటుంటే అర్థం కాక మేము ఆశ్చర్య పోయాము. దానిని కూడా హేళనగా మాట్లాడుకున్నారు. చివరకు మన దేశ ప్రధానమంత్రి కూడా

పరిశ్రమలు మూత పడకుండా జోస్సెపెట్టి ముందుకు తీసుకుపోయారు. కరోనా కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీకాళహస్తి, తిరుపతిలలో చాలామందికి ఉచిత భోజన సౌకర్యం కల్పించింది. అందుకు తితిదే ఛైర్మన్, గారికి అదనపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి గారికి ఈసభ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మాజీ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రజలు కరోనా కష్ట కాలంలో ఉన్న సమయంలో సర్వీసు చేయకపోగా చేసే వారిని హేళనగా మాట్లాడారు. హెరిటేజ్ సంస్థను కలిగిన ఆయన కనీసం నాలుగు మజ్జిగ ప్యాకెట్స్ కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో ఎంతోమంది వలస కూలీలు కరోనా భయంతో సొంత ఊళ్లకు వెళ్లేందుకు రైళ్లు, బస్సులు లేక బాటసారులుగా మారి మీదుగా గుండా ప్రయాణం చేశారు అటువంటి వారికైన నాలుగు మజ్జిగ ప్యాకెట్స్ ఇవ్వలేదు. కష్ట కాలంలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కిలో కందిపప్పు కూడా ఇవ్వలేదు. రహదారుల వెంట ప్రయాణిస్తున్న బాటసారులు మన రాష్ట్రానికి, ప్రాంతానికి చెందిన వారు కానప్పటికీ వారికి భోజనం పెట్టి సొంత ఊళ్లకు ప్రత్యేక బస్సులు పెట్టి వారిని చేరవేయడాన్ని అందరూ మెచ్చుకున్నారు. కానీ 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే మన ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ప్రజానీకాన్ని గాలికి వదిలివేశారు. ఎటువంటి సహాయం చేయలేదు.

సా.4.30

ఆ కష్టకాలంలో జగనన్న చేదోడు, జగనన్న వాహన మిత్ర, ఒక్కో టైలర్‌కు రూ.10,000లు, 108 వాహనాలు ఇవన్నీ కూడా పేదలకు ఇవ్వడం వలన పేదలందరూ ఎంత ఆనందపడ్డారంటే ఆ సమయంలో ప్రతి పేదవాడి ఇంటిలో జగనన్న దేవుడిలాగా నిలిచాడు. కరోనా సమయంలో ఇంత భారీ ఎత్తున జగన్మోహన్‌రెడ్డిగారు చేశారు.

అధ్యక్షా, జగనన్న, అమ్మఒడి ద్వారా మామయ్య అయ్యాడు, రైతు భరోసా ద్వారా ఇంటికి పెద్ద కొడుకు అయ్యాడు, పింఛను ద్వారా మనవడు అయ్యాడు, చేయూత ద్వారా అన్నయ్య అయ్యాడు, కరోనా ద్వారా డా. జగన్మోహన్‌రెడ్డి అయ్యాడు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మమ్మల్ని అందర్నీ అరెస్ట్ చేసి సిబిఐకి ఇవ్వాలని చంద్రబాబునాయుడుగారు అంటున్నారు. మమ్మల్నందర్నీ సిబిఐకి ఇచ్చి మావల్లే కరోనా పెరిగిందని ఎంక్వైయిరీ చేయాలట. మేము ఏమైనా చైనాకు వెళ్లి బొమ్మలు తెచ్చామా కరోనా వచ్చింది అనడానికి.

(సభలో నవ్వులు)

అయన మమ్మల్ని సిబిఐకి ఇవ్వండి అన్నారు. ఆయన మాత్రం మహానాడుకు ర్యాలీగా పూలు జల్లుకుంటూ వచ్చాడు. ఆయన మీద కేసు పెట్టారు. ఆయన మీద కేసు పెట్టగానే నేను కూడా

అనుకున్నాను, మనకు ఇంకేం సమస్య ఉండదు అని. ఎందుకని అంటే ఆయన మీద కేసు పెడితే ఆయన కేసును కొట్టేస్తారని నాకు తెలుసు. ఆయన కేసును కొట్టేశారు, తరవాత మా కేసును కూడా కొట్టేశారు. లేకపోతే మామీద ఉన్న కేసు అట్లాగే కంటిన్యూ అయిపోయేది.

(సభలో నవ్వులు)

చంద్రబాబునాయుడుగారు దేని వెనుకాల నడవకపోయినా కేసుల వెనుకాల ఆయన ఉంటే కచ్చితంగా ఆయన కేసులు కొట్టేస్తారు. ఈమధ్య ఒకతను సైకిల్ యాత్ర చేయాలనుకుంటున్నాడట. ఇండియాలో ఆ కంపెనీ సైకిల్ దొరకడం లేదు. ఫారిన్ నుంచి పెద్ద పెద్ద సీట్లు... ఎందుకంటే ఆయన యాత్రలు చేయాలంటే ఫ్లైట్లలో తయారుచేసినట్లుగా ఆయనకు సీట్లు తయారుచేయాలి. ఆయన యాత్రలు చేయాలనుకుంటున్నాడు. కరోనా మహమ్మారి ఉండడం వలన వారికి ఎవరూ సహాయం చేయలేదు. మనలో చాలామందికి కరోనా వచ్చింది, అందరం ధైర్యంగా ఎదుర్కొంటున్నాం, ప్రస్తుతం కరోనా కూడా తగ్గింది. ఈరోజు గ్రామ వాలంటీర్లకు, పోలీసు శాఖకు, ఆరోగ్య శాఖకు, రెవెన్యూ శాఖకు, మున్సిపల్ శాఖకు, డాక్టర్లకు ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం తరఫున, ఈ అసెంబ్లీ తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

నిన్న చంద్రబాబునాయుడుగారు ప్రెస్‌మీట్ పెడుతూ రాష్ట్రంలో ఇలా జరుగుతోంది అలా జరుగుతోందని చెప్పి హైదరాబాదుకు వెళ్లిపోతాడు అనుకున్నాను. ఎందుకంటే సెకెండ్ వేవ్ వస్తుంది ఇక ఇక్కడ ఉండడు. ఇక్కడి నుంచి తెల్లారో, రేపు సాయంత్రమో ప్యాకప్ అయిపోయి హైదారాబాదుకు వెళ్లిపోతాడు.

మన ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు జిల్లా, ఏర్పేడు మండలం, గుడిమల్లం గ్రామం అక్షరాస్యతలో చివరి స్థానంలో ఉంది. అంటే ఏ స్థితిలో ఉందో చూడండి. కుప్పంకు ఇంతవరకూ రోడ్లు లేవు, నీటి సౌకర్యం లేదు, ఇటీవలే 10,000 కుళాయిలు మన ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు ఇటీవలే రూ.9కోట్లు పైచిలుకు విడుదల చేశారు. జగనన్న అయితే చిత్తూరు జిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాలకన్నా కుప్పం నియోజకవర్గానికే ఎక్కువ నిధులు విడుదల చేశారు. కాబట్టి అభివృద్ధి అంటే జగనన్న వల్లే అవుతుంది.

ఇప్పుడు గౌరవ సభ్యులంతా హెరిటేజ్ గురించి మాట్లాడారు. హెరిటేజ్, సంగం డైరీలు ఎలా ఉన్నాయంటే మన దేశానికి మొదట పెప్సీ, కోకోకోలా వచ్చాయో ఆ తరవాత ఉన్న చిన్న చిన్న కంపెనీలన్నీ కూడా మూతపడ్డాయి. అన్ని కంపెనీలను అవి కొనుక్కోవడమో, లేక కొన్ని మూతపడటమో జరిగింది. ఆ మాదిరిగా ఈరోజు హెరిటేజ్, సంగం డెయిరీలు మన పాల వ్యవస్థలన్నింటినీ క్లోజ్ చేయించేశారు. ఇప్పుడు జగనన్న వచ్చిన తరవాత పేదవాడు కచ్చితంగా కోటీశ్వరుడు అవుతాడు.

హెరిటేజ్‌లో కూడా కరోనా వచ్చింది. హెరిటేజ్‌లో ఆ సమయంలో 30మందికి కరోనా వస్తే మూయలేదు. పాలప్యాకెట్లు అన్నీ కూడా ఇంటికి వెళ్తాయి. హెరిటేజ్ ఓపెన్ చేసి వ్యాపారం చేశారు. కరోనా గురించి ఇవన్నీ అడుగుతారని తప్పించుకుని ఆయన ఈరోజు వెళ్లిపోవడం, తెల్లారి లేస్తే ఇక్కడికి వచ్చి సమాధానం చెప్పలేక స్పీకర్‌గారి దగ్గరకు వచ్చి రచ్చ చేసి వెళ్లిపోవడం, బయటకి వెళ్లి అరుచుకోవడం, తినటం, వెళ్లిపోవటం, ప్రజల సమస్యల గురించి వాళ్లకు పట్టింపు లేదు. కాబట్టి కరోనా చంద్రబాబునాయుడిని ఏమీ చేయదు. ఎందుకు ఏమి చేయదూ అంటే ఎక్కడ వెనకాల నుంచి పొడిచేస్తాడేమోనని కరోనా కూడా భయపడుతుంది

(సభలో నవ్వులు)

ఎన్.టి. రామారావుగారిని ఎలా పొడిచాడో, అట్లా కరోనా కూడా భయపడి వెళ్లిపోతుంది. ఈ అవకాశం ఇచ్చిన సభాపతికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అప్పులు చేసి వెళ్లిపోయిన చంద్రబాబునాయుడుగారు, రాష్ట్రం ఈరోజు ఎన్నో కష్టాల్లో ఉన్నా జగనన్న ధైర్యంతో ఇన్ని కార్యక్రమాలు, ఒకటి, రెండు కాదు. జగనన్న ప్రతి ఇంటిలో ఒక బ్యాంకు, మనకు ఏటిఎం ఎట్లా ఉంటుందో జగనన్న ఈరోజు ప్రతి ఇంటిలో ప్రతి మహిళ బ్యాంకుల్లా సంతోషంగా ఉన్నారు. మరొక్కసారి జగనన్నకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జై జగనన్న.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి నమస్కారాలను తెలియజేసుకుంటున్నాను. ఈ కరోనా విపత్తు కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని వ్యవస్థలు కూడా స్తంభించిపోయి దాదాపు 95శాతం మంది ఇళ్లకే పరిమితమైన సందర్భాలు మనం చూశాము. ఇలాంటి కొవిడ్-19ను సమర్థవంతంగా ఎదుర్కొనే దాంట్లో మన ప్రభుత్వం చాలా ముందుంది. అధ్యక్షా, ఒక్క టెస్టింగ్ ల్యాబ్ లేని పరిస్థితి నుంచి దాదాపు 150 టెస్టింగ్ ల్యాబ్‌లు, అదేవిధంగా 14 Virology Labs, నాలుగు ప్రైవేటు ల్యాబ్‌లు, 90 ట్రూనాట్ ల్యాబ్‌లు, ఆరు సిబినాట్ ల్యాబ్‌లు, ఐదు న్యాకో ల్యాబ్‌లు. అలాగే విఆర్‌డిఎల్ ల్యాబ్‌లు ఇవన్నీ కూడా అతి తక్కువ కాలంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు శ్రద్ధ తీసుకుని గట్టి సంకల్పంతో, మానవతా దృక్పథంతో ఈ రాష్ట్రంలో కొవిడ్‌ను ఎదుర్కోవడం మనం చూశాము. ఈరోజు మనం ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ఈ సమావేశాలకు వచ్చాము. ఎందుకంటే మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ఎదుర్కొన్న సంఘటనలు, ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం, ఈ దేశంలో ఏ ప్రభుత్వం కూడా చేయని జాగ్రత్తలు మన ప్రభుత్వం తీసుకుంది. అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో దాదాపు రోజుకు 70,000 నుంచి 80,000మందికి కొవిడ్ టెస్టులు చేస్తున్నారు. దీంట్లో నిన్నటి వరకు అంటే డిసెంబరు 3వ తేదీవరకు 1,02,29,745మందికి కొవిడ్ టెస్టులు చేయగా 8,69,181మందికి పాజిటివ్ కేసులు వచ్చాయి. వారిలో 8,55,000మందికి పైగా రికవరీ అయి ఇంటికి వెళ్లడం జరిగింది. అంటే యాక్టివ్ పాజిటివ్ కేసులు ఈరోజుకు కేవలం

6,700మాత్రమే. ఇవాళ పేపర్‌లో మీరు చూసి ఉంటారు. అమెరికాలో సెకెండ్ వేవ్ స్టార్ట్ అయింది. అమెరికాలో కేవలం 33కోట్ల జనాభా ఉన్నారు. 2,80,000మంది చనిపోయారు. అదే భారతదేశంలో 130కోట్ల మందికి 1,40,000మంది చనిపోయారు, మన రాష్ట్రంలో ఏడు వేల మంది చనిపోయారు. అంటే చనిపోయిన 7,000మందిలో 60నుంచి 70 వయసుగల వారికి ఆస్తమా, Bronchitis వ్యాధి ఉండటం వలన ఎక్కువగా చనిపోవడం జరిగింది. అదేవిధంగా దేశంలో రికవరీ రేటు 1.46శాతం ఉంటే, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 0.81శాతం ఉంది. అదేవిధంగా ప్రతి పది లక్షల మందికి మన రాష్ట్రంలో 1,87,587మందికి టెస్టింగ్ చేయడం జరుగుతోంది, కానీ దేశంలో అయితే 1,00,587మందికి మాత్రమే టెస్టింగ్ చేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలో 87,000మందికి అత్యధికంగా టెస్టులు చేస్తున్నారు. అంటే మన రాష్ట్రంలో కొవిడ్‌ను ఏవిధంగా ఎదుర్కొంటున్నామనేది. వాలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థలు ఇంత పటిష్టంగా ఉండడం వల్ల మనం సమర్థవంతంగా కొవిడ్‌ను ఎదుర్కోగలిగాం. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్ వ్యవస్థ ద్వారా, సచివాలయ వ్యవస్థ ద్వారా, ఆశా వర్కర్లు, పిహెచ్‌సీ స్టాఫ్, గవర్న్‌మెంట్ డాక్టర్లు, రెవెన్యూ, పోలీస్ స్టాఫ్, మునిసిపల్ శానిటరీ వర్కర్స్ వీళ్లందరి సమష్టి కృషి వల్లే ఈరోజు మనం కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం. ఎందుకంటే ఇంతటి వ్యవస్థలను పూర్తిగా ఏర్పరచి, వీళ్లందరితో కోఆర్డినేట్ చేసుకుంటూ ప్రతిరోజు సాయంత్రం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు రెవ్యూ చేసుకుంటూ, ఎక్కడా కూడా వెనుకాడకుండా, ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు... ప్రభుత్వ ఆసుపత్రులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసేసింది. చాలాచోట్ల సరైన సదుపాయాలు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యాన్లు సరిగా ఉండేవి కావు, అక్కడ శుభ్రత సరిగా ఉండేది కాదు, ఎక్విప్‌మెంట్ కూడా సరిగా ఉండేది కాదు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు నాడు-నేడు కింద పిహెచ్‌సీలను, ప్రభుత్వ ఆసుపత్రులను రిపేర్లు చేయిస్తున్నారు. కొవిడ్ సమయంలో ఏ ప్రైవేటు హాస్పిటల్‌లోనూ ఒక్క పేషెంట్‌ని కూడా చేర్చుకోలేదు.

సా.4.40

కానీ అన్ని జిల్లాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్ అన్నీ కూడా పేషంట్లందరినీ తీసుకోవడం, వారికి మనోధైర్యం ఇవ్వడం, వారికి ఎంతవరకు సేవ చేయాలో అంతవరకు చేసి మన రాష్ట్రం బ్రహ్మాండంగా కొవిడ్‌ను ఎదుర్కొంది. కొవిడ్‌ను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ బ్రహ్మాండంగా క్యాష్ చేసుకుంటున్నాయి. ఆనాడు కనీస సౌకర్యాలు లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 37000 beds, 5000 ICU beds అందించి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసింది. కోవిడ్ వల్ల ప్రపంచం మొత్తం స్తంభించి, ఎవరికీ వ్యాపారాలు, పనులు లేవు, చిన్న చిన్న కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఇంటింటికి వాలంటీర్లను పంపించి రేషన్‌ను అందించడమే కాకుండా కుటుంబానికి రూ.1,000లు అందించి, ఎంతోకొంత ఆర్థిక సహాయం ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారంటే, నిజంగా మనసు ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు.

ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, ఇలాంటి విపత్తు సమయంలో ప్రతి ఇంటికి రూ.1,000/-లు ఇచ్చారు. కోటి నలబై ఆరు లక్షల కుటుంబాల వద్దకు వెళ్ళి వాలంటీర్లు, ఆశా వర్కర్స్ వెళ్ళి ఆరోగ్య విషయాలు కనుక్కోవడం, ఏవైనా మందులు కావాలో, tracking, test, cleaning చేయడం జాగ్రత్తలు తీసుకొని రాష్ట్రంలో ప్రతి ఇంటికి సర్వే చేయించారు.

In District Head Quarter, one Command Control Room ఏర్పాటుచేసి 24 గంటలు పనిచేసేవిధంగా, ఎక్కడైతే పాజిటివ్ కేసులు నమోదయ్యాయో ఈ కంట్రోల్ రూం ద్వారా ఆసుపత్రులకు పంపడం చేశారు. గుంటూరు జిల్లాలో చాలా హాస్పిటల్స్‌ల్లో చేర్పి చికిత్స ఇవ్వడం నేను చూశాను. కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాం.

కొవిడ్ సమయంలో చాలామంది ఎమ్మెల్యేలు సేవా దృక్పథంతో బయటకి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందరితో తిరిగితే మాకు కూడా కొవిడ్ వచ్చింది. మాకు కొవిడ్ వచ్చినపుడు మేము మనోధైర్యంతో చెప్పాం, ఈ వ్యాధిని మనం ఎదుర్కోవచ్చు, భయపడాల్సింది ఏమీ లేదు, మనోధైర్యంగా ఉంటే ఏమీ కాదు అని చెప్పాం. దాన్ని కూడా ప్రతిపక్ష నాయకుడు ఏవిధంగా మాట్లాడారో మనం చూశాం. దాన్ని ఏదోవిధంగా రాజకీయం చేయాలని చంద్రబాబు నాయుడు గారు చేశారు. ముఖ్యమంత్రి గారు అన్న ఏదో ఒక మాట సహజీవనం చేయాలని అన్న మాటను వెటకారంగా తీసుకొని ఎన్నో విధాలుగా మాట్లాడారు. ఈరోజుకు కూడా చంద్రబాబు నాయుడు గారు మాస్క్ పెట్టి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాడంటే సహజీవనం చేస్తున్నాడనేదే కదా! ఆయన కొవిడ్‌తో సహజీవనం చేస్తున్నాడు. కానీ ఆరోజు ఏవిధంగా వెటకారం చేశారు, ఈరోజు ఏమి చేస్తున్నాడో గమనించాలి.

హైదరాబాదులో కూర్చొని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలతో, నాయకులతో మాట్లాడుతాడు. ఎక్కడైనా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు సేవా కార్యక్రమాల్లో చాలా అరుదుగా పాల్గొన్నారు, ఒక్కరు ఇద్దరు తప్ప. ఎక్కువ మంది ఎమ్మెల్యేలకు కొవిడ్ వస్తే ఎమ్మెల్యేల వల్ల వ్యాప్తి చెందుతుందని మాట్లాడిన వ్యక్తి, తెలుగుదేశం పార్టీకు చెందిన ఒక్క ఎమ్మెల్యేకైనా కొవిడ్ వచ్చిందా అని అడుగుతున్నాను. ఒక్కరికైనా రాలేదు. వారు ఎక్కడా తిరగలేదు కాబట్టి రాలేదు. వాళ్లు భయపడి ఇళ్లలో కూర్చున్నారు. అంటే వారిని తిరగమనో, కొవిడ్ తెచ్చుకోమనో కాదు. మాట్లాడేముందు కనీసం ఆలోచించడం లేదు. ప్రభుత్వం సేవ చేస్తుంది, ఇలాంటి విషయాల్లో మనం రాజకీయం చేయకూడదు. అందరికీ మనో ధైర్యం ఇవ్వాలి, ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో ఆయనకు మానసిక వ్యాధి ఉన్నట్లుంది. ఎప్పుడూ negative thinking, ప్రభుత్వంపై ఎప్పుడు కూడా positive thinking చేయలేడు. Negative thinking చేస్తాడు కాబట్టి ఏదైనా ఆయనకు తప్పుగా అర్థం అవుతుంది. దురుద్దేశంతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన చేయలేని పనులు ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నారు. అందుకే వారు ఓర్చుకోలేకపోతున్నారు. ఎన్ని కార్యక్రమాలు తీసుకున్నా కూడా, 17 నెలల్లో చేపట్టిన కార్యక్రమాలు చంద్రబాబునాయుడు గారు

ఏరోజు కూడా చేయలేకపోయాడు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలను ఏవిధంగా ఆదుకోవాలి, రాష్ట్రంలో 80% Below Poverty Line(BPL) లో ఉన్న కుటుంబాలను ఎలా ఆదుకోవాలో గత ప్రభుత్వ హయాంలో ఆలోచన చేయలేదు, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నారు.

కొవిడ్‌ను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురావడం, ఈరోజు దేశంలో ఎక్కడ కూడా కొవిడ్‌ను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురాలేకపోయారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కొవిడ్‌ను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకొని ప్రజలకు భారం కారాదని, సామాన్య ప్రజలు, పేదలు, ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని, కరోనా పేషంట్లను ఆసుపత్రుల్లో చేర్చిన తరవాత కూడా, వ్యాధి తగ్గి ఇంటికి వెళ్లేటప్పుడు రూ.2,000/-లు మందుల కోసం ఇచ్చారు. కొవిడ్ వల్ల ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు రూ.15,000 ఇవ్వడం మనం చూశాం. ప్రజల కోసం ఇన్ని కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వానా ఈ ప్రభుత్వం చేస్తుంది.

గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసింది. 104, 108 వాహనాలకు మైనర్ రిపేర్లను చేయించకుండా ఆరోగ్యశ్రీ వాహనాలను నిర్వీర్యం చేసి, హాస్పిటల్స్‌కు పేమెంట్స్ ఇవ్వకుండా ప్రజలకు ఇబ్బందులు కల్గించే వైనం మనం చూశాం. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తరవాత కొవిడ్ సమయంలో 104, 108 వాహనాలు జూలై నెలలో 1,008 వాహనాలు ఇచ్చి, ఎన్నో వందలాది ప్రాణాల్ని కాపాడిన వైనం మనం చూశాం.

గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ కింద 1400 సేవలు ఉంటే ఈరోజు 2439 సేవలు పెట్టి మరింతగా విస్తృతపరిచి వైద్య ఖర్చు రూ.1,000/-లు దాటితే ఆరోగ్యశ్రీ కిందకు తీసుకొచ్చే విధానాన్ని తీసుకొచ్చారు. సంవత్సరానికి రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకొచ్చారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్యశ్రీ కిందకు వచ్చారు. రాష్ట్రంలో దాదాపు 80శాతం ప్రజలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చారు. ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పడానికి ఇంతకంటే వేరేది లేదు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తృత పరిచి 1032 YSR village clinics, 500 urban clinics నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 1147 Primary Health Centres, 52 Area Hospitals, 191 Community Health Centres రూపురేఖలు మారుస్తూ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నారు. వీటి ముఖ్య ఉద్దేశం, వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు జిల్లాకు ఒకటి ఉండేది. రాష్ట్రంలో 12 జనరల్ హాస్పిటల్స్‌తోపాటు ఇంకా 16, దాదాపు 28 జనరల్ హాస్పిటల్స్, పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకటి కేటాయిస్తూ శంకుస్థాపనలు చేస్తున్నారు. దీని

ద్వారా ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా ఆదుకోడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఈ కరోనా సమయంలో మేము ధైర్యంగా తిరగగలుగుతున్నామంటే మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొవిడ్‌ను ఎదుర్కొంది కనుక గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

మన రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రధానమంత్రి మోదీ గారు కూడా మన ముఖ్యమంత్రి గారిని మెచ్చుకోవడం మనం చూశాం. దేశంలో కోటికిపైగా కొవిడ్ టెస్టులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసింది. మిగతా రెండు మూడు రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రం కూడా ఉంది. కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్-ఈ నాలుగు రాష్ట్రాలు కోటికిపైగా కొవిడ్ పరీక్షలు నిర్వహించాయి. ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రం మిగతా రాష్ట్రాల కన్నా చాలా ముందుంది. ప్రజా ఆరోగ్యంపై తగిన శ్రద్ధ, తగిన సంకల్పం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కొవిడ్‌కు మాస్కే కవచం కాబట్టి 16కోట్ల మాస్కులు అంటే ప్రతి మనిషికి మూడు మాస్కులు ఇచ్చేవిధంగా ఇంటింటికి వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందిస్తూ, కొవిడ్ నియంత్రణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు Covid Second wave వచ్చేవిధంగా ఉంది కనుక పటిష్టమైన చర్యల్లో భాగంగా Command Control Room ద్వారా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌ల్లో కొవిడ్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.50

శ్రీ కాసు మహేష్‌రెడ్డి(SRI KASU MAHESH REDDY)(గురజాల): అధ్యక్షా, కరోనా మహమ్మారి మూలాన ఈరోజు యావత్ ప్రపంచం, అత్యంత అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, యుకె వంటి దేశాలు కూడా అతలాకుతలం అవుతున్నాయి. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొని మనందరి ప్రాణాలు కాపాడి ఈరోజు ఈ సభను నిర్వహించటానికి ముఖ్య కారణమైన ముఖ్యమంత్రిగారికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారికి, పోలీసు, రెవెన్యూ, మెడికల్ సిబ్బందికి, ఇతర ప్రభుత్వ అధికారులందరికీ ప్రభుత్వం తరఫున మనందరం కూడా కృతజ్ఞతలు తెలియజేయాలి.

ఆరోగ్యశ్రీ పథకం ఒక బ్రహ్మాండమైన పథకం. ఇది మరో జన్మను ఇచ్చే పథకం. ఆస్తులు అమ్ముకునే అవసరం లేకుండా నిరుపేదలు, నిస్సహాయులు కూడా ప్రభుత్వ ఖర్చుతో వైద్యం చేయించుకునే ఈ పథకం. ఈ మాట అన్నది స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్

రెడ్డిగారే. ఆయనకు ఈ ఆరోగ్యశ్రీ పథకం పట్ల చిత్తశుద్ధి ఏంటి, దీనిని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, మొత్తం ఈ రాష్ట్ర ప్రజలకు ఇంకా ఏవిధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించాలనేది దీన్ని బట్టే అర్థమవుతుంది. ఈరోజున మీరు చూస్తే ఈ సమాజంలో డబ్బున్న వాళ్లు ఐదు శాతం అయితే మిగతా 95శాతం ప్రజలు నిరుపేదలు, మధ్యతరగతి వాళ్లు. వాళ్ల కల ఏంటి అంటే సొంత ఇల్లు, పిల్లల చదువు, ఆరోగ్య రీత్యా ఏమైనా ఇబ్బంది వస్తే బ్రహ్మాండమైన ఆసుపత్రుల్లో వైద్యం అందించుకోవాలి. కానీ 15, 20 సంవత్సరాలు వెనక్కి చూసుకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఏంటి, మారుమూల గ్రామంలో ఉన్న నిరుపేదలు కావచ్చు, ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదులో నివసించే మధ్యతరగతి ప్రజలు అయినా సరే ఒక హాస్పిటల్‌కు వెళితే కాలు నొప్పి, చెవి నొప్పి, తల నొప్పి అని హాస్పిటల్‌కు వెళ్లి వైద్యం చేయించుకున్న తరవాత పెద్దాసుపత్రుల బిల్లు చూస్తే గుండె నొప్పి వచ్చే పరిస్థితి ఉండేది. ఆ విధంగా బిల్లులు వచ్చేవి. మా ప్రాణాలు దేవుడే రక్షిస్తాడని నిస్సహాయ స్థితితో, పాపం మా బ్రతుకులు ఇక ఇంతేలే అని వదులుకునే పరిస్థితి ఉండేది. కానీ ఆరోజు పులివెందులలో ఒక రూపాయికే డాక్టరు వైద్యం చేసిన మహానేత డాక్టర్ రాజశేఖరరెడ్డిగారు. 1978లో ఎమ్మెల్యే అయ్యారు, 2004లో ముఖ్యమంత్రి అయ్యారు, 2007లో యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 95శాతం ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందించి మహా నాయకుడు అయ్యాడు, మహనీయుడు అయ్యాడు రాజశేఖరరెడ్డిగారు. దురదృష్టకరం ఈరోజు ఆయన మన మధ్య లేకపోవచ్చు, దూరంగా వెళ్లిపోయి ఉండొచ్చు. కానీ, ఈరోజు వరకూ కూడా ఇక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అక్కడ తెలంగాణ రాష్ట్రంలో పేదవారికి ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయంటే దానికి కారణం డా.రాజశేఖరరెడ్డిగారే అని మనందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

2014లో దురదృష్టం ఏమంటే ఈ రాష్ట్రం విడిపోయి రెండు రాష్ట్రాలుగా ఏర్పడింది. ఆ రోజున మనకు ఇంకా హైదరాబాదు నగరం ఉమ్మడి రాజధానిగా పది సంవత్సరాలు ఉంది. హైదరాబాదు నగరం అంటే కేవలం ఒక్క సెక్రటేరియేట్, అసెంబ్లీనే కాదు. వైద్య సదుపాయాలు, బ్రహ్మాండమైన హాస్పిటల్స్, కాలేజీలు, ఇతర జనాభా. పది సంవత్సరాలు అక్కడ ఉండేందుకు అవకాశం ఉన్నా, హుటాహుటిన ఓటుకు నోటు కేసు విషయమై వెంటనే చంద్రబాబునాయుడుగారు విజయవాడకు రావడం జరిగింది. కానీ ఎందుకో తెలియదు, ఆరోగ్యశ్రీ పథకాన్ని బహుశా ఆయన పెట్టలేదన్న ఉద్దేశంతో అక్కడున్న హాస్పిటల్స్ అన్నీ తీసేసి, నిరుపేదలు హైదరాబాదు, ఇతర నగరాలకు వెళ్లి వైద్య సదుపాయాలు పొందే అవసరం లేకుండా వాళ్లను ఆరోజు నిస్సహాయుల్ని చేసింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం. కానీ, విచిత్రం ఏమంటే ఇదే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సామాన్య పరీక్షలు కూడా హైదరాబాదుకు వెళ్లి చేయించుకున్నారు. సరే, ఆయనకు డబ్బు ఉండొచ్చు, హైదరాబాదుకు వెళ్లొచ్చు, అమెరికాకు వెళ్లొచ్చు అది ఆయన విచక్షణకే వదిలేద్దాం. కానీ పేదవాళ్లు ఏమి తప్పు చేశారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనకూ డాక్టర్లు ఉన్నారు, హాస్పిటల్స్ ఉన్నాయి, ప్రభుత్వ వ్యవస్థ ఉంది.

మన రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోన్న రాష్ట్రం. ఇంకో 10, 15 సంవత్సరాలు మన కాళ్ల మీద మనం నిలబడేవరకు హైదరాబాదులో కూడా ఆరోగ్యశ్రీని కొనసాగించినట్లయితే గడచిన ఐదు సంవత్సరాల్లో ఇంకా మెరుగైన వైద్యసేవలు పొందేవాళ్లం. 18నెలల క్రితం ఎటువంటి పరిస్థితి ఉంది, ఇప్పుడు ఎటువంటి పరిస్థితి ఉందో మనం ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలి. అదే రాజశేఖరరెడ్డిగారి తనయుడు జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను ప్రక్షాళన చేసుకుంటూ ఒక బ్రహ్మాండమైన పరిపాలన ఈ రాష్ట్రంలో అందిస్తున్నారు. వైద్యం ఖర్చు రూ.1,000/-లు మించితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాదు, బెంగళూరు, చెన్నై నగరాల్లో 130సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం చేసుకునే విధంగా చర్యలు చేపట్టారు. అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 1400హాస్పిటల్స్, 2019కు ముందు సుమారు 1000 చికిత్సలు ఉంటే ఈరోజు వాటిని 2,400కు పెంచారు. తద్వారా 95శాతం జనాభా అంటే దాదాపు 1.42కోట్ల కుటుంబాలు లబ్ధి పొందుతాయని, ఐదు లక్షల కన్నా తక్కువ వార్షిక ఆదాయం ఉండే వాళ్లందర్నీ కూడా ఈ పథకంలోకి తీసుకొచ్చారు. వాళ్లు ఈరోజు గుండె మీద చేయి వేసుకుని పర్వాలేదు, మనకేం వచ్చినా కాపాడటానికి జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారు, ఏ వ్యాధి వచ్చినా ఉచితంగా వైద్యం అందించడానికి మా ఇంట్లో ఒక బిడ్డ ఉన్నాడనే ఆనందంతో వాళ్లు బ్రతుకుతున్నారు.

కంటి వెలుగు. పిల్లల దగ్గర్నుంచి పెద్దవాళ్ల వరకూ అందరికీ కంటి వెలుగు పథకం పెట్టి ఈరోజు మనం వైద్య పరంగా వాళ్లకు వెసులుబాటు కల్పిస్తున్నాము. జగన్మోహన్‌రెడ్డిగారికి ఉన్న సంకల్పం ఒక్కటే. 2,000 జనాభా పైన ఉన్న ప్రతి గ్రామంలో కూడా వైద్య సదుపాయాలు అందించాలి, గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు పెట్టాలనే ఉద్దేశంతో ఈరోజు దాదాపు 10,000 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, అదేవిధంగా అర్బన్‌లో సుమారు 560 అర్బన్ క్లినిక్‌ల నిర్మాణం జరుగుతున్నాయి. నాడు-నేడు పథకం ద్వారా దాదాపు 1147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 52 ఏరియా ఆసుపత్రులు, 191 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కూడా ఈరోజు అభివృద్ధి చెందుతున్నాయి.

మరొక ముఖ్యమైన విషయం. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తామని ఇందాక గౌరవ మంత్రిగారు చెప్పారు. ఇప్పటివరకూ మనకు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే, రెండు మూడు సంవత్సరాల్లో దాదాపు 16 మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి. 16 మెడికల్ కాలేజీలు అంటే కేవలం వైద్య సదుపాయాలే కాదు, కొన్ని వేల మందికి ఈరోజు చదువుకునే అవకాశం ఇవ్వడమే కాదు, చదువుకున్న పిల్లలు రేపు మనదగ్గరే పనిచేస్తారు, మన ప్రజలకే సేవలు అందిస్తారు, మన గ్రామాలు బాగుపడతాయి, మన ఊళ్లల్లో వైద్య సేవలు మెరుగుపడతాయి. ఈరోజు ఊహించండి. గురజాల ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. పల్నాడు ప్రాంతం వెనుకబడిన ప్రాంతం. గురజాలలో ఐదు లక్షల జనాభా ఉంటే మాకు అరవై పడకల హాస్పిటల్ మాత్రమే ఉంది. ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటరు, ఇవన్నీ కలుపుకుంటే అరవై పడకలు. ఐదు లక్షల జనాభాకు అరవై పడకలు. రేపు జగన్మోహన్‌రెడ్డిగారు ఇచ్చిన

మెడికల్ కాలేజీలు పూర్తయితే 800 నుంచి 1,000పడకల హాస్పిటల్ పిడుగురాళ్లలో రాబోతుంది. ఆ ప్రాంతంలో సుమారు ఐదారు వందల పిల్లలు వైద్య విద్యను అభ్యసించబోతున్నారు. ఆ ప్రాంతంలో ఎటువంటి మార్పులు రాబోతున్నాయో ఒకసారి ఆలోచించండి.

మనం గుర్తుంచుకోవలసింది మరొక విషయం. రాజశేఖరెడ్డిగారిని తలుచుకుంటే కుయ్ కుయ్ కుయ్‌మనే 104, 108 సేవలు. గత ప్రభుత్వంలో విందామన్నా కనిపించేవి కావు. సుమారు 1088 వాహనాలు ఒకే రోజు యావత్ రాష్ట్రంలో ఆ శబ్దాన్ని ప్రతి మారుమూల గ్రామానికి వినిపించేటట్లు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రారంభించారు. ఈరోజు కేవలం మన రాష్ట్రమే కాదు, పక్క రాష్ట్రాలు కూడా మన విధానాలను అవలంభించి ముందుకు తీసుకెళ్లేలా చూస్తున్నాయి.

వైద్య సిబ్బంది. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలు అంటే పడిగాపులు కాయాల్సి వచ్చేది. సంవత్సరాల తరబడి ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయో తెలియదు, చదువుకున్న యువకులకు వారికున్న దారి ఏంటో అర్థం కాని పరిస్థితులు. కొన్ని లక్షల మందిని ఈరోజున సచివాలయ వ్యవస్థలోకి తీసుకోవటమే కాకుండా దాదాపు 9,712మందిని కొత్తగా డాక్టర్లను, నర్సులను ఈరోజున ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించటం మనం చూశాము. పాలన అంటే ఇది. ఊరికే ఆర్భాటాలు, ప్రచారాలు చేయటం కాదు, విజన్ అంటే ఇది. రెండు సంవత్సరాలల్లో మెడికల్ కాలేజీలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు, అర్బన్ క్లినిక్‌లు, విలేజ్ క్లినిక్‌లు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏ ప్రజానీకం కూడా హైదరాబాదు, బెంగళూరు, చెన్నైకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం ఉండదు.

సా.5.00

వాళ్ల ఇంటి దగ్గరకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. అందుకే పారదర్శకమైన పాలన ఇస్తున్నారు. మాటలకు ధైర్యం ఉంటే చాలు. ప్రచారానికి మంచి ప్రతిభ ఉంటే చాలు అన్నట్టు ఈ ప్రభుత్వం, జగన్మోహన్‌రెడ్డిగారు పనిచేసుకుంటూ పోతున్నారు. పారదర్శకత అందిస్తున్నారు. ఉన్నతమైన పాలనని అందించడమే కాకుండా వైద్యాన్ని ప్రతీ ఇంటికి అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియ రానున్న రెండు సంవత్సరాలలో మనం చూస్తాం, ఆస్వాదిస్తాం. బ్రహ్మాండంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆశీర్వదిస్తారని మీకు తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలయజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.యస్.జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు కొవిడ్, కొవిడ్‌తోబాటు ఆరోగ్యశ్రీ ఈ రెండు సబ్జెక్ట్‌లమీద చాలా సుదీర్ఘంగా ఆరోగ్యశాఖామంత్రిగారు, డా.శ్రీనివాస్‌రెడ్డిగారు, డా.జగన్మోహన్‌రావు గారు, మహేష్‌గారు అందరూ చాలా చక్కగా మాట్లాడడం జరిగింది. నేను మరీ లోతులోకి పోకుండా కొన్ని విషయాలను మాత్రం సభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో దాదాపుగా 8,70,076 కొవిడ్ కేసులు వచ్చాయి. ఇందులో రికవరీ

అయిన కేసులు 8,56,320. ఇందులో చనిపోయిన వాళ్లు 7,014. ఇంకా యాక్టివ్‌గా ఉన్న కేసులు 6,742. ఎందుకు ఈ విషయాలన్నీ చెబుతున్నాను అంటే the gravity of the situation. మన రాష్ట్రంలోనే ఈ విధంగా ఉంది అంటే దేశంలో ఏ విధంగా ఉంది అన్నది ఒకసారి ఆలోచన చేసే ప్రక్రియకు తావు ఇవ్వడం కోసం ఈ ఫిగర్‌లు అన్నీ మళ్లీ గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఈ ఫిగర్లన్నీ మన కళ్ల ముందే కనిపిస్తున్నాయి. మార్చి నెల నుంచి ఇప్పటికీ అంటే తొమ్మిది నెలల నుంచి ఈ యుద్ధం చేస్తున్నాం. దేశం మొత్తం ఈ తొమ్మిది నెలల నుంచి యుద్ధం చేస్తూ ఉంది. ఈ తొమ్మిది నెలల నుంచి మనం కూడా యుద్ధం చేస్తూ ఉన్నాం కాబట్టి ఇవన్నీ జ్ఞాపకశక్తికి రిఫ్రెషింగ్‌గా ఉండడం కోసం చెబుతున్నాను. ఇదేవిధంగా 8,70,076 కేసులు మనకు వచ్చాయంటే ఇందులో 8,56,320 కేసులు కొవిడ్ బారినపడి రికవరీ అయ్యారంటే ఎంత effort పెట్టుండాలి. ఎంత ఎనర్జీస్ పెట్టుండాలి. ఏ రకంగా మన గవర్నమెంట్, డాక్టర్లు, నర్సులు, మన ఏఎన్ఎమ్‌లు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ వాలంటీర్లు, మన పోలీసు వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ గవర్నమెంటులో ఉన్న అందరికీ కూడా ఎటువంటి కృతజ్ఞతలు మనం చెప్పాలన్నది ఒక్కసారి గుర్తు చెయ్యడం కోసం చెబుతున్నాను.

(అధికారపక్షసభ్యులందరూ బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇంక్లూడింగ్ కలెక్టర్లు కూడా. ప్రతీ ఒక్కరు కూడా దీనిని డీల్ చెయ్యడం కొరకు చాలా చాలా కష్టపడ్డారు. We should appreciate everybody for their service, what they have done. మొట్టమొదటిగా వాళ్లకు కృతజ్ఞతలు తెలుపుతూనే ఈ డిబేట్‌ను మొదలుపెడుతున్నాను.

ఈరోజుకి కూడా 6,742 కేసులు కనిపిస్తున్నాయి. ఈరోజుకి కొవిడ్ బారిన పడి 7నుంచి 8మంది చనిపోతున్నారు. ఈరోజుకి దాదాపుగా 800కేసులు కనిపిస్తున్నాయి. ఈరోజుకి సుమారుగా 70,000 టెస్ట్‌లు చేస్తున్నాం. దీనికి సంబంధించి ఒకసారి గమనించినట్లైతే ఏప్రిల్ నుంచి ఈ ప్రయాణం జరుగుతూ ఉంది. ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీటింగ్ ఈ మూడు concepts మీద ప్రభుత్వం పరుగు పెట్టింది. మిగతా రాష్ట్రాలలోలాగా మనకు tier-1 cities లేవు. మిగతా రాష్ట్రాలలో లాగా మనకు హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలు లేవు. ఆ టైర్-1 సిటీస్‌లో ఉన్న మంచి హాస్పిటల్స్, పెద్దపెద్ద హాస్పిటల్స్, multi speciality, super speciality hospitals ఇవన్నీ మనకు తక్కువ. మనకు ఉన్న లోటు అది. We have inherited a State which has no tier-1 city. ఇటువంటి పరిస్థితి ఉంది కాబట్టి మనం ఎఫెక్టివ్‌గా కొవిడ్‌ను డీల్ చెయ్యాలంటే ఎఫెక్టివ్‌గా కరోనాను మనం కట్టడి చెయ్యాలంటే the only way is testing. మాగ్జిమమ్ టెస్టింగ్‌లు చేశాం. దాదాపుగా 85శాతం టెస్టింగ్‌లు క్లస్టర్స్‌లోనే చేశాం. ఎందుకంటే early గా detect చెయ్యగలిగితే, తొందరగా ట్రీట్‌మెంట్ స్టార్ట్ చెయ్యగలిగితే మనిషిని కాపాడుకోవచ్చు. That was the concept. ఆ కాన్సెప్ట్‌తోనే ముందుకు పోయాం. త్వరితగతిన టెస్టింగ్‌లు చెయ్యాలి. క్లస్టర్స్‌లో ఫోకస్డ్‌గా చెయ్యాలి. చేసిన వాళ్లను త్వరగా ఐడెంటిఫై చెయ్యాలి, ఐడెంటిఫై చేసిన వెంటనే ట్రీట్‌మెంట్ మొదలు పెట్టాలి. ఈ సీక్రెట్‌తోనే రాష్ట్రంలో ఏ

మేరకు performance ఇవ్వగలిగామో దేశం మొత్తం కూడా మనల్ని ప్రశంసించే స్థాయిలో performance ఇవ్వగలిగామని గర్వంగా చెబుతున్నాను.

(అధికారపక్షసభ్యులందరూ బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఈ తొమ్మిది నెలల ప్రయాణంలో రాష్ట్రంలో కొవిడ్ టెస్ట్‌లు మొదలు పెట్టినప్పుడు ఒక్క ల్యాబ్ లేదు. కరోనా వచ్చిందని ఎవరైనా మన దగ్గరకు వస్తే వాళ్లను టెస్ట్ చేసి ఆ శాంపుల్ పూణె వరకూ వెళ్లేది. పూణె నుంచి టెస్ట్ రిపోర్టులు వచ్చే పరిస్థితి. ఆరోజు నుంచి ఈరోజు 1,02,29,745 టెస్ట్‌లు చేశాం.

(అధికారపక్షసభ్యులందరూ బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఒక టెస్ట్ చేసే సామర్థ్యం లేని పరిస్థితి నుంచి ఒక మంచి వైరాలజీ ల్యాబ్ కూడా లేని పరిస్థితి నుంచి ఈరోజు దాదాపుగా 150ల్యాబ్‌లు మన రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. 1,02,29,745 శాంపుల్స్ టెస్ట్ చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10లక్షల జనాభాకు 1,91,568 టెస్ట్‌లు చేశాం. అంటే దాదాపుగా 19.15శాతం సుమారుగా 20శాతం జనాభాకు మనం టెస్ట్‌లు చెయ్యగలిగాం.

సా.5.10

కరోనా టెస్టులు చేయడంలో దేశంలోని చిన్న చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతలతో పోలిస్తే అన్నీ రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందని కూడా నేను గర్వంగా చెబుతున్నాను. సగటున టెస్టులలో పాజిటివిటీ చూస్తే 16శాతం నుంచి 8.51శాతానికి తగ్గింది. ప్రస్తుత వారంలో పాజిటివిటీ రేటు 1.48శాతంగాఉంది. 16శాతం ఉన్న పాజిటివిటీ నుంచి అందరూ కష్టపడి ఎఫర్ట్స్ పెట్టడం, దేవుని దయవల్ల 1.48శాతానికి పడిపోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు టెస్టులలో పాజిటివిటీ రేటు 8.51శాతంగా ఉంది. కరోనావల్ల మృతిచెందినవారి రేటు చూస్తే దేశవ్యాప్తంగా 1.461 ఉంటే మన రాష్ట్రంలో 0.81శాతం ఉంది. దేవుని దయవలన మరణాలను కూడా బాగా కట్టడిచేయగలిగాం. ఒక దశలో ప్రతిరోజూ దాదాపు వంద మంది కొవిడ్‌వలన చనిపోయే స్థితి నుంచి ప్రస్తుతం వారానికి ఏడెనిమిది మంది చనిపోతున్నారు, అలా ఎవరూ చనిపోకూడదని మనసారా ఆశిస్తున్నాను. మన రాష్ట్రంలో ఇంతకుముందు ఒక టెస్టింగ్ ల్యాబ్ లేకపోయినా ఇపుడు మనకు 150 టెస్టింగ్ ల్యాబ్‌లున్నాయి. మన రాష్ట్రంలో 1519 శాంపుల్ కలెక్షన్ సెంటర్లద్వారా శాంపుల్స్ సేకరిస్తున్నాం. మన రాష్ట్రంలో ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా ఎర్లీ ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీటింగ్ విధానాలనే పాటిస్తున్నాం.

మన రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఏమిటంటే, ఇతర రాష్ట్రాలలో కొవిడ్ చికిత్సకు లక్షల కొలది డబ్బు ఖర్చు అవుతోంది, ఆయా ప్రభుత్వాల మీద రకరకాల ఫిర్యాదులు వస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలో అటువంటి ఫిర్యాదులేమీ లేవని గర్వంగా చెబుతున్నాను. అందుకు కారణం ప్రభుత్వమే 243

ఆసుపత్రులను తీసుకుంది. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రులతోబాటు 120పైగా ప్రైవేట్ ఆసుపత్రులున్నాయి. ఆ ఆసుపత్రులన్నింటిలో ఆక్సిజన్ తదితర మౌలికవసతులు కల్పించడంతోబాటు ఆ ఆసుపత్రులలో అవసరమైన 21,226 మంది డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని కూడా మనమే నియమించి తగిన చర్యలు తీసుకున్నాం. అందువలన మొత్తంగా 37,044 పడకలు అందుబాటులోకి వచ్చాయి. ఐసీయూ పడకలు 4,516, నాన్-ఐసీయూ ఆక్సిజన్ పడకలు 18,518, నాన్-ఐసీయూ నాన్-ఆక్సిజన్ పడకలు 13,517 పడకలు అందుబాటులోకి వచ్చాయి. మన రాష్ట్రంలో ఇంతకుముందు 56 వెంటిలేటర్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 4,500 వెంటిలేటర్లు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కల్పించడమే కాకుండా మనం చేసిన విప్లవాత్మకమైన మార్పు ఏమిటంటే, 104 కాల్ సెంటర్ నంబరు ఇచ్చి ఎవరికైనా ఆరోగ్యం బాగాలేకపోతే, కొవిడ్ వచ్చినట్లుగా ఎవరికైనా అనుమానం కలిగినా 104కు కాల్ చేయగానే వారికి టెస్టింగ్ చేయడం, వారికి ఆసుపత్రులలో పడక అందుబాటులో ఉంచడంతోబాటు వారికి ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతోబాటు పూర్తిగా తగ్గిన తరవాత ఇంటిదగ్గర దించే కార్యక్రమం కూడా చేస్తున్నాం. ఈ విషయంలో గ్రామ/వార్డు వాలంటీర్ల గురించి తప్పకుండా చెప్పాలి. గ్రామ/వార్డు వాలంటీర్లు, ఆశావర్కర్లు బాగా కష్టపడినందుకు వారందరికీ మనసారా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామంలోకి ఒక వ్యక్తి రాగానే వారు సర్వ్యే చేసినట్లుగా ఎవరూ సర్వ్యే చేయలేదు, వారు చాలా బాగా మానిటర్ చేశారు. 104కు ఫోన్ రాగానే వారికి టెస్టులు చేయించడం నుంచి, పాజిటివ్ వస్తే వారికి ఆసుపత్రులలో పడక కేటాయించడంతోబాటు ఏ ఆసుపత్రిలో ఎన్ని పడకలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలిపే పరిస్థితి ఇవాళ ఉంది. 104కు ఫోన్ రాగానే కాల్ సెంటర్ ఉద్యోగులు వారినుంచి డీటైల్స్ తీసుకొని వారు ఏ జిల్లానుంచి ఫోన్ చేస్తున్నారో ఆ జిల్లా కంట్రోల్‌రూంకు ఫోన్ కలుపుతారు. ఆయా జిల్లా కంట్రోల్‌రూం నుంచి వారికి తిరిగి ఫోన్ చేసి రోగి వివరాలన్నీ తెలుసుకొని రోగిని ఆసుపత్రిలో చేర్చాల్సిన పరిస్థితి ఉంటే ఆ పరిధిలోని పిహెచ్‌సికి, సంబంధిత ఏఎన్ఎంకు తెలియపరచి ఆరోగిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్నారు. కొవిడ్ వలన ఎవరైనా ఆసుపత్రిలో చేరితే వారికి ఉచితంగా వైద్యం అందించాం. రెమిడిసివిర్ ఇంజక్షన్లు 30 డోసులు అన్ని కొవిడ్ ఆసుపత్రులలోఅందుబాటులో ఉంచాం. రెమిడిసివిర్ ఇంజక్షన్ ఒక్కో డోసు రూ.5,500/-. ఒక్కో రోగికి కనీసం ఆరు ఇంజక్షన్లు ఇవ్వాల్సిన అవసరముంది. ఒక్కో రోగికి రూ.35,000 ఖర్చు అవుతుంది. ఆవిధంగా రాష్ట్రంలోని 243 ఆసుపత్రులలో రెమిడిసివిర్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాం. Tocilizumab injection cost is Rs.17,000/-. ఈ ఇంజక్షన్లను కూడా జిల్లా ఆసుపత్రులలో రోగులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచాం. ఈవిధమైన సన్నద్ధతతో కొవిడ్ రోగులను ఆదుకోవడానికి తగిన చర్యలను తీసుకోవడమైనది. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ అత్యంత ఖరీదైన ఇంజక్షన్లు కూడా ఉచితంగానే రోగులకు అందిస్తున్నాం.

సా.5.20

అధ్యక్షా, కొవిడ్‌లో ఒక విచిత్రం ఏమిటంటే 85 శాతం కేసుల్లో అసలు ఆసుపత్రులకు కూడా వెళ్లవలసిన అవసరం లేదు. చికిత్స అంతా ఇంట్లో ఉండే తీసుకోవచ్చు. పారాసెట్మాల్ లాంటి చిన్న మెడిసిన్, చిన్న యాంటీబయాటిక్స్‌తోనే పూర్తిగా ఎటువంటి వైద్యం లేకుండా జ్వరానికి వైదం చేస్తే సరిపోయే పరిస్థితి ఉంది. 14 శాతం మాత్రం ఆసుపత్రులకు పోయే పరిస్థితి వస్తుంది. ఆ 14 శాతం మంది రెమిడిసివర్ ఇంజక్షన్లతో బయటపడే పరిస్థితి ఉంటుంది. ఒక్క శాతం మాత్రం వెంటిలేటర్ స్థితికి పోయి ఇబ్బందికర పరిస్థితుల్లో, ప్రాణాలను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ మనిషిని మనం ఏ విధంగా చేయి పట్టుకుని నడిపించాలనేది ముఖ్యమైన విషయం. ఆ మనిషికి ఏ విధమైన చికిత్సనందిస్తామన్న దానిని బట్టి ఆధారపడి ఉంటుంది. 104, వాలంటీర్స్ గ్రామంలో, వార్డు సెక్రటేరియట్‌లో ఉన్న ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు చాలా క్రిటికల్ రోల్ అక్కడ ప్లే చేస్తున్నారు. ఎవరికైనా ఇంట్లో సరియైన వసతులు లేకపోతే, ప్రత్యేకంగా ఒక రూములో ఉండే పరిస్థితి ఆ మనిషికి లేకపోతే వాళ్ల కోసం ప్రత్యేకంగా కొవిడ్ కేర్ సెంటర్లను కూడా పెట్టడం జరిగింది. ఈరోజుకి కూడా 15 కొవిడ్ కేర్ సెంటర్లు నడుపుతున్నాము. అంటే ఇంట్లో ప్రత్యేకంగా రూము లేదు, ఇంట్లో సౌకర్యం లేదు అన్నవాళ్లను, సివియారిటీ లేదు అన్న వాళ్లను కొవిడ్ కేర్ సెంటర్‌కు తీసుకు వెళతారు. కొవిడ్ కేర్ సెంటర్‌లో వాళ్లకు మంచి తిండి ఇస్తారు. డాక్టర్లు చూసుకుంటారు. నర్సులు కూడా వైద్య సేవలు అందిస్తారు. హాస్పిటల్ మొత్తం విగరస్‌గా ట్రీట్‌మెంటు ఉంటుంది. నయం చేసిన తరువాత ఇంటికి పంపిస్తారు. దేవుడి దయవలన అవన్నీ చేయగలిగినాము కాబట్టే ఈరోజు ప్రజలను కాపాడగలిగాము.

అధ్యక్షా, ఈరోజుకి కూడా 206 ఆసుపత్రులను కొవిడ్ కొరకు నడుపుతున్నాము. ప్రతీ ఆసుపత్రిలో సరిగ్గా పనిచేస్తున్నారా, లేదా, ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా, లేదా, ఆసుపత్రులో రోగులను బాగా చూసుకుంటున్నారా, లేదా అని తెలుసుకునేందుకు అదే పనిగా ప్రతీ ఆసుపత్రిలో హెల్ప్‌డెస్క్‌లను పెట్టాము. ఆ హెల్ప్‌డెస్క్‌లో మనుషులు సరిగా కూర్చుంటున్నారా, లేదా కనుక్కునేందుకు వాళ్ల మీద సిసి కెమేరాలు కూడా పెట్టాము. కాబట్టి రిపోర్టింగ్ అనేది రోజూ కరెక్టుగా వస్తుందని ఆ రిపోర్టింగ్ ఆధారంగా హాస్పిటల్స్‌ని గ్రేడ్ చేయడం మొదలుపెట్టాము. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా, హాస్పిటల్స్‌లో డాక్టరు సరిగ్గా వస్తున్నారా, లేదా, హస్పిటల్‌లో శానిటేషన్ సరిగ్గా ఉందా లేదా, తిండి బాగా పెడుతున్నారా, లేదా అని రకరకాల పారామీటర్లు పెట్టి మొత్తం మీద మానిటర్ చేయడం జరుగుతున్నది. తద్వారా, దేవుడి దయవలన we could curtail deaths and we could curtail the numbers.

అధ్యక్షా, టెలిమెడిసిన్ కొరకు 14410 నెంబరును కూడా లాంఛ్ చేశాను. టెలిమెడిసిన్ కొరకు 14410కి ఫోన్ చేయవచ్చు. తరవాత టెలిమెడిసిన్‌ను విస్తరించాము. కొవిడ్ మాత్రమే కాకుండా ఎవరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా కూడా ఫోన్ చేయవచ్చని చెప్పడం జరిగింది. 14410కి ఫోన్ చేసిన తరువాత డాక్టర్ వాళ్లకు రిటర్న్ కాల్ చేస్తారు. వాళ్లకున్న సింప్టమ్స్ అన్నీ కనుక్కున్న తరువాత హోమ్ డెలివరీ ఆఫ్ మెడిసిన్ అంటే డాక్టర్ పిహెచ్‌సీ ఏఎన్ఎమ్‌తో మాట్లాడి వారితో మందులు నేరుగా ఇంటికి పంపించే

ఏర్పాటు చేస్తారు. దీనివలన కూడా విపరీతంగా మంచి జరిగింది. మనకు చాలా హాస్పిటల్స్ ఉన్నాయి. హాస్పిటల్స్‌లో పరిస్థితులను గమనిస్తున్నాము. హాస్పిటల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా ఉండదు, నర్సులు పూర్తి స్థాయిలో ఉండరు. అటువంటిది రెగ్యులర్ రిక్రూట్‌మెంటు ద్వారా 9706 రెగ్యులర్ పోస్టింగ్స్ ప్రతీ హాస్పిటల్‌లోనూ ఉండేలా అన్నీ ఫ్యాక్ చేస్తున్నాము. కొవిడ్ కేర్ హాస్పిటల్స్ ఏవైతే తీసుకున్నామో వాటిలో 21,226 డాక్టర్లను, నర్సులను, పారామెడికల్ సిబ్బందిని టెంపరరీ బేసిస్ మీద రిక్రూట్‌మెంటు చేసి ఇవన్నీ కూడా ఒక కొలిక్కి తేగలిగాము కాబట్టి దేవుడి దయ వలన కట్టడి చేయగలిగాము. ఇవన్నీ ఎందుకు నేను చెప్పాల్సి వస్తుందంటే దేవుడి దయ వలన ఇవన్నీ మనం చేయగలిగాం.

అధ్యక్షా, ఒకసారి గమనించినట్లైతే మనం కొద్దిగా చివరి దశకు వచ్చామని అనుకోవచ్చు. ఎందుకంటే వ్యాక్సిన్ గురించి అందరం మాట్లాడుతున్నాం. వ్యాక్సిన్ preparedness కు సంబంధించి ఇప్పటికే అది ఏ రకంగా ప్రిపేర్ జరుగుతుందన్న దానిమీద నేను కాస్త బ్రీఫింగ్ ఇస్తాను. దానివలన అందరికీ తెలుస్తుంది. వ్యాక్సిన్‌కు సంబంధించి ఏరకమైన ప్రిపరేషన్ మన రాష్ట్రంలో జరుగుతుంది, ఏ రకంగా మనం ప్రిపేర్డ్‌గా ఉన్నామనే విషయం కూడా తెలుస్తుంది. ఎందుకు ఇది చెబుతున్నానంటే కొద్దినెలలపాటు మనం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది. ఇన్ని రోజులు కష్టపడి ఒక కొలిక్కి తీసుకుని వచ్చాము. ఇంకా కొన్ని రోజులు జాగ్రత్తగా ఉంటే ఈ గండం నుంచి బయటపడే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే వ్యాక్సిన్ వస్తుంది కాబట్టి. అమెరికాలో మొన్న ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు జరిగిన తరువాత ఈరోజు పరిస్థితి ఏమిటంటే రోజుకి రెండు లక్షల కొవిడ్ కేసులు వస్తున్నాయి. కేసులు పెరిగాయి. అమెరికాలో రోజుకి 2500 మంది చనిపోతున్నారు. కేవలం ఎన్నికలు జరగడం వలన వదిలేశారు మరలా ఇప్పుడు కట్టడి చేయాలంటే కష్టపడుతున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, ఇటలీ ఇవన్నీ దేశాలు టోటల్‌గా షట్‌డౌన్ అయ్యాయి. ఈ దేశాలన్నీ ఈరోజు లాక్‌డౌన్‌లో ఉన్నాయి. వ్యాక్సిన్ రావడం కొరకు మరో మూడు, నాలుగు నెలలు పడుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టంగా చెబుతోంది. ఈ వ్యాక్సిన్ కూడా అందరికీ రాదు. ఒకవేళ వ్యాక్సిన్ వచ్చినా అది అందరికీ సరఫరా కావడం ఇంపాజిబుల్. దాదాపుగా ఆరు కోట్ల మంది జనాభా ఉన్న మన రాష్ట్రంలో ఆరుకోట్ల మంది జనాభాకు వ్యాక్సిన్ రీచ్‌కావాలంటే it will take some time. కేంద్ర ప్రభుత్వం నుంచి కొద్దో,గొప్పో మనకున్న ఊరట ఏమిటంటే ఒక కోటి జనాభాకు వ్యాక్సిన్ అనేది ఇవ్వడం జరుగుతుందని ఊరటనిస్తూ చెప్పారు. మిగిలిన వారికి ఇంకా టైమ్ పడుతుంది. అదికాక ఇంకోటి చలి పెరిగేకొద్ది కరోనా కేసుల్లో కూడా పెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నది. చలి పెరిగేకొద్దీ కరోనా కేసులు కనిపిస్తున్నాయని యు.కె., ఫ్రాన్స్, ఇటలీ లాంటి దేశాల్లో షట్‌డౌన్ చేశారు. అమెరికా లాంటి దేశాలల్లో ఇబ్బందిపడుతున్నారనేది ఒక యాస్పెక్ట్ అయితే మన రాష్ట్రంలో కూడా ఢిల్లీ, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ రాష్ట్రాల్లో కూడా కేసులు కనిపిస్తున్నాయి. చలి పెరిగేకొద్దీ కొవిడ్ అక్కడ కూడా పెరుగుతున్నది. చివరకు గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ మధ్యనే నైట్ కర్ఫ్యూ కూడా విధించారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే చాలా కష్టపడి కొవిడ్‌ను అదుపు చేయగలిగే పరిస్థితికి వచ్చాము. ఇంకా కొన్ని నెలలు జాగ్రత్తగా ఉండాలి.

ఈ వ్యాక్సిన్ అందరికీ అందుబాటులో వచ్చే వరకూ కొన్ని కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పదని చెబుతున్నాను. మనం కూడా ప్రజల్లోకి వెళ్లినప్పుడు కచ్చితంగా మాస్కు తప్పనిసరిగా ఉండాలి. ఇళ్లల్లో ఉన్నప్పుడు మాస్కు లేకపోయినా కొంత వరకు పరవాలేదు గానీ బయటకు వెళ్లినప్పుడు కచ్చితంగా మాస్కులు పెట్టుకోవడం, ఫిజికల్ డిస్టెన్స్, శానిటైజర్స్ గానీ లేదా సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి జాగ్రత్తలు ఇంకా కొద్ది నెలలు కచ్చితంగా అవసరమనేది మనమందరం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది.

సా.5.30

ఇక వ్యాక్సిన్‌కి సంబంధించిన ప్రిపేర్డ్‌నెస్ విషయంలో ఎలా ఉన్నామనేది గమనించినట్లయితే, కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి మనకు వస్తున్న సిగ్నల్స్ ప్రకారం, వ్యాక్సిన్ రావడానికి మరో మూడు నెలలు పడుతుంది. వ్యాక్సిన్‌ను తయారు చేసే విషయంలో మూడు నాలుగు కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నాలుగైదు కంపెనీలు they are working on vaccine. All the companies simultaneously more or less వ్యాక్సిన్‌ను తయారు చేసే పరిస్థితి కనిపిస్తోంది. కానీ ఏ రకమైన వ్యాక్సిన్‌ని కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుంది, వారి ఆమోదం తర్వాత వారి సహాయసహకారాలతో మన రాష్ట్రానికి ఆ వ్యాక్సిన్ రావడం జరుగుతుంది. కానీ కేంద్రప్రభుత్వం నుండి మనకున్న ఇండికేషన్స్ ఏమంటే మరో మూడు నెలలు పడుతుందని చెబుతున్నారు. ఈ మూడు నెలల కాలంలో మనవాళ్లు వ్యాక్సిన్‌ని స్టోర్ చేసుకునే దాని కోసం, వ్యాక్సిన్‌ని డిస్ట్రిబ్యూట్ చేసుకునే దాని కోసం ఏర్పాట్లు చేసుకోవాలి. వ్యాక్సిన్ అనేది అదొక ఇంజెక్షన్ దానిని ఎవరంటే వారు వేయలేరు. ఒక్క ఏఎన్ఎం నర్సు మాత్రమే ఇంజక్షన్‌ని వెయగలిగే పరిస్థితి ఉంటుంది. ఇటువంటివన్నీ ప్రిపేర్ చేసుకునే దాని కోసం ఈ మూడు నెలల కాలాన్ని ఉపయోగించుకోండని కేంద్ర ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు రావడం జరిగింది. దానికి తగ్గట్టుగా మనం కూడా ప్రిపేరవుతున్నాము. ఆ దేవుడి దయ వలన మన రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ సెక్రటేరియట్‌లోనూ ఒక ఏఎన్ఎం ఉండటం వలన గ్రామ సచివాలయాల కార్యక్రమం నిజంగా మనకు చాలా సహాయపడుతున్నది. కాకపోతే ఇంజెక్షన్స్ వేసే విషయంలో ఆశా వర్కర్లకు కూడా శిక్షణనిచ్చి ఉపయోగించుకున్నట్లయితే సత్ఫలితాలు వస్తాయి. ఆ విషయాన్ని అధికారులు నోట్ చేసుకుని అమలు చేయాల్సిందిగా కోరుతున్నాను.

Government of India has indicated that in first phase మన రాష్ట్రంలో ఉన్న కోటి మంది జనాభాకు వ్యాక్సిన్‌ని ఇస్తాము. దానికి సంబంధించిన ప్రణాళికలను తయారు చేసి సమర్పించమని కోరడం జరిగింది. ఈ కోటి మందిలో మొదటి దశలో ఎవరికి వ్యాక్సిన్ ఇవ్వాలని ఖరారు చేస్తున్నామంటే, హెల్త్‌కేర్ వర్కర్లు 3 లక్షల 60 వేల మంది, Frontline staff of other Departments అంటే ఎవరైతే ఫ్రంట్‌లైన్‌లో ఉండి విధులను నిర్వహిస్తుంటారో అటువంటి వాళ్లు 7 లక్షల మంది ఉన్నారు. అలాగే 50 సంవత్సరాల పై బడిన వయస్సు ఉన్న వాళ్లు 90 లక్షల మంది ఉన్నారు.

వీళ్లందరికీ మొదటి దశలో వ్యాక్సిన్‌ని ఇచ్చే విధంగా అరేంజ్‌మెంట్స్ చేయమని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయి. ఆ మార్గదర్శకాల మేరకు మనం వర్కౌట్ చేస్తే మనకు people above the age of 50 years are 90 lakhs. ఫ్రంట్‌లైన్ స్టాఫ్ అంటే ఫ్రంట్‌లైన్‌లో ఉండి పని చేసేవాళ్లు పోలీసులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, డాక్టర్లు, వాలెంటీర్లు, ఆశావర్కర్లు, మెడికల్ అండ్ డెంటల్ స్టూడెంట్స్, నర్సింగ్ స్టూడెంట్స్, అంగన్‌వాడీ వర్కర్లు, హాస్పిటల్ శానిటైజేషన్ స్టాఫ్, ఆసుపత్రుల్లో పని చేసే ఇతర సిబ్బంది including టెక్నీషియన్స్ in both Government and Private Sector. హెల్త్ కేర్ వర్కర్లు, ఫ్రంట్‌లైన్ స్టాఫ్‌కి సంబంధించి ఫర్‌దర్‌గా పోలీసులు కూడా యాడ్ అవుతారు. ఇటువంటివి అన్నీ కూడా 7 లక్షలు, 3 లక్షల 60 వేలు, People above the age of 50 years ఒక 90 లక్షలు వీళ్లు మొదటి దశలో కవరవుతారు. దీని కోసం cold chain storage and human resources కావాలి. ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఈ వ్యాక్సిన్స్‌ని స్టోర్ చేయాలంటే ఫ్రిజర్స్ కావాలి. అవన్నీ నార్మల్ టెంపరేచర్స్‌లో ఉండటానికి వీల్లేదు. దానికి ఫ్రిజ్‌లు, ఫ్రీజర్లు మరియు వ్యాక్సిన్స్ వేసేందుకు మనుషులు కావాలి. So, sufficient cold chains for 2°C to 8°C అసెస్ చేసి పెట్టుకోమని చెప్పడం జరిగింది. దాదాపు 4,065 cold chains 2°C to 8°Cల్లో స్టోర్ చేసేందుకు రెడీ చేసి పెట్టాము. Enough man power ను రెడీగా పెట్టుకోమని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. లక్కీగా మనకు ప్రతిచోట ఏఎన్ఎంలు అందుబాటులో ఉన్నారు. కాబట్టి దాదాపు 60 percent of 19,000ANMs will be used. తర్వాత ఈ కోల్డ్ చెయిన్స్, certain types of equipments ఇవన్నీ మనం రెడీగా పెట్టుకుంటే, కేంద్ర ప్రభుత్వం కోల్డ్ బాక్స్‌లు, సిరంజ్‌లు ఇస్తామని చెప్పడం జరిగింది. Similarly వీటన్నింటినీ ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి అవసరమైన వెహికల్స్‌ని కూడా రెడీగా పెట్టమని చెప్పారు. దాదాపు 29 రిఫ్రిజిరేటెడ్ వెహికల్స్‌ని ప్రోక్యూర్ చేసి రెడీగా పెట్టడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లు 4,065 కోల్డ్ చైన్ ఎక్విప్‌మెంట్స్‌ని కూడా రెడీగా పెట్టడం జరిగింది. Similarly ప్రతిచోట టాస్క్‌ఫోర్స్‌ని కూడా తయారు చేసి పెట్టాము. దీనినంతటినీ మానిటర్ చేయడానికి స్టేట్ లెవల్‌ల్లో ఒక స్టీరింగ్ కమిటీ under the control of Chief Secretary తయారు చేసి పెట్టాము. అలాగే స్టేట్ లెవల్‌ల్లో under the control of Principal Secretary (Health) టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశాము. జిల్లా స్థాయిలో కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌ని తయారు చేసి పెట్టాము. మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌ని సిద్ధంగా పెట్టాము. వాళ్లందరికీ Standard Operating Procedures (SOP) ఇవ్వడం జరిగింది. వాళ్లు ఏమేమి ఫెసిలిటీస్‌ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అందుబాటులో పెట్టుకోవాలి, అందుబాటులో ఉంచుకునే విధంగా వాళ్లకు టార్గెట్స్‌ను ఇవ్వడం కూడా జరిగింది. కాబట్టి ఫస్ట్ ఫేజ్‌లో 3 లక్షల 60 వేల మంది హెల్త్ వర్కర్లకు వ్యాక్సిన్ ఇస్తారంట, వాళ్లకు ఫస్ట్ ఫేజ్‌లో ఇవ్వమని చెప్పడం జరిగింది. డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, నర్సులు వీళ్లకు మొదటి ఫేజ్‌లో ఇస్తారు. మిగిలిన వాళ్లకు తర్వాత ఫేజ్‌లో ఇస్తారు.

అధ్యక్షా ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, గవర్నమెంటు యంత్రాంగం పని చేసే ఈ విధానమంతా కనిపించేవి కావు. కానీ ఇవన్నీ లోపల లోపల ఒక వైపు జరుగుతున్నాయి. కానీ బయటకు నేనేమి చెప్పను. నేను 18గంటలు పని చేస్తున్నాను, నాకు నిద్రలేదు అని నేను చెప్పను. నేను నమ్మేదేమంటే ముఖ్యమంత్రులుగా మనం చెయ్యాల్సిందేమంటే మానిటర్ చేయడం. ఆ దేవుని దయ వలన మన అధికారులందరు బాగా కష్టపడి పని చేస్తున్నారు. వాళ్లతో రెవ్యూలు తీసుకుంటున్నాము. రెవ్యూలు పెట్టి వాళ్ల దగ్గర నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాము. దేవుని దయవలన అందరు కూడా బాగా కష్టపడి పని చేస్తున్నారని గర్వంగా చెబుతున్నాను. మంచి ఆఫీసర్లు ఉన్నారు. అందరూ బాగా పని చేస్తున్నారు. ఇక ఈ అంశం మీద చర్చ ముగిసినట్లైతే, ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి మాట్లాడుకుందాం.

ఆరోగ్యశ్రీ పథకం గురించి ఇప్పటికే సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. ఆ కార్యక్రమం ద్వారా ఏమేమి జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే కాబట్టి మరీ ఎక్కువ డెప్త్‌లోకి పోకుండా కొన్ని విషయాలను మాత్రమే నేను చెబుతాను.

సా.5.40

అధ్యక్షా, రూ.1,000/- లు వైద్య ఖర్చు దాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావాలి, వెయ్యి రూపాయల వైద్యం ఖర్చు దాటితే ఏ ఒక్కరూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకుండా అందరికీ ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలి అన్న దృక్పథంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఇంతకుముందు దివంగతనేత, ప్రియతమ నాయకుడు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు కలలుకన్నట్టుగా ఆయన ఒక అడుగు ముందుకువేస్తే ఆయన కొడుకుగా ఆ పథకాన్ని నాలుగు అడుగులు ముందుకు తీసుకుపోయ్యేట్టుగా అడుగులు వేస్తున్నాను. (చప్పట్లు)

అధ్యక్షా, దాంట్లో భాగంగానే ఆరోగ్యశ్రీ పరిధిని మొట్టమొదటిగా పశ్చిమ గోదావరి జిల్లాలో మొదలుపెట్టాం. వెయ్యి సంఖ్యలో ఉన్న వ్యాధులను 2,059 వ్యాధులకు తీసుకుపోయాం. 2,059 ప్రొసీజర్స్, వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ అయితే automatic గా వ్యాధుల సంఖ్య పెరిగేకొద్దీ మనిషి తన చేతి నుంచి డబ్బు ఖర్చుపెట్టాల్సిన అవసరం, పరిస్థితి రాకుండాపోతుందనే ఉద్దేశంతో పశ్చిమ గోదావరి జిల్లాలో 2019 December 31stనాడు మొదలుపెట్టిన పైలెట్ ప్రాజెక్టు ఈరోజుకు 2,436 రోగాలను, ప్రొసీజర్స్‌ను కవర్ చేస్తూ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉందని గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, Not only are we covering Arogya Sree Hospitals and Arogya Sree treatment మన రాష్ట్రంలోనే కాకుండా బయటి రాష్ట్రాల్లో కూడా దాదాపుగా 130 హాస్పిటల్స్‌లో empanel చేసి సూపర్ స్పెషాలిటీ ప్రొసీజర్స్ అన్నీ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినామని కూడా గర్వంగా చెబుతున్నాను. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, చంద్రబాబు

నాయుడు గారి హయాంలో నెట్ వర్క్ హాస్పిటల్స్‌కు సంబంధించిన బకాయిలన్నీ కూడా పూర్తిగా క్లియర్ చేయడమే కాకుండా ఈరోజు నేను గర్వంగా కూడా చెబుతున్నాను. నెట్ వర్క్ హాస్పిటల్స్ ఏవైతే ఉన్నాయో, దాదాపుగా 1,406 నెట్‌వర్క్ హాస్పిటల్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. అందులో గవర్నమెంట్‌కు సంబంధించిన నెట్ వర్క్ హాస్పిటల్స్ 713 కాగా ప్రైవేట్‌కు సంబంధించిన నెట్‌వర్క్ హాస్పిటల్స్ సంఖ్య 693 హాస్పిటల్స్ empanel అయి ఉన్నాయి. ఈ నెట్ వర్క్ హాస్పిటల్స్‌కు సంబంధించిన బిల్లులు గ్రీన్ ఛానల్‌లో పెట్టాం. ఇంకొ విషయాన్ని నేను గర్వంగా చెబుతున్నాను. బిల్లు పేమెంట్ విషయంలో ఆలస్యం జరగకూడదని కూడా చెప్పడం జరిగింది. మూడు వారాలకు మించి బిల్లు డిలే కావడానికి వీలు లేదనే విధంగా సంబంధిత నెట్ వర్క్ హాస్పిటల్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థాయికి ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని తీసుకుపోయాం కాబట్టి ఈరోజు నెట్ వర్క్ హాస్పిటల్స్‌లో పేషంట్లకెవరికైనా కూడా డాక్టర్లు చిరునవ్వుతో వైద్యం చేయించి ఇంటికి పంపించే పరిస్థితి ఈరోజు ఉంది.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకంలో మనం చేసిన ఇంకొక గొప్ప మార్పు ఏమిటంటే గతంలో ఎప్పుడూ ఎవరికీ ఊహాకందని మార్పు చేసిందేమిటంటే ఆరోగ్య ఆసరా అనే పథకాన్ని ఆరోగ్యశ్రీ పథకానికి జోడించడం. ఎవరైనా రోగికి అవసరమొచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్ చేసిన తరవాత లేదా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడితే, హాస్పిటల్‌కు వచ్చిన తరవాత ఆపరేషన్ చేసిన పిదప డాక్టరు చేసే సిఫార్సు మేరకు ఆరోగ్య ఆసరా తోడ్పాటు అందిస్తుంది. ఉదాహరణకు ఎవరైనా వ్యక్తికి చెయ్యి విరిగింది, హాస్పిటల్‌కు వైద్యం నిమిత్తం వెళ్లాడు, వైద్యం పూర్తి అయి, ఇంటికి వెళ్లిన తరవాత అతను పని చేసుకోలేని పరిస్థితిలో ఉంటాడు, తనకు ఎనిమిది వారాల పాటు విశ్రాంతి కావాలి, విశ్రాంతి అవసరం అని డాక్టర్ గారు నిర్ధారించి సిఫార్సు చేస్తే ఆ కాలానికి, Rest period కు కూడా రోగికి నెలకు రూ.5 వేల చొప్పున లెక్కించి రెండు నెలలకు కలిపి మొత్తం రూ.10 వేలు పేషంట్ డిస్‌ఛార్జీ అయి ఇంటికి వెళ్లే సమయంలో నగదు ఇచ్చి పంపిస్తున్నాం. (చప్పట్లు) అంతగా పేషంట్‌ను పట్టించుకుని ప్రతి రోగానికి కూడా వైద్యం చేసి పంపించడమే కాకుండా వైద్య ఆసరా క్రింద తను ఇంట్లో ఉంటూ పనికిపోలేని పరిస్థితిలో తనకు ఆర్థిక సహాయంచేసి తోడుగా ఉండే కార్యక్రమాన్ని చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ పథకంలో ఇంకొక గొప్ప మార్పు చేసినదేమిటంటే ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి ఈరోజు క్రానిక్ డిసీజస్‌తో బాధపడుతోన్న పేషంట్లకు ముఖ్యంగా డయాలసిస్ పేషంట్లు, తలసిమియా పేషంట్లు, సికిల్‌సెల్ అనిమియా పేషంట్లు, బైలాటరల్ ఎలిఫెంటియాసిస్ అంటే బోదకాలుకు సంబంధించిన పేషంట్లు, పక్షవాతం వచ్చి వీల్‌చైర్‌కో, మంచానికో పరిమితమై పోయిన వ్యక్తులకు, సివియర్ మస్క్యులర్ డిస్ట్రోఫి పేషంట్లు, కిడ్నీ, లివర్ మరియు హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ జరిగిన పేషంట్లు, క్రానిక్ కిడ్నీ డిసీజస్, డయాలసిస్ పేషంట్లు స్టేజి – 3, 4 and 5 పేషంట్లు, చివరికి మల్టీ డిఫార్మిటి లెప్రసీ పేషంట్లకందరికీ వైద్యం పూర్తి అయిన తరువాత ఇంటికి వెళ్లి కూడా పనులు చేసుకోలేని పేషంట్లకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు డాక్టర్ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఆరోగ్య ఆసరా పథకం ద్వారా నెల నెల పెన్షన్ క్రింద సహాయం చేస్తున్నాం. లెప్రసీ పేషంట్లకు కూడా నెల నెల రూ.3వేల చొప్పున పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని

చేస్తున్నాం. ఆ మొత్తాన్ని నెల నెల పెన్షన్ క్రింద పేషంట్లకు డాక్టర్ల సిఫార్సు మేరకు సహాయం చేస్తున్నాం. ఈ విధంగా కూడా గొప్ప మార్పు ను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడం జరిగింది.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్ అన్నీ మెరుగ్గా వైద్య సేవలందించాలనే తాపత్రయంతో ఆయా హాస్పిటల్స్‌లో క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ కచ్చితంగా బాగుండాలనే ఉద్దేశంతో నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో మొదటిసారిగా గ్రేడింగ్ సిస్టమ్‌ను పెట్టాం. ఆయా హాస్పిటల్స్‌లో క్వాలిటీని మానిటర్ చేయడం కోసం ఏకంగా Professional Agencies ను ఏర్పాటుచేయడంతో సూపర్‌వైజ్ చేసి ఆయా హాస్పిటల్స్ నిర్దేశించిన గ్రేడింగ్‌లో ఉన్నాయా, లేదా అని నిర్ధారించుకోవడం కోసమే గ్రేడింగ్ సిస్టమ్‌ను హాస్పిటల్స్‌కు తీసుకువచ్చాం. ఒకవైపున ఆ ప్రక్రియ కొనసాగిస్తూ ప్రతి హాస్పిటల్‌లో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటుచేసి అందుకోసం ఒక ఆరోగ్య మిత్రను స్పెసిఫిక్‌గా రిక్రూట్‌చేసి హెల్ప్ డెస్క్‌కు అనుసంధానం చేయడం జరిగింది. ఈరోజు గ్రామ సచివాలయంలో, వార్డు సచివాలయంలో, ఆరోగ్యశ్రీలో empanel అయిన హాస్పిటల్స్ అన్నింటిలో డిశంబర్ 10వ తారీఖు లోపల ప్రతి హాస్పిటల్‌లో ఆరోగ్య మిత్ర అక్కడే హాస్పిటల్‌లో వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కు వెళ్లే పేషంట్లకు అందుబాటులో ఉంటుంది. వార్డు, గ్రామ సచివాలయాల్లో కూడా ఆరోగ్య మిత్ర సిద్ధంగా అందుబాటులో ఉంటుంది. వాళ్లు ఆరోగ్యశ్రీకి సంబంధించిన పేషంట్ ఎవరైన అక్కడకు వస్తే ఆ పేషంట్‌ను చిరునవ్వుతో చెయ్యి పట్టి నడిపిస్తారు. హాస్పిటల్‌లో డాక్టర్ల దగ్గర్నుంచి, ట్రీట్‌మెంట్ దగ్గర్నుంచి, చివరకు ఆ హాస్పిటల్ పేషంట్‌కు అవసరమైన చికిత్సపై అవగాహన లేకుండా పొరపాటున అక్కడకు వచ్చిన పేషంట్ ఎవరన్నా ఉంటే ఆ పేషంట్‌ను కూడా వీళ్లే దగ్గరుండి వేరే హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి, దగ్గరుండి అంబులెన్స్‌తో టైఅప్ చేసి మళ్లీ వేరే హాస్పిటల్‌కు పంపించేట్టుగా పేషంట్‌కు దోహదకారిగా ఉంటారు. హాస్పిటల్స్‌కు సంబంధించి ఈ ఆరోగ్య మిత్రలు పర్యవేక్షిస్తుంటారు. హాస్పిటల్స్‌లో పేషంట్లకు భోజనం రుచికరంగా అందిస్తున్నారా, బాత్రూమ్‌లు బాగున్నాయా, సౌకర్యాలు బాగున్నాయా,చెప్పినట్టుగా డాక్టర్లు పేషంట్లకు అందుబాటులో ఉన్నారా, లేదా అని కూడా ఆరోగ్య మిత్రలు నిరంతరం మానిటర్ చేసి హెల్ప్ డెస్క్ నుంచి నివేదికలను సంబంధిత అధికారులకు పంపుతారు. ఇటువంటి గొప్ప మార్పును కూడా ఆరోగ్యశ్రీ పథకంలో తీసుకువచ్చాం.

అధ్యక్షా, ఇంకొక గొప్ప మార్పు మీకందరికీ తెలిసిందే. 1,068 కొత్త అంబులెన్స్ వాహనాలు మొన్నీమధ్య కాలంలోనే జెండా ఊపితే ఒకేసారి రోడ్డు పైన కూయ్......... కూయ్.......... కూయ్.......... అనే శబ్దంతో ఏరకంగా పోయినాయో అందరం చూశాం. (చప్పట్లు) అసలు ఆరోగ్యశ్రీ పథకం కథ దేవుడెరుగు, నెట్ వర్క్ హాస్పిటల్స్ కథ దేవుడెరుగు, కనీసం అంబులెన్స్ వాహనాలు కూడా సరిగ్గా లేని పరిస్థితిలో గతంలో హాస్పిటల్స్ ఉన్న పరిస్థితిని మనం చూశాం. గతంలో హాస్పిటల్స్‌లో సౌకర్యాలు సరిగ్గా ఉండేవి కావు. హాస్పిటల్స్‌లో కనీసం డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇక్విప్‌మెంట్స్ సరిగ్గా ఉండని పరిస్థితిని మనం గత ప్రభుత్వ హయాంలో చూశాం. ఆ పరిస్థితుల నుండి వైద్య రంగంలో పూర్తిగా విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ, హాస్పిటల్స్ రూపురేఖలను కూడా మార్పు

చేయాలనే ఉద్దేశంతో నాడు నేడు కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. తద్వారా ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్‌ను తీసుకువస్తున్నాం. ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా విలేజి క్లినిక్‌లో ఏ.ఎన్.ఎం. అందుబాటులో ఉంటుంది. గ్రామ సచివాలయంలో ప్రభుత్వం రిక్రూట్ చేసిన ఏ.ఎన్.ఎం. నిత్యం వెళ్లి విలేజి క్లినిక్‌లో అందుబాటులో ఉంది వైద్యం కోసం వచ్చే పేషంట్లకు సలహాలు, సూచనలు చేస్తుంది. ఆశా వర్కర్లు కూడా అక్కడే రిపోర్ట్ చేస్తారు. ఆవిడ 67 రకాల వైద్యానికి సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకుంటుంది, 14 రకాల డయాగ్నోస్టిక్ టెస్ట్‌లు చేస్తుంది. విలేజి క్లినిక్‌లో OPD (Out Patient Department), Disease Control Programmes, NCD Screenings, FP Services, Immunization, Dispensing of 67 types of medicines, Diagnostic 14 tests etc. అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమం ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడం జరిగింది. మెడికల్ సర్వీసెస్ 24X7 విలేజి క్లినిక్‌లో అందుబాటులో ఉంటాయి. అక్కడ నుంచి నాడు నేడు ప్రోగ్రామ్ మొదలవుతుంది. గ్రామ స్థాయిలో విలేజి క్లినిక్ నుంచి మొదలైతే పి.హెచ్.సి. సెంటర్ల నుంచి మొత్తం revamping జరుగుతోంది. అన్నింటినీ National Standards లోకి తీసుకుపోతున్నాం. పి.హెచ్.సి., సి.హెచ్.సి.లు, ఏరియా హాస్పిటల్స్ చివరకు డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్, టీచింగ్ హాస్పిటల్స్ అన్నింటినీ face-lift చేసి, National standards లెవెల్‌కు కచ్చితంగా తీసుకునిపోయే కార్యక్రమంలో నాడు నేడు కార్యక్రమాన్ని తీసుకురావడమే కాకుండా అదనంగా మెడికల్ కళాశాలలను కూడా కొత్తగా ఏర్పాటుచేయబోతున్నాం.

అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఇప్పటి వరకు 11 మెడికల్ కళాశాలలు మనకు అందుబాటులో ఉండగా ఈ ప్రభుత్వం కొత్తగా మరో 16 టీచింగ్ మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేస్తున్నాం. (చప్పట్లు) ఎప్పుడైతే పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటై ఉంటుందో, అప్పుడు ఆ కాలేజీ నుంచి డాక్టర్లు అందుబాటులోకి వస్తారు, నర్సులు అందుబాటులోకి వస్తారు, ఇతర వైద్య సిబ్బంది కూడా అందుబాటులోకి వస్తారనే ఉద్దేశంతో అదనంగా 16 మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేస్తున్నాం. ఇవన్నీ దేవుడి దయతో రాబోయే మూడు సంవత్సరాల కాలంలో అక్షరాల రూ.16వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసి నాడు నేడు ప్రోగ్రామ్ క్రింద తీసుకువచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని, ఆరోగ్య వ్యవస్థను టోటల్‌గా face-lift ఇచ్చి నిజంగా ఆంధ్ర రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా వైద్యపరంగా అప్పుల పాలయ్యే పరిస్థితి లేకుండా మెరుగైన వైద్యం అందించే ఆ డ్రీమ్‌ను నెరవేర్చడం కోసం ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. అందునిమిత్తం కచ్చితంగా దేవుడు ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరి చల్లని దీవెనతో గొప్పగా వైద్యరంగాన్ని తీర్చిదిద్దే పరిస్థితి రావాలని కోరుకుంటున్నాను. (చప్పట్లు)

అధ్యక్షా, రెజుల్యూషన్ సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖ ఉప ముఖ్యమంత్రి సభ ముందు ఉంచుతారు.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): వైద్య, ఆరోగ్య శాఖ ఉప ముఖ్యమంత్రి గారూ........ రెజల్యూషన్ మూవ్ చేయండి...........

సా.5.50

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్నటువంటి కరోనా వైరస్ స్థితిగతులపై చాలా వివరంగా చర్చించడం జరిగింది. రానున్న రోజుల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ప్రజలంతా రానున్న రోజుల్లో పరిస్థితులు ఏవిధంగా ఉంటాయో, కేంద్ర ప్రభుత్వం కానీ, ఇతరత్రా రాష్ట్రాల్లోను మనం చూసేటటువంటి పరిస్థితులను బట్టి ఇప్పటి వరకు రాష్ట్రంలోని కరోనా వ్యాధి అరికట్టే పరిస్థితులు ఎలా చేశామో ప్రజలు సైతం జాగ్రత్తగా వ్యవహరిస్తూ ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాల్లో వారు కూడా భాగస్వాములు అవుతున్నారు. భవిష్యత్తులో కూడా ఆ కార్యక్రమాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులతో సహా చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల దృష్ట్యా ఈ తీర్మానాన్ని సభ ముందుకు తీసుకువస్తున్నాను. Sir, I beg to move the following Resolution:

1. The attention of the House is to be drawn to the untiring yet continuing efforts of the State machinery in dealing with the COVID-19 pandemic. The State continues to grapple with the various alarms & warning signals regarding the relapse and imminent 2nd wave of the same. Experts and media reports suggest that Delhi, Maharashtra, Gujarat, Karnataka & Assam are already bracing themselves to deal with the said possibility. There is also an advisory of the Ministry of Health & Family Welfare, GoI not to let down the guard & continue the preventive and mitigating measures.
2. The Courts have also been concerned about the possibility of the 2nd wave and have been calling upon the State to apprise about the measures taken regarding the situation.
3. The undeniable fact is that an efficacious vaccine is still some time away.
4. The House, nevertheless, stands in unanimous applause of the sacrifices of countless, faceless warriors drawn from medical & health department, sanitation workers, police, district officials and various volunteers. Any number of words fail the emotion that comes to mind regarding lives lost battling Covid-19 and the frontline warriors deserve our salute.
5. As the House is aware, the fundamental bulwark against COVID-19 is social distancing and avoidance of crowding. The State and the public representatives have restrained from mass public interaction unless absolutely warranted. The legislative acknowledgement is needed of the fact that the best of medicines are found inadequate to prevent the fatalities of individuals with co-morbidities and in advanced age. So far, we lost 7014 lives in the State.
6. In this scenario, it continues to be imperative to avoid any activity that requires mass contact or congregation of people at a place. The possibility of elections has created a scare among employees of various State departments and patasalas. Schools and colleges are still not fully functional and concern for health and awareness of self has considerably increased.

7. The State is obligated to ensure the health of its citizens & at the very minimum not to initiate any activity which compromises their life and health. The State machinery has therefore communicated that it would be imprudent to schedule any elections at this time & this resolution has in its context the decision of the State Election Commission to schedule the elections in February, 2021.
8. While mutual deference to each other is important among constitutional institutions, what is of equal importance is that decisions concerning public welfare are not to be in haste or personal rancour. The elected Government cannot be seen as a competitor to the functioning of the State Election Commission especially, when it is the joint responsibility of both the entities to conduct the elections. The notification of the elections by the SEC in disregard of the contemporary situation would have a deleterious effect on the conduct of elections, the turnout of the voters and most importantly, endanger the health of the public at large and put many lives to risk.
9. In fact, in Telangana Section 197(6) of the PR Act mandates that the schedule and the date to the PRIs elections shall be decided by the SEC in concurrence with the State Government. The AP PR Act does not have such a provision. In this State, an unseemly situation has arisen, where the unilateralism of the SEC has been noticed even by the Supreme Court of India, which directed that further decisions after the initial postponement of the PRI elections, shall be in consultation with the State.
10. The perfunctory manner in which the concerns of the state have been brushed aside by the SEC are not in spirit with the frame work of Constitution and the statute. The Legislature opines that the conduct of elections before the availability of efficacious mass vaccine & before the threat of COVID-19 recedes would be injurious to public health and safety.
11. The concern for public health cannot be a subject matter of competitive assessment, opination etc. and the State's bonafide opinion on such matter ought not to have been brushed aside.
12. It is also to be stated that no two states are comparable with regard to the factual situation of the pandemic and its effect. The incidence of COVID-19 which is revealed in view of the intensive testing is 8 times more than Bihar and 6 times of Rajasthan.
13. Local bodies elections and the legitimacy of the elected members is directly related to the Voters' choice. If the voters do not turnout to exercise their franchise to choose their representatives out of fear of Covid and danger to their lives, it deprives them of their fundamental right to vote which is the very foundation of a true democracy and may result in an elected body not being true representative of the people.

సా. 6.00

14. Therefore, the spirit of the consultative process is breached, and appropriate legislative interventions may be needed in due course of time and Government should take suitable action in this regard. The decision regarding the same could be best arrived in due effective and respectful consultation between the Government and the constitutional Authorities on further receding of Covid-19. Any hasty conduct of elections may distract the warriors from dealing with the pandemic. The staff required are about 5 lakhs and most

of them have been representing not to precipitate the situation by conduct of the elections in the near future.

15. While the Assembly recognizes with respect, the independence of the constitutional bodies specifically conferred with powers, it notes that unilateral decisions without considering *bonafide* concerns of elected Government would be inconsistent with the Constitutional Scheme.

16. Considering the above circumstances, the Legislative Assembly unanimously resolves that the present situation in the State is not conducive for the conduct of elections in February 2021 and further resolves that suitable legal provisions be incorporated in the AP PR Act 1994 and consequent rules to handle such situations.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, చివరిగా If I may be permitted to Act... అధ్యక్షా, ఈరోజు ప్రధానంగా ప్రపంచంలోని ప్రతి దేశం కూడా ఈ కొవిడ్ మహమ్మారి వల్ల విపరీతమైన ఇబ్బందులు కలిగినందువలన ఈరోజు చాలా డీటెయిల్డ్‌గా, విస్తృతంగా, కూలంకషంగా సభలో చర్చించడం జరిగింది. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేకించి గౌరవ ముఖ్యమంత్రిగారి హార్డ్ వర్క్ ద్వారా వివిధ స్టేకోహోల్డర్స్ ఏవిధంగా ఎదుర్కొన్నారు, ఈరోజుకు కూడా ఏవిధంగా ఎదుర్కొంటున్నామో నేడు చర్చించడం జరిగింది. అయితే మొదటి నుంచీ కూడా చరిత్ర చూసినట్లయితే ధన, ప్రాణ, మాన రక్షణే ఏ పాలకులకైనా ప్రధాన బాధ్యత. ఇది కోట్లాది మంది ప్రజల ప్రాణానికి సంబంధించిన విషయం కాబట్టి ఈరోజు it is even more relevant అధ్యక్షా. To once again read the final paragraph of the resolution that the Hon'ble Minister for Health and Family welfare has just passed.

> "Considering the above circumstances, the Legislative Assembly unanimously resolves that the present situation in the State is not conducive for the conduct of elections in February 2021 and further resolves that suitable legal provisions be incorporated in the AP PR Act 1994 and consequent rules to handle such situations."

అధ్యక్షా, ఈరోజు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

ప్రజలందరి ప్రాణ రక్షణ దృష్ట్యా... 2021, ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అంటున్నారు. అంటే ఈ పరిస్థితిల్లో ఒకవైపు ప్రపంచమంతా తల్లడిల్లిపోతుంటే, ఒకవైపు సెకెండ్ వేవ్ అని మొత్తం ప్రపంచమంతా భయపడుతుంటే, ఒకవైపు ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో అని సుప్రీంకోర్టు స్టాటస్ రిపోర్ట్ అడుగుతుంటే, ఒకవైపు భారతదేశంలోనే ఉన్న 20 జిల్లాలలో ఎక్కువ కొవిడ్‌ను ఎదుర్కొని ఇబ్బంది కలిగిన జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉన్నాయి. మరొక్కసారి చెబుతున్నాను అధ్యక్షా. ధన, ప్రాణ, మాన రక్షణే ప్రభుత్వానిది ప్రధానమైన బాధ్యత కాబట్టి ఈ స్థానిక ఎన్నికల విషయంలో మళ్లీ ఒకసారి బాగా రెవ్యూ

చేసి ఒక అనుకూలమైన వాతావరణంలో పెట్టుకుంటే ప్రజల శ్రేయస్సుకు మంచి జరుగుతుందని, దానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994కు తగిన రూల్స్, ప్రొవిజన్స్ పెట్టాలని ఈరోజు ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: Motion moved. The question is:

1. The attention of the House is to be drawn to the untiring yet continuing efforts of the State machinery in dealing with the COVID-19 pandemic. The State continues to grapple with the various alarms & warning signals regarding the relapse and imminent 2nd wave of the same. Experts and media reports suggest that Delhi, Maharashtra, Gujarat, Karnataka & Assam are already bracing themselves to deal with the said possibility. There is also an advisory of the Ministry of Health & Family Welfare, GoI not to let down the guard & continue the preventive and mitigating measures.

2. The Courts have also been concerned about the possibility of the 2nd wave and have been calling upon the State to apprise about the measures taken regarding the situation.

3. The undeniable fact is that an efficacious vaccine is still some time away.

4. The House, nevertheless, stands in unanimous applause of the sacrifices of countless, faceless warriors drawn from medical & health department, sanitation workers, police, district officials and various volunteers. Any number of words fail the emotion that comes to mind regarding lives lost battling Covid-19 and the frontline warriors deserve our salute.

5. As the House is aware, the fundamental bulwark against COVID-19 is social distancing and avoidance of crowding. The State and the public representatives have restrained from mass public interaction unless absolutely warranted. The legislative acknowledgement is needed of the fact that the best of medicines are found inadequate to prevent the fatalities of individuals with co-morbidities and in advanced age. So far, we lost 7014 lives in the State.

6. In this scenario, it continues to be imperative to avoid any activity that requires mass contact or congregation of people at a place. The possibility of elections has created a scare among employees of various State departments and patasalas. Schools and colleges are still not fully functional and concern for health and awareness of self has considerably increased.

7. The State is obligated to ensure the health of its citizens & at the very minimum not to initiate any activity which compromises their life and health. The State machinery has therefore communicated that it would be imprudent to schedule any elections at this time & this resolution has in its

context the decision of the State Election Commission to schedule the elections in February, 2021.

8. While mutual deference to each other is important among constitutional institutions, what is of equal importance is that decisions concerning public welfare are not to be in haste or personal rancour. The elected Government cannot be seen as a competitor to the functioning of the State Election Commission especially, when it is the joint responsibility of both the entities to conduct the elections. The notification of the elections by the State Election Commission especially in disregard of the contemporary situation would have a deleterious effect on the conduct of elections, the turnout of the voters and most importantly, endanger the health of the public at large and put many lives to risk.

9. In fact, in Telangana Section 197(6) of the PR Act mandates that the schedule and the date to the PRTs elections shall be decided by the SEC in concurrence with the State Government. The AP PR Act does not have such a provision. In this State, an unseemly situation has arisen, where the unilateralism of the SEC has been noticed even by the Supreme Court of India, which directed that further decisions after the initial postponement of the PRI elections, shall be in consultation with the State.

10. The perfunctory manner in which the concerns of the state have been brushed aside by the SEC are not in spirit with the frame work of Constitution and the statute. The Legislature opines that the conduct of elections before the availability of efficacious mass vaccine & before the threat of COVID-19 recedes would be injurious to public health and safety.

11. The concern for public health cannot be a subject matter of competitive assessment, opination etc. and the State's bonafide opinion on such matter ought not to have been brushed aside.

12. It is also to be stated that no two states are comparable with regard to the factual situation of the pandemic and its effect. The incidence of COVID-19 which is revealed in view of the intensive testing is 8 times more than Bihar and 6 times of Rajasthan.

13. Local bodies elections and the legitimacy of the elected members is directly related to the Voters' choice. If the voters do not turnout to exercise their franchise to choose their representatives out of fear of Covid and danger to their lives, it deprives them of their fundamental right to vote which is the very foundation of a true democracy and may result in an elected body not being true representative of the people.

14. Therefore, the spirit of the consultative process is breached, and appropriate legislative interventions may be needed in due course of time and Government should take suitable action in this regard. The decision regarding the same could be best arrived in due effective and respectful consultation between the Government and the constitutional Authorities on further receding of Covid-19. Any hasty conduct of elections may distract

the warriors from dealing with the pandemic. The staff required are about 5 lakhs and most of them have been representing not to precipitate the situation by conduct of the elections in the near future.

15. While the Assembly recognizes with respect, the independence of the constitutional bodies specifically conferred with powers, it notes that unilateral decisions without considering *bonafide* concerns of elected Government would be inconsistent with the Constitutional Scheme.

16. Considering the above circumstances, the Legislative Assembly unanimously resolves that the present situation in the State is not conducive for the conduct of elections in February 2021 and further resolves that suitable legal provisions be incorporated in the AP PR Act 1994 and consequent rules to handle such situations.

(PAUSE)

The motion was carried and the Resolution was adopted.

MR.SPEAKER: Now, I would like to present the current session statistics before the House.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY STATISTICS FOR THE THIRD SESSION FROM 30.11.2020 TO 04.12.2020

1.	No. of days for which the Assembly sat	:::	05
2.	No. of Hours for which the Assembly worked	:::	39 Hrs.9 Mnts.
3.	Statements made by the Ministers		NIL
4.	No. of Bills Introduced	:::	18
	No. of Bills Withdrawn	:::	2
5	No. of Bills Passed	:::	19
6.	Speeches made by the Members		59
7.	Short Discussions	:::	07
8.	Government Resolutions	:::	02

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 04.12.2020

1.	Y.S.R. Congress Party	:::	151
2.	Telugu Desam Party	:::	23
3.	Janasena Party	:::	01

	Total	:::	175

Now, with the consent of the House, I adjourn the House *Sine Die*.

(The House then adjourned *Sine Die* at 6.06PM)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”